శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

శిశుపాలవధము

అనునీయాంధ్రకావ్యము.

శ్రీ వేంకటగిరి పట్టణాధీశ్వరులగు
శ్రీమద్వెలుగోటి వంశోద్భవులలో
అష్టావింశతితమప్రభువులయిన
మహారాజరాజశ్రీ

రాజా శ్రీ రాజ గోపాలకృష్ణయాచేంద్ర రాజాబహదర్

వారియనుజ్ఞవలన
తదీయాస్థానకవీశ్వరులయిన
గోపినాథ వేంకటకవీంద్రులచే
రచియింపఁబడి

వావిళ్ల॥ రామస్వామిశాస్త్రులవారి
ఆదిసరస్వతీనిలయముద్రాక్షరశాలయందు
ముద్రింపంబడియె

చెన్నపట్టణము.

౧౮౮౭ సం॥

శ్రీరస్తు.

శిశుపాలవధ మహాకావ్యము.

ప్రథమాశ్వాసము.

(శా) శ్రీవైదర్భియు సత్యభామయును ముఖ్యశ్రీ మీఱ నిర్వంక
ల । స్సేవింప న్మిస్నత్త్ర మొప్ప వారి నడుమం, జెల్వొందు శ్రీకృష్ణుఁ
డు । స్సీ రివెల్గోటికులాబ్ధిపూర్ణవిధుని, స్సీ రిరాజగోపాలకృ । ష్ణా
విభాణవుని యాచభూవిభుని నిత్యశ్రీయుతుం జేయుతన్ ॥ ౧ ॥
(సీ) శ్రీమత్కళిందకన్యామనోహరతీరపావనరమ్యబృందావనమున ।
లలితసుగంధితైలాలతాగృహమధ్యమందు మందారపుష్పాంచితోరు ।
రత్నతల్పంబుపై, రాధికాసతిఁ గూడి చతురత సురతంబు సలుపువే
ళఁ । గలితవక్షోగత, కౌస్తుభమణియందుఁ బ్రతిఫలితాత్మవిగ్రహముఁ
జూచి॥ (గీ) వేఱొకతెఁ దాల్చి నాఁడని, వెలఁది యల్గ । నక్కనఁ
గదించి కెమ్మోవి, నొక్కు శౌరి । పరఁగ వెల్గోటి రాజగోపాల
కృష్ణ । యాచవిభునిఁ గృపాదృష్టిఁ, బ్రోచుఁగాత ॥ ౨ ॥ (చ)
గురుఁడగు వార్ధి కౌస్తుభము, కోరిక యాతక మిచ్చి చంద్రునిం ।
బరువడి వెంట నిచ్చి పన్నుపం జని భర్త యురోగృహంబు సో । ద
రసహితంబుగాఁ గడు ముదంబునఁ జేరి వసించినట్టి యిం । దిర కృ
తిభర్తకుం గరుణ, నిశ్చలసంపద నిచ్చుఁ గావుతన్॥ ॥ ౩ ॥ (ఉ)

మామకసోదరి న్నకల,మంగళగేహినిఁగా నొసంగితి । న్నా మఱఁది
న్శిరఃకుసుమ,మంజరిఁ జేసితి నింక నైన నీ । పాముల వేసము న్విడువు,
భావుక యంచిటు మేల మాడు మా । స్వామి మృదూక్తికి న్నగుచు,
భాసిలు శూలి కృతీంద్రుఁ బ్రోవుతన్॥ ॥ ౪ ॥ (మ) నను మున్నా
ల్లి నఁటంచుఁ బల్కి పిదప,న్మాతండ్రిని న్దల్లి నా । య్యానఁ బ్రార్థిం
చి వివాహమై కరుణ న,ర్ధాంగంబు నాకిచ్చితో । యనఘా యీ
ఘనమోహ మెందరిగె నాఁ,డంచిట్లు మేలంబు లా । డు నగేంద్రా
త్మజ మత్కృతీశు నృపచం,ద్రుం బ్రోచు నెల్లప్పుడున్ ॥ ౫ ॥ (సీ)
పచ్చవిల్తుని తండ్రి,బలుబొడ్డుతమ్మిపై లీలనాడెడు ముద్దు,బాలకుండు।
విసువక నేప్రొద్దు,వింతబొమ్మలఁ జేసి చతురత నాడించు, జంత్రగాఁ
డు । వాగ్దేవి నెప్డును,వదలక తనజిహ్వ మీఁదధరించిన, మేటిమగఁ
డు । సనకాదియోగులు,చారుశ్రుత్యుక్తుల వినుతింపఁ దలయూఁచు,
వేడ్కకాఁడు॥ (గీ) ధాత భువనైకకుశలసం,ధాత లోక । త్రాత
సర్వక్రియాచార,తతివిధాత । యెలమి గోపాలకృష్ణయ్యా,చేంద్ర వి
భునిఁ । జెలఁగి దీర్ఘాయు వొసఁగి ర,క్షించుఁ గాత॥ ౬ ॥ (చ)
తనపతిజిహ్వాకాగ్రమునఁ, దప్పక నిల్చి విపంచి మీటుచు । న్ఘనముగ
వర్ణరూపమును, నైకొని ప్రీతి సమస్తవేదము । ల్పనివడి సర్వశాస్త్ర
ములు, భర్తృముఖంబునఁ బల్కరించు శో । భన సుచరిత్ర భారతి
కృ,పాకలనం గృతినాథుఁ బ్రోవుతన్॥ ౭ ॥ (చ) అరయ నభేదరూ
పధరు,లౌ తలిదండ్రుల మ్రోల బాల్యమం । దురమున నొక్కవంకఁ
గుచ, మొక్కయెడ న్ఫణినాథ హారము । న్బరువడిఁ జూచి మూర్ధ్వ
మున, భవ్యకపిత్థ మృణాళ శంకచేఁ । గరమటు సాఁచు విఘ్నపతి,
గావుత సత్కృతినాథు నిత్యమున్॥ ౮ ॥ (సీ) రామాయణాఖ్యమ,
హామృదుకావ్యసుధారసాంభోధి యే,ధన్యురసన । యఖిల పురాణే
తి,హాసకథామూల్యమణిగణపేటి యే,మానికుక్షి । లలికావ్య నాట

కావ్యాలంకారసుమనస్స్తబకకల్పశాఖి యెవ్వాని విద్య । యఖిల భా
షోక్తశబ్దానుశాసనబిరుదాంకిత మెవ్వాని యలఘుకీర్తి ॥ (గీ) యట్టి
వల్మీకసంభవ వ్యాసకాళి । దాసనన్నపార్యులను బ్రార్థన మొ
నర్చి । మఱియు సంస్కృతసత్కవివరుల నాంధ్ర । సత్కవీంద్రు
ల మదిలోన సంస్మరింతు ॥ ౯ ॥ (వ) ఇట్లు సకలదేవతాప్రార్థ
నంబును సత్కవిజనాభినందనంబును గావించి యుదంచితమందార కు
సుమనిష్యందమకరందబిందుపేశలసుందరశబ్దప్రపంచసంచితంబును స
కలవిద్వజ్జనశ్రావ్యంబును సర్వాలంకారరసవర్ణనాపూర్ణంబు న
గు నొక్కయాంధ్రకావ్యంబు రచియింపం బూని యున్న సమయం

(*) వేంకటగిరిపురీవర్ణనము. (*)

బున ॥ (చ) నటితహరిజ్జయేందిరకు నాటకరంగ మనంతవైభవో
త్కటమున కాలవాలము త్రతస్ఫుటవిద్యల కాటపట్టు ను । ద్భటభ
టసింహకోటులకు భర్మమహీధరగహ్వరంబు వేం । కటగిరి పట్ట
ణంబలరుఁ గాంతిజితామరరాజధానియై ॥ ౧౦ ॥ (సీ) అచటి మ
హీసురు లతికళాధారులై ద్విజరాజు లనఁ జాల వినుతి గాంతు । ర
చటి రాజవరేణ్యు లరిబలహంతలై జిష్ణు లనంగఁ బ్రసిద్ధి గాంతు ।
రచటి యూరుజులు పుణ్యజనైకపాలురై క్షితి శ్రీదు లనఁగ విశ్రుతి
వహింతు । రచటి శూద్రులు కుజనావనదక్షులై కుజనారి యగు బ
లుఁ గుత్స సేతు ॥ (గీ) రచటి వెలయాండ్రు సక్థినా సాక్షిగాత్ర ।
హసితరంభాతిలోత్తమా హరిణిహేమ । లగుచు విశ్రుతి గాంతుర
న్నగరికి సరి । గాఁ దగునె యక్షరాడలకాపురంబు ॥ ౧౧ ॥ (సీ)
కరములు సాఁచి నాకధునీవరాంబువు ల్త్రమి దీరఁ ద్రావుదంతావళ
ములు । రయరూపవర్ణవిత్రాసితఘనసుధాసింధుజంబులు మహాసైం
ధవములు । కేతనపటజాతవాతరుద్ధదినేశపథములు కమనీయబహు
రథములు । బలు సింగములఁ బట్టి పై నెక్కి విచ్చలవిడి సంచరింపు

బ,ల్వీరభటులు॥ (గీ) గలిగి సౌధాగ్రసంచర,త్కామినీశి । రోజ
ములు సూచి నీలాభ్ర,రాజి యనుచు । నచటి పోషితశిఖులు నా,
ట్యంబు సేయ । వఱలు నతిచిత్రభఙ్గి న,ప్పురవరంబు॥ ౧౨ ॥ (గీ)
గాఢపుణ్యంబులకుఁ గాశి,కాపురంబు । కలిత సౌభాగ్యముల కల,
కాపురంబు । కాన్తిసమ్పదలకు ద్వార,కాపురంబు । కాపురము సే
యువారల, కాపురంబు ॥ ౧౩ ॥ (గీ) విప్రులును యోధవరులు
ఋ,త్విజులు నచట । ననిశమును శాస్త్రజీవులై, యలరుచుండ్రు ।
వారి ముంగిళ్లు సన్తాన,భూరుహములు । నాకపద మప్పురంబు నే,

(*) కృతినాయకగుణగణాభివర్ణనము. (*)

న్నంగఁ దరమె॥ ౧౪ ॥ (క) ఆరాజధాని కధిపతి । యై రాజిలు
శారదాబ్జ,హరహారార । క్షీరపటీరసురద్విప । హీరాఙ్చితయశుఁ
డు కృష్ణ,యేచేంద్రుఁ డిలన్॥ ౧౫ ॥ (ఉ) ఏకముఖంబుచేతఁ దద,
హీనగుణప్రకరంబు నెన్నఁగా । లేక విరించి నాల్గును గి,రిప్రభుఁ డై
దుగుహుండు నాఱు ద । ర్వీకరలోకవల్లభుఁడు, వేయు ముఖంబులు
చాల్చి రెంతయు । న్వాకొనిన న్నుతింప నర,పాలకు లెంతటి వారు
ధారుణిన్॥ ౧౬ ॥ (శా) ఆరాజేంద్రుని రూపసమ్పదకు సా,మ్యం
బొందఁగాఁ జాల కా । మారుం డంగవిహీనుఁ డయ్యె శశి య,క్ష్మ
వ్యాధితుం డయ్యె న । య్యారే యక్షతనూభవుం డొక కుజం,బ
య్యె న్నయంతుండు పా । ల్పార న్వాయస మయ్యె నయ్యెడవి పా,
లయ్యె న్వసన్తుం డిలన్ ॥ ౧౭ ॥ (చ) హిమరజతాద్రులుం గుచ
ము, లిందుఁడు మోము శరద్ఘనంబు చే । లము మినువాఁక హారము
వి,లాససఖీమణి వాణి పాలసం । ద్రము ఘనకేళికాసరసి,రమ్యతరో
డుతతు ల్నభంబులై । క్రమమున నొప్పు నయ్యవని,కాన్త సముజ్వ
లకీర్తికాంతకున్॥ ౧౮ ॥ (గీ) నవ్యతర వైభవంబున, నాకరాజు ।
జనమనోహారి యగుట న,క్షత్రరాజు । రమ్యసౌభాగ్యగరిమచే, రా

జరాజు । రాజమాతృండె యమ్మహీశ్వరమణుఁ డరయ ॥ ౧౯ ॥
(సీ) శ్వానము ల్భక్షించు,చమట మర్కుజుఁ డిచ్చెఁ జర్చింప నది జరీ,
శాల్వ యగునె । జంబుకంబులు దిను, శల్య మిచ్చె దధీచి యర్థి
కది సువర్ణ,హార మగునె । గ్రద్దలుభక్షించు, కండ లిచ్చెను శిబి
కండ లర్థికి మాణిక్యంబు లగునె । అఱచుచుఁ గసరుచు, నప్పు లి
చ్చెను మేఘుఁ డప్పు లర్థులకు శాల్యన్న మగునె॥ (గీ) వీరలాదాత
లనఁగ నే,వ్వేళలందు । నర్థులకు మణిభూషామ్బ,రాన్న మొసఁగి।
యేలుగోపాలకృష్ణయా,చేంద్రవిభుఁడె । దాత యనుచునుతింతు రా,
ధరణిపతిని॥ ౨౦ ॥ (ఉ) అక్కట కామధేనువు సు,రాగము వేలు
పుమానికంబు పెం । పెక్కఁగ సర్వకామములు, నిచ్చు నఁటం డ్రి
ది యేటి మాట యం । దొక్కటి చాల గడ్డి దిను, నొక్కటి దా
రువాకండు ఱాయి పో । నిక్కము సాటి సేయఁ దగు,నే యవి యా
నరపాలమౌళికిన్॥ ౨౧ ॥ (చ) పొలుపుగ భృత్యసన్తతుల, భూ
సురకోటుల సత్కరించుచోఁ । గలయఁగఁ బట్టు శాల్వ లొక, కంబ
ళి మాత్రముగా వరాలు గ । వ్వలుగ సువర్ణహారములు, వావిరి
నెప్పుడు గడ్డిపోఁచగాఁ । దలఁచి యొసంగు నవ్విభుని,త్యాగసమృద్ధి
నుతింప శక్యమే॥ ౨౨॥ (వ) అమ్మహీమణ్డలాఖణ్డలుం డొక్కనాఁడు
మృదుచిత్రరాజక్కవపటాస్తీర్ణకనకవేదికాశతజుష్టంబై వజ్రకీలితద్వా
రబంధబన్ధురంబై విశాలప్రవాళకవాటశోభితంబై స్ఫటికశిలాసాలభ
ఞ్జికాపుఞ్జశోభితానేకసువర్ణస్తమ్భసమ్భృతంబై యనల్పశిల్పికల్పనా
లఙ్కృతవివిధచిత్రచిత్రప్రకాశితకుడ్యంబై క్రిందం బఱచిన మేదినీచి
హ్నచిహ్నితచిత్రకమ్బళంబును మీఁదం గట్టిన స్వర్గలోకలక్షణా
ఙ్కితంబైన వితానంబునుం గలిగి ద్యావాపృథివీమధ్యగతగ్రహనక్షత్ర
శోభితాన్తరిక్షంబు ననుకరింపుచు ననంత లక్ష్మీవిలాసంబై వైకుణ్ఠంబు
భఙ్గి వీరభద్రకుమారగణనాథసేవితంబై కైలాసంబురీతిఁ జతురానన

వాణీవిలసితంబై సత్యలోకంబు మాడ్కి బుధకవిగురుసేవితంబై యిన్ద్రలోకంబుచందంబున నందం బగుచున్న సభాసదనంబు ప్రవేశించి భరతలక్ష్మణశత్రుఘ్నసహితుండైన రామభద్రుని వైఖరి ముద్దుకృష్ణయాచేన్ద్ర వేంకటకృష్ణయాచేన్ద్ర వేణుగోపాలకృష్ణయాచేన్ద్రనామంబులఁ బ్రసిద్ధులైన యనుజన్ముల మువ్వురతోడం గూడి యనర్ఘరత్నఖచితసువర్ణపీఠంబు మీఁద సుఖాసీనుండై తత్రత్యమహేన్ద్రమణిమయస్తమ్భాగ్రనిర్మితరత్నపాఞ్చాలికలు కరతలఘటితసువర్ణపాత్రాన్తరాళస్థితపద్మరాగమణిదీపికల నివాళింప నుభయపార్శ్వస్తమ్భనిబద్ధసాలభఞ్జికలు మణిదణ్డమణ్డితతుషారకిరణకరపుఞ్జసప్రకాశచారుచామరంబులు వీవ ఘ్రాణతృప్తికరంబులైన సాంబ్రాణియగరుల ధూపవాసనలు సభాసదనంబు నిండ గుబాళింపఁ బురోభాగంబున నపారశబ్దశాస్త్రపారావారపారంగతులైన వైయాకరణులును బరస్పరజిగీషాయత్తచిత్తులై హేతువాదంబులు సేయు తార్కికులును వేదవ్యాసకృత బ్రహ్మసూత్రవాక్యార్థోపన్యాసంబునఁ దర్కకర్కశోక్తులకు మార్దవంబుఁ బుట్టించు శారీరకమీమాంసకులును గావ్యనాటకాలంకారశాస్త్రజ్ఞులైన యాలంకారికులును జతుర్విధకవితానిర్వాహకమహాప్రబంధనిర్మాణచతురులగు మహాకవులు మొదలగు సకలవిద్వజ్జనులు తమతమ విద్యావైదుష్యంబుఁ జూపుచు నుచితాసనంబుల నుండి పరివేష్టింప మన్త్రిసామన్తపురోహితబాన్ధవసంఘంబులును బలే అర్దీలును నర్హస్థానంబుల నుండి సేవింపఁ గంచుకోష్ణీషధరులై చామీకరవేత్రంబులు కరంబులం బూనినకీబులు చోపుదార్లు బరాబరులు సేయ గానవిద్యాధరీకృతవిశ్వావసుప్రముఖదేవగంధర్వులైన వైణికులు మనోహరంబు గాఁ గాలానుకూలరాగసమ్పద లేర్పడ గ్రామమూర్ఛనాకమ్పనాదులు దెలుపుచు గాన్ధర్వంబు గావింప ముఖనాసాలోచనగాత్రోరుతిరస్కృతచన్ద్రరేఖాతిలోత్తమాహరిణీ హేమా

రమ్యులైన వారవిలాసినులు కన్దర్పసమానసున్దరుండైన యీధరణీతరుణీపురన్దరున కెదమైన సున్దరపురుషుం డెవ్వాఁడును లేఁడని చూపులై వడి హస్తంబుల నభినయింపుచు ముఖలోచనభ్రూవిన్యాసంబుల భావార్థంబు దెలుపుచు లాస్యంబు సలుప వన్దిమాగధపాఠకు లందంద కైవారంబులు సేయఁ బణవకాహళమద్దళవేణుప్రముఖచతుర్విధవాద్యంబులు బోరుకొనఁగ ననన్తవైభవాభిరంజితుండై పేరోలగంబున నుండి॥

(మ) నను శ్రీరామపదారవిన్దభజనా,నన్దప్రపూర్ణాత్ముఁ ద । ద్ఘననామస్మరణాతిపూతరసనుం, దద్భూరికారుణ్యల । బ్ధనితాన్తోజ్జ్వలసత్కవిత్వమహితు, న్ధాత్రీసురగ్రామణిం । బ్రణుతప్రజ్ఞుని వేంకటాఖ్యసుకవి, న్భావించి పల్కెం గృపన్॥ ౨౩ ॥ (సీ) గరిమ రామాయణ,కావ్యరాజము నాన్ధ్రకావ్యంబుఁ జేసిన, ఘనుఁడ వీవు । బ్రహ్మకైవర్తపు,రాణంబులోఁ గృష్ణజన్మఖణ్డంబును, జారుఫణితి । నాన్ధ్రభాష రచించి,నట్టి పుణ్యుండవు మహితసర్వజ్ఞకు,మారయాచ । విభునిమాతండ్రిని,వేమాఖ్య బహుసంస్కృతాన్ధ్రసత్కృతులచే,నఞ్చితముగ॥ (గీ) బూని మెప్పించి యమ్మహీ,జానికరుణ । నభినవామ్బరహారాగ్ర,సార హేమ । వలయముఖ్యసత్కారంబు, వడసి వినుతి । కెక్కినాఁడ వాస్థానక,వీంద్రుఁ డనఁగ॥ ౨౪ ॥ (వ) కావున మాఘకవికృతశిశుపాలవధాఖ్యమహాకావ్యంబు సమస్తకావ్యరాజంబై సర్వాలంకారశోభితంబై నానావిధవర్ణనాపూర్ణంబై శ్రీకృష్ణనాయకంబగుటం జేసి భవ్యంబై సర్వజనసేవ్యంబై పండితజనశ్రావ్యంబై యున్నది గావున నక్కావ్యంబు మదఙ్కితంబుఁ జేసి యాన్ధ్రకావ్యంబుగా రచింపు మని యానతిచ్చి జాంబూనదాంబరహారాగ్రహారాదిప్ర

(*) కృతిపతివంశావతారవర్ణనము. (*)

దానంబుల సంతుష్టునిం జేసిన నేను సంతుష్టాంతరంగుండనై యమ్మహాకావ్యరచనాభిముఖ్యంబు వహించి కృతిపతివంశావతారం బభివ

ర్ణించెద॥ (సీ) వెలయఁ బిల్లలమఱ్ఱి, బేతాళనాయఁ డేఘనవంశము
న కాది,కర్త యయ్యె । రంగుగా సర్వజ్ఞ,సింగభూపాలకుం డేవం
శమునఁ బుట్టె, నింపుమీఱ । జెంజి దుర్గాధీశుఁ, జించిచెండాడిన
బంగరేచేంద్రుఁ డే,వంశభవుఁడు । కోరి డెబ్బది యొక్క,గోత్రం
బులకు శిరః కోటీర మేపుణ్య,గోత్ర మట్టి॥ (గీ) మేటి రేచెర్లగోత్ర
వె,ల్గోటివంశ । మందు విద్వత్కుమారయా,చాభిధాన । నృపవరే
ణ్యుఁడు జన్మించె, నిరుపమాన । దుగ్ధవారాశియందుఁ జం,ద్రుండు
బోలె॥ ౨౫ ॥ (గీ) ధరణి నమ్మేటి కీర్తిప్ర,తాపరుచులు । దిశ
లఁ బర్విన రేపవ,ల్దెలియ లేక । సురుచిరంబుగఁ జక్రము,ల్జోడు
గూడ । వీడ సంశయ మొందు నె,వ్వేళలందు॥ ౨౬ ॥ (గీ) భూ
రివిద్యల కారాజు, భోజరాజు । వీర్యవితరణముల కల, విక్రమా
ర్కుఁ । డుత్తరోత్తరయుక్తిప్ర,యుక్తులందు । జీవసన్నిభుఁ డతఁ
డని, చెప్ప వచ్చు॥ ౨౭ ॥ (గీ) ఆమహీనాథతిలకున, కగ్రసుతుఁడు।
గలిగె బంగారుయాచభూ,కాన్తుఁ డనఁగ । ముదముతోఁ గశ్యపబ్ర
హ్మ, కదితియందు । శక్రుఁ డుదయించినట్లు ప్ర,సన్నయశుఁడు ॥
౨౮ ॥ (సీ) అనఘుఁ డా బంగారు,యాచభూమీశుండు కాశికా
సేతుమా,ర్గంబునందుఁ । బేరైన నాయని,పేటఁ గట్టించి యచ్చ
టవిశాలంబుగా, సత్ర మొకటి । నిర్మించి దానికి, నిండార సగుటూ
రి సీమా న్తరస్థమై, చెలఁగు విన్న । మాలయు జువ్వల,పాళెంబు నా
రెండు గ్రామంబు లిచ్చి ధ,ర్మం బొనర్చె॥(గీ)నింపు మీఱ నాసత్ర మం,
దిప్పటికిని । వచ్చు జనులకు నెపుడు న,వ్వారిగాఁగ।నిచ్చుచుందురు భూ
పాలుఁ, డేర్పరించి।నట్లు భోజనసామగ్రి, యనుదినంబు॥ ౨౯॥(గీ) మఱి
యఁబోలూరి సీమలో,మానితముగ।నొప్పునే కొల్లు పాలములో, నొ
క్క సత్ర । మొకకో నేరు నిర్మించె, నుర్వి దాని । సన్నుతింతురు

దొరవారి, సత్ర మనుచు ॥ ౩౦ ॥ (సీ) వెలయంగ శ్రీకాశి, విశ్వ
నాథస్వామి యాజ్ఞచే నొక భూసు,రాన్వయుండు । కాశికాపురి
నుండి, కర మర్థి నొక దివ్యలిఙ్గంబు గొని వచ్చి, బంగరేచ । విభు
నకు నర్పించి, వెస నీవు లిఙ్గప్రతిష్ఠ సేయు మంటంచుఁ, దెలుప నతఁ
డు । కడు వేడ్కతో మహా,కైవల్యనది పొంత నతివిశాలంబుగా,
నాలయంబు॥ (గీ) రమణఁ గట్టించి యన్నపూ,ర్ణాయుతముగ । వి
శ్వనాథుఁ బ్రతిష్ఠించి, శాశ్వతముగఁ । గాంచనధ్వజ మెత్తించి, క
ట్టిఁ జేసె । మహితగోపురప్రాకార,మణ్టపములు॥ ౩౧ ॥ (క) చి
త్రంబులు శ్రితసురతరు । సత్రంబులు సకలసుకవి, జనసంస్తుతికిం ।
బాత్రంబులు శాత్రవగణ । జైత్రంబులు నమ్మహీశు,చారిత్రంబుల్ ॥
౩౨ ॥ (గీ) అతని పత్నులు పాపమాం,బక్కమాంబ । నాథుతోఁ
గూడ సహగమ,నంబుఁ జేసి । వీరమాతలై వెలసి ర,వ్వీటిలోన ।
వెలయు తద్వంశ్యులకు నిలు,వేల్పు లగుచు॥ ౩౩ ॥ (క) ఆరాజశే
ఖరునకుఁ గు । మారుఁడు ఘనశక్తిచేఁ గు,మారుండు తనూ । మా
రుఁడు సుకుమారుండు కు । మారుండు కుమారయాచ, మహీపతి
యలరెన్॥ ౩౪ ॥ (సీ) పరఁగ వేంకటగిరి,పుర మంతిపురమును ర
చియింపఁ జేసెఁ జి,త్రంబుగాఁగ । రాజవీధుల నెల్ల ర,మ్యంబుగాఁ
జేసి మూలల మణ్టపం,బుల రచించె । విశ్వేశ్వరాన్నపూ, ర్ణేశ్వరీగు
హులకు ముదముతోఁ గట్టించె, మూఁడు తేర్లు । హూణరాజులచే
త, నొప్పుగాఁ దనరాజ్యమునకు నిస్తిమిరారి,సనదుఁ బొందె॥ (గీ)
రమణఁ గట్టించె నన్నస,త్రములు పెక్కు । విప్రులకు దాన మిచ్చె
ను,విత్త మెల్ల । నమరపతిఁ బోలె భోగంబు,లనుభవించె । నతఁడు
సామాన్యుఁడె కుమార,యాచవిభుఁడు॥ ౩౫ ॥ (గీ) పొసఁగ నా
రాజమౌళిప్ర,భుత్వకాల । మందు వేంకటగిరిపుర,మందు సర్వ। విభ

వములు సర్వసంపద, లృద్ధి నొందెఁ । బూర్ణశశిరాక నుదధి
యు,ప్పొంగి నట్లు॥ ౩౬ ॥ (గీ) అమ్మహారాజపుత్రుఁడై, యలరు
నప్పు । తత్ప్రతాపుండు కీర్తివి,స్తారుఁ డాది । రాజసంకాశుఁ డఖి
లోర్వి,రాజచిత్త । హరచరిత్రుండు బంగారు, యాచవిభుఁడు ॥
౩౭ ॥ (సీ) కళ లనారతమును, క్షయము నొందకయున్న శీతాం
శుఁ డీడని, చెప్ప వచ్చుఁ । బ్రమథాధిపతివిరో,ధము గల్గకుండెనా
యంగజు సాటి సే,యంగ వచ్చుఁ । దమి నగమ్యాగమ,నము సేయ
కుండెనా ధనదపుత్రుఁడు తుల్యుఁ,డనఁగ వచ్చు । మధుపల్లవసమా
గ,మము లేకయుండెనా యల వసన్తుఁడు సాటి, యనఁగ వచ్చు ॥
(గీ) జగతి నిమ్మేటి కని జను, ల్వొగడ నెగడె । నక్షయకళుండు
హరభక్తుఁ, డనవరతము । ధర్మపత్నీప్రియుండు వి,ద్వత్సమేతుఁ।
డగుచుఁ జెలువొందు బంగారు,యాచవిభుఁడు॥ ౩౮ ॥ (ఉ) అంచి
తభంగి నానృపతి, న్యాయము దప్పక యుండ విత్తమా । ర్జించి
తదార్జితస్వమున, శిష్టమహీసురభృత్యకోటిఁ బో । షించి సమస్త
ధర్మములు, చేసి యశంబున ధాత్రిఁ బూర్తిగా । వించి నిర
న్తరం బనుభ,వించెఁ బురందరతుల్యభోగముల్॥ ౩౯ ॥ (క) ఆ
రాజశేఖరునకుఁ గు । మారుఁడు జనియించె రాజ, మాన్యుఁడు
మహిభృ । ద్వీరుఁడు వెలుగోటికుల । క్షీరపయోరాశిపూర్ణ,సిత
కరుఁ డగుచున్॥ ౪౦ ॥ (క) శర్వాంశసంభవుండు న । ఖర్వమ
హాశక్తిధరుఁడు, గాన నతని నీ । యుర్వీశు లెల్లఁ బొగడిరి । స
ర్వజ్ఞకుమారయాచ,జనపతి యనుచున్॥ ౪౧ ॥ (క) కాముఁడు
సుందరులకు రణ । భీముఁడు శత్రువుల కెల్లఁ, బెంపలరంగా । సో
ముఁడు పౌరజనములకు । రాముఁడు భూప్రజల కాధ,రాధిపుఁ డర
యన్॥ ౪౨ ॥ (సీ) తన కీర్తిభామినీ,ధమ్మిల్లమున కిందుకళ చా

రు కేతకీ,దళముగాఁగ । దన ప్రతాపగ్రీష్మ,తపనరశ్ములకు రోహిత
తురంగుఁడు దాఁపు,డిల్లు గాఁగ । దననిరంతరదాన,ధారాలహరి క
ల పాథోధినాథుండు, భర్త గాఁగ । దనశౌర్యహర్యక్షు,మునకు దు
ర్మదవైరిసంఘంబు ఘనసామ,జములు గాఁగ॥ (గీ) వెలసె నమ్మేటి
లోకైక,విశ్రుతోరు । సుగుణసంపన్నుఁ డనిశంబు, శూలపాణి । క
ధికభక్తుండు సకలవి,ద్యావిదుండు । వరకుమారయాచేన్ద్రుండు,వ
సుధలోన॥ ౪౩ ॥ (సీ) విక్రమార్కుఁడు వీర్య,వితరణసాహసము
లకు విద్యల కెల్ల, భోజరాజు । ఉత్తరోత్తరమహో,యుక్త్యుపన్యా
సంబునందుఁ జర్చింపంగ, నమరగురుఁడు । చటులమీమాంసాది,శా
స్త్రపరిజ్ఞానమందుఁ బరాశర,నందనుండు । శబ్దార్థశాస్త్రప్ర,చా
రంబులందుఁ బాణినిగౌతము లనంగ, వినుతి కెక్కుఁ॥ (గీ) బద్మనా
యకకులవార్ధి,పారిజాత । మఖిలసుజనైకసుచరి,త్రాన్వితుండు ।
సున్దరీకాంతుఁ డీయాతి,సుందరుండు । భోగ దేవేంద్రుఁ డారాజ,పుంగ
వుండు ॥ ౪౪ ॥ (సీ) కాశిగయాప్రయా,గములును మధురబృందా
రణ్యరామేశ్వ,రాదిపుణ్య । దేశము ల్సేవించి, త్రిపథగాముఖపుణ్యన
దులలో నవగాహ,నంబుఁ జేసి । గోభూహిరణ్యాది,గురుదానము
లఁ జేసి యందన్నసత్రము, ల్పొందుపఱిచె । లలి రాధికాకృష్ణు,ల
కుఁ బ్రీతిగా నగ్రహారంబు విప్రుల,కర్థి నొసఁగెఁ॥ (గీ) జెలఁగి బొం
బాయి కలకత్త, చెన్ననగర । హూణరాజులతో సఖ్య, మొనరఁ జేసి ।
వారిచేఁ జాల మన్నన,ల్వడసి పెక్కు । బిరుదు లంది వెలింగె నా,నరవ
రుండు॥ ౪౫ ॥ (సీ) వెలయ వేంకటకవి,విరచిత రామాయణాంధ్రకావ్యము
విని,హర్ష మొంది । సత్కృపతో జరీ,శాల్వలు కాంచనమయహారము
లు బహు,మతి యొనర్చి । మారేళ్ల సీమలోఁ, బేరైన పెదగు పల్లా
ఖ్యగ్రామంబు బగ్ర,హార మిచ్చె । బ్రహ్మకైవర్తపు,రాణంబులోఁ గృ

ష్ణజన్మఖండము కవి,జనులు మెచ్చ॥ (గీ) నమ్మహాకవిచేతనే, యం
చితముగఁ । దెనుఁగు సేయించి వేయాల్లు, ధనము హేమ । భూ
ష లిచ్చి రాధాకృష్ణ,పుర మనియెడు । నగ్రహారంబులో ద్వాద,
శాంశ మొసఁగె ॥ ౪౬ ॥ (ఉ) రాజితకీర్తి సర్వజన,రంజనుఁ డా
నరనాథుఁ డొక్కఁడే । రాజనఁ జెల్లుఁ గాకితర,రాజులు రాజులె
శక్రచంద్రము । లా జనుపేరు దాల్చుటక, రంబు నిరర్థక మెట్టు ల
న్న ఘూ । రాజి నొకండు పుణ్యజన,హంత్ర యొకండు నిశాటుఁ డా
రయఁగ॥ ౪౭ ॥ (గీ) ద్విజవరేణ్యులచే జగ,ద్విశ్రుతముగఁ । బె
క్కు మఖములు సేయించి, పెంపు వడసెఁ । బుడమి వేల్పులకును
వేలు,పులకుఁ బెక్కు । గ్రామము లొసంగె నమ్మహా,రాజవరుఁడు॥
౪౮ ॥ (గీ) అమ్మహారాజశేఖరుం, డమితయశుఁడు । లీలతోసర్వ
సామ్రాజ్య,మేలుచుండి । వరుసగా సప్తసన్తాన,వంతుఁ డగుచుఁ ।
దనరె భువిలోన రెండవ,ధాత కరణి॥ ౪౯ ॥ (క) అం దగ్రసుతుఁ
డు రాజపు । రందరుఁ డనఁ బొగడు గనెఁ బు,రందరకరిరా । ట్కుం
దేందుయశుఁడు సుగుణా । నందుఁడు గోపాలకృష్ణ, నరపతి యల
రెగ॥ ౫౦ ॥ (క) మును కశ్యపుచే నింద్రుఁడు । ననిమిషపదమం
దుఁ బోలె, నటు జనకునిచే । ఘనవేంకటగిరిసింహా । సనమం ద
భిషిక్తుఁ డయ్యె, సంభ్రమ మెసఁగఁ॥ ౫౧ ॥ (గీ) శ్రవణరహితుం
డు కోలవి, సంబు గల్గు । వాఁడు పాండుర దేహంబు, వాఁడఁ
టంచు । నురగపతి రోసి మేదినీ,తరుణి ప్రీతి । నమ్మహారాజు భుజ
దండ, మాశ్రయించె॥ ౫౨ ॥ (గీ) ఇంద్రుఁ డమరావతీపురం, బేలి
నట్లు । శ్రీదుఁ డలకాపురంబు ర,క్షించి నట్లు । గరిమ నారాజు
వేంకట,గిరిపురంబు । పాలనము సేయుచుండు న,పారయశుఁడు ॥
౫౩ ॥ (గీ) శాలివాహనశకమందు, శశివసుగగ । నాష్టసంఖ్యలు

గల పార్థి,వాబ్దమందుఁ । బ్రకటితంబుగ వేంకట,సుకవిచేత । నీ కృతి రచింపఁ జేసె నా,లోకవిభుఁడు॥ ౫౪ ॥ (చ) వితతరసంబు లుగ్గ లిడి, పెంచి ధ్వను ల్మఱి వృత్తిరీతులు । న్గతురత పాకము ల్బ్రచిర,శయ్యలు చక్కఁగఁ దెల్పి నాల్గలం । కృతుల నలంకరించి తగ, నీ కృతికన్యను గృష్ణయాచభూ । పతికి నొసంగె వేంకటవి,పశ్చిదప శ్చిమఁ డంచితంబుగన్॥ ౫౫ ॥

(*) షష్ఠ్యంతములు. (*)

(క) ఏవంవిధగుణగణసం । భావితునకు భావజాభ,భవ్యాకృతికి। న్సేవితగౌరీవరల । క్ష్మీవరునకు దీనలోక,చిన్తామణికిన్॥ ౫౬ ॥ శ్రీ వెల్గోటికులాంబుధి । జైవాతృకునకు నృపాల,జనమాన్యునకు । న్దేవాధిపసహా‍శమ । హావిభవసమన్వితునకు,నమితయశునకున్॥౫౭॥ అక్షీణవీర్యునకు జన । రక్షణచతురునకు రాజ, రాజసమధనా । ధ్యక్షునకు శౌర్యజిత హ । ర్యక్షునకు నితాన్తఘనద,యాదక్షునకున్॥ ౫౮ ॥ ఆర్యనుతచర్యునకు। గ్రీష్మార్యమసమ తేజునకు సు,ధాంబుధిసమ గాం । భీర్యునకు శక్రసన్నిభ । శౌర్యునకు మహాసుమేరు,సమధైర్యునకున్ ॥ ౫౯ ॥ అతులప్రభావునకు యశో । వతలీలామదనునకుఁ బ్రవర్ధితభాగ్యా । న్వితునకు జననుతునకు బుధ । హితునకు గోపాలకృష్ణ, యచేంద్రునకున్ ॥ ౬౦ ॥

(వ) అభ్యుదయ పరంపరాభివృద్ధి యగు నట్లుగా నాయొనర్పం బూనిన శ్రీ శిశుపాలవధ మహాకావ్యంబునకుఁ గథాప్రారంభం బెట్టి దనిన ॥

(*) కథా ప్రారంభము. (*)

(శా) శ్రీనాథుండు జగన్నివాసుఁ డగు శ్రీ,కృష్ణుండు లోకావన । ధ్యానాసక్తత శ్రీసమృద్ధవసుదే, వాగారమందు న్సుఖా । సీ

నుండై దివి నుండి వచ్చు జటిల, శ్రేష్ఠు న్విలోకించె భా । షానేత్రుంగ
జుఁ గాయకాంతివిజితాం, చచ్ఛారదున్నారదున్॥ ౭౧ ॥ (మ) చె
లువొప్పన్ దిననాథయానము తిర, శ్చీనంబు వైశ్వానరో । జ్వలయా
నం బది యూర్ధ్వగం బహాహ స, ర్వవ్యాపియై యీసము । జ్వ
లతేజం బిటు క్రిందుగాఁ బడియెడి, న్జచింప నేమంచు నా । కు
లత న్జూచుచు నుండి రప్పు డచటం, గొల్వున్న వారందఱున్॥ ౭౨॥
(చ) తొలుత రుచిప్రతానమని, తోడ విభావితరూప మాటచే । వ
లనుగ దేహ మంచుఁ బిద, ప న్నవిభక్తతరాంగమాటచేఁ । దలఁపఁ
గఁ బూరుషం డనియుఁ, దద్దయు నిశ్చితమైన యవ్వేలుం । గల
వడ నారదుం డని ము, రారి యెఱింగెఁ గ్రమక్రమంబునన్॥ ౭౩॥
(వ) మఱియును ॥ (ఉ) ఘూరివినీల నీరదము, ముంగలఁ జూడఁగ
నయ్యో సాంద్రసీ । హార పటీర హార నిచ, యాకృతి నమ్ముని శేఖ
రుండు సొం । పారఁగఁ దాండవోత్సవము, నం దిభచర్మము మే
నఁ దాల్చి నిం । డారఁగ భూతిలిప్తతనుఁ, డై కనుపట్టు పురారి కై
వడిన్॥ ౭౪ ॥ (మ) శరదిందూస్రచయాభుఁడై మిగుల రం, జత్కాం
జ కింజల్క పుం । జరుచిస్ఫీతజటాచ్ఛటాకలితభా, స్వన్మౌళియై మౌని
శే । ఖరుఁ డొప్పె స్తుహినస్థలీరుహవిషా, కస్వర్ణశోభామనో । హ
రవల్లీప్రతతీయుతోన్నతతుషా, రాద్రి న్విడంబించుచున్॥ ౭౫ ॥ (చ)
అతులనవామ్బుధచ్ఛవిమృగా, జినబద్ధవలగ్నుఁడై సము । ద్యతకపిశో
రుమాంజియుతుఁ, డై శశితోఁ దుల దూఁగు మేనితో । వితతసువర్ణ
సూత్రపరి, వీతవినీలవిశాలచేలుఁడై । చతురత నొప్పు సీరి క్రియ,
సంయమి గన్గొన నయ్యె నయ్యెడన్॥ ౭౬ ॥ (చ) అనుపమమైన తే
యరుచి, రాంగరుహాయత హైమమేదినీ । జనితవిపాకవల్లిచయ, సం
భవతన్తుకృతోపవీతుఁడై । ఘనహిమజాలశుభ్రుఁడగు, కంజభవప్రి

యపుత్రుఁ డొప్పె సం । జనితతటిల్లతాకలిత,శారదనీరధరంబు చా
డ్పునన్ ॥ ౬౭ ॥ (చ) కలితమృణాళఖండసిత,గాత్రవిలగ్ననిసర్గ
కృష్ణసా । రలలితసూక్ష్మలోమచయ,రమ్యసమగ్రచమూరుకృత్తిచే ।
వెలసె విరించినందనుఁడు, పృష్ఠగతాస్తరణంబుచేత న । బ్బలరిపు
వాహనంబయిన, వారణరాజువోలె నత్తఱిన్ ॥ ౬౮ ॥ (మ) న
లువొప్ప న్ముని సంతతక్షుభితవీణాబద్ధతంతుక్షతో । జ్జ్వలదంగుష్ఠ
నఖాంశుభిన్న మగుటం, జారూల్లసద్విద్రుమం । బులచే ముంగల
నర్ధభాగము దగం, బూరించి నట్లున్న యయు । ల్లలదచ్ఛస్ఫటికాక్ష
మాలికను గేలం బూనియొప్పె న్మహిన్ ॥ ౬౯ ॥ (సీ) అనిలసమా
ఘాత,మున నసంకీర్ణంబుగా ననురణనాత్మ,క స్వరంబు । నిగుడఁ
జేయుచుఁ బ్రతి, నియతసంఖ్యా వ్యవస్థితఘన శ్రుతిచయా, న్వితము
లైన । షడ్జాదికములగు, సప్తస్వరంబులఁ బ్రస్ఫుటీకృతములై, పరఁ
గు నట్టి । షడ్జాదికాపర,స్వరసంఘభేదత్రయారోహణావరో, హ
ణపరిక్ర॥ (గీ) మప్రభేదంబు గల మహా,మహతి యనెడు । వీణ న
టు సారెసారెకు, వేడ్క మీటఁ । గనుఁగొనుచు భూరితేజః ప్ర,
కాశితాశా । లాశుఁడై మౌని హరి డాయ, సరుగుదెంచె॥ ౭౦॥
(మ) ఘనత న్వెంబడి వచ్చు వేల్పుల నతుల్, వైకొలు గావించి
పె । ల్చన వారిం దగ నిల్పఁ బంచి తటిక్షో, సర్వార్థసందర్శియా।
మునివర్యుండు నిశాటదర్పదళనా,మోదుండు శ్రీకృష్ణుఁడు । న్ననగా
రాత్రినికేతనాభమగు స్థానం బతిఁజేరె న్మహిన్ ॥ ౭౧ ॥ (గీ) ఇన
సమ ప్రభుఁడైన యమ్ముని పదంబు । లవని సోఁకక మున్నె జ.నా
ర్దనుండు । గట్టుపై నుండి లేచు మేఘంబు కరణిఁ । బీఠమునసుండి
లేచె సం,ప్రీతి మెఱయ॥ ౭౨॥ (క) అమితప్రయత్నమున ను । న్నమి
తానమదురుఘనాహి,నాథునిచే సంత్ర । మమునఁ గ్రింద ధృతంబగు।

క్ష్మపై హరి మోప్రిలఁ దపసి, చరణము లిడియెన్॥ ౭౩॥ (మత్తకోకిల)
ఆదిపూరుషుఁ డచ్యుతుం డఖిలాంతరాత్ముఁడు కృష్ణుఁ డ । ర్ఘ్యాది
పూజలఁ బూజ్యుఁడైన మహాత్ము నారదమౌని న । త్యాదరంబునఁ
బూజఁ జేసె మహామతు ల్సతపోధనుల్మోద మొప్పఁగ రాఁదలంప
రే పుణ్యవంతుల యిండ్లకున్॥ ౭౪॥ (చ) అనఘచరిత్రుఁడైన మునినంబు
జనేత్రు సభాజను ల్ప్రిమాం । జనకుధరంబుల న్బలెఁ బ్రసన్నతఁ గ
న్గొను నంతలోఁ జిరం । తనముని కృష్ణుఁ డాత్మశయదత్తవరాసన
మందు మౌనివ । ర్యుని దన కాభిముఖ్యముగ, నుండఁగఁ జేసెఁబ్రసం
న్నవక్త్రుఁడై॥ ౭౫ ॥ (గీ) ఘనమహానీలరుచియైన, కంసరిపుని । ప్రో
ల విష్టరమున నున్న, మునివరేణ్యుఁ । డపరసంధ్యకు నెదుటఁ బూ
ర్వాద్రినున్న । ధవళకిరణుని శోభను, దస్కరించె॥ ౭౬ ॥ (గీ) అపు
డు యజ్వప్రియుండైన, హరి ప్రసన్నుఁ । డైన మునిపతిఁ బూజించి,
హర్షమొందె । సాధులనుబరివస్యచే, సంగ్రహింపఁ । గోరుదురు
గాదె సతతంబు, సూరిజనులు ॥ ౭౭ ॥ (గీ) తాపసేంద్రుఁ డశేష
తీర్థోపహృతము । లఘువినాశసమర్థంబులైన కుండి । సలిలము
లు పాణిచేఁ బట్టి, శౌరి మీఁదఁ । జల్లె హరియు నతాస్యుఁడై, సంగ్ర
హించె॥ ౭౮ ॥ (క) ముని యనుమతి గొని నవఘన । తనుఁడగు కృష్ణుఁ
డువసించె, దపసియవరా । సనమున నది యపు డొప్పెను । ఘననీల
ఫలద్రుకలిత, కనకాద్రిక్రియన్॥ ౭౯ ॥ (చ) చెలువుగఁ గాఁక నార్చిన
పసిండి జిగిం దుళకించు వల్వయుం । గలయఁగ నిండు చందురుని, కం
దువఁ బోలిన మేని చాయయుం । గలిగి మనోజ్ఞవేషుఁడగు, కంజదళా
క్షుఁడు చూడ నవ్యో సం । కలితవిశాలబాడబశిఖాయుతచారుప
యోధి చాడ్పునన్॥ ౮౦ ॥ (చ) బలరిపునీలతుల్యరుచి, భాసితశౌరితనుప్ర
భాళిసం । వళితములైన నారదునివప్పురుచుల్విలసిల్లె రాత్రియం ।

దలరు చలన్మహీరుహద, ళాంతరగోచరశీతధామరో । చుల క్రియ న
ప్డు చూపఱుల, చూడ్కులకుం గడు విం దొనర్చుచున్॥ ౬౧ ॥ (చ)
ఘటియుఁ బ్రఫుల్లనూతనత, మాలసుమోపమకాంతిరాజిచేఁ । బరువ
డి సప్తపర్ణసుమ, పాండుమరీచులచేఁ బరస్పర । చ్ఛురితవినిర్మలద్యుతు
ల, సొంపు వహించిరి యేకవర్ణులై । హరియుమునీంద్రుఁ డర్క
తన, యాన్వితగాంగజలంబు కైవడిన్॥ ౬౨ ॥ (మ) లయకాలప్రతి
సంహృతాత్ముఁడగు నే, లక్ష్మీశు సత్కుక్షిలో । రయ మార న్నవి
కాసత న్భువనము, ల్రాజిల్లు నక్కుక్షిలో । నియతిం దాపసరాట్స
మాగమభవో, న్నిద్రోరుసంతోషసం । చయము ల్మిక్కిలి దుర్వహం
బు లగుచున్, సాగ న్మహాభారమై॥ ౬౩ ॥ (చ) దినకరునిం బలె
న్విశద, దీధితిమైన తపస్వివర్యునిం । గనుఁగొనిసమ్మదంబున వికాస
ము నొందుటఁ జేసి ప్రాప్త నూ । తనరుచి గల్గు నేత్రములు, దా
ల్చిన కృష్ణుఁడు పుండరీకలో । చనుఁ డను ప్రస్ఫుటాహ్వయము, స
త్యముగా నొనరించె నత్తఱిన్॥ ౬౪ ॥ (వ) అప్పుడు॥ (ఉ) ఆవ
సుదేవపుత్త్రుఁడు మ, హాగుణశాలి విసారిశుభ్రదం । తావళిదంభశీత
కిర, ణాంశులచేత స్వభావశుభ్రసు । శ్రీవృతగాత్రము న్నితిమ, చేఘ
నసౌధము నట్ల చాల సం । భావన సేయుచు న్మిస్మితస, ముంచితవా
క్యముచేత నిట్లనున్॥ ౬౫ ॥ (చ) అనఘశరీరధారులకు, నద్భుతవైఖరి నీదు
దర్శనం । బనిశము మూఁడు కాలముల, యందును బాత్రత నొంది యుం
డునె । ట్లనిన నఘుం బడంచు నిపు, డాయతియందును భద్రహేతు
వౌ । ననుపమపూర్వపుణ్య విభ, వాధికతన్ గృత మయ్యెఁ గావు
నన్॥ ౬౬ ॥ (మ) అపరిచ్ఛిన్నసహస్రరశ్మియగు న, య్యంభోజమి
త్రుండు వి । ష్టపముం దేతమము న్హరించుటకుఁ దా, శక్తుండు గాఁ
డయ్యె న । వ్విపులాజ్ఞానతమంబు మీ యగణితా, విర్భూతతేజంబు
ల । న్నిపుణత్వంబునఁ బోవు దూరగతమై, నిర్మూలమై తాపసా॥

౪౭ ॥ (సీ) అనఘాత్మ ప్రజలకు, నతిశుభకారి సుపాత్ర నిక్షిప్తని,ర్వ్యసనచిత్తుఁ । డగు సృష్టికర్తచే, ననిశంబు ధనసంపదలకును బోలె వే,దంబులకును । గర మర్థి దానభో,గములచే వ్యయ మందుఁ బరఁగ నామ్నాయంబు,వలన మఱియు । నానంత్యమునఁ జేసి, యక్షయుండగు నీవు నిక్షేపముగ ధాత్రి,నిర్ణయింపఁ॥ (గీ) బడితి వజపుత్ర నీదృష్టి,పాతమున నె । యతికృతార్థుండ నైతి నే,నైన నీదు। గురుతరోక్తులు నాలింపఁ, గోరినాఁడ । శ్రేయమందు నెవ్వాఁడు సం,తృప్తి నొందు॥ ౪౮ ॥ (వ) అని యిట్లు ప్రియవచనంబులు పలికి యాగమనప్రయోజనం బడుగువాఁడై వినయంబున నమ్మునీంద్రునిం జూచి మహాత్మా నిస్పృహుండవైన నిన్నాగమనప్రయోజనం బెయ్యది యని యడుగుటది మిక్కిలిధార్ష్ట్యం బగు నైనను సముదితాత్మగౌరవంబును శ్లాఘ్యంబు నగు భవదీయాగమనంబె మాకు ధార్ష్ట్యంబు నిచ్చుచున్న దని పలికిన నమ్మురారి వచనంబు విని నారదుండు పురుషోత్తమా నిస్పృహుండ వని నీవు వచింప నర్హంబు గాదు పరమయోగుల కైన నీవు సాక్షాత్కరణీయుండ వట్టి నిన్ను సందర్శించు టదియె మాదృశులకుఁ బ్రయోజనం బింతకంటెఁ నన్యం బెయ్యది గలదు॥ (సీ) సముదీర్ణవిషయవాం,ఛాప్రతిరోధకం బత్యుగ్ర మగుట జ,నాళిచేత । నత్యంతదుర్గమం,బైన మోక్షపథంబు నొందిన సుమనస్వి,బృందమునకు । ననపాయసంశ్రయం,బైన ప్రాప్యస్థాన మగు దీవు పూర్వజ్ఞు,లైన మునులు । నిగృహీతచిత్తులై, నెగడు యోగులచేత నధ్యాత్మదృష్టిచే, నధికయత్న॥ (గీ) మున గృహీతునిఁగా సర్వ,భూతమయునిఁ । గాఁ బ్రకృతికంటెఁ బరునిఁగా, ఘనపురాణ । పురుషునిఁగ సర్వసాక్షిఁగా, భూతములకు । నీశ్వరునిఁగా నెఱుంగుదు, రీశ నిన్ను॥ ౪౯ ॥ (వ) అని యిట్లు భగవంతుని నిర్గుణస్వరూపంబు వినుతించి ప్రస్తుతోపయోగిత్వంబున సగుణంబు నాశ్రి

యించి వెండియు నిట్లనియె॥ (గీ) పరఁగ లోకత్రయైకస్థపతివి నీవు । గానలీలాసముద్ధృతక్ష్మాతలంబు । చారుభుజగలోకమునకునాచ్ఛాదనముగఁ । జేసితి వహీశ్వర స్తంభశిరములందు ॥ ౯౦ ॥ (తరల) అరయ నీవు నరావతారుఁడ, వయ్యు సంసృతినాశకృ । ద్వరగుణంబుల నెల్ల వారి నధఃకరించితి వట్టి నీ । గురుతరాద్యపురాణమూర్తిని, గూఢసన్మహిమంబు లె । వ్వరు నుతింప సమర్థు లిద్ధరఁ, బద్మపత్రనిభేక్షణా॥ ౯౧ ॥ (గీ) గహ్వరీభార మడఁప నాకమున నుండి । యవతరించితి వీవు మహానుభావ । కుక్షినిక్షిప్తనిఖిలలోకుండ వగుట । నంతకంటెను భూభార మధిక మయ్యె ॥ ౯౨ ॥ (మ) క్రమ మొప్ప న్శిశుపాలకంసముఖలోకద్రోహులన్ భూరితే । జమునం జంపుట కీవు భూతలమునన్, జన్మింప వేని న్మహా । త్మ మహాయోగులు యోగదృష్టి నెపుడు, న్దర్శింపఁగా లేని ని । న్విమలు న్మాదృశచర్మచక్షువులకు, న్వీక్షింప నెట్లయ్యెడిన్ ॥ ౯౩ ॥ (గీ) విశ్వవల్లభ దుర్మద, పీడితమగు । నీజగముఁ బ్రోవ దక్షుండ, వీవె కావె । పటుతమసాంద్రమలిననభంబు గడుఁ బ్రకాశముగఁ జేయ రవి దక్కఁ, గలఁడె యొరుఁడు॥ ౯౪ ॥ (గీ) హరి మృగప్రాయులైన కంసాదినృపులఁ । జంపుటది యొక్క ఘన మని, జనులు నిన్నుఁ । బొగడుదురు కాఞ్చనాక్షప్రముఖనిశాట । కరినిహంతకు నీకది, గహనంబు॥ ౯౫ ॥ (వ) ఇట్లు స్తుతివాక్యంబులచేత హరి నభిముఖుం గావించుకొని యాగమనప్రయోజనం బెఱింగించుటకు నుపోద్ఘాతంబుగా వెండియు నిట్లనియె॥ (సీ) జగదేకవల్లభ, విగతశ్రముండవై క్రమమున నీవు దుర్జనుల నెల్ల । నరసి చంపుటకు నీయంతన నీవె ప్రవృత్తుండ వైతివి, వివిధగతుల । నైన నేకాన్తంబు, నందు నీతోడ భాషింపఁగఁ గోరు నా చిత్త మిపుడు । చతురత నన్ను వాచాలునిఁగాఁ జేయుచున్నది గావున, నోయుపే

ద్రి॥ (గీ) యిన్ద్రిసన్దేశమున జన్మహితమునైన । వచన మచిరం బుగా విన్నపం బొనర్తు।నింద్రకార్యధుర్యత నొంది, మొసఁగు నీవు।పి తితో దాని నంతయు, విన్గఁగవలయు॥౯౬॥(చ) విమతులచే నొకింతయు ను, భీతి నెఱుంగని వాఁడు సూర్యతే । జమున వెలుంగు వాఁడు దితి, జాతుఁ డొకండు గలండు వాఁడొగిన్ । గోమరుగ నింద్రశబ్దమున,కుం గల యర్థ మడంచి సంతతం । బు మహితుఁడై హిరణ్యకశిపుం డను పేరఁ జరించు నిత్యమున్॥ ౯౭ ॥ (చ) పరఁగ సమత్సరుం డగు టం, వాఁ డసురుం డను దారుణాఖ్యకున్ । ధరఁ బ్రథమాభిధేయత ను, దాల్చె మహాబలుఁడైన వానిచేఁ । జిరగతి దేవతాతతుల, చిత్త ములందు మహాభయంబు సు । స్థిరముగ నించఁగాఁ బడియెఁ, జె ప్పెడి దేమి తదుగ్రకృత్యముల్॥ ౯౮ ॥ (చ) హరియుమహాశియుత్ను లు ది,శాధిపులైనను వారి వీటిలో । నరయక రాగసంహృతము,లై తమ యంతనె సర్వసంపదల్ । స్థిరముగ రాక్షసేంద్రుని భ,జించెఁ దదాదిగ సంప దల్పసుం । ధర నతిచంచలంబు లని, తద్దయు నాడి క గాంచె నెంతయున్॥ ౯౯ ॥ (ఉ) నాకులు దైత్యు ధాటికి మ, నంబున భీతిలుచు న్స్వరూపశో । భైకఫలంబులైన నగ,రాదులకుం బటు శస్త్రకోటికి । స్వీకబలాలి కాయసవి,నిర్మితకంచుకచాపపా ళికి । స్తోకత సంవిధానములు, శూరులు చేసిరి పుష్కలంబుగన్॥ ౧౦౦ ॥ (తరల) భువనసంచరణైకశీలుఁడు, భూరిసంపద కాశ్ర యుం । డవు నిశాచరనాథుఁ డేదిశ, కర్థి నేగుఁ దదాశకు । ద్వివి జవర్యులు మౌళి బద్ధమ,ణిగళత్కరయుగ్ములై । యవిరల స్పృహ మూఁడు సంధ్యల,యందు మ్రొక్కుదు రెప్పుడున్ ॥ ౧౦౧ ॥ (చ) వితతసటాచ్ఛటానిలవి,భిన్నఘనంబగు భూరినారసిం। హతనువు దాల్చి ముగ్ధలల, నాంచదురోభవసంగభంగురా । యతనఖరంబుల న్నునర,

మఱ సేతుణ నీవు వ్రేల్మిడిన్॥ ౧౦౨ ॥ (మ) ఘనుఁ డా దైత్యుఁడు
భూరిదర్పభవదోఃకండూతి సైరింప లే । క నితాంతస్పృహ వెం
డి నిర్జరులతోఁ, గయ్యంబు గావింప దే । వనివాసక్షతరక్షణం బ
గుచుఁ గ్రవ్యాద్ఘోరరూపంబుతో । దనుజుండై జనియించె రావణుఁడ
నా, దైత్యాన్వయస్వామియై॥ ౧౦౩ ॥ (వ) మఱియు నా రావణుం
డు త్రైలోక్యాధిపత్యంబుగోరి యత్యంతోత్సాహంబువలనఁ దన ద
శమశిరంబు ఛేదింపం దలంచి యిష్టసాహసుండు గావునఁ దన యి
చ్ఛకుం దగిన యీశ్వరవరంబును విఘ్నంబునుం బోలె నుత్ప్రేక్షించె
నదియునుం గాక॥ (గీ) లీలఁ గైలాసగిరిని జలింపఁ జేసి । చలన
సంభ్రమత్రస్తతుషారశైల । కన్యకాస్వయంగ్రాహసుఖంబుచేత ।
శివుని వరదానమునకు నిష్కృతి యొనర్చెన్॥ ౧౦౪ ॥ (చ) ఘన
బలశాలియైన దశకంఠుఁడు శక్రుని మీఁద నల్గి త । ద్వనమును బెల్ల
గించె మఱిఁ దత్పుటభేదన మడ్డగించె న । య్యనువున రత్నముల్గొ
నియె, నచ్చరల న్జెఱఁ బెట్టె నీగతిన్ । బనివడి రేపవ ల్దివిజు, పద్రవ
మథిన్ నొనర్చెన్ బల్విడిన్॥ ౧౦౫ ॥ (చ) తలఁప దశాస్యుచేత నను,
ధావితుఁడై యనిలో బలాంతకుం । డలికి పలాయితుం డగుచు, నభ్ర
మునాథసలీలయానము । ల్దలఁపఁడు వార్ధిఁ బుట్టిన చలద్ధయచిత్ర
పదక్రమంబునుం । దలఁపఁడు కేవలం బనుదినంబుఁ బ్రశంస యొన
ర్చుణ శీఘ్రతన్॥ ౧౦౬ ॥ (గీ) కరమధీరలోచనుఁడగు, కౌశి
కుండు । తపనసముఁడైన దైత్యుని, దర్శనంబు । సేయఁ జాలక
కాంచనశిఖరిగుహల । నొదిగి దినములు గడుపుచు, నుండు ననఘ॥
౧౦౭ ॥ (చ) కలితబృహచ్ఛిలాకఠిన, కంఠవిఘట్టన జాతపా
వకో । జ్వలకణజాలమౌటనవి, షహ్యతరం బగు విష్ణుచక్ర మా । ఖి
లదనుజాన్వయప్రభుని, కంఠమునం దతిమోఘ మయ్యెఁ గే । వలభువ
నైకభర్తయయి, భాసిలె వాఁ డధికప్రతాపుఁడై॥ ౧౦౮ ॥ (సీ.)

మఱియు నద్దైత్యుండు, మదమునఁ గరిఁ బోలెఁ జతురత నిర్భిన్న,
శంఖుఁ డగుచుఁ । గలుషితంబు నిరస్త,గాంభీర్యము నపాస్తగురుపు
ష్పకంబగు, గుహ్యాకేంద్రు । మానసంబును జాల, మథితంబుగాఁ జే
సె నదియును గాక జ,న్యంబులందు । వరుణదేవుని చేతఁ,బ్రహితం
బులైన దుర్దమనాగరాజపా,శములు దనుజ॥ (గీ) వల్లభసరోష
హుంకార,భయదరవము । చేత వ్యావర్తితంబులై, చిత్తమందు।సా
ధ్వసము గూరఁ గ్రమ్మఱ, జవమునఁ జని । ముట్టి పాశిగళంబునఁ,
జుట్టుకొనియె॥ ౧౦౯ ॥ (చ) చెలువుగఁ జాపదండము ర,చింపఁగఁ
గోరి దశాననుండు ని । చ్చలు యమవాహనంబయిన, సైరిభరాజవి
శాలశృంగమం । డల మటు వెల్లగింప నది, తత్పృథుభారము లేక
యుండియుం । జెలువఱి వ్రీడ నొంది వగ,చేఁ దలయెత్తక యుండు
నెప్పుడున్॥ ౧౧౦ ॥ (గీ) అనఘశుచికాలమందైన, నధికభీతి। న
ర్కుఁ డసమగ్రకరముల, నంటి కొనుచు । విమలశీతలఘర్మాంబు,
బిందుమౌక్తి । కంబుల నలంకరించుఁ ద,త్కమలముఖుల ॥ ౧౧౧ ॥
(చ)అలఘుకళాసముద్రుఁడు శ,శాంకుఁడు దైత్యుని యింట రేపవ।ల్గా
లుచు మానినీప్రణయ,కోపము దీర్చుచు రాగసంపద।ల్దలకొనఁజేయు
చు న్రతివి,లాసము నేర్పుచు సంచరించు న।వ్విలసనశీలుఁ డౌ దనుజ,వీరు
నకు న్నిశి నర్మమిత్రుఁడై॥౧౧౨॥ (తరువోజ)అతిదురహంకారుఁ,డగుద
శాస్యుండు వితతవిలాసినీ,విభ్రమార్థంబు।తతమతిఁ జెవులకు, దంతపత్రి
కలు హితముగా రచియింప, నిచ్చఁ దలంచి।ప్రతి లేని బలమున, భాసి
ల్లు విఘ్నపతి దంతమొక్కటి,బలిమిమైఁ బెఱికె । నతఁ డేకదంతుఁడై,
యందున నలరె జతనుగా నది వెండి, జనియింప దయ్యె॥౧౧౩॥ (మ)
అవరోధప్రమదాంబరోచ్చలనసు, వ్యక్తాంగుఁడై యుండి త । ద్ధవళాక్షి
స్ఫురదూరులోలఘననే,త్రశ్రేణియా వాని కా । ప్తవయుండైన సమీరు
షేననపరా,ధస్పర్ధబద్ధామరుల్ । స్తవము ల్సేసి విముక్తులై చనిరి స్వ,

స్వస్థానము ల్చేరఁగన్॥౧౧౪॥(గీ) జనతిరస్కారియగు వాని, సత్ప్రి
తాప । మహిమచే ధిక్కృతుం డయ్యె, దహనుఁ డాధి । చేఁ గృ
శింపుచు బాష్పము, ల్చిలుకరించి । ద్విగుణముగ ధూమపటలంబు, వి
స్తరించె॥ ౧౧౫ ॥ (వ) మఱియు నత్యుగ్రతేజుండగు రావణుని సే
వించుటకు సర్పంబులు స్వకీయంబైన పరమర్మభేదకద్విజిహ్వతాదోషం
బుపరిత్యజించి యజిహ్వగమనంబులైన సకర్ణవర్గంబులచేత నిజభుజం
గత్వంబు భజింపఁ బడ దయ్యె నదియునుం గాక॥ (చ) విపులతదీ
యవారణవిభిన్నవిశాలకటంబు లొటచే । నుపరతదానధారలయి,
యోడి దిశేభము లుక్కి పట్లకున్ । జపలతఁ బాసి యచ్చటనె, సం
తతము న్వసియించి నందునన్ । విపులదిశాగజంబులను, పేరది సా
ర్థక మయ్యె వానికిన్॥ ౧౧౬ ॥ (మ) కుసుమాస్త్రజ్వరతాపతప్త
మగు ర, క్షోభర్త నెమ్మేనికిన్ । వ్యసనాత్యుష్ణములైన దైత్యకుల
ర్యాడ్బందీకృతేంద్రాంగనా । శ్వసితోరు శ్వసనప్రచారములచే, సౌ
ఖ్యంబు వాటిల్లిన । ట్లసమానందము గల్గ డెప్పుడు పటీ,రాంచద్ధవి
త్రంబులన్॥ ౧౧౭ ॥ (మ) అనిశంబున్ ఋతువుల్సమగ్రఫలపు,ష్పా
ఢ్యంబులై బత్తిసం । బును హేమంతము సన్మనోజ్ఞశిశిరం,బుం దద్వ
సంతేన్దిరన్ । ఘనవర్షర్తుశరత్తులుం గలసివే, డ్కన్ దన్మహాపట్టణం ।
బున వాస్తవ్యకుటుంబిత న్వెలయు నామోదంబు సంధిల్లఁగన్॥౧౧౮॥
(తరువోజ) అనఘాత్మ యజుఁడ వవ్యయుఁడ వనాది వనుపమానబ
లుండ,వైనట్టి నీవు । తను వధించుటకునై, తత్పరత్వమున మనుజలో
కంబున, మనుకులమందు । ఘన రాముఁ డను పేరఁ, గలుగుట యె
ఱఁగి వినయంబుతో సీత, విడువఁడు వాఁడు । పనివడి నూనులై,
పరఁగిన వారు ప్రణుతాభిమానైక, దరివిణులు గారె॥ ౧౧౯॥ (ఉ)
అప్పుడు రామరూపమున, నమిఱాలి నీవు మహాపయోనిధిం । దప్పక
సేతుమార్గమున, దాఁటి యని న్వనితాపహారకున్ । గప్పిన కి

న్కృచే నిశిత,కాండముల న్వధియించి పుచ్చవే । యిప్పుడు తచ్ఛరి
త్రము న,హీనమతిం దలపోయు మచ్యుతా ॥ ౧౨౦ ॥ (వ) మహా
త్మా పరప్రతారణపరుండైన యారావణుం డిప్పుడు శైలూషుండు
రూపాంతరంబునుం బోలె భవాంతరంబు నొంది శిశుపాలుం డను
సంజ్ఞచేతం దిరోహితాత్ముండై యన్యులచేత నతం డెవ్వం డని యె
ఱుంగంబడక వర్తించుచున్నవాం డాశిశుపాలుండు బాల్యంబున భు
జచతుష్టయవంతుండై ముఖంబుచేతం బూర్ణచంద్రప్రతిముండై లో
చనత్రయోపేతుండై యుండు నిప్పు డవి యన్నియు నంతర్హితంబు
లగుటం జేసి తరుణుండై కరాక్రాంతమహీభృద్వర్యుండై యత్యున్న
త తేజంబున సాక్షాత్సూర్యుండై వెలుంగుచున్నవాం డదియునుం గాక॥
(చ) కడిమియదృచ్ఛచే నమర,కర్బురకోటి ననుగ్రహింపఁ గాఁ । గడు
వడి నిగ్రహించుటకుఁ, గతఁడు నేన యటంచు గర్వుఁడై । తడయ
క ధాతృముఖ్యసుర,దత్తవరంబున వీర్యసంపద । ల్వడసిన రావణా
దులను, వాఁడు హసించుచు నుండు నిచ్చలుఁ॥౧౨౧॥(చ) పరఁగ జి
గీషుఁడైన శిశు,పాలునిచేత బలావలేపతఁ । దురుసుగ నిప్పుడు న్జ
గము, తొంటి విధంబున గాసి నొందెడుఁ । వరసతియైన కాంత
వలె, వారక సుస్థిర మాస్వభావముఁ । ధరఁ బ్రతిజన్మ మందవిత,
థంబుగఁ బూరుషు నొందునేకదా॥ ౧౨౨॥ (గీ) అట్లు నిక్రాంత దై
వాజ్ఞుఁ,డైన వాని । యమనికేతనాతిథిని గా,నను పు మీవు । పృథివి క
టు పీడ సేయు శు,భేతరప్ర । చారుల వధించు టది సాధు, సమ్మతం
బు॥ ౧౨౩॥ (గీ) అరివధముచేత ధృత దార్ఢ్య,మైనశక్రు । చిత్త మ
తిసాంద్రపులకశ,చీకుచాగ్ర । ధృత పరీరంభ పీడనో,న్నత సహత్వ ।
మొందుఁగా కిటు మరల న,స్పంద మగుచు ॥ ౧౨౪ ॥ (వ) అనియిట్లు
విన్నవించి సురమునియగు నారదుం డాకాశంబున కుద్గమించి చంద్రుని
కాంతి వహింపుచుండ నప్పుడు చేదిదేశాధీశ్వరుండైన శిశుపాలుని

యం దతిక్రుద్ధుండైన చక్రపాణి వదనంబునందు గగనంబునందుంబోలె
సంతతంబు శత్రువినాశసూచకంబగు నుత్పాతవిశేషంబు భ్రూభంగ
వ్యాజంబున నాస్పదంబు గావించె నయ్యుపేంద్రుం డింద్రసందేశశ్రవ
ణానంతరంబున॥ (గీ) హావముఁ జూడఁ బార్థుఁడు పిల్వ, నంపెఁ
జైద్యుఁ । జంపు మని చెప్పి పుత్తెంచె, జంభవైరి । యెద్ది సేయుదు
నెద్దాని, నిపుడు విడుతు । ననుచుఁ గార్యద్వయాకులుం,డై మురారి॥
౧౨౫॥ (గీ) గగనమున గురుకావ్యాను,గతహిమాంశు । కాంతిని వ
హించి యుద్ధవ, కామపాల । సహితుఁడై రమ్యమగు సభా,స్థల
ముఁ జేరె । వేడ్క మీఱ మంత్రంబు గా,వించుకొఱకు॥ ౧౨౬॥ (క)
నయముగ జగదవనార్థము । ప్రియ మొప్పఁగఁ దత్సభాస్థ,లీవేదిక
పై । నయమున నన్నరవహ్ని । త్రయము ప్రకాశించె భూరి,తర
తేజమునన్॥ ౧౨౭॥ (క) వితతమణిస్తంభంబులఁ । బ్రతిబింబితు
లగుచుఁ జుట్టు,పౌరుషసంఘా । వృతులైన కరణి నొప్పిరి । చతు
రత నమ్ము,వ్వురతివి,శాలవిభూతిన్॥ ౧౨౮ ॥ (సీ) ప్రీతి నుద్ధవ రా
మ,కృష్ణులేయుత్తుంగ హైమపీఠములపై,నధివసించి । రాపీఠముల చే
త, నంచితకేసరికాంతత్రికూటశృం,గములు చాల । నుపమింపఁగా
నయ్యె, నపుడు విచక్షణుండగు హరి యుద్ధవ, హలధరులకుఁ । గా
ర్యద్వయమునకుఁ, గల్గిన విప్రతిషేధంబు దెలిపె వి,శేషయుక్తి॥ (గీ)
మాఘ్యముకుళాగ్రరదనుఁడౌ,మధువిరోధి । వాణి విద్యోతితాంత
స్స్వభంబులైన । సుస్మితంబులచేఁ బరి,శుద్ధమైన । కరణిఁ బ్రస్ఫుట
వర్ణమై,వఱలె నపుడు॥ ౧౨౯॥ (గీ) వరుస మద్వాక్యములు భవ,
ద్వాక్యములకు । నవసరం బిచ్చుటకు నయ్యె, ననఘులార । నలువు
గాఁ బూర్వరంగంబు,నాటకీయ । రమ్యవస్తుప్రసంజనా,ర్థంబు గా
దె॥ ౧౩౦ ॥ (వ) దిగ్జయశీలురైన భీమార్జునాదిభ్రాతలచేతఁ గర

దీకృతసకలమహీపాలుండగు యుధిష్ఠిరుండు మనసాహాయ్యంబు లేక
యేయాగంబు నిర్వర్తించుటకు సమర్థుండై యున్న వాఁడు ప్రవ
ర్ధమానుండగు శత్రుండు పథ్యంబు గోరు పురుషునిచేత నౌదాసీ
న్యంబునఁ జూడం దగిన వాఁడు కాఁడు వృద్ధి నొందుచున్న రోగంబు
ను శత్రుండును దుల్యవృత్తి గల వారని చెప్పంబడుదురు గావున ॥
(సీ) బనరఁ బైతృష్వసే,యుండగు శిశుపాలుఁ డెలమి బంధుం డ
య్యు, ఖలుఁడు వాఁడు । సతతంబు నాకప,కృతి సేయు చుండు న
ట్లయినను వానినే, నరయకుందుఁ । బరఁగ లోకంబును,బాధింపుచు
న్నవాఁ డది నాకు మిక్కిలి, యార్తి నొసఁగెఁ । దవిలి భవన్మత,
శ్రవణపర్యంతంబు నామతం బిది మీరు, నయ మెలపఁ ॥ (గీ) నా
ర్యవర్యు లాలోచించి, కార్యసరణి । దెలుపుఁ డిప్పుడు భువి నెంత,
ధీరుఁడైన । నొకఁడు గావించు మంత్రంబు, ప్రకటితముగ । నర్థ
నిశ్చయసందిగ్ధ, మగుచునుండు॥ ౧౩౧ ॥ (వ) అని యిట్లు కృష్ణుం
డభిధేయసమ్మితాక్షరంబైన వాక్యంబుఁ బలికి యూరకుండె నుత్తమ
పురుషులు ప్రకృతిచేతనే మితభాషులై యుందురు గదా యప్పుడు ॥
(గీ) శాత్రవకృతాపరాధసం,స్మరణజాత । వితతసాంద్రపశ్చాత్తా
ప,విస్ఫురితము । సుదతిబింబోష్ఠచుంబన,చుంచు వగు । నోష్ఠమున
లక్షితుండయి, యొప్పువాఁడు॥ ౧౩౨॥ (గీ) మద్యసేవారుణితఘూ
ర్ణ,మానములును । రేవతీవదనోచ్ఛిష్ట, పావనపుట । యుతముల
గు లోచనంబుల, నొప్పువాఁడు । నురుక్రుధోన్నమితాంగుఁడై, వఱ
లు వాఁడు॥ ౧౩౩ ॥ (గీ) గాఢపరిరంభలోలుప,కామినీస్త । నాతి
కార్కశ్యసాక్షిణి,యగు సుగంధి । దివ్యవనమాల నభిమాన,దీప్తవద
న । వాతముల వాడఁ బాఱించు, వాఁడు మఱియు ॥ ౧౩౪ ॥ (గీ)
నిబిడకుండలకలిత మా,ణిక్యశకల । ప్రభలచేత నీలాంబరా,భంగసం

గ । రుచిని నవచూత పల్లవ, రుచిని గాఁగ । నంచితంబుగఁ గావిం
చు, నట్టి వాఁడు॥ ౧౩౫॥ (గీ) వితతసంధ్యారుణవ్యోమ, విస్ఫురత్స । మ
గ్రతారాగణంబుల, ననుకరించు । శత్రువిద్వేషరక్తాంగ, సంగిసాంద్ర ।
ఘర్మజల బిందువులు దాల్చి, క్రాలు వాఁడు ॥ ౧౩౬ ॥ (మ) తత
సౌరభ్యాకకుద్మిపుత్రివదనాం, తర్వాసలబ్ధాధివా । సితమా మద్యరసం
బుచేతఁ గృతసం, శ్లేషాననామోదముల్ । సతతంబు న్వమి యిం
చు వాఁడు నయశా, స్త్రప్రోక్తసద్యుక్తులన్ । జతురత్వంబునఁ దెల్పు
వాఁడు ఘనుఁ డా, సంకర్షణుం డత్తఱిన్॥ ౧౩౭ ॥ (గీ) తాను మొ
దలఁ జెప్పఁ, దలఁచి తత్క్షణమె ని । జోక్తి వినఁ దలంచి, యూరకున్న ।
యుద్ధవుని మనోజ్ఞ, సిద్ధాంతవాక్కుల । కవసరంబు నిచ్చు, నట్టివాఁ
డు॥ ౧౩౮ ॥ (గీ) వదనకపటపద్మ, పర్యంతసంచర । చ్చంచరీకముల
కుఁ, జలదుదగ్ర । దంతరుచులచేతఁ, ధావళ్య మొసఁగుచు । నిం
పు సొంపు మెఱయ, నిట్టు లనియె॥ ౧౩౯ ॥ (గీ) హరి మొదల
యానపక్షంబు, నాశ్రయించి । దోషరహితం బదీనమై, దొరయు న
ట్టి । వాక్య మెయ్యది వలికె న, వ్వచనమునకు । నొనర నటు సే
యు టదియె సు, మ్ముత్తరంబు॥ ౧౪౦ ॥ (సీ) ఇంధనరాశిద, హిం
చు పావకుఁడు దీధితిచేత సూర్యు న, తిక్రమింపఁ । జాలని క్రియఁ గ
డు, సంక్షిప్తమైన యీవచనంబు బహుతర, వాక్కుచేత । నతిశయిం
పఁగఁ జాల, దటు కాన మితపదం బర్థగౌరవమునై, యతిశయిల్లు ।
హరివాక్యమునకు మ, ద్గురుతరధార్ష్ట్యవాక్యము భాష్యభూతమై,
యలరుఁ గాక॥ (గీ) మహితమతులు సెప్ప, మాటలుప్రతివాది ।
వక్త్రమైన మూఁగ, వానిఁ జేయు । నవని సంతతంబు, ననుకూలవా
దియౌ । వాఁడు మందుఁడైన, వాగ్మిఁ జేయు॥ ౧౪౧॥ (వ) మం
దబుద్ధులయ్యును గొందఱు దుర్మేధులగు వా రౌశనసాదిగ్రంథంబులు

పరించి సంధివిగ్రహయానాసనద్వైధీభావసమాశ్రయంబు లనియెడు షడ్గుణంబులును ప్రభుమంత్రోత్సాహంబు లనియెడు త్రిశక్తులును శక్తిత్రయసాధ్యంబులైన పురుషార్థలాభాత్మకప్రభావసిద్ధిమంత్రసిద్ధ్యుత్సాహసిద్ధు లనియెడు సిద్ధిత్రయంబును క్షయవృద్ధిస్థానసంజ్ఞికంబైన యుదయత్రయంబును వ్యాఖ్యానంబు సేయుటకు సమర్థులై యుందు రనాలోచితకార్యుండైన వావదూకుని వాగాడంబరంబు లక్ష్యంబువలన స్ఖలితబాణంబైనధనుష్మంతుని వల్గితంబునుంబోలె నిష్ఫలంబగు సర్వకార్యశరీరంబులందు సౌగతులకు రూపవేదనావిజ్ఞానసంజ్ఞాసంస్కారంబు లనియెడు స్కంధపంచకాతిరిక్తంబైన యాత్మ యెట్లు లే దట్లు రాజులకుఁ గర్మారంభోపాయపురుషద్రవ్యసంపద్దేశకాలవిభాగవినిపాతప్రతీకారకార్యసిద్ధు లనియెడు పంచాంగంబుల కంటె వ్యతిరిక్తంబైన మంత్రంబు లేదు॥ (గీ) మఱియు సర్వాంగసంవృతసమంత్ర మదియ । ధీరుఁడైన యోధుఁడు పోలెఁ దేజ మలరఁ । బరవిచారణశంక చేఁ బరఁగఁ బెద్ద । కాల మటు నిల్కడ వహింపఁ జాలదయ్యె॥ ౧౪౨॥ (క) మానుగఁ దన హృదయ మరివి । హీనతయును రెంటి నెఱుఁగుటది నీతి పరి । జ్ఞానులు దీనిం గైకొని । పూనిక వాగ్మితను బ్రచురమ్ముగఁ జేయఁ దగున్॥ ౧౪౩ ॥ (క) తన కెంత కలిమి గల్గిన । జననాథుఁడు తృప్తి నొందఁ జన దందులకు । న్వనరాశిపూర్ణుఁ డయ్యును । ననిశము శశి రాక గోరుఁటది గుఱి గాదే ॥ ౧౪౪ ॥ (క) ధర నల్పసంపదకు నె । వ్వరు తృప్తి వహింతు రట్టి వారిఁ దదల్పా। స్థిరసంపద నల దైవము । చిరకాలము వృద్ధి నొందఁ జేయదు ధాత్రిన్॥ ౧౪౫ ॥ (క) కర మభిమానము గల భూ । వరులరులను మొదలు ముట్ట వధియింపక యి । ద్ధర నుదయ మొందరిందుకు । గురుతమము నడంచు రవియె గుఱి యగు ధాత్రిన్ ॥

౧౪౬ ॥ (క) వాలాయము పగతురను । న్మూలింపక సుప్రతిష్ఠ, నొందనగునె పై । బ్రాలిన ధూళిని గ్రిందికిఁ । దూలింపక జలము దేటి, తోఁచునె యెందుఁ॥ ౧౪౭ ॥ (వ) మఱియు నుపకారాపకారంబులలోన నెద్ది యేనియు నొక క్రియచేత నిర్వృత్తులైన కృత్రిమమిత్రుండును గృత్రిమశత్రుండును యావజ్జీవపర్యంతంబు నేకస్వభావంబున నుందురు గావున వారు బలవంతులై యుందురు వార లుపకారాపకారకార్యవశంబువలన నిర్వృత్తులై యుందురు సహజప్రాకృతు లట్టి వారు గా రెట్లనిన నేకశరీరావయవవంతులైన మాతృష్వసేయపితృష్వసేయాదులు సహజ మిత్రులు పితృవ్యతత్పుత్రాదులు సహజశత్రువులు ప్రాకృతుండు పూర్వోక్తకృత్రిమసహజలక్షణరహితుండును విషయానంతరుండైన రాజు ప్రాకృతశత్రుండు తదనంతరుండైన రాజు ప్రాకృతమిత్రుం డగు నాసహజ ప్రాకృత శత్రుమిత్రులు తాదాత్మ్యకార్యవశంబువలన నియమంబు లేక యుభయరూపత్వంబు నొందుదు రుపకారులై రేని సహజప్రాకృత శత్రువులతోడనైన సంధి సేయం దగు నపకారులై రేని సహజప్రాకృతమిత్రులతోడ నైన సంధి సేయం దగ దుపకారాపకారంబులు శత్రుమిత్రులకు లక్షణం బని తెలియం దగిన యది సాక్షాచ్ఛత్రునితో సంధియుమిత్రునితో విరోధం బెట్లు గావింప వచ్చు నంటి రేని యది కార్యవైపరీత్యంబు వలన దోషంబు గాదు కావున సహజమిత్రత్వంబు నందును శిశుపాలుండు కార్యంబుచేత శత్రుండు గావున వాఁడవశ్యంబు హంతవ్యుండు॥ (క) అరి యొకఁడైనను వాఁడి । ద్ధరలో మనియుండు నంత, దాఁకమనల వేఁ । జెఱ వెట్టుఁ జంద్రసూర్యులఁ । దఱిఁగని బాధించుఁ గాదె, తముఁ డొకఁ డైనన్॥ ౧౪౮ ॥ (క) మును రుక్మిణిఁ దెచ్చిన నాఁ। డనఘా యపకృతి యొనర్చెఁ, దా జైద్యునకు । న్వీను మర్వి వైరవృ

షుం । బున కెంతయు యువతిజనులు, మూలము గాదే॥౧౪౯॥ (క) న
రకుని వధించుటకు నీ । వరిగిన తఱి వాఁడు వచ్చి, యారికట్టెను మ ।
త్పురిని గురుతమము గతభా । స్వరమగు చామీకరాద్రి,సానువును బ
లెన్॥ ౧౫౦ ॥ (క) అరయక బభ్రుని భార్యను । హరించె నాతఁడు
స్మరింప, నహుస్తం డగునే । దురితాత్ముల కథ నొడివిన । దురితవిదూ
రులకునైన, దోసము వచ్చున్॥ ౧౫౧ ॥ (గీ) అతని కీవు చేసి, తపకా.
రమును మన । కతఁడు చేసెఁ దగ మ,హాపకార । మటు పరస్పరంబు,
నహితక్రియలచేత । శత్రుఁ డగుట కేమి, సందియంబు॥ ౧౫౨ ॥ (క)
అరి కపకృతిచేసి మది । న్మఱచి యుపేక్షించు నట్టి,మనుజుఁడు పొదఁ
జి । చ్చుఱక నిడి గాలి కెదురుగ । వెఱవక నిద్రించు వాని, విధమగుఁ
గాదే॥ ౧౫౩॥ (క) ఇంచుక తప్పులొనర్చిన । వంచింపక మది స
హింప, వచ్చును వెక్కు । ల్మించి యొనర్చినఁ బగతుని । నంచితము
గ నెవ్వఁ డోర్చున్, నంబుజనాభా॥ ౧౫౪ ॥ (సీ) అలివేణులకు రతి,
వ్యతిరిక్తకాలంబునందు లజ్జయుఁ బోలె, నవనిపులకు । నపరిభవము
నందు, నధికశమంబు భూషణమయి చెల్లు యో,షలకు సురత । సమ
యంబులందు ధా,ర్ష్ట్యమ్ము పోలెఁ బరిభవమందు రాజులకు శౌ,ర్యం
బుసొమ్ము । పరునిచేత నవజ్ఞఁ, బడి కడు దుఃఖసంతప్తుఁడై యెవ్వఁ
డు,దాల్మి గలిగి॥ (గీ) వసుధ జీవించు నతఁడు జీవన్మృతుండు । పృ
థివిలో వాఁడు జనియించుఁ దెల్లఁ దల్లి । గర్భభారంబునకును ని,
ర్భరముగ యోని । హింసకును గారణం బగు, నిది ఫలంబు ॥ ౧౫౫ ॥
(క) చరణాహతమై యేరజ । మరుదుగఁ బైకెగసి శిరము,నారోహిం
చెన్ । గర మూరజ మధికము పర । పరిభవము సహించి బ్రతుకు, ప
గతుని కన్నన్॥ ౧౫౬ ॥ (వ) మఱియు జాతిక్రియాగుణంబులచేతఁ
బ్రయోజనంబు సంపాదింపని పురుషుని జన్మం బిచ్ఛాకల్పితజాత్యాది

ప్రవృత్తినిమిత్తశూన్యంబైన డిత్థాది శబ్దంబు కరణిఁ గేవలసంజ్ఞార్థకంబై యుండు మఱియును॥ (చ) ఘనగిరి కున్నతత్వమది, గల్గునగాధత లేదు వార్ధికిం। గనుఁగొనఁగా నగాధతయుఁ, గల్గు సమున్నతి లేదు ధాత్రిలో। ఘనత మనస్వివర్యునకుఁ, గల్గును రెండును గాన ధీరుఁడుఁ। గొనకొని వాని కన్న నధి,కుండయి యొప్పఁ దలంచి చూడఁగన్॥ ౧౫౭॥ (గీ) రాహు వెప్పుడు తుల్యాప,రాధులైన। భానుమంతునిఁ దడవుగాఁ,బట్టి మ్రింగు। సారెసారెకుఁ గబళించు, శశకధరుని। మఱిదిమ గల్గుట కుర్విలో, నిదిఫలంబు॥ ౧౫౮॥ (గీ) అల్పరిపుమారుతము వ్యాప్త,మగుచునుండఁ। బరఁగ నిష్పౌరుషుండైన, నరుఁడు తృణము। మాడ్కిఁ దన యంతఁ దానె న,మ్రత వహించు। నవని దుర్బలురకును దృ,ష్టాంత మిదియ॥ ౧౫౯॥ (గీ) మఱియుఁ దేజస్వి తేజస్వి,మధ్యమందు। గరిమతో దూరగతుఁ డయ్యు,గణుతికెక్కు। మానితంబుగఁ బంచాగ్ని,మధ్యమందుఁ। దపము గావించుతపసికిఁ, దపనుఁ డరయఁ। బంచమవిభావసుం డయి, పరఁగు నట్లు॥ ౧౬౦॥ (క) విమతుల శిరములపైఁ దా। దము మెట్టక పుడమిఁ గీర్తి,ధనుని సమాఖ్యా। రమణి నిరాలంబంబుగఁ। భ్రమదంబున నెట్లు త్రిదివ,పథమున కెక్కున్॥ ౧౬౧॥ (క) మృగమునుదొడపై నిడుకొని। మృగాంకుఁ డనఁ బరఁగె విధుఁడు, మృగముల నెల్లన్। దెగఁ గొనుటఁ జేసి కేసరి। మృగరా జని బిరుదు గాంచె, మేదినియందున్॥ ౧౬౨॥ (సీ) దండసాధ్యుండైన, దండిశాత్రవునందుఁ గరము సామం బప,కార మగును। బరఁగ స్వేదోచితా, పక్వజ్వరము వారిసేచనంబున వృద్ధిఁ, జెందుఁ గాదె। యగ్నిచే సంతప్త, మైన ఘృతంబుపైఁ గాండము ల్చల్లిన, మండి నట్లు। సక్రోధుఁడైనయా, చైద్యున కటు సాంత్వవచనంబు లధికదీ,పన మొసంగు॥ (గీ) జగతి నై

వ్వారు సంధ్యాది, షడ్గుణముల । క్రమము వివరింప లేక కార్యములు
చెఱుతు । రట్టి శత్రుసంజ్ఞితుల స్వమగ్రమంత్రి । వేషధరులను జనపతి,
విడువ వలయు॥ ౧౬౩ ॥ (వ) మఱియుఁ గొందఱు పెద్దలు తనకుపచ
యంబు గలుగునప్పుడు యానంబు యుక్తం బని పలికిరి కొందఱు శత్రు
నకు వ్యసనంబు గలుగు నప్పుడు యానంబు యుక్తం బనిరీ రెండును
నుదాసీనుండవైన నిన్నిప్పుడు ప్రేరేపించుచున్నయవి లోకాతిక్రమణ
శీలంబులునునలంఘ్యంబులును నత్యంత గురువులు నగు యాదవవా
హినీ సముద్రంబులను నీ తాల్మి వేల పగిది నరికట్టి యున్న దట్లు
గాదేని యింతకు మున్నెన్నఁడేని శిశుపాలుని వధింప కూరకుం
డునే సాంఖ్యులచేతఁ బలుకం బడిన యాత్మయందు మూల ప్రకృ
తి సుఖదుఃఖానుభవంబునుం బోలె యాదవవాహినీవిజయంబు సాక్షి
మాత్రుండవై ఫలభోక్తవైననీయందు వ్యవహరింపంబడు నని పలికె బ
లభద్రుండు వెండియు నిట్లనియె॥ (గీ) అధిప చైద్యుఁడు ప్రియసఖుం,
డగుజరాత । సూనుఁ డనిలాత్మజునిచేత, నాజి నిహతుఁ । డవ్యో
నది యాదిగా మహా,వ్యసని యగుచు । నుండుఁ గావున సుదముఁ
డై, యున్నవాఁడు॥ ౧౬౪ ॥ (చ) బల మఱి యున్నచో రిపునిఁ,
బట్టి వధించుట నీతి యన్న న । ప్పలు కభిమానవంతుఁడగు, వానికి
మిక్కిలి సిగ్గొనర్చు ను । జ్వలపరిపూర్ణ తేజుఁడయి, భాసిలు నప్పుడు
గాక చంద్రునిన్ । జలమునఁ బట్టవచ్చునె ని,సర్గరిపుండగు రాహు
వుద్ధతిన్॥ ౧౬౫ ॥ (శా) సామర్థ్యంబున మాఱు లేని బల మ,న్యాం
బవ్విధి న్నీతివి । ద్యామర్యాద నెఱింగి పోవు బల మ,న్యం బిట్లు నీ
రెంటికి । న్నేమం బేర్పడ భూరితేజమునకు, స్జ్రీకట్లకుం బోలె బ ।
ల్వామానాధి కరణ్య మెట్లు గలుగున్, జర్చింప లోకంబునన్ ॥
౧౬౬ ॥ (గీ) చేదిదేశంబులు మదీయ,సింధుఘటల । చేతవాపమి

భూత భూ,జాతము లగు । నంత దాఁక నింద్రప్రస్థ,యాన మీవు । సేయ వలవదు నామాట, చెవిని బెట్టి॥ ౧౬౭॥ (క) అసమున నిరుద్ధవివిధ । ప్రసారసారంబు లగుచు, బహు యదుబలము । ల్వైస గోవులు వ్రజముం బలెఁ । గని యొసఁగఁగ నడ్డగింపఁ, గల వరిపురముల్॥ ౧౬౮ ॥ (గీ) కౌరవుఁడు జన్న మొనరించుఁ, గాక రవి త । పించుఁ గాకేలుఁ గాక యా,వృషుఁడు దివము । పొసఁగనీవాజి రిపునిఁ జం,పుదువు గాక । స్వార్థలిప్సలు గారొకో, సర్వజనులు॥ ౧౬౯॥ (క) అరికంఠచ్ఛేదోచ్ఛల । దురురక్తనిషిక్తసాధ్వనోత్కరములు భా । స్కరకరసంపర్కతటి । ద్వరకాంతిని బొందుఁ గాక, తతరణభూమిన్॥ ౧౭౦ ॥ (వ) ఇట్లు బలభద్రుండు సంరంభవిజృంభితుండై పలికిన నప్పుడు చిత్రలిఖితదేవతలు సభాసదనకుడ్యప్రతిధ్వనివ్యాజంబున భయంబువలన సగర్జనోక్తవచనంబె లెస్సగుచున్న దని యనువదించి నట్లుండె నంత॥ (క) బలభద్రుని వచనము విని । జలజాక్షుఁడు కృష్ణుఁ డపుడు, సస్మితి తోడన్ । బలుకుటకై యుద్ధవునకు । నలయక కనుసన్నచేత,నవసర మొసఁగెన్ ॥ ౧౭౧॥ (క) హరి మోముఁ జూచి యుద్ధవుఁ । డురుదుగ సురగురుఁడు పోలె, నతిశయయుక్తిన్ । గురువినయంబునఁ బలికెను । బరమార్థం బర్థగౌర,వం బగు సూక్తిన్ ॥ ౧౭౨ ॥ (గీ) అనఘ సకలార్థ మిప్రలం,బారిచేత । నుక్త మయ్యెఁ గ్రమ్మఱఁ జెప్ప,టుచిత మగునె । పత్రమందె సర్వార్థంబుఁ, బలుకుచుండ । వ్యర్థ మగుఁ గాదె క్రమ్మఱ, వాచకంబు॥ ౧౭౩ ॥ (క) ఐనను గురువితఁడని నా । పై నెఱపిన నీదు గౌర,వం బది చెప్పం । బూనిన నను వాచాలుం । గా నొనరించెడు విశేష,కార్యము దెలుపన్॥ ౧౭౪॥ (గీ) అక్షరంబులలో మాత్ర,కాక్షరముల । చేత సప్తస్వరంబుల, చేత మిగుల । గ్రథితమగు శబ్దవితతికి, గానమునకుఁ । బోలె నర్థ్యం

తవైచిత్రి, గలిగి యుండు॥ ౧౭౫॥ (గీ) స్వేచ్ఛచేత నసంగతం, బెం
తయును య । థేష్టముగఁ బెక్కు తెఱఁగుల, నీరిత మగు । బం
ధురానుజ్ఝితార్థక సం,బంధమగు త । త్ప్రబంధంబు భువి దురు,దా
హరంబు॥ ౧౭౬ ॥ (గీ) అనఘచారిత్ర కడు మృదు,వయ్యు నతిఘ।
నం బనల్పకగుణకల్ప,నంబు చిత్ర । మైన వచనంబు నొాగిఁ బట్టి,నట్లు
కుశలు । రుర్విలో విస్తరింపఁ జే,యుదు రధీశ ॥ ౧౭౭ ॥ (గీ)
అంబుజాక్ష సర్వజ్ఞుండ,వైన నీదు । మ్రోల నీతిశాస్త్రము చెప్పఁ,
బూను టెల్ల । నరయ నభ్యస్తశాస్త్రదా,ర్ఢ్యంబు నందు । హే
తువైన సమామ్నాయ, మిది నిజంబు॥ ౧౭౮ ॥ (సీ) ఉర్విలో మం
త్రశ, క్త్యుత్సాహశక్తులు పెంపు గోరెదు నట్టి, విజయశీలి । ప్రభుశ
క్తి కరయ మూ,లం బగుఁ గావునఁ బ్రీతి నారెంటినా,ర్జించు టకు
ను । నరపతి మిగుల య,త్నము సేయఁ దగు నయ మొప్ప నేధీరు
లు, సోపధాన । సుస్థిరతరబుద్ధి, సొరిది ఖట్వమునుగాఁ దెలియుదు
రమ్మహా,ధీరవర్య॥ (గీ) లట్టి ధీఖట్వమం దొగి, ననవరతము । తప్ప
కనిషణ్ణు లగుచు నొ,కప్పుడైన । ఖేద మెఱుఁగక సుఖయింతు,రాద
రమున । వారి కఖిలార్థములును జే,కూఱు ననఘ॥ ౧౭౯ ॥ (క)
శితమతులు శరము క్రియ వి । శ్రుతముగ సూక్ష్మముగఁ దాఁకి,లో
పల నేఁచును । క్షితి మందబుద్ధులుపలా । కృతిఁ గడు స్థూలముగఁ సోఁ
కి, మొనఁగు వెలుపలను॥ ౧౮౦ ॥ (గీ) అజ్ఞు లల్పకార్య, మారం
భ మొనరించి । వ్యగ్రు లగుచుఁ బార,మంద లేరు । ప్రాజ్ఞు లధి
కకార్య,పరులయుమిగుల న । వ్యగ్రు లగుచుఁ బార, మందఁ గలరు॥
౧౮౧॥ (వ) మఱియు నిద్రాళుండగు మృగయుం డాత్మగుప్తి స్థానం
బైన గర్తంబున నుండియు మృగంబుల వధింపం జాలని చందంబున ను
పాయంబునఁ గార్యకరణోద్యుక్తుం డయ్యును బ్రమాదంబు నొందిన
వాని యర్థంబు నశించు నర్యమాదిద్వాదశాదిత్యులయందు దినక

రుం డెట్లుత్సాహంబు విడువఁ డట్లరియు మిత్రుండు నరిమిత్రుం
డును మిత్రామిత్రుండు నరిమిత్రమిత్రుండు నీయేవురు విజిగీషుని
మ్రోల నుండు రాజులు పార్ష్ణిగ్రాహుండు నాక్రందుండును బా
ర్ష్ణిగ్రాహాసారుండును నాక్రందాసారుండు నీనల్వురు పశ్చాద్భా
గంబున నుండు రాజులు విజిగీషుండు దశముండు మధ్యముండును
దాసీనుండు నీయిరువురు పార్శ్వవర్తిరాజు లిట్లు గూడిన ద్వా
దశరాజాత్మకమండలంబునందు దశముండైన విజిగీషుం డొక్కం
డుత్సాహంబు ప్రభుశక్తిమూలం బగుటం జేసి దాని విడువండు ॥
(మ) అరుదార స్థున మంత్రగుప్తికవచుం, డత్యంతరాజ్యాంగ
భా । స్వరగాత్రుండును బుద్ధిశస్త్రుఁడు లసచ్చారేక్షణుండు న్స
మ । గ్రరసోదంచిత దూతవక్త్రుఁ డగుచు, న్రాజిల్లు నేమేదినీ । వ
రుఁ డాతండె సుఖాత్మకుం డధికసంపల్లాభయుక్తుం డిలన్॥ ౧౮౨॥
(సీ) పొసఁగ శృంగారాది,రసములు మఱియు నిర్వేదాదిభావంబు,
లాదరమున । నెఱిఁగిన సత్కవి, కెలమి సమాసబాహుళ్యాదికము
చేత, నొప్పు నొక్క । ప్రౌఢప్రబంధంబె, బహుముఖ్య మనియును
బటుసుకుమారప్ర,బంధ మొకటె । నెఱిఁ గేవలం బని, నియమంబు
లేక తా వలసినట్లుగఁ జెప్ప, వచ్చినట్లు॥ (గీ) కాలవిదుఁడైన నృప
తికి, క్షాత్ర మొండె । మఱియు క్షమ యొండె నాశ్రయిం,పంగ వ
లయు । ననెడు నియమంబు లేదు కా,లానుగుణ్య । ముగ నుపాదే
యములు రెండు, పురుషవర్య॥ ౧౮౩ ॥ (గీ) అతిక్రుతాపరాధుఁ,
డయ్యు నంతర్గూఢ । బహువికారుఁ డగుట, మహి నసాధ్యుఁ । డ
గుచు గదము మాడ్కి, నవసరం బాసన్న । మైనఁ గోపమూను,నం
బుజాక్షు॥ ౧౮౪॥ (క) మృదువస్తువ్యవహితమగు । పృథుతేజం బర్థ
మనుభ,వించుట కగు దీ । పదహనుఁ డంతర్దశచే । విదితంబుగఁ
దైల మనుభ,వించెనొ లేదో॥ ౧౮౫ ॥ (క) విను సత్కవి శబ్దార్థ

ము । లును బోలె నభిజ్ఞుఁడెపుడు, లోపల దైవం । బును పౌరుష
మును రెంటిని । ననువందఁగ నాశ్రయించు, నమ్మ్యై వేళ౯ ॥౧౮౬॥
(వ) మహాత్మా శృంగారాదిరససిద్ధి కొఱకు రతిహాసశోకక్రోధో
త్సాహభయజుగుప్సావిస్మయశమ సంజ్ఞికంబులైన స్థాయిభావంబుల
లో నొక్క స్థాయిభావరూపప్రయోజనంబునం దనేకనిర్వేదాదిసం
చారిభావంబు లెట్లు ప్రవర్తించు నట్లు సుస్థిరుండును విజిగీషుండు నై
న యొక్క నాయకుని యర్థంబునం దనేకరాజులు ప్రవర్తింతు రది
యునుం గాక॥ (గీ) పృథివిలోనఁ దన్త్రావాప,విదుఁడు యోగ ।
కలన ననిశంబు మండలా,క్రమణ మర్థిఁ । జేయు నట్టి నరేంద్రుని,చే
త రిపులు । ఫణుల క్రియ నిగ్రహింపంగఁ, బడుదు రనఘ ॥ ౧౮౭॥
(గీ) మన్త్రశక్తి బృహన్న్యాల,మహితభూరి । రాజితోత్సాహనగ
ము క,రప్రచేయ । పృథుతరప్రభుశక్తిని, బెంపు మీఱ । సతతము
ఫలింపఁ జేయును, జలజనేత్ర॥ ౧౮౮॥ (సీ) అధిప యనల్పత్వ, మ
గుటఁ బ్రధానత్వమున నంశమునకు సొం,పొనర నితర । షడ్జాదికస్వ
ర,సంఘంబు కైవడి విజిగీషుఁడగు నర,విభున కన్య । మధ్య మండల
వర్తి,మనుజేంద్రు లందఱు బొందుగా శేషత్వ, మొంది యుందు । ర
త్యనారభమాణుఁ, డైనను విభునకుఁబరులచే నట్లు సం,పాదితంబు ॥
(గీ) లైన యర్థంబు లన్నియు,ననవరతము । పరఁగ నాకాశమునకు
శ,బ్దంబుఁ బోలె । మిక్కిలి గుణత్వమును బొంది, నిక్కువముగఁ । జా
ల వర్తించు యదుకుల,సార్వభౌమ॥ ౧౮౯॥ (గీ) ఒనర నేకార్థర్తం
తుసం,స్ఫూర్తత[illegible] యట్టి యాతవ్యపార్ష్ణిగ్ర,హాదిముఖ్య । మాల
యం దధికద్యుతిఁ, [illegible]ఱు. నాయ । కుండు నాయకమణి లీల, నుండు
నధిప॥ ౧౯౦ ॥ (గీ) శక్త్యుపేతుఁ డగుచు, షాడ్గుణ్యసిద్ధర । సా
యనంబు నర్థి, ననుభవించు । నట్టి మనుజవిభుని, యంగంబు లెం
తయు । స్థైర్య మొందు బలయు,తంబు లగుచు॥ ౧౯౧॥ (వ) దే

వా శక్యవిషయంబునందు క్షమావంతులైన యంగవంతులకు శక్తిచేత వ్యాయామంబునందు వృద్ధి యగు శక్త్యతిక్రమణంబున వ్యాయామం బత్యంతహానికిం గారణం బగుం గావునఁ జైద్యాస్కందనం బశ్రేయ స్కరంబై యుండు నేచైద్యుం డుదాత్తుండగుచు నుదాత్తస్వరంబు స్వరితాదిస్వరంబులం బోలె శత్రువుల నేకపదంబునందు నీచులం గావించు నట్టి వాని నవమానింపఁ దగ దదియునుం గాక॥ (గీ) చెలఁగి యేకాకియైన యా, చేదివిభుఁడు । కలన భేత్తవ్యుఁ డని మీరు, దలఁప వలదు । రోగసముదాయమగు క్షయ,రోగ మట్లు । రాజసముదాయమగు వాఁడు, రమ్యచరిత॥ ౧౯౨ ॥ (గీ) పరఁగ నార్జితఫలుఁడు స, పక్షుఁ డఖిల । పరవిదారణుఁడైన యా, బాణుఁడు గుణ । కలితుఁ డగువానిచేఁ గార్ము,కంబుచేతఁ । బోలె సంధానితుం డయ్యెఁ, బురుషవర్య॥ ౧౯౩ ॥ (క) విను చేదిపక్షతభేదము । తనువైనను నీపయి న్గృ,త ద్వేషుల దు । ర్జనబాహాదులశిఖియే । ఱిన సమిధలఁ బోలెఁ బ్రజ్వ,లింపఁగఁ జేయున్॥ ౧౯౪ ॥ (గీ) అరయఁగఁ డుష్టుద్రుఁడైన మ,హాసహాయుఁ । డగుచుఁ గార్యపారంగతుఁ,డై వెలుంగు । శైలతటిని మహాపగా,సహిత యగుచు । నాపగానాథుఁ బొంది నట్లనఘచరిత॥ ౧౯౫ ॥ (వ) మఱియుఁ గాలయవనసాళ్వ రుక్మిప్రభృతిరాజులు తమస్స్వభావు లగుటం జేసి తిమిరంబు రజనీముఖంబునుం బోలెఁ బ్రకృష్టదోషుండగు శిశుపాలు ననుసరించి వత్తురు॥ (గీ) భవదమిత్రు లెవ్వ, రవనిలోఁ దన్మిత్రు । లెవ్వ రట్టి నృపతు,లెల్ల వాని । వేగఁ గూడికొంద్రు, విపరీతులగు వారు । నిన్నుఁ గూడికొంద్రు, నిక్కువముగ॥ ౧౯౬ ॥ (ఉ) మీ రిపు డర్థిఁ జేదిపతి, మీఁదికిఁ బోయితిరేని యాజికి । న్ద్వారకధాత్రిలో నుభయ,పక్షనృపాలురు గూడి కొందు రే । పారఁగ నందున న్బలుచ, నధ్వరవిఘ్నము గల్గుఁగానని । వారయ ధర్మపుత్రునకు,నగ్ర విపత్తుఁడ

వమ్యో డెంతయుఁ॥ ౧౯౭ ॥ (సీ) బాంధవుఁడైన యా, పాండవుం
డతిభరక్షమఘునస్కంధుని, సఖుని నిన్ను । బాసటగాఁగొని, బహు
యాగభారంబు నిర్వహించుటకుఁ దా, నేర్పరి యగు । నరయ గం
గాదిమహానదు ల్సవతులౌ సెలయేఱులను వార్ధిఁ, గలిపి నట్లు । ప
రఁగమహాత్ములు, భజమాను లరులైన ననుకంప వారిఁ జేకొని భరిం
తు॥ (గీ) రథికబలునకు నైనఘో, రారులందుఁ । దగబలాత్కార
దండంబు, తడవువలయు । సిద్ధి కగు విమనీకృ తా, శేషమిత్ర । స
మితి ఛందానువృత్తి దు, స్సాధ్య మెందు॥ ౧౯౮ ॥ (క) అరివధము
వేల్పు లకుఁ బ్రియ । కర మని తలఁచెదరొ మీరు, క్రతుభోక్తలు ని ।
జరు లటు గావున వారికి । నరివధమున కన్న నిష్ట, మగు మఖ ము
నఘా॥ ౧౯౯ ॥ (గీ) అమృత మనఁగ యాజకులు త్రే, తాగ్నులందు ।
విధియుతంబుగ నెయ్యాది, వేల్తు రది యె । మందరక్షుబ్ధమథితాబ్ధి, యం
దుఁ బొడమె । ననుటయది కీర్తిమాత్రంబె, యాదవ రేణ్య ॥ ౨౦౦ ॥
(గీ) రమణ నీనందనుని యప, రాధశతము । నటు సహించెద నను
చు మీ, రధికపూజ్య । యగు పితృష్వసతోడ ను, న్నన్న మాట । త
లఁపు మది తప్పి నడిచినఁ, గలుష మొదవు॥ ౨౦౧ ॥ (సీ) సురవర
వినుత స, త్పురుషుని బుద్ధియు వ్యాపారమును జి, త్త, మనవరతము । మి
క్కిలి నిశితమై, మిగులఁ దేజోవంతమై యభిమానోష్ణమై తనరుఁ ।
నైనను దీక్ష్ణశ, స్త్రాకృతిఁ బరమమర్మభేదిని గాదు ప్రస్ఫీత పంచ । వ
దనంబు కైవడిఁ, బరహింసకము గాదు దహనునిమాడ్కిఁ సం, తాపి
గాదు॥ (గీ) వాగ్మి యగు సత్యసంధుని, వచన మేక । రూపమున
నుండుఁ గాని వై[illegible] మొంద । దీవు పైతృష్వ సేయుపై, నెత్తి
పోవ । వలదు చనితేని దోసంబు, వచ్చు నీకు॥ ౨౦౨ ॥ (వ) దేవా
పట్టపగలింటికి సూర్యుండునుం బోలె స్వయంకృత ప్రసాదుండవగు చై
ద్యుని వధంబు కొఱకు నియతకాలావసానంబు నొందక నీవైనను స

మధురాండవు గావు కృత్యవిదులైన గూఢచారులు తీర్థంబులయందం
తఃపదంబు గావించి మహాశత్రుజలస్థలంబు నెఱుంగుదురు గాక మఱి
యు ననుత్సూత్రపదన్యాసయు సువృత్తియు సన్నిబంధనయు నయ్యు
రాజవృత్తి యపస్పశమై శబ్దవిద్య కరణి శోభింపదు చారప్రేషణం
బావశ్యకంబు తద్రహితుండైన మహీపతి యంధప్రాయుం డగు నది
యునుం గాక॥ (సీ) అజ్ఞాతనిజమర్మ, లహితమర్మజ్ఞు లుభయవే
తనులునభివ్యక్తభూరి । శాసనులగు నట్టి, చారులచే శత్రుసామవా
య్యకు లట్లు, సంతతంబు । పలుమఱుదూషింపఁ, బడి భేద్యు లగుదుర్ధ
పాయకోవిదులైన, ప్రణిధు లరిగి । యేకార్థులైన మహీశుల నెల్ల
నింద్రప్రస్థమున కధ్వరంబుఁ జూడ॥ (గీ) పరుసఁ బయనంబు సేయించు
వారు గాఁగ । నటు నియోగించి పంపుమ, ట్ల[illegible]న నంచె । బంధుమ
ఖదర్శనంబును, వైరివధము । పొసఁగ రెండును సిద్ధించుఁ, బుణ్యచ
రిత ॥ ౨౦౩ ॥ (చ) నెనరున ధర్మనందనుఁడు, నీవయి మిక్కిలి భ
క్తి సేయుఁ ద । క్కిన రిపురాజులందఱును, గేవలమత్సరు లౌటవానిఁ
గ । న్గొని మదినోర్వఁ జాలక యు,కుంఠితవైర మొనర్తు రందునన్ ।
మునుకొని వారికిన్మనక, మోఘమహాకలహంబు గల్గెడిన్॥ ౨౦౪॥ (చ)
వదలక సంతతంబు శిశుపాలునిఁ గూడివసించి యున్న భూ । మిపయి
తులం దభిజ్ఞులగు, మేటినరేంద్రులు గొంద ఱచ్యుటన్ । జెపరిప్రియంబు
తోమనలఁ, జేరఁగఁ జయ్యన నేగుదెంతు రిం । పొదవఁగఁ గాకమధ్య
మున, నుండి పికంబులు వోలె మాధవా ॥ ౨౦౫ ॥ (చ) జలరుహ
లోచనా సహజ, చాపలదోషసముద్ధతంబు ని । స్తులమదయుక్తముం
జలిత, దుర్లభపక్షపరిగ్రహంబునై । తలకొని నీదు శత్రుసము, దాయ
ము తావకభూరివిక్రమ। జ్వలనమునం దుదగ్రశలభత్వము నొందెడుఁ
గాక కేశవా॥ ౨౦౬ ॥ (వ) అని యి ట్లుద్ధవుండు పలికిన వివేచి
తార్థంబును ననుగతనయమార్గంబును దుర్ణయార్గళంబును జనితస

మ్మోదంబును సమున్నతవక్షస్స్థలనియతనిషణ్ణలక్ష్మీశ్రితంబు నగు తదీ
యవాక్యం బాలకించి కృష్ణుండు శీఘ్రంబున నాసనంబు డిగ్గి॥ (మ)
అతులశ్రీదదిగర్ఘ్యము న్విడిచి య,య్యాగస్త్యదిగ్భాగముం । జతుర
త్వంబునఁ జేరఁ బూనిన సరో,జస్వామి చందంబునన్ । గతయు
ద్ధాభినివేశసౌమ్యుఁ డగుచున్, గంజాతపత్రాక్షుఁ డా । తతభంగిన్మ
ది నిశ్చయించె వెస నిం,ద్రప్రస్థయానం బొగిన్॥ ౨౦౭ ॥ (ఉ)
సర్వజగత్ప్రపూజ్యుఁడగు, సారసనేత్రుని మౌళిపై బృహ । త్పార్వణ
చంద్రతుల్యమయి,భాసిలు ఛత్రము పొల్చి నందున । స్సర్వజగత్పవి
త్రకర,సంభృతపాదముల న్స్పృశింపఁగా । సర్వజగత్ప్రకాశుఁడగు,
సారసమిత్రుఁడు చాలఁ డెంతయున్ ॥ ౨౦౮ ॥ (చ) అరయ మృ
ణాలసూత్రసదృ,శోచ్చచలత్పృథు చామరద్వయాం । తరగతుఁడై
మహేంద్రమణి, ధాముఁడు చారు సమస్త సద్గుణో । త్తరుఁ డగు
యాదవేంద్రుఁ డభి,తః పరిపాతుకసిద్ధసింధువా । శరధి యభూ
త పూర్వ విల, సత్పృథు కాంతి వహించె నత్తఱిన్ ॥ ౨౦౯ ॥
(మ) అతుల శ్రీయదువర్య మౌళిగత నా,నా నఘన భాస్వన్మణీ ।
వితతానూనవిచిత్రదీధితులచే,విఖ్యాతనానావిధాం । చితధాతుచ్ఛు
రితాశ్మరశ్మియగుచుం, జెల్వొందు రంజత్కరో । ద్ధృతగోవర్ధనప
ర్వతం బనుకృతం, బయ్యె న్సమగ్రంబుగన్ ॥ ౨౧౦ ॥ (మ) విలస
త్కాంచన కుండలాగ్రఘటిత,స్ఫీతోరు గారుత్మతో । పలచంచత్క
మనీయదీధితులచేఁ, బద్మావరుండాతతో । జ్జ్వలబాల్యోచితనీలకంథ
రదల,ద్బర్హావచూడాంచితా । కలన న్దాల్చిన భంగి నొప్పెసఁగ
వే,డ్కన్ జారు లీక్షింపఁగన్॥ ౨౧౧ ॥ (మ) అలర న్మందర కూట
కోటినికర,వ్యాఘట్టనోత్తేజనా । కలితస్ఫీత విశాల నిర్మలమణీ, కాం
డోరుకాంతిచ్ఛటో । జ్జ్వలరంజత్కనకాంగదంబులు జగ,ద్వంద్యున్ని
మ్మావల్లభున్ । జలజాతాక్షు నలంకరించె జనము, ల్సంతోషముం

జెందఁగన్‌॥ ౨౧౨ ॥ (మ) కమలాక్షుండు నిసర్గరక్తవలయా,గ్ర
స్ఫూర్తమాణిక్యర । త్నమరీచిచ్ఛురితంబు లౌట నను వొం,ద న్నేఁటి
కిన్ దైత్యవ । ర్యమహోరస్థ్సలభేదనోత్థపటురక్తార్ద్రంబులై యు
న్న చం । దమున న్బొల్చు లసన్నఖాగ్రముల చే,తం జూడ నొప్పె
న్నహోన్‌॥ ౨౧౩ ॥ (మ) అతులోదగ్రతమాలనీలము సమ,గ్రాము
క్తముక్తావళీ । లతమై యొప్పు మురారివక్షము విశా,లస్ఫూర్తిచే
మింట నం । చితగీర్వాణనదీప్రవాహయుగముం, జెల్వొంద వేత్వో
• నా । యతలీలం బ్రవహించె నేని సరి సే,య న్వచ్చు నమ్మింటి
తోన్‌॥ ౧౨౪ ॥ (మ) అనిశం బేమణియందు బింబగతబా,హ్యస్థప్ర
పంచంబు త । ద్ఘనదేహంబున నిర్మలత్వమున సా,క్షాద్భాతకుక్షిస్థ
లో । కనికాయంబనఁ జూడ నయ్యెను దదు,గ్రక్షీరధిక్షీరసా । ర
నితాంతద్యుతిదీపితాశమణిసా,రం బొప్పె వక్షంబునన్‌ ॥ ౨౧౫ ॥
(మ) అకలంకాప్రపదీనచారుకటిసూ,త్రాలంబిదంతావళే । క్షుక
శుక్త్యుద్భవమౌక్తికావళి తదం,గుష్ఠాగ్రనిష్ఠ్యూతభ । వ్యకరోర్ధ్వప్ర
సృతోన్నతాచ్ఛతరగీ,ర్వాణాపగాసంతతో । దకసంపాతము క్రైవ
డిం జెలఁగె న్నుద్యత్కాంతి శోభిల్లఁగన్‌ ॥ ౨౧౬ ॥ (ఉ) చారుత
రేంద్రనీలమణి,సన్నిభవర్ణతనుండు శౌరి క । ర్పూరపిశంగవాసుఁ డ
గు,చుం బరికింపఁగ నయ్యె వాయు సం । చారవిస్ఫురత్వరాంబురుహా,
సాంద్రవిశాలరజోవిచిత్రదు । ర్వారకళిందజాసలిల,ధారము చాడ్పు
న నద్భుతంబుగన్‌॥ ౨౧౭ ॥ (చ) పరఁగఁ బ్రసాధితుండయిన, ప
ద్మదళాక్షున కన్యలక్ష్మి భా । సురగతి నయ్యె నన్న యది, చూడఁగ
యుక్త మనన్యకాంతమై । యరుదుగ నిత్యలక్ష్మి హృద,యంబున ని
ల్చెన శేషకాంతమై । సరసత మేన నంతటఁ బ్ర,సాధనలక్ష్మి వసిం
చెఁ గావునన్‌॥ ౨౧౮ ॥ (గీ) ఘనకవాటవిశాలవ,క్షస్థ్సలుఁడు ।

హరికి సమ్మోదితాశేష,నరయు సర్వ । గాత్రసంగిని యగుట వి,చి
త్రభంగి । నయ్యలంకారరమ చాల, నధిక యయ్యె॥ ౨౧౯ ॥ (గీ)
క్రమిత్రరభూషణత్వభృత్క-నకకశిపు । పాణిహరిలసన్నఖ, వ్రణప్ర
కాశ । కఠినతాగుణవత్కోజ,కలితలైన । వెలఁదు లయ్యాదవేంద్రు
సే,వించి రపుడు॥ ౨౨౦ ॥ (గీ) పరఁగ నత్యున్నతత్వంబు, వలన
మీఁది । కొనర నాకృష్టమైన య,ట్లున్న యువతి । మహితకుచభా
రమునఁ బిడ్య,మాన మగుచు । నతికృశంబైన నడుము న,మితవహిం
చె॥ ౨౨౧ ॥ (శా) ఏయే కామిని వంకఁ గన్గొనియె శ్రీ,కృష్ణుండయు
సంప్రీతితో । నాయాకామిని మోము వాంచె ఘనల,జ్జాలోల దృక్ప
ద్మయై । యేయే కాంతల వంకఁ జూడఁడవు డా,హేలావతు ల్సం
భృతా । సూయ న్వేఁ బ్రహరించి రయ్యదుపతి, న్సంభక్త-టాక్షం
బులక్ ॥ ౨౨౨ ॥ (మ) అతసీసూన సమానకాంతియగు కం,సా
రాతి రమ్యైకహ । స్తతలం బొప్పెఁ బరిభ్రమత్కనకసం,చారోరు
చక్రంబుచే । నతులప్రస్ఫురితభ్రమత్పృథుతరై, కాపత్నమా యా
మునా । యతతోయాఘము మాడ్కి- యాచకజనో,ద్యత్కల్ప భూ
జాతమై ॥ ౨౨౩ ॥ (చ) విమతనృపాలవిగ్రహవి,భేదనదక్షు మనం
తసత్వము । న్సముదితతేజము న్సతత, సన్నిహితంబు నమోఘమైన
యు । త్తమగద మూర్తమైన సము,దంచితశక్తియుఁ బోలె శౌరి
చి। త్తమునకు సమ్మదం బెసఁగఁ, దప్పక వేఁ బొడసూపె న త్తఱిక్॥
౨౨౪ ॥ (సీ) తలఁప ననన్యసా,ధారణత్వంబును బొందిన దయ్యు
న్నే,నందకంబు । గజహయరథముల, గతి నసాధారణస్వత్వంబుచేత
నే,చక్రపాణి । సంబంధిగా దది,సతతంబు పగతుర కుద్వేగకారియై,
యుంటఁ జేసి । చంద్రుని కైవడిఁ,జర్చింప శౌరికే యన్వర్థ నామమై,
యలరె నపుడు॥ (గీ) హితవిబుద్ధమంద్రాంబుద,హృద్యనాద । మచ్యు

తార్ణవాభ్యర్ణచరైకహంస । మలసవాతప్రపూరణో,ద్యన్నినాద ।
ధారియగు పాంచజన్యాఖ్య,దరము దోఁచె॥ ౨౨౫ ॥ (గీ) అరయ
నన్యునిచేత నా,కర్షణైన । నతనిఁ బొందక క్రియయందు, శ్రుతి
సమీప । కలితగుణమై విధేయమై, యలరునట్టి । శార్ఙ్గమును స
మీపగత మయ్యె, సఖుని కరణి ॥ ౨౨౬ ॥ (వ) ఇట్లు సర్వా
లంకార శోభితుండును సర్వాయుధపరిష్కృతుండును నై ॥ (ఉ)
ఆదర మొప్పఁ గృష్ణుఁడు ర, యంబున సంతత మిష్టసిద్ధిసం । పా
దికము న్మనోజ్ఞము స, మస్త దిగప్రతిషిద్ధమార్గమై । భూధరలీలనొ
ప్పెసఁగు, పుష్యరథం బవలీల నెక్కె నా । హ్లాద మెలర్పఁ బుష్య
రథుఁ,డైన శశాంకు క్రియ న్వెలుంగుచున్॥ ౨౨౭ ॥ (చ) హరిర
థకేతనాగ్రఘటి,తాంబరధాముఁడు పన్నగారి భా । స్వరతరరత్న
సంఘటిత,చారుమహీప్రతిబింబితాంగుఁడై । తిరముగ నాశుగాశన
త,తి న్వెలపింప రసాతలం బవా । ర్యరయమునం జొరం దలఁచి,
నట్లు గనుంగొనన య్యె నయ్యెడన్ ॥ ౨౨౮ ॥ (చ) హరి యిటు
సంభ్రమంబునఁ బ్ర,యాణము సేయు తఱి న్మహామహీ । ధరవిలస
ద్గుహాదళన,దక్షబృహత్స్ఫుటహాస్వనంబు ల । బ్బురముగ వారిరాశిజ
ల,పూరము లన్యజలంబులం బలెం । బరువడి నన్యశబ్దముల, బాగు
గ మ్రింగి చెలంగె నెంతయున్॥ ౨౨౯ ॥ (వ) మఱియుఁ గుక్షిని
క్షిప్తాఖిలలోకుం డైన వాసుదేవుఁ డేభాగంబునకుం జనియె నాభాగం
బున ధరణీధరుం డైన శేషుండు మహాభారకుక్షిభూతశిరస్సహస్రసహా
యకర్మత్వరమాణానుజంబులు గలుగు నట్లుగాఁ బ్రవర్తించెఁ బదంపడి
యత్యున్నతద్వార దారుసంగ భంగసాధ్వసావనమ్రీకృతకేతనంబులైన
న యదుసైన్యంబులు నీతిమంతుం డైన మహీపతిని సామాద్యుపాయ
ప్రయోగఫలంబు లైన హిరణ్యభూమిత్రిదిలాభంబులుం బోలె న్

మాన్యయుం డైన కృష్ణుని వెనుకొని యరిగె నప్పుడు॥ (గీ) నీలలో
హితగజదాన, నీరమిళిత । బర్హిబర్హచూర్ణద్యుతి, భాస్వదర్ణ ।
మహిపరాగంబు లానేమి, మగ్నరథవి । తానముల చేతఁ బిండీకృతం
బు లయ్యె॥ ౨౩౦ ॥ (గీ) పాదహత మయ్యుఁ గనకభూ, పాంసు
తతి మ । హాజనశిరంబులను దాఁటు, దయ్యె మఱియు । నేపు మీఱు
నౌద్ధత్యంబుఁ, జూప దయ్యె । గరిమ కనుయాప మగు నట్లు, గాఁజ
లించె॥ ౨౩౧ ॥ (సీ) హయములుభూరివ, ల్గాకర్షణంబుల నధిక
యత్నంబున, నపుడు సాది । లోకంబుచేత ని, రుధ్యమానము లయ్యె
సారెసారెకు నగ్ర, చరణములను । బరువడి నెత్తుచుఁ, జెరు వాఁగి
మెల్లనఁ జనుచున్న గురుమ, త్తసామజముల । దాఁటి పోవఁగ, నిచ్చఁ
దలఁచిన కైవడి నతివేగమున నిల్వ, కరుగుచుండె॥ (గీ) నధికయత్నని
రుద్ధాశ్వ, మైన తురగి । గణముచేఁ జూడఁ బడుచు మా, ర్గంబునం
దుఁ । బాంసుసంక్రీడఁ గావించు, బాలకులను । గొనిచనిరి వేగ నిండ్ల
కు, జనను లపుడు॥ ౨౩౨॥ (గీ) కృష్ణు నకలంకచిత్తు వీ, క్షించు వేడ్కఁ ।
బురజనులు వీధివీధికిఁ, బఱచి రపుడు । సారెకటు సంస్తవం బగు, జ
నము నైనఁ । గోరి సాంద్రతరప్రీతిఁ, గ్రొత్త సేయు॥ ౨౩౩॥ (చ) ప
రఁగ నభిజ్ఞుఁ డైన ముర, వైరి పురీవరదత్తనేత్రుఁ డై । వరుస నిరంతరో
గ్రయదు, వాహినిచేఁ గడు సంకటస్థితిన్ । బరఁగెడు రాజమార్గము
న, బాగుగ నేగెడు తచ్ఛతాంగసుం । దరతరమందమందగమ, నంబు
నెఱుంగక యుండె నత్తఱిన్ ॥ ౨౩౪ ॥ (చ) జలనిధిమధ్యదేశము
నఁ, జారుసువర్ణవిశాలసాలశో । భల సకలాశలం గపిశ, వర్ణయు
తంబులుగా నొనర్చుచు । న్బ్రోలుపుగ నప్పురం బలరెఁ, బుష్కరభేద
మొనర్చిన మీఁది కు । జ్జ్వలగతి నిర్గమించిన ల, సద్బడబానలహేతి
కైవడిన్॥ ౨౩౫॥ (చ) అరుదుగ భూమిభృద్వరస, హస్రికృతాస్ప

దమై పయోధిపు । ష్కరపరివీతమూర్తియయి, క్రమతరద్యుతిఁ బొ
ల్చు నమ్మహా । పురమును శౌరికి న్ముదము, పుట్టఁగఁ బద్మభవుండు
నేర్పుతో । నరయ ధరిత్రి కట్టు ప్రతి,యాతనగా రచియించె వేడు
కన్॥ ౨౩౬ ॥ (గీ) అరయఁ ద్వష్టృ నిరంతరా,భ్యాసలబ్ధ । శిల్ప
విద్యాసముత్కర్ష,సీమ మైన । యప్పురము దర్పణాచ్ఛతో,యధిజలం
బు । లందు స్వచ్ఛాయ గతిఁ జూడ, నయ్యె నపుడు॥ ౨౩౭ ॥ (గీ)
శరధిపిత భంగి వరుఁడైన, శౌరి కొఱకు । నభినవప్రతిపాదిత,మైన
యంక । గతపురందర నలసదుప, కంఠమందుఁ । జారుతరరత్న
మాలిక, ల్పంఘటించె॥ ౨౩౮ ॥ (మ) చలదుత్తుంగపయోధిభంగ
చయచం,చత్పాండుశంఖచ్ఛటా । కులమౌ తత్పురి హేమరత్నవిల
స,త్కుడ్యాభ్రభిత్సాల ము । జ్జ్వలపర్యంతచరోడుచక్ర మగుచున్,
భాసిల్లు బర్హిర్ముఖా । చలవప్రంబు క్రియం జెలంగె నిజరు,క్సందీపి
తాశాంతమై॥ ౨౩౯ ॥ (మ) పొలుపొంద న్నగరీమహాపణములం,
బుంజీకృతానంతని । శ్చలశోభాయుతరత్నజాలములఁ జం,చత్ప్రీతితో
నిత్యము । న్గలయ న్వారి పథాగతాంబువుల నా,కర్షించి వారాశి
దా । నలు వొప్ప న్భువి నాఁటఁగోలెఁ బడసె, న్రత్నాకరఖ్యాతి
యున్॥ ౨౪౦ ॥ (గీ) సలిలవిస్రావిఫేనసం,ఛన్నకాంతి । నవ్య
రత్నంబులఁ బయోధి,నాథుఁ డాత । పమునఁ దడి యార్చుటకుఁ బో
లెఁ, బ్రత్యహంబు । తల్పములయందు భంగహ,స్తముల నెఱపె ॥
౨౪౧ ॥ (మ) అనిశంబు న్జలరాశి భంగి నిచయం, బత్యున్నతత్వం
బుచేఁ । బనిగాఁ దత్పురిభూరిసాలము జయిం,పన్ దవ్వులం బుట్టి
బ । ల్కినుకన్ డాయఁగ వచ్చి తత్క్షణమె మో,ఘీభూతవాంఛార్థ
మై । ఘనలజ్జన్ దరి చాఁకి లీన మగు దీ,ప్తాసిద్ధులే గర్వితుల్॥ ౨౪౨॥
(మ) అనిశంబు న్నగరీప్రవేశజనిత,వ్యాసక్తిచేఁ బోలెఁ జ । ల్యాన

మేఘం బరుదెంచి తద్వరణకు,డ్యోద్ధత్యసంరుద్ధమై । ఘనగర్జార్త్తర
వంబు సల్పుచుఁ గడం,క న్స్ఫారివర్షచ్ఛలం । బున శోకాశ్రులు నిం
చుచుఁ బఱచుఁ ద,త్పూర్వాప్రహ్యదేశంబునన్ ॥ ౨౪౩ ॥ (చ) అల
యక తత్పురాంగనల, యాకృతులుం దమయాకృతు ల్సము । జ్వల
గతి నొక్కటై యునికి, చాల సహింప కొంకింత భేదముం । గలు
గఁగఁ జేయు మంచుఁ గడఁ,కన్ దను వేఁడిన ధాత సత్కృపన్ ।
గలుగఁగఁ జేసెఁ దన్నగరి, కాంతల కట్లు నిమేషచిహ్నముల్॥ ౨౪౪॥
(గీ) నిర్మలైందవకరజాల,నిహ్నుతాభ్రి । సంస్పృశత్స్ఫటికోప
ల,సౌధపఙ్క్తి । లెక్కి నిశలందు నవ్వీటి, యింతులొప్పి । రభ్రి
గతనిర్జరస్త్రీల, యంద మొంది॥ ౨౪౫ ॥ (ఉ) ఆతతచంద్రకాంత
మణి,హర్మ్యతలంబుల రాత్రివేళ వి । ఖ్యాతబృహత్పయఃపథని,కా
యము లెంతయు సంతతం బధః । పాతిలసన్మహాంబుధర,వర్గము
లయ్యును వారిపూరముల్ । స్ఫీతరుచి న్వహించు నల, వేసవి యందు
ను జిత్రవైఖరిన్॥ ౨౪౬ ॥ (చ) పురసతు లాత్మసద్మములఁ, బొల్పల
ర న్రతివేళ సిగ్గున । న్బరువడి దీపము ల్మలిపి, భవ్య గవాక్షపథాగ
తోజ్జ్వల । న్నిరుపమవాలవాయజమ,ణిమయభిత్తిగతౌతునేత్రభీ । కర
హరిణాంకదీధితులఁ, గన్గొని భీతి వహించి రెంతయున్ ॥ ౨౪౭ ॥
(చ) అలరు పురాధిరాజమును, నంచితభూరిమృదుత్వసంపద । ల్గలు
గుటఁ జేసి చిత్తరువు,వ్రాయ సమర్థులు గాక మొల్ల రా । జిలు
బహునిమ్నలత్వమునఁ, జిత్రకరు ల్ప్రతిబింబితాంగులై । కలయ సజీవ
చిత్రములు,గా నొనరించిరి రత్నభిత్తులన్ ॥ ౨౪౮ ॥ (మ) చతురత్వం
బునఁ దత్పురాంగనలు చం,చత్ప్రీతితో రాత్రులం । దతులప్రస్ఫురదో
షధీశకరజా,లాపహ్నుతస్ఫాటికో । న్నతసౌధాగ్రము లెక్కి మిక్కి
లి వియ,న్మధ్యస్థలో దేవతా । సతులుం బోలె వెలుంగుచుందురు త

సు, చ్ఛాయ ల్విసాళింపఁగన్॥ ౪౮॥ (చ) అనుపమలీల నప్పురము, నం
దు నిశల్విలసన్నిశాకరా । శ్మనికరబద్ధభూములగు, సౌధములందుఁ బ్ర
ణాళిక ల్విసూ । తనరుచిఁ బొల్చి సంతత మ,ధఃకృతవారిద మండలం
బు ల । య్యును నవవారిధారల స,ముత్సుకత న్వహియించు నెప్పు
డున్ ॥ ౪౯ ॥ (మ) సతతంబు న్శశికాంతనిర్మిత గృహ,స్తంభంబు
లందు న్రిహిన్ । బ్రతిబింబించుటచే సవర్ణ లగుచు, న్భాసిల్లు తత్పట్టి
ణ । స్థితచంద్రాస్యల గండభాగములు చ,ర్చింపన్ స్మరా పాండు
రో । న్నతిసంలక్ష్యములై కనె న్మణిమయా, దర్శోప మానద్యుతిన్ ॥
౫౦ ॥ (చ) నలువుగ వైభవాధరిత, నాకపురంబగు నప్పురంబునన్।
లలితశుకాంగనీలమణి,రత్నవినిర్మితసద్మ దేహళీ । విలసిత రత్నజాల
పరి,విద్ధలసత్ప్రఘణంబులం దొగిం । జెలువుగ ముగ్ధకామినులు, సే
యరు గోమయగోముఖంబులన్ ॥ ౫౧ ॥ (మ) అణిమాద్యష్ట మహా
విభూతిసహితం, బై యొప్పు నవ్వీటిలో । గణనాతీతమహాగృహం
బులు సమ,గ్రవ్యాప్తగోపానసీ । ఘణకాలస్థితలంబమానశిఖి పిం,ఛశ్రే
ణిచేతన్నరి । న్మణిసచ్ఛాయతృణోరుసీవ్రములచే,తం బోలె నొప్పె న్రి
హిన్॥ ౫౨ ॥ (చ) లలితబృహత్తులంబు లతు,లంబులు చారువితాన
శోభితం । బులు నవితానముల్బృహదుస,మూహ్యవిచిత్రములున్న చిత్రము।
ల్గలయ విశాలము ల్విమల,కాంతిసమంచిత భూరిశాలము । ల్గలనిధిరా
ట్సుతాభినవ,సద్మము లప్పురి రాజసద్మముల్॥ ౫౩॥(ఉ) శ్రీలఁ జెలం
గు వీటిగృహ,సీమలయందుఁ గపోతపాళులన్ । జాలుగ నించి నట్టి వి
ల,సద్బహుకృత్రిమపత్త్రిపఙ్క్తులం । బోలఁగఁ జూచి తద్గ్రసన,బుద్ధిఁ
జలింపక పొంచి యున్న మా । ర్జాలములన్ జనంబులు ద,లంచిరి కృ
త్రిమమంచు నెమ్మదిన్॥ ౫౪ ॥ (గీ)అవనిగత లయ్యుఁ బురసతు,
లానవారి । విందములచేత నేశశిఁ, గ్రిందుపఱచి । రహహ సమతీ

తఖపథంబు, లైన సౌధ । శృంగములను వ్యర్థంబుగ, నెక్కి నేల ॥
౨౪౬ ॥ (గీ) కాంతుతో రవ్యలని పతా, కలను బొంది । ప్రియ
మునవివిక్తలని ర క్తి,వృద్ధిఁ జేసి । విలసితనమద్వళీక లై, యలరు వ
లభు । లాశ్రయించిరి సవధూకు లైన, యువులు ॥ ౨౪౭ ॥ (గీ)
పరఁగ నప్రతియత్నపూ,ర్వకసుగంధి । తను భరించిన సతుల వ, క్త్ర
ములు మధువు । ప్రియజనప్రీతి కొఱకుఁ బ్రా, ప్తించె వాస । నా.
ర్పణపరస్పరవ్యతి,హార మచట॥ ౨౪౮ ॥ (చ) అరుదుగ నప్పురీగృ
హము,లందు విశాలవిహారవేదికాం । తరగతమత్తవారణవి, టంకక
లాయశుకాదిపక్షులుం । దఱుచుగఁ గామినీరతిక్రి,తస్వనము ల్దగ
నాలకించి బం । ధురతరశిష్యవృత్తిని మ,నోహరలీల వహించె నెం
తయు॥ ౨౪౯ ॥ (గీ) చాల విహితంబు లయ్యు స్ప,ష్టంబు లైన।
యువతి కుచమండలములందు, ధవళితాంబ । రములు నామంబు వ
లన న,ర్థంబువలన । నవని నాకాశసామ్య[illegible]ధిగమించె॥ ౨౫౦ ॥
(గీ) అరయ నత్యాయతము లజి,హ్మము లుపంక । ములు ససంశ్య
క్తభూరి సీ,మలు వినీత । సరణులు సురూప లయ్యుఁ బ్ర,స్థలనరహి
త । జనముచే నీతములు గావు, సతత మచట॥ ౨౫౧ ॥ (సీ) అ
ను వంద నప్పురం,బున నితరేతరస్పర్థిపరార్థ్యరూ,పలగు సతులఁ ।
జెలువొప్ప సృజియించి, శ్రీనిర్మితప్రాప్తవజ్రకీటకృతైక, వర్ణవాచ్య ।
నిబిడమలంబును, నేర్పు మీఱఁగఁ బెద్దగాలంబునకు ధాత,గడిగికొని యెఁ।
దలపోయ నెద్ది యం,తఃకరణంబుచే ననుదినం బభ్యస్త,మయ్యె దానిఁ ॥
(గీ) గాంతు దీఱంగఁ గల్పవృ,క్షము లొసంగు । వరుస నవ్వీట వసి
యించు, వారి వైభ । వంబు లవిమానసాగోచ,రంబు లనఁగ । ల
లితగతి వాక్కులకుఁ జెప్ప,నలవి యగునె॥ ౨౫౨ ॥ (చ) సకలక
ళాధురంధరుఁడు, సౌధవళక్షునిజప్రభాచ్ఛటా । వికసితదిఙ్ముఖుండు

నతి,విశ్రుతకీర్తియు రోహిణీకుమా । రకుఁడగు రాముఁ డాపురవ,
రంబును బాయఁ దలంపఁడాగతిఁ । బ్రకటముగాఁగఁ దాను విడు,
వం దలపోయఁడు రోహిణీశుఁడుఁ॥ ౨౬౩ ॥ (గీ) బాణకర్ణనిర్జి
తేశుఁడై, పరఁగు చక్ర । పాణికి సుతత్వ మొందుట,వలన దేహ ।
ధారినై జైత్రశరములు, దాల్చి భీతి । వదలి మన్మథుఁ డప్పురిఁ,బా
య కుండు॥ ౨౬౪ ॥ (గీ) శివమరుత్సేవ్యుఁడగు హరి,చేనిషేవ్య ।
మాణమై దీప్తమణిజాల, మహితమైన । జలధిలో నుండి సురశైల,
సంస్థితామ । రావతి నసూయఁ బిల్చు నా,రాజధాని ॥ ౨౬౫ ॥
(గీ) కలితమృద్వంజనశ్యామ, కాంతియును సు । వృత్తుఁడు త్రిలోక
తిలకమా, విధుఁడు తిలక । మట్ల యహాతవర్ణద్యుతి,యైన పురికిఁ। జె
లువకును బోలె రుచి వి,శేషింపఁ జేసె॥ ౨౬౬॥ (వ) ఇట్లనంతవైభవా
భిరామమైన యమ్మహారాజధాని నవలోకింపుచు నఖండ తేజోమండల
మండితుండైన పుండరీకలోచనుండు వజ్రప్రభోద్భాసిసురాయుధలక్ష్మి
యగు దేవసేననయుం బోలెఁ బయలచేత దుర్ధర్షమైనప్రతోళి నాశ్ర
యించి పూర్వాభిముఖంబుగా మెల్లనం జనియె నప్పుడు॥ (గీ) పరఁ
గ హరిదేహమున నుండి, ప్రజలు వోలె।శివుని శిరమున నుండి యం,బు
వులు వోలె । ధాతముఖమున నుండి వే,దములు వోలె । నప్పురం
బున నుండి సైన్యములు వెడలె॥ ౨౬౭ ॥ (సీ) అన్యోన్యచారుము,
ఖాగ్రసంగస్ఖలద్ఘనఖలీనంబులు, గలుగునట్లు । శిష్యద్విలోలాశ్వ,శే
ఖరంబులచేత సంపీడితాన్యోన్య,జాను లగుచు । వరుసగాఁ బెక్కుం
డ్రు, వాజీంద్రవారకుల్మారి వెనుకఁ బ్రీతితోఁ, నరిగి రపుడు । తమ
ముచేఁ బోలెఁ ద,త్పథము జనంబుచే నత్యంత సంకటం,బగుటవలన॥
(గీ) మిగుల దూరంబు సంత్యక్త,మగుచు నుండఁ । జెలఁగి మత్తద్వి
పంబుల,చేత భూరి । దీపములచేతఁ బోలె ను,ద్దీప్తభంగి । నంచి

తముగ నసంబాధ,మై వెలింగె॥ ౭౬౮ ॥ (మ) అతివేగంబున నేగు భూరిరథముల్, యత్నంబుతోఁ జోదకా । యతరశ్మి వ్రజభుగ్నసుం దరగళా, గ్రాసక్త యుగ్యాశ్రిమో । ద్యతవాహంబులచేత హ స్తినఖసీ,మాగ్రంబుపై నుండి స । మ్మతి నానీతము లయ్యె మెల్లన నసం,బాధంబుగా ధాత్రికిన్॥ ౭౬౯ ॥ (గీ) అతిబలోర్ములలచే వ ల,యములచేతఁ । బోలె నతిహీయమాన స,ముద్యతప్ర । తోళిభుజ యాటఁ బురికి వి,భుండు పురము । వెడల ద్వారవతీత్వ మ,ప్రియత నొందె॥ ౭౭౦॥ (గీ) వనధిపరతీరమున హరి,ద్వర్ణపత్ర । రాసులుత్కలికాసహ,స్రప్రతిమ । మావిలోత్కలనిరుపమ, శైవలాభ । విపినపఙ్త్కులఁ గాంచె న,వ్విశ్వవిభుఁడు॥ ౭౭౧॥ (చ) జలధితటాధివాసములు,శ్యామలకోమలకాంతియుక్తము । ల్లలితరమావిలాసములు, రమ్యలతావనితాయుతంబు లౌ । విలసితభూరుహంబులను,వేడుక మీఁగ వేలయందు సొం । పలరఁగఁ జూచె నవ్విభుఁడ, నంతనిజాకృతులం బలె న్రిపిన్॥ ౭౭౨ ॥ (సీ) ఆశ్లిష్టభూతలుం, డాక్రందితుండును ఫేనాయమానుండు, పృథువిలోల । ఘనభుజాకార భీ,కరతరంగుండునై వీఁడి క్రియ నున్న, వారిరాశి । నత్యంతతృష్ణచే, నబ్ధిపానముఁ జేసి యభివృద్ధి నొందిన, యాత్మదేహ । మందతిరిచ్యమా, నాంచితక్షిప్తేందు రుచులను మౌక్తిక,ప్రచయములను ॥ (గీ) ఘనము లేయంబువులచేత, గర్జ లెసఁగ । మించి ధర యెల్ల నిండ వ,ర్షించె నట్టి । సలిలముల సాగరైకదే,శంబునందుఁ । ద్రావు మేఘంబులను జూచె, దనుజవైరి ॥ ౭౭౩ ॥ (వ) మఱియు నమ్ముకుందుండు మునీంద్రులచేత వేదంబువలన నర్థంబు సంగ్రహించి రచింపంబడి వేదంబునే యనుసరించిన మన్వాదిస్మృతులం బోలె మేఘంబుల చేత సముద్రంబువలన జలంబు సంగ్రహించి రచింపంబడె సముద్రంబునే యనుసరించి ప్రవర్తింపుచున్న నదులను దిగంతరానీతనానాద్ర

వ్యంబుల విక్రయించి మూల్యంబున కంటె ద్విగుణాధికంబైన యుత్త
మలాభంబు నొంది తత్రత్యసారవత్పణ్యద్రవ్యంబు నోడలయందు వ
హించిన సముద్రద్వీపవాసిసాంయాత్రికుల విలోకించె మఱియును॥(గీ)
జలధిలో నుండి పైకి రాఁ,దలఁచి ఫణులు । గరుడకేతుధ్వజంబుల,క
రణి భూరి । నిశ్వసితవాతములచేత, నీరరాశి । సలిలముల మీఁది
కెగయంగఁ, జల్లె నపుడు॥ ౨౭౪ ॥ (సీ) ఉత్సంగశయ్యాశ,యుం
డు యుగాంతబంధుఁడు సమాగతుఁడైన, తోయజాక్షు । వీక్షించి
గురుతర,ప్రీతిప్రసారితాయతభంగహస్తుఁడై, యంబురాశి । తగ నె
దుర్కొనిన చం,దంబునఁ గన నయ్యె నత్తఱి నుత్సంగి,తాంబుకణుఁ
డు । బంధురైలావనా,స్ఫాలనసంలబ్ధగంధుండునై గంధి,గంధవహుఁ
డు॥ (గీ) వారినిధి వేల యందు దు,ర్వారభంగి । సకలసైన్యసమే
తుఁడై, సంభ్రమమునఁ । బోవు మురవైరి నెమ్మేనఁ, బొడమి నట్టి।
చెమట లార్చెను సైన్యంబు, ప్రమద మొంద॥ ౨౭౫ ॥ (మ) అతు
లప్రౌఢమురారి సైనికులు సాం, పార న్మహోత్తాలవా । సితతాళీ
వనసంప్రవృత్తవిచల,చ్ఛీతానిలప్రేరణా । ద్భుతసీమంతితకేతకీకన
దం,భోరాశిమధ్యావనీ । స్థలులం గాంచి చరించి రచ్చట వినో,దక్రీ
డలన్బల్విడిన్॥ ౨౭౬ ॥ (వ) మఱియు నాచమూచరులు లవం
గకుసుమమాల్యకృతభూషణులును నారికేళ ఫలాంతర్జలపాయులును
నాస్వాదితార్ద్రక్రముకులు నై సముద్రునివలననభ్యాగతప్రతిపత్తి నొం
ది రదియునుం గాక॥ (సీ) అగణితబహువర్ణ, హయశతాకులమును
బ్రతిమార్గమందును, బ్రమథితోరు । భూభృత్సహస్రంబు, పొసఁగ
సంతతరమాసహితంబు నగు హరి,సైన్యమునకు । రంగుగా నేకత్వ,
రంగజన్మంబును బరఁగ నేకోర్వీభృ,త్ప్రమథితంబు । తలపోయఁ జిర
విగ,తశ్రీకుఁడై యొప్పు ద్వీపవతీభర్త, కేపు మీఱ॥ (గీ) సరసి చూడ
మహాంతరం,బయ్యెనప్పు । డిత్తెఱంగున నయ్యదు,సత్తముండు । వ

నధివైభవ మెల్లఁగ, న్గొనుచు నస్మి । తానవాబ్జుఁడై మెల్లన, నరిగి
యరిగి॥ ౨౭౭ ॥ (సీ) పటుతరనీలాశ్మ,బద్ధనానావర్ణ గైరికముఖ
ధాతు,కలిత మగుట । వలన ఫణారత్న,భా సమన్వితముగా వసుమ
తి భేదించి, పైకి నిగుడ । మించిన ఫణిరాజ,మేచకనిశ్వాస ధూమం
బు చందానఁ, దోఁచు దాని । భాసురభూరిత,టీసమీపోపరి దేశం
బునందు వి,స్తీర్ణమైన॥ (గీ) సంతతోన్నమదభ్రి సం,చయముచేత।
నర్కమార్గంబు గ్రమ్మఱ, నడ్డగింపఁ । బెరిఁగిన సహస్రశిరమైన,
వింధ్యనామ । కులకుధరరాజమును బోలె, నలరు దాని॥ ౨౭౮ ॥
(ఉ) కాంచనవప్రభాఙ్నిబిడ,కాంతిసమూహభృదుల్లసన్మణీ । ప్రాం
చదమేయరుక్కలిత,మై బలసూదన రత్నమేచక । త్వాంచితమై ప్ర
సూనమధు,రాసవలుబ్ధమధువ్రతావృతా । భ్యంచితవల్లికా సహిత,
మై కర మొప్పెడు దాని వెండియుఁ॥ ౨౭౯ ॥ (చ) వరుస సహ
స్రసంఖ్య గల, పాదశిరంబులచేత భూస్థలిన్ । బరఁగ నభస్స్థలిం
దొరసి, బాగుగ లోచనయోగ్యదేశసం । భరితదినేశశీతకర, మండ
లము ల్గల దాట నిక్కవం । బరయ హిరణ్యగర్భుని క్రి,యన్గన
నయ్యెడు దాని నెంతయుఁ॥ ౨౮౦ ॥ (గీ) అంబునిర్గమశుభ్రాం
బు,లగుట క్షౌళి । తోత్తరీయసమద్యుతి, నొప్పుఘనము । లొక్క
యెడఁ దాల్చి దుర్గాంగ,యుతవిభక్తి । భస్మఁ డగు శూలి కైవ
డి, వఱలు దాని ॥ ౨౮౧ ॥ (గీ) నిజసతీచటులాలస,నిబిడతరమ ।
దాతిచటులాలసములైన, హంసముఖప । తత్రిలకుఁ బింజరీభూత,
దళవికాసి । తోయజచ్ఛత్రముల నీడ,సేయు దాని॥ ౨౮౨ ॥ (గీ)
స్కంధసంశ్రితపృథునీల,కంఠములును । సఫణసంశ్లిష్టతనువులు, సం
ప్రణతిన్ । తామితలతాభుజాగ్రంబు,లైన భూరి । తరుల బహు
రుద్రులను బోలెఁ, దాల్చు దాని॥ ౨౮౩ ॥ (చ) కలితవిలంబిమేచ
కవి,కాసినవోత్పలకర్ణపూరముల్ । లలితనవోలపాళి సమ,లంకృత

భాసురసైకతాభము । ల్సలలిత సైకతంబులయి,లోధ్రక గౌరసతీక
పోలభి । త్తుల గతి నొప్పు శుభ్రతర,తోయములుం గల దాని వెండి
యుఁ ॥ ౧౮౪ ॥ (మందాక్రాంత) రాజీవాళీవశగతచల, ద్రమ్య
భృంగవ్రజంబై । భూజశ్రేణీ వ్యాతరవికరో,ద్భూత సాంద్రాతపం
బై । భ్రాజద్దైతేయనికరకృతో, పల్లవం బొందకుండఁ । నోజం
గాంతాలకసవనఘు,గ్యోషలం దాల్చుదానిఁ ॥ ౧౮౫ ॥ (క) విత
తజలరాశివీచీ । వితతిసమానీతరమ్య, వివిధమణిసమా । వృతమైన
దాని నల రై । వతకాద్రిని జూచె హరియ,వార్యప్రీతిఁ ॥ ౧౮౬ ॥
(వ) మఱియును॥ (సీ) హరికిఁ బ్రియంబుగా, నమరసమానీత బృం
దారకాచల,శృంగవధిఁ । తంబైన హేమహీ, ధరపతి యుచ్ఛ్రా
యసౌందర్యగుణములు, చాటువాక్య । చతురులౌ కవుల క,సత్యము
ల్గా వయ్యె మఱియు శ్రేష్ఠము లతి,మానములగు । భూరితర ప్రస్థ,
ములచేత నిభృతంబు లుద్రశ్ము లైన ర,త్నౌఘములను ॥ (గీ) బరఁగ
నేమేదినీధ్రంబు, వలన జనులు । ప్రకటముగ నాఢ్యుఁ డౌ ప్రాప, ణి
కుని వలనఁ । బోలె సంతత మాజిఁంచి, పొలుపు గాంతు । రెద్ది
రోహణ శిఖరికి, నద్ది యయ్యె ॥ ౧౮౭ ॥ (వ) మఱియు నౌన్న
త్యంబువలన నత్యాసన్నుం డగుట వలన మిక్కిలిఁ బరితపింపఁ జేయు
సూర్యుని ధరించిన దయ్యును నవారవిందధానం బగుటం జేసి యతి
రమణీయంబైన హేమహీధరతటంబునందు నిపీతమకరంద యగుటంజే
సి మత్తమై నను త్తామరసమై యొప్పు కుసుమాంతర చంచలచంచరీ
కసంచయప జ్క్తిఖేదంబు నొంద దయ్యె నదియునుం గాక॥ (చ) పొ
లుపుగ నేనగంబు పయిఁ, బొల్పగు రాజితగండశైల ము । జ్జ్వలద
ధిరూఢచారువిక, సత్కుసుమాక్షిసహస్రయు క్తపే । శల ఘనశాఖ
చే నముచి,శాసనభూషిత పృష్ఠభాగమై । యలరు సుపర్వదన్తి క్రి
య, నద్భుతభంగిఁ జెలంగె నెంతయుఁ ॥ ౧౮౮ ॥ (చ) అరుణ

విభావిభిన్నరుచు,లైన దినేశతురంగమంబులే । ధరణిధరంబు మీఁద స
ము,దంచితవంశకరీరనీలసుం । దరతరజాతిరత్నకలి,తస్ఫురదుచ్ఛ్రితరా
గ్యదీధితి । చ్ఛురితములై స్వవర్ణమును, సొంపుగఁ గ్రమ్మఱఁ దా.
ల్చెఁ బల్విడిన్॥ ౫౯॥ (గీ) ఉరుసముత్పతదభ్రస,ముజ్ఝితాంబు । సి
క్తమగు నవిపన్నగా, శేషవృక్ష । వనమును విషానలోద్భూత,ఘనవిప
త్తి। సంతతము నెందు బాధింపఁ, జాల దయ్యె॥ ౬౦॥ (ఉ) పంతము
తోడ నే శిఖరి,భాస్కరభూరికరాప్తిహావ్యభు । క్కాంతులుగ్రకుక
సూర్యమణి,కాంతులపాత్రగుణాశ్రయంబుచే। సంతతమున్ప్రసిద్ధగుణ
సంక్రమణంబును బొల్పు మీఱ సం। క్రాంతగుణాతిరేకమును,గానొన
రించె మహాద్భుతంబుగన్॥ ౬౧ ॥ (ఉ) ఆవసుధాధరంబు ముద,
మారఁగ మున్నటు పెక్కు మాఱులి । చ్ఛావిధి దృష్టమైనను బ్ర,స
న్నత శౌరి కపూర్వవిస్మయం । బావహిలంగఁ జేసెఁబ్రతి,యామము
నందునవత్వ మొందు టే । వావిరి రామణీయగుణ,వైభవయుక్తి
కి లక్షణం బిలన్॥ ౬౨ ॥ (గీ) అంత యుక్తికుశలుఁ,డైన దార్
కుఁడు న । దత్పతత్రినికర,తటులు దాల్చినట్టి నగవిలోక,నాశచే ను
దీర్ణుఁ । డైన శౌరి కిట్టు,లనుచుఁ బలికె॥ ౬౩ ॥ (గీ) ఘనపిన
ద్ధదిగంబరా,క్రాంతభూరి । శృంగగోతలమూర్ధస్థ, శిశిరకిరణ । న
వ్యకోటి గిరీశసం,దర్శనమున । నెవ్వని మనంబు భువి విస్మ,యింప
కుండు॥ ౬౪ ॥ (గీ) సుభగవితతోర్ధ్వరశ్మిపా,శులగు శశిధ ।
రోష్ణకరులుదయాస్తంబు, లొందుచుండ । నీయగంబు విలంబితఘం,
టాయుగపరి । వృతమదావళలీల వ,హించె నధిప ॥ ౬౫ ॥ (గీ)
అధిపలసమానచారున,వాంశుకమగు । ధరము సహరితకాంచన,స్థ
లులు దాల్చి । ప్రకటహరితాశ్వనూతనాం,శుకుఁడవైన । నీపగిది నొ
ప్పు చున్నది, నేఁడు కంటె॥ ౬౬ ॥ (మ) అనిశంబీనగరాజసాను
వులయం, దాసక్తితో నున్నయీ । జనము ల్కాంతమలాతిసాంద్రకర

సం,చారంబు సంపూర్ణకళల । బ్ధనృపస్త్రీముఖతుల్యమై యలరు నం,
తస్థాంకుఁడౌ పూర్ణచం । ద్రుని పశ్చాద్భవభాగముం గనిరి సం,తో
షంబుసంధిల్లఁగ॥ ౨౯౭ ॥ (మ) నలు వొప్పన్గిరినిమ్నగాఝరులు
వా,నప్రస్థులుం బోలె సొం । పలరన్పేటుల మీఁద నుండి బృహ
ద,శ్మాగ్రంబులఁ ద్రావి ఖ । స్థలికిం గ్రిమ్మఱ నుద్గమించి స్మరసం, తా
పార్తలైనట్టి స్వ । ర్గలనాసుందరగాత్రవల్లులకు ని,ర్వాణంబుఁ జే
సె న్రహిఁ॥ ౨౯౮ ॥ (సీ) అమలచరిత్ర యీ,యద్రిపై నొకచో
టఁ బ్రశమితచాతకా,ర్తస్వరములు । తటిదాభకాంతకా,ర్తస్వరం
బులు నైన ఘనము లీజగతులఁ, గప్పుకొనియె । నొకచోట నుల్లసి,
తోజ్జ్వలచామీకరములైనయీసాంద్ర,రవికరములు । కపిశవర్ణంబులు,
గల వానిఁగాఁ జేయు చున్నవి గంటిరె, యుత్సుకమున॥ (గీ) నుచ్ఛ్రి
తేందుకరావలం,బోడుయుతశి । రోధృతాభ్రంబు శ్రీద్ధేయ, రూఢ
గిరిన । దీప్రవాహోదకవ్యాప,దేశ మగుచుఁ । బడుచు నున్నదియం
తట, బంధురముగ॥ ౨౯౯ ॥ (గీ) ఒకట స్ఫటికతటాంశుభి, న్నో
దకంబు । లొకట నీలాశ్మరుచివిధు,రోదకంబు । లగుచు గిరినిమ్న
గలు యమునాంబుమిశ్రి । తామరాపగా వైదగ్ధి, నాశ్రయించె ॥
౩౦౦॥ (మ) సురశైలేంద్ర సమానవప్ర మగుచుఁ, శోభిల్లు నీశైలమం।
దరుదార న్మణిసానురాగములు దీ, పాచిఁ స్సమానంబులై । వరు
సం గ్రాలెడు నిజఁరీసదృశలౌ, వామేక్షణల్ కీర్తితో । సరసాలాప
ముల న్మనోహరుల వాంఛ స్దీర్చుచున్నా రొగిఁ॥ ౩౦౧ ॥ (ఉ)
భూరిసుధాసవర్ణము సముజ్జ్వలకాంచన తాజిరాజితం । బై రహి
నొప్పు నీసదమ, లాంచితరాజత భిత్తి కంటిరే । చారు విభూతి పాం
డురిత, శంకర సాంద్ర సమున్నతా నల । స్ఫార సుదృగ్గలామఘున,
ఫాలవిలాసము నాశ్రయించెడిఁ॥ ౩౦౨ ॥ (వ) మఱియు నీశైల
రాజంబతి జరఠంబులు సుప్రకామ గురుభారవిడంబి పయోధరోపరు

ద్ధంబులును శరీరధారులకు సంతత మగమ్య రూపంబులును బరిణ
త దిక్కరికంబులు నగు తటుల భరింపుచున్న దదియును గాక ॥
(గీ) ఈనగంబున వహ్నిస,మానవర్ణ । చారుసౌవర్ణతటసుమ,జాల
లీన । భృంగతతిభృద్విమేచకీ, కృతతరువులు । పొంగయుఁ బోలెఁ
జూపట్టెడు, బ్రోలఁ గంటె॥ ౩౦౩ ॥ (మ) వికసత్పుష్పచణోరుచం
పకలస,త్పింగద్యుతివ్యోమ చే । శకషట్కాంచనభి త్తియుక్త మగుట్,
న్నామేరవీసన్నిభం । బకకాంతిం బ్రకటించు నీశిఖరిచే, భాసిల్లు నీ
ధారతం । బకలంకచ్ఛవి నయ్యిలావృతము ఛా,యన్ బ్రగాలెడుం గం
టిరే॥ ౩౦౪ ॥ (గీ) ఉజ్జ్వలవిచిత్రలోమసం,యుక్తవిచలి । తాతత
ప్రియకంబుల,చేత నీధ । రంబుజంగమతాగత,రత్నమయని । జాం
గములచేతఁ బోలెఁ జె,లంగెఁ గంటె॥ ౩౦౫ ॥ (గీ) గాఢసలిలాశ
యోషిత,కలభములు స । మృద్ధనీరేజములతో ర,మింపుచున్న । వ
రయఁ గల భావికస్వరా,మరచయంబు । కామినుల బ్రోలఁ జేసె
డు, గానరవము॥ ౩౦౬ ॥ (చ) తెలుచుగ నిమ్మహాపఘులు, దైవ
నియోగమునన్ బృహత్తమః । పరివృతుఁడై వెసం బునర,పక్రమణం
బునఁ గాలకాంక్షి యా । సరసిజపత్రమిత్రునకుఁ, జారుపదానభి
భూతమైన వి । స్ఫురితలసత్కళత్రపద,ము న్వహియించె నుదంచి
తోన్నతిన్॥ ౩౦౭ ॥ (సీ) చారువనస్పతి,స్కంధనిషణ్ణనూత్నప్ర
వాళోరుహ, స్తంబులైన । లతలు మధువ్రత,వ్రాతావృతములౌట గా
ఢలంబితరోచ,కంబులైన । యురుసుమేక్షణముల, నుపలక్షితంబులై
ప్రమదల క్రియఁ జూడఁ, బడిమె నిచట । నతులకదంబవా, సితమైన
యిమ్మహానగము మీఁదఁ బ్రతిక్ష,ణంబు ఘనవి॥ (గీ) హంగముల నే,
కలయ మగు, నట్లు మధుర । నాదములు సేయు చున్నవి, నవ్యఘణి
తి । ఘనరయోద్ధూతనవనీప,వనుఁడు పవనుఁ । డభ్రిము చలింప వి

సరెస,మంచితముగ ॥ ౩౦౮ ॥ (వ) మఱియు నిమ్మహాశైలంబు ధారణాసమర్థుండైన బ్రాహ్మణుని కరణి నాగమప్రధానులును నిధిమంత్రసాధనవిశేషవిశారదులు నగు వారిచేత బహుప్రయత్నంబున ప్రకాశింపం బడిన దాని ననిశ్చితబుద్ధులైన యశాస్త్రజ్ఞులచేత వినియును దుస్సాధనం బగు దాని నఘంబు నడంచుటకు సమర్థంబైన నిధి మంత్రగణంబును భరించుచున్న దదియునుం గాక ॥ (చ) అనిశము చారుబింబసదృ,శాధరమా ప్రియురాలి మోము చుం । బన మొనరించు కిన్నరుని, వాజిముఖుండు నుతించెడిన్ బృహ । త్స్తనభరభంగభీరువిల,సత్తనుమధ్యను బ్రేయసి న్విహా । స్సనివడి కౌఁగిలించు హయ,వక్త్రునిఁ గిన్నరుఁడు న్నుతించెడిన్॥ ౩౦౯ ॥ (మ) ప్రతతానంతతమాలతాల మగుచు,నాజిల్లునే యీపురో । గతభాస్వద్వన మొప్పె నట్టి స్థగితా,ర్కప్రోల్లసద్రశ్మిసం । తతియు న్విరజదనంతతానమగు నీ,దావంబునం దేల తా । ప్రతతు ల్చారుఫలప్రసూనయుతము, ల్గాకుండు నెవ్వేళలన్॥ ౩౧౦ ॥ (మ) ఘనదంతోజ్జ్వలరత్నచిత్రకటకా,క్రాంతంబ లై యొప్పు ర । మ్యనగాధిత్యకలందు నిర్మలశిలో,ద్యన్మేఖల ల్చారిచా । రునితంబ ల్కమనీయకోమలనభో,రుగ్గండశైల ల్నితం । బిను లిచ్చా సదృశాధివాసమును నె,మ్మిం బొంది రిక్షింపుఁడీ॥ ౩౧౧ ॥ (గీ) చటులవిరళవికీర్ణవ,ప్రకణమైన । ధాతరజతోర్వ్వజలదస,ద్యఃప్రముక్త । బహుచిరస్థాయిబుద్బుదాం,భస్సమగ్ర । సామ్యమును బొందుచున్నదీ,శైలమందు॥ ౩౧౨॥ (వ) మఱియు నిమ్మహీధరం బేకాంతంబున సంగమం బగుచుండ విస్రంభవిహారంబు కాంక్షించుచున్నవారగుటం జేసిజనసంగంబు వర్జించి మన్మథుని చేతసంప్రాప్తజ్వరాంగులై కుంఠితనేత్రాంతలై యున్న యనేకయా

షలచేత సేవింపం బడుచున్న దదియునుం గాక॥ (సీ)సంపూర్ణభూరి
కీ,చకవనస్థలి నైకఘనవాలవిచ్ఛేద,కాతరమతుఁ లగు చమరీనామ,మృగ
ములీగిరియందు మృదువాతగర్భిత,దీయరంధ్ర। నిర్యత్స్వనశ్రుతి,నిబిడ
సౌఖ్యము వాయఁ జాలని కైవడి,సంచలింప। వమ్యో నంతస్థమ,హానీ
లదళములౌ ఘనవాపులందు మే,ఘుప్రముక్త॥ (గీ) మచ్ఛమౌక్తికమ
ణియుక్త, మగుట విమల। దుగ్ధసంకాశమై యొప్పు, తోయ మచ
టఁ। బరఁగ శస్త్రీవినీలరు,గ్వ్యాప్త మగుచు। నమరనీలిర సచ్ఛా
య, నధిగమించె॥ ౩౧౩ ॥ (వ) మఱియు నిన్నగంబున నన్యయు
వతుల కంటె సారతరాగమునన్మైన యేయువతి స్వప్రాప్తికొఱకుఁ
బ్రార్థ్యమానయయ్యును బ్రియునిం గూడ దయ్యో నట్టి ప్రతికూల
యువతియు నేకాంతంబునం దాప్రియునితోఁ గూడ ననాయతమానం
బగు నట్లు సురతాభిలాషంబు నొందుచున్న దదియునుం గాక॥ (చ)
నలువుగ నిందుఁ జంద్రకిర,ణంబు లనేకవిధోల్లసన్మణీ। విలసితభూ
రిభానుతతి,భిన్నము లౌట సహస్రసంఖ్యనిం। పలరఁగ నొందుచుం
డ నిశ,లందును భాస్కరుఁ డంచు భ్రాంతిచేఁ। గొలఁకులు సంత
తస్ఫుటిత,కోకనదత్వము నొందెఁ గంటివే॥ ౩౧౪ ॥ (గీ) అంకప
రివర్తనోచిత,లైన యాత్మ। జాపగలు భర్తనొందుట, కగ్రభాగ।
మందుఁ జనుచుండఁ బ్రేమచే, నద్రిఖగరు। తమున దుఃఖించి నట్లు
న్న, దమలచరిత॥ ౩౧౫ ॥ (గీ) భృంగవిటచుంబనోల్లస,ద్విటపిన
మిత। నగవితతి దాల్చి నట్టి యీ,నగనితంబ। మతులపరిపాకపిం
గళ,ప్రతతిపతిత। పాంసుపింగళ మగుచుఁ జూ,పట్టె నిచట॥ ౩౧౬॥
(సీ) ఊర్ధ్వదేశంబున, నుండి ప్రాగ్దిశను శైలాసన్నభూముల, యం
దుఁ బడెను। శృంగారితాయత, సింధుర హస్తాభ మఖిలమణీమ

యూ,ఖాను విద్ధ । మురుధారమగు జల, మూర్ధ్వ ప్రసారితహా
రిధనుస్స్యందరం, బగుచు నొప్పెఁ । జెలువొప్ప నీశైల,శిఖర శిఖావ
ళు ల్పవిలసచ్చిత్రక,ల్పతఃమాజ॥ (గీ) పుష్పపరిగుంభితములైన, పో
ల్కి నలరు । మహాంతపరిలంబిపింఛదా,మంబులైన । చారు శిఖిశేఖ
రంబులు, క్షణము పొల్చు । చున్నయవి చూడు మంతట, నుత్సవము
న॥ ౩౧౭ ॥ (క) వినుఁ డిట సవధూకులు సుఖు । లనవరత మ
మందరాగ,తామరసదృశుల్ । ఘనరసవన్నవరతిగ్ర । ద్ఘన సలిపి
రమందరాగ,తామరసదృశుల్॥ ౩౧౮ ॥ (చ) పొలుపుగఁ గట్టు పు
ష్పపట,ముం దగఁ గప్పి తదంతరభ్రమ । త్కలితకపోల కంఠతులి,
తస్ఫురితాగరుధూమకాంతిభృ । ల్లలితవినూత్నమేఘపట,లంబుల చే
త నిజాంగకావళిం । గలయఁగ ధూప వాసితము,గా నొరిసంచె
డు భంగి దోఁచెడిఁ॥ ౩౧౯ ॥ (శా) అత్రస్యన్నవరత్న సంభవస
మ,గ్రాన్యోన్యమిశ్రోజ్జ్వల । చ్చిత్రాకారమయూఖకల్పితనభ,స్సమా
గ్రనిభిఁత్తిప్రౌ । చ్చిత్రప్రాపణచిత్ర కమఁమెప్పుడు, స్సిద్ధామర శ్రే
ణికి । న్విత్రంబుం గలిగించె నీయవనిభృ, చ్ఛ్రేష్ఠంబు నీక్షించితే ॥
౩౨౦ ॥ (గీ) వాయుశిశిరమై శిఖరని,వాసులైన । యలఘు సుఖుల
కుఁ బుణ్యావం,తులకు ముదము । గలుగఁ జేయుచు నీగట్టు,జలవియో
గ । ధవళఘనపఙ్క్తి యవనిక,గాల్చెఁ గంటె॥ ౩౨౧॥ (వ) మఱి
యు నిమ్మహాశైలంబునందు సమాధినిష్ఠులగు యోగులు మైత్రియుఁ గ
రుణయు ననుమోదనంబును నుపేక్షయు నను సంజ్ఞలం గల చతు
ర్విధచిత్తవృత్తు లెఱింగిన వార లగుటం జేసి క్షీణాంతఃకరణమాలి
న్యులై యవిద్యయు నహంకారంబును రాగంబును ద్వేషంబు నభిని
వేశం బనం బడు పంచవిధక్లేశంబుల నుపసంహరించి సంలబ్ధసాలంబన

ధ్యాను లగుచుఁ బ్రకృతిపురుషుల నిరువుర భిన్నులఁగా నెఱింగి సద సద్వివేకా భావంబునం గలుగు సంసారంబు నిరోధించుటకుఁ గాం క్షించుచున్నవా రగుటం జేసి యిప్పర్వతంబు కేవలభోగదేశమాత్రం బె కాదు ముక్తిక్షేత్రంబై యున్న దదియునుం గాక॥ (గీ) ఇచట మరకతమణిమయ, పృథివియందుఁ । దరువిటపిమధ్యపాతివి, స్ఫురిత సూక్ష్మ । పాంసుజాలార్క కరములు, పటువినమ్ర । బర్హిగళల క్ష్మినివహించెఁ, బరమపురుష॥ ౩౨ ॥ (సీ) అనసూత్మ యిచ్చట, ఘనమేచకంబయి యపగతావస్థాన, మగుచు మధుర । చటులవీణా గుణ,స్వనమానము॥వహించె నయ్యుపచలితష,డంఘ్రిపఙ్క్తి । చేత స్వానమనైన, యేతస్వి ప్రియునకు వశగత గాకుండు, వసుధలోన । నిచ్చట సానువు, లెప్పుడు నిశలందుఁ జంద్రకరాహత,చారుచంద్ర ॥ (గీ) కాంతనిష్యందనిర్మల,కమలవిరచి । తాభిషేకంబులై పవ,లర్క రత్న । తతిసముద్దీపితాగ్నిత,ప్తంబు లగుచు । గాఢతపముగావిం చెడు, కరణి నలరె॥ ౩౩ ॥ (గీ) శ్వసనభూజవమున,సంక్షోభ మొందిన । సరసు లిచట హంస,జాతలక్ష్మి । నాముకొని యరహిత,రామలక్ష్మణనాకు । నందనోక్తిసామ్య,మొందె నహహ॥ ౩౪॥ (క) అతిముదితకలభములచేఁ । బ్రతిదిశ సారెకు నమంద,భైరవరవముఁ । గృత మయ్యెఁ గనకభూరుచు । లతులితచమరులు చెలంగె, ననువనమందుఁ॥ ౩౫ ॥ (గీ) కీచకబిలప్రపూర్ణాత్త, గీతరవము । మృదితపక్ష్మలరల్లకా,మేయతనువు । క్రమకస్తూరిగంధియా, గాడ్పుకామి । చందమున భూరివిషయసం,సక్తుఁ డయ్యె॥ ౩౬ ॥ (గీ) యువజనప్రీతికొఱకిందు,వ్యవహితార్క । మనసిజరతిశ్రమాపనో,దనచణంబు । లగు ఘనంబులు దినమును, మిగుల రాత్రి ।

గాఁగఁ జేసెడు గాఢాంధ,కారకలన॥ ౩౨౭ ॥ (చ) అరుదుగ నిం
దు నీగజవ,రాశ్రమపుష్పభరావనమ్రసుం । దరకుజముల్ సదానజ
ల,దంతిహతం బగుచుండఁ దన్నగో । పరిగతదండశూక మతి, బంధు
రకోపితమై నితాంతభీ । కరవిషవహ్నికీల లదె, గ్రక్కుచు నున్నది
చూడు మచ్యుతా॥ ౩౨౮ ॥ (చ) స్మరహరుఁడైన సాంద్రగజ,చ
ర్మకృతాంబరకృత్యుఁడై తుషా । రరచితమైన శీతనగ,రాజముపై
వసియించెనాఢ్యకే । తరుఁడయినన్ సమస్తభుతుఃధర్మసుఖప్రదమై
నీయామహీ । ధరము పయి న్వసించి మదిఁ, దాల్పఁ డొకించుక
ద్వంద్వదుఃఖముల్॥ ౩౨౯ ॥ (సీ) వితతనూతన శైల,విపినరేఖాశ్యా
మమధ్యస్ఫటికమణి,మయనితంబ । భూములచేత నీ,భూధర రాజం
బు భస్మాంగరాగాప్త,పాండిముండు । సర్పరాట్పరికర, సహితుం
డు నగు త్రిపురాంతకు తనుశోభ, ననుకరించె । మఱియు నీగిరియం
దు,మాధవు ల్వికచాంబుజోభయతటభృత్స,ముత్థితోరు॥ (గీ) నదవి
నోదితభూరిది,నక్లములును । గనకభూషణజనితోరు,కాంతులగుచు।
రసవదైక్షవమధు వాని, రతికిఁ బ్రియల । యొడలి వలువలు హరి
యింపు,చున్నవారు॥ ౩౩౦ ॥ (సీ) భానుండు దర్పణ, స్వచ్ఛకాం
చనకందరాగ్రవర్తిహృదయ,హరిరౌప్య । భిత్తిసంక్రాంత ప్రవృద్ధ
త మోహరి ఘన తేజ మాహేమ, కందరములఁ । బలుమరు తరుచు
గాఁ, బ్రతిఫలింపుచు నుండఁ బతులచే నపహృత,వసనలైన । యు
వతిల కందరా,నభిముఖుం డయ్యును జెలఁగి వ్రీడితలఁగాఁ, జేయు
చున్న ॥ (గీ) వాఁడు నీరాకఁ గని యద్రి, వాత చలిత । బలప
టశ్యామలోత్పత,ద్బహుల శిఖర । కాండ సంభ్రమకారి మే,ఘముల
చేత । నధికభక్తిఁ బ్రత్యుత్థాన, మాచరించె ॥ ౩౩౧ ॥ (మ)

నళినాక్షుం డిటు లవ్యళీకములు గాం,తా సమ్మితంబు ల్నిజం। బు
లునై రాజిలు సూతపుత్రు వచనం,బు ప్రీతి నాలించి యు । తత్కా-
లికం దద్వచనాంతమందు వనరే,ఖాచేల సంఛాదితో । జ్జ్వలమా
రైవతకాద్రియందు విహరిం,పం గోరెఁ జిత్తంబునన్॥ ౩౩౨॥ (మ)
కనదుత్తుంగనభస్స్పృశత్కదళికా, కాంతారరేఖాక్త మ । ద్ధనిభం
బాయదుసైన్యసంఘము దగ,న్విస్తారసంఛాదితా । వని యాటం బ్ర
తిశైలలక్ష్మి ననువా,ప్పన్ దాల్చి దంతావళేం । ద్రనికాశాతులతుం
గశృంగగిరికం,దం బొప్ప నేగ న్రిపోన్ ॥ ౩౩౩ ॥ (చ) అమిత
చమూసముత్థరుచి,రాభ్రవికాసిమహోష్ట్రకంఠపిం । గమగు మ
హీపరాగ మిన, కమ్రకరాప్తివికాసితాం బరాం । తము లగుటన్
మహాజననిఁ దర్శనసంభవలజ్జ నొందిన । ట్లమరి చెలంగు నట్టి హరి,
దంగనల న్వడిఁ గప్పె సాంద్రమై॥ ౩౩౪ ॥ (చ) సురుచిరచారు దే
వమణి,శోభితముల్ భృతరంధ్రభాగముల్ । భరితమహోర్మిజాల
ములు, భవ్యఫలప్రదశుక్తియుక్తముల్ । గురుతరరోచమానము ల,
కుంఠితసద్ధ్వమపూరితంబులై । వఱలు హయంబు లంబుధుల,వైఖరి
మేదినిఁ గప్పె గ్రక్కునన్ ॥ ౩౩౫ ॥ (గీ) మార్గమందు శితారక్షు,
మగ్నసృణినిసరకుగొన కార్తి నఱచుచు, నుఱికె నిభము । లొట్టియ
నిరస్తభారమై, మిట్టిపడియె । నొండొరుల చేతఁ జూచి యా,రెం
డు వెఱచె॥ ౩౩౬ ॥ (చ) అతిచటులాగ్రపాద మగు, నట్లు వడిం
జను చారుచామరాం । చితహయరాజము న్మదవి, శేషసలీలనిమీలి
తాక్షమై । చతురత మెల్లనం జను గ,జంబును గాంచె జనంబు సా
భిలా । షత ననురూపచేష్టము, సర్వముఁ బ్రీతికరంబె కాదొకో॥
౩౩౭ ॥ (చ) కరి నటు గాంచి భీతి నొక,గర్దభ మానన మెత్తి కూ

యుచుం । గర మరుదంది యందఱు ప్రకాశక నవ్వాఁగఁ బేర మొ
త్తినన్ । స్ఫురితచలాసనప్రసృత,భూరినితంబగళద్దుకూలలై । ప
రువడి రాజకాంత ధర,పైఁ బడె నత్తఱిఁ దత్తరంబునన్॥ ౩౩౮ ॥
(ఉ) రైవతకాచలాంతికచ, రద్రథనేమి విఘట్ట నోజ్ఝిత । గ్రావస
మూహచూర్ణకణ,గర్భమహీరజ ముల్లిఖితాంతచ । క్రీవదుదంచితాం
గరుహ, కేవలధూమలవర్ణకంబులై । వావిరి నభ్రమార్గమునఁ,
బన్నెఁ బయోధరమండలాకృతిన్ ॥ ౩౩౯ ॥ (చ) చటులఖురాభి
ఘాతభవ,సాంద్రకృశానుకణోపయుక్తవి । స్ఫుటతరధూసమాయ
తస,ముద్ధశిలాఫలకాచితంబులౌ । పటుతర శైలరాణ్ణికట, వర్త్మము
లం బృథుదర్దురాస్యము । ల్దటుకున వేయుచున్నగతిఁ, దద్దయు న
శ్వము లేగె నత్తఱిన్ ॥ ౩౪౦ ॥ (మ) హయతేజఃప్రతిరోధకాంచిత
సమ,త్వాలంబనుండుం గశా । త్రయసంచార విశారదుండు గతిసా,
రజ్ఞుండు నౌసాదిచే । నియతి న్శిక్షితమైన జాతిహయము, న్నేపాఱ
ప్పఁగా మండలా । ధ్యయనంబుం బచరించె నిష్ఠురచల, త్ప్రాతాతిచి
త్రంబుగన్ ॥ ౩౪౧ ॥ (మ) బలసంతుష్ణ నగోత్థపాంసు చయముం,
ప్రాలేయజాలాకృతి । న్మలినంబై గగనాతితాఁసు వగుచు, న్భామా
సుదృక్పక్ష్మప । జ్జ్కాల నెంతేఁ బునరుక్త సాంద్రములుగాఁ, దోడ్తో
డఁ గావింపుచు । న్గలయ న్సర్వహరిన్ముఖంబుల సమ,గ్రస్ఫూర్తిఁ గ
ప్పె న్రహిన్ ॥ ౩౪౨ ॥ (చ) పొలుపుగ మాధవానుచర,భూపతులా
కృట వైరులం బలె । న్బలువిడి సింహపోతములఁ, బట్టి వధించి యు
దీర్ణతేజులై । కలితవనేభమస్తకని,ఖాతనఖాగ్రవిముక్తమౌక్తికోల్ల
లితగుహాగృహంబుల న్నలంకృతులై వసియించి రెంతయున్ ॥ ౩౪౩॥
(మ) వికసద్వ్యావకపంకపింగఫణిభు,క్పింఛావచూడాగ్రము । న్వికసత్ప్రౌ

టిపుటాగ్రదష్టభుజగ, ప్రేంఖిత్పతాకాక్రమా । సకలోద్యత్ఖగకేతుదం
డమె యభి,జ్ఞానంబుగా నేగి భూ । పకులుఁ గొందఱు కృష్ణమందిర
ము క్రేవఁ జేసి రావాసముఁ॥ ౩౪౪ ॥ (చ) జనమతివర్తమానత
రు,శాఖల నీడఁ బరిత్యజించి చ । య్యన నటుఁ జేరె భావిసమ,యం
బున రాఁగల యట్టి నీడలఁ । మునుకొని వృద్ధినొందఁ గల,భూరిత
రాశ్రయ మాశ్రయింప కెం । దును గడు క్షీయమాణ మగు, తు
చ్ఛతరాశ్రయ మాశ్రయింతురే॥ ౩౪౫ ॥ (ఉ) మున్నుగ నేగి యొ
క్కఁడొక, భూరి నివాసము నాఁగి యన్యులం । గ్రన్నన జేరకుం
డఁ జులు,కఁ నిరసింపుచు దవ్వుల న్వడిఁ । బన్నుగ నొండుచోటిక
టు, బాగుగ నేగెడు నాత్మయోధులఁ । జెన్నుగఁ జేయి వీచి పిలి,
చెం బలుమాఱుఁ బ్లుతస్వరంబునఁ॥ ౩౪౬ (చ) అపుడు సుధార
సోక్షితము,లైన తెఱంగున సారెసారెకా । తపపరితప్తసర్వజన,
తాపము దీఱ్చు వనాగముల్మరు । చ్చపలచలత్పటాభరణ,శాస్త్రములై
గిరిజాతకల్పహా । దపములఁ గూడి చిత్రఫల,దంబులునై విలసిల్లె నెం
తయుఁ॥ ౩౪౭ ॥ (చ) తరమిడి సౌవిదల్లు లటు, దవ్వులకుం బెఱవా
రిఁ దోలఁగా । నురుతరభద్రయానముల, నుండి తగ న్సరిచారికాజ
నుల్ । పరువడి డించుచోఁ గళిత,భవ్యతరాంకుశలైన రాజసుం । ద
రుల ముఖాగ్ర్యసంపద జ,నంబు క్షణంబు గనెఁ భయేచ్ఛలఁ॥౩౪౮॥
(చ) రథతురగేంద్రదంతిగత,రాజపురంధ్రులు డించుచు న్నరం । బధి
కృతు లాత్మకంధరస, మరి తతన్మృదు బాహువల్లులై । ప్రథితము
గాఁగ గాఢపరి,రంభణసౌఖ్యమె గాని పొందరై । రధరకపోలచుంబ
నసు, ఖాప్తిని భూరిశుచిత్వసంపదఁ॥ ౩౪౯ ॥ (శా) వ్యాకీర్ణస్ఫుట
మాల్యశారము జితో,ద్యద్బర్హభారంబునై । వీఁకం బొల్చు నెలంత

కేశభరము, న్వీక్షించెనో నాఁగ బల్ । కేకు ల్రమ్మఁకుల ముఁడనుంపి
యుఱికెక్, గ్రీడించి సంఘుర్ఘలి । లోకంబందు రపిహస్తునాధికులనా,
లోకింపఁగా నేర్తురే ॥ ౩౫౦ ॥ (చ) పటుతరరోచమానమణి, ఖర్గ్మచ
యాంశుపిశంగితాశముల్ । చటులనిరంతరాయితవి, సాంద్రతముల్లసి
వంశకేతనో । ద్భటపరిచుంబితాంబుధర, పఙ్క్తులునైన రథంబులత్త
ఱిక్ । ఘటితనగేంద్రపాదముల, క్రైవడిఁ జూడఁగ నొప్పెనంతయుకా ॥
౩౫౧ ॥ (సీ) ఛాయాకరంబులు, చ్ఛాయవంతంబులు సన్నిహితమా
త్రశో, భోత్కరములు । సలలితబహుశోభా, ఫలధాతువిగనము లీను
లతారావళి, విరచనములు । నగు గజంబులచేత, నటుదూష్యములచే
తఁ బోలె రాజనివాస, భూము లలరె । నృపకాంతలుప్తి స్త, విపుల
కాండపటావకాశలీనాలస, గంధవాహ ॥ (గీ) చాలనాతము మృష్టశీతనం,
జనితఘర్మ । తోయత్రై చారుపల్లవ, స్త్రీసురచిత । సుందరాలంస్తరణతో
పేత, మహితవసనసదనములయందు సుఖనిద్ర, సలిపె రిపులు ॥ ౩౫౨ ॥
(చ) అతులితసాంద్రఘర్మసలి, లార్ద్రసువర్ణసవర్ణగాత్రనం । గతసవ
చోళముక్ ఖుతన, ఖతుతమా నటు విచ్చివైచు యూ । వతము ప్రకా
శమానపృథు, భారపయోధర బాహుమూలమై । చపలరతవిం దో
నర్చెఁ బెలు, చక్ ఖుణ మయ్యువనేత్రపఙ్క్తికిక్ ॥ ౩౫౩ ॥ (వ)
మఱియు వణిగ్జనంబు సేనానివేశంబుకంటెమున్నుగా నగ్రగు లగుచు
నేకకాలంబున నుభయపార్శ్వంబులందుఁజాలుగాఁ బటమంటపంబులు
విస్తరింపం జేసి పర్యాపత్రకయికలోకంబు గల్గునట్లుగా ననంఖ్యే
యక్రయ్యపణ్యద్రవ్యపూర్ణపణ్యప్రసారణస్థానంబులగు పణ్యవీథులఁ బ్ర
కాశింపఁ జేసిరి కొందఱు పురుషులు ఫలసమిత్తృణనమూహంబులు
ను సముద్ధృతమృత్పిండపంపకాష్ఠములునైయొక్కతరంబును పధింపుచుఁ
జుట్టు ముట్టి యవరోధించిన నదియనోకహజాలమధ్యంబున నుండెను

తిసాధ్వసంబునం బఱచు నెడ వేల్పొక్కపురుషుండువారినందరినివారించి వాని రక్షించి మహోత్కర్షంబు నధిగమించె నప్పుడు॥ (మ) జనసందర్శనభీతిచే వసనవే, శ్మస్థానమధ్యంబునన్। ఘనశక్తిం బరువెత్తు లేడి శరభ్ర, తాకాండంబుచేఁ జిక్కు నోంౘని దయ్యున్ సదనాంతరస్థలల న్నో,ద్యత్కర్ష విశ్రాంతశో । భనవేత్రేషుహతాక్షిలక్ష్మియయి ని,ల్వం జూడ దెప్పట్టునన్॥ ౩౫౪ ॥ (సీ) వితతలావణ్యాని,ర్జితదేవవేశ్యలు నరమానసాకర్ష,ణస్వభావ । లుచితనర్మవచోభి, రచనాచమత్కృతు ల్వేశ్యలు సైన్యంబు, విడియు నంత । రమ్యావసథములు, రచియింపఁగాఁ బంచి లలితప్రసూనత, ల్పము లమర్చి । మార్గఖేదంబును, మదిఁ దలపోయక సింగార మొనరించి, చెలువు దాల్చి॥ (గీ) యలసి చనుదెంచు పురుషుల, వలచి తెచ్చి । రమణతోడ శైత్యోపచా, రము లొనర్చి । పరఁగఁ జిరసన్నివిష్టుల, కరణి వారి । చిత్తములఁ బ్రీతి రంజిల్లఁ, జేసి రపుడు॥ ౩౫౫ ॥ (గీ) జలము ద్రావి క్రుంకులు వెట్టి, జలజములు ధ । రించి తూండ్లు భుజించి వా, రించి రఖిల । జనులు శైలసరిత్సంప, దనుపభోగ । నిష్ఫలత్వదోషోద్భూత,నింద నపుడు॥ ౩౫౬ ॥ (చ) అతివల నిమ్ననాభసలి, లాశయభిన్నరయంబులుం దదం । చితవిలసద్భ్రుహజ్జఘన, సేతునివారితము ల్నదత్సునం । భృతజలమండుకాఖ్యపటు, విస్ఫురితవాద్య మనోజ్ఞసంచల । త్తతకుచవిచ్యుతంబులగు, తజ్జలము ల్ప్రవహించె మందతన్॥ ౩౫౭ ॥ (చ) మసలకహస్తికంబులు స,మగ్రవిలోలకరాగ్ర రంధ్రకో । ల్లసితజలప్రవృష్టి నవి,లంఘితభూరి పథశ్రమాయత । శ్వసితమరున్నిరస్తసువి,శాల శిరోభవ శుభ్రరుగ్మణా । విసరముచేతఁ బోలెఁ గడు,వేడుకఁ జల్లుకొనె న్శరీరమున్॥ ౩౫౮ ॥ (ఉ) ఎయ్యవి పక్షము ల్గలిగి, యేపున వారిధిలో మునింగె ము । న్నెయ్యు

వి శక్ర వజ్రహత,జృంభితపక్షములై చలింప లే । వన్యో ధరిత్రినట్టి
గిరు,లన్ని కొలంకులలోనఁ గ్రుంకఁగాఁ । జయ్యన నేగి వీతకుధ,సం
భృతకేతు గజచ్ఛలంబునన్ ॥ ౩౫౯ ॥ (గీ) దంతి జలభంగమునఁ
దోఁచు, తనదునీడ । గాంచి ప్రతినాగ మెదురుగాఁ, గదియ వచ్చు।
చున్న దని కిన్కఁ జే వేగ, నుఱికి నీటఁ । బడియె ముగ్ధత నది స్వభా,
వంబు గాదె ॥ ౩౬౦ ॥ (చ) పరగజరాజముక్తమద,వారిసువాసి
తమైనతోయము । న్నిరగతి సంగ్రహింపఁగఁ ద్య,జింపఁగ లేక సిరం
కుశస్థితి । న్సరిదవతార మాఁగి పెలు,చ న్గరియింపక యున్న రో
షభృ । త్కరిని జనంబు గన్గొని,యె, దవ్వుల రిక్తఘటాగ్ర హస్తమై॥
౩౬౧ ॥ (మ) తరుణీ చూడుము మ్రోల నాగము భవ, ద్వక్షోజ
యుగ్మంబు న । త్వరతం గాంచి ప్రతీభకుంభ యుగళ, భ్రాంతిన్
మదోద్వృత్తి డు । ర్భరతిర్యగ్రదసంప్రహార మొనరిం,ప న్వచ్చెడు
న్వాడు మీ । తెరువంచు న్[illegible]రాలితోడ విటుఁ డెం,తే భీతిఁ బ
ల్కె న్వడిన్ ॥ ౩౬౨ ॥ (చ) తతకరటప్రరూఢమద,తాపగద ప్రశ
మార్థ ముద్యతా । యతకరశాఖలం గటము,లందు వికీర్ణము లాశ్రుతి
ద్రుతో । త్పతనములున్వికాసి సము,దంచితకాశసుమప్రభంబులౌ । వి
తతజలంబులొందెఘన,విశ్రుతపాండురచామరాకృతిన్ ॥౩౬౩ ॥ (చ)
పరిగతదానతోయపర,వారణమారుతమాట నీసున । న్సరముఖపూర
ణంబు నెగఁ,జల్లుగజంబులసత్సరస్తట । స్థిరప్రథిమానరుద్ధరద,దీర్ఘ చల
న్మసలప్రదేశమై । పరువడి నీటిలోఁబడియె, వైరిగుణంబు సహింప రె
వ్వరున్॥౩౬౪॥ (గీ) కమలములఁ గ్రుంకఁ జను దంతి,కటతటంబు। వ
దలి వేఱొండు కడకేగె, భ్రమరగణము।దానదాయిజలావృతుం,డైన
న విద్య । మానగతికుండు నిలుచునే, పూని యచట॥ ౩౬౫ ॥ (మ)
వనమధ్యంబునఁ గ్రుంకు దంతి కటము,న్వర్జించి సింగిన్ గ్రుత । స్వన

మై విస్తృతవక్షమూల మగుచుఁ, షట్పాదసంఘంబు గ్ర। స్నానభా
సిల్లె గుణంబు ద్రవ్యగతమై, నన్ స్వాశ్రయం బర్థిఁ బా । సిన త
ద్వారణనీలవర్ణము గ్రియన్, జీమూతతుల్యద్యుతిన్॥ ౩౬౬ ॥ (చ)
ఘనగజ గాత్రలగ్నబహు, గైరికధాతు పరాగ రాగమున్ । ఘనిస
యుఁ బర్వఁ దద్వికచ, తోయజగుచ్ఛహరిత్ప రాగమున్ । ఘనకరిమీఁ
దఁ బర్వఁ జిర, కాలము గ్రీడ యొనర్చి వస్త్రము । ల్మునుకొని మా
ర్చికొన్న గ్రియఁ, బొల్చెను దత్తటినీమహేభముల్॥ ౩౬౭ ॥ (చ)
ద్విరదములుం జలోపరిని, విష్టమదోదకచంద్రకంబులన్ । వరుస మ
హాసరిత్తులకు, వారక నేసృథు నేత్రసంపద । న్గర మొనఁ గూర్చె
దానినె వ, నంబులఁ బాసి తటంబుఁ జేరుచున్ । మరల గ్రసించె
గాత్రగత, మంజునవోత్పలపత్రకంబులన్॥ ౩౬౮ ॥ (చ) వితతశి
తాంకుశప్రబల, భిన్నవిశాలకపోలనిస్సరత్ । క్షతరుహమయ్యు రో
షమునఁ, జయ్యన నన్యగజంబు మీఁదికిన్ । జతురత నేగుదంతిని ని,
షాది మరల్పఁగఁ జాలఁ డయ్యెను । ధ్రుతి బలవంతుఁ డన్యులకుఁ
ధాయణి లోఁబడునే తలంపఁగన్ ॥ ౩౬౯ ॥ (ఉ) సానునయంబు
గా నొక ని, షాదిగజంబును బంధనార్థమై । పూనిక సేవ్యమైనత
రు, మూలము సేర్చిన నన్యదంతిరా । డ్దానకృతాధివాసమగు, దాని
భజింపక త్రుంచి వైచె బ । ల్మానులు వైరిగంధలవ, మాత్రమునైన
సహింతురే భువిన్॥ ౩౭౦ ॥ (ఉ) సంతతశైలకుంజచర, సామజ
రాజకపోలకాషసం । క్రాంతమదోదకం బగుట, రమ్యచమూగజభ
గ్నమైన వృ । క్షాంతమునందుఁ గ్రాలెడు ల, తాంతము లన్నియు
వాడెఁ దుమ్మెదల్ । పంతము మాని నిస్పృహత, వచ్చిన త్రోవనె
పోయెఁ గ్రమ్మరన్॥ ౩౭౧ ॥ (ఉ) ఎప్పుడు దంతు లున్నతము, హీ
రుహమూలముల న్వసింపఁ బో । వప్పుడు గొంతృచోదితము, లై

మృదుశాఖల బంధనార్థమై । చెప్పెడి దేమి బల్మి విఱిచి, చెంద మ
యంతనె తాము తద్వ్యథం । బొప్పఁగఁ గాదె యాత్మహిత, యుక్తి
నెఱుంగుదు రేను దాంధకుల్॥ ౩౨౨ ॥ (మ) ఉరుకాయంబులు స్థూల
మస్తకములు, త్యుష్ణాంబుముగ్వ్యాఘ్రముల్ । స్ఫురదంతఃప్రబలోష్మముల్
ప్రవిలస, ద్భాత్కారము ల్నిలవు । ష్కరజన్మోదరతుల్యకాంతులగు
నా, గశ్రేణులం గొన్నిటిన్ । వరుసం గట్టిరి కొన్నిటిన్ దవులఁ బో, వం
దోలి రా సైనికుల్ ॥ ౩౨౩ ॥ (మ) కటకంపాయదిశైలేంద్రఘోరిమ
దివా, గ్రంధిద్రుమస్కంధసం । ఘటితస్థూలమహేంద్రనీలమణిరే, ఖా
కోమలశ్యామలో । ద్భటభృంగీవలయంబుచే నపుడు ప్రగ్రీ, వాభూషణ
త్వంబుఁ బ్ర । స్ఫుటభంగిన్ రచియింపఁగాఁ బడియెనా, మోదంబు
సంధిల్లఁగన్॥ ౩౨౪ ॥ (చ) చెలఁగిన రస్త్రపీతమయి, చిక్కక పోరె
డు బాలకంబు ను । జ్వలగజశాస్త్రపద్ధతి ని, పాదిసు సాంత్వనతర్జనా
దుల । న్మెలఁపున మెల్లమెల్లన శమింపఁగఁ జేసెఁ గ్రమక్రమంబున ।
న్వలనుగ నిశ్చితాత్ములగు, వారికి శాస్త్రము సిద్ధి నీయదే॥ ౩౨౫॥ (మ)
చతురత్వంబున సంతతోచితమహా, స్తంభంబు వర్జించె ను । న్నతి
మీఱ న్నరసాగ్రహస్తమగుచున్, దానంబు నపేక్షించె వి । శ్రుతబద్ధా
పరశృంఖలంబుల వడిన్, లూనంబు గావించె నీ । గతి దంతావళరా
జు పొందె నవిశం, కన్ జాల స్వాతంత్ర్యమున్ ॥ ౩౨౬ ॥ (సీ) వెల
యంగ గంభీర, వేదికరీంద్ర ముద్ధత యంత్ర పరుష చోదనల చేత ।
నైనను ముకుళీకృ, తాక్షుమై కబళంబు గొనకున్న వీక్షించి, జనములెల్లఁ ।
గడుమందుఁడైనను, ఘనబలుం డేమి చేసినవశంగతుఁడు గాఁ, డని యెఱిం
గి । రాక వారణేంద్ర ముత్సుకతఁ బుగోనిపి తేకు కాండంబు గ్రహిం
ప కంతి॥ (గీ) కన్ఠస్థాపుజకాంత ప్రైఁ, గాంచు యిడక । హస్తిపకుఁ డే
మి చెప్పిన, నాలకింప । కతఁడు లటుమూసి యిచ్ఛావిహారయోగ్య ।

చారువనవాసమహము నే, సంస్మరించు॥ ౩౭౭॥(వ)మఱియుసముద్యతకరతల నిహితపిధానపిండఘృతాదినిష్యందాప్లుతభుజుండైన యాధోరణుండు సముత్తుంగాగ్రకాయంబగు దానిం గబళగ్రహణంబుకొఱకు సప్రమత్వంబువహింపని దాని మహేభరాజంబు నతికష్టంబుగా భుజింపం జేసెనప్పుడు శుక్లాంశుకోపరచితంబులును రశ్మివితతంబులును జంద్రాకారంబులునైన రాజదూష్యంబులు నిరంతరగజమండలంబులచేతం బరివేష్టితంబులై నీలజీమూతపఙ్క్తి పరివేషంబునొందిన వాని తెఱంగునం జూపట్టెనదియునుం గాక॥ (చ) అతిగమనోనమార్గగతి, యయ్యెను జాలగతోరుమార్గమై। వితతబలోదయోల్లసిత, ఫేనవికారజలానుసారసం। ప్రతిపరిలక్ష్యపల్యయన, వర్ధిపదంబయి పొల్చువాజిసం। తతి నటు వేల్లనార్థము ప, దంపడి త్రిప్పిరి సాదులొయ్యనన్॥ ౩౭౮॥ (చ) పరువడి బాహ్లికాశ్వము స్వ, భావమునం బ్రణతోత్తమాంగమై। కరమరుదార ఘూర్ణనిన, ఘ్రాణవిరోకమరుత్సమృద్ధసూ। త్కరజము తన్మనోజ్ఞతను, సంగసుఖానుభవోత్సుకోర్వి సుం। దరపులకాంకురత్వమును, దాల్చిన భంగిం జెలంగె నత్తఱిన్॥ ౩౭౯॥
(శా) రాజత్కాంచనభూమిభాగములం బ, ల్మాఱుం బ్రచారించి వి। భ్రాజత్కంపితగాత్రమాట వితతో, ర్ధ్వవ్యాప్తరోమాళియై। వాజీంద్రంబు శిఖాకణారుణరుచి, వ్యాకీర్ణపాంసూల్లస। త్తేజశ్శేషముచేతం బోలె మిగులన్, దీపించెం జిత్రంబుగన్॥ ౩౮౦॥ (మ) పురుషస్థానసముద్యతాగ్రతనువై, పూర్వాచలేంద్రంబుపైం। గరమర్థోదితమైన భానుని తురం, గశ్రేష్ఠముం బోలు సుం। దరశ్రీవృషుకివక్త్రిరజ్జుధరణ, స్థైర్యోరుపాణిద్వయాం। తరుండౌ వల్లభపాలు మీఱుట కశ, క్తంబయ్యె నొక్కింతయున్॥ ౩౮౧॥ (చ) చెలువుగ నొక్కవీతి యభి, షేచనసాంద్రతరార్ద్రగాత్రమై। నలువుగ శ్రీసమక్షమున, నాకనివా

సిజనంబుచే బలె । న్బలుమఱు దెప్ప్రవేయని జ, నంబులచేత నిరీక్ష్య
మాణమై । జలనిధిఁ బుట్టి వచ్చు ఘన, శక్రహయాకృతి నొప్పె నెంత
యుఁ॥ ౩౮౨ ॥ (చ) హరితతృణంబు మేయు నపుఁ, డంచితభంగి గ
ళాగ్రలోలసుం । దరనవకింకిణీకకల, నాదవిమిశ్రహేమేంద్రదంతబ ।
బుఃరనినదంబు సంభ్రమస, ముత్థితమై పరివీతనిద్రమౌ । నరవర హే
ళిచే నటు వి, నంబడియెఁ గడు హృద్యవైఖరిఁ॥ ౩౮౩ ॥ (చ) తర
మిడి యొక్క తేజి కడు, దర్పమునం జలియించి త్రెళ్లతో । నురువ
డిఁ గీలముం బెఱికి, యుద్ధతిఁ బాఱినఁ జూచి బల్విడి । న్మఱియొక తే
జి యత్నపర, మానవ దుగ్రహమై తురంగియం । చఱి మొఱి వెం
టఁ బారి వెస, నాకుల మందఁగఁ జేసె మందురఁ॥ ౩౮౪ ॥ (వ) మ
ఱియును క్షిప్తాశిథిలోత్తరవతీమందావైహాయస్యాది చతుర్దశవల్గా
ప్రభేదవిశారదుండును షడ్విధప్రేరణాభిజ్ఞుండునైన యొక్క వాహ
కుం డవ్యాకులంబును సజ్జీకృతంబును హయచతుష్కాఖ్యగతివిశేషం
బునందు ముఖసంస్థానవిశేషాదివిశేషణవిశిష్టంబునైన జాత్యశ్వంబును
యుద్ధాభ్యుత్తరకాలవిధేయక్రియారూపంబులును నసంకీర్ణ రూపం
బులు నగు నాస్కందితధౌరితకరేచితవల్గితప్లుతసంజ్ఞలుం గల పంచ
ధారలును లక్ష్మ్యమధ్యాదీఘూర్ణాభిధాన త్రివిధమార్గంబులును బరిచ
యంబు సేయించుటకు సమోన్నతవిషమాంబుకీర్ణశుద్ధానతాగ్రతృ
ణవీరుదార్ఢ్యస్థానుప్రకీర్ణోపలసంప్రకీర్ణపార్శ్వోన్నతసంజ్ఞలుం గ
ల నవవీధులయందు సంచరింపం జేసె నప్పుడు ॥ (చ) మునుకొని భ
టుణార్థము వి, ముక్తములై కటకంబుఁ జుట్టి పె । ల్చనఁ దృణము
న్భుజింపుచు వి, శాలపటుత్వయరజ్జుపాళి దుం । చినఁ బరిచారకుల్గి
నుక, చే నదలింపఁగఁ బారె నశ్వము । ల్ఘనపదపాశభేదన చ, లచ్చ
రణంబులు గల్గునట్లుగఁ॥ ౩౮౫ ॥ (సీ) పరఁగ సముత్తీర్ణబాహ్యా

ధూళర్లఘు వయ్యె ధూరిబల్బజతృణ, ప్రాతిర్వలన । నతిదుస్సహం
బైన యాక్షకం బగముల క్రింద లోమంధక, మంద సంచ । లద్గురు
సాస్నమై, లక్షింప ముకుళీకృతాలసాక్షులు గల్గు, నట్లు ప్రీతి । నివ
సించె మఱియుఁ గో,న్నివృషంబు లఱుచుచుఁ గలితమృత్పిండ శే,ఖరి
తకోటు॥ (గీ) లగుటఁ గోట్యంతరగతాంకుఁ,డైన యర్థ । కమల
వైరిని గేరు శృం,గముల చేత । సంతతోచ్ఛృంగితాన్యవృ,షంబు లగు
చుఁ । దటిని తీరంబు గ్రోరాడె, దర్ప మెసఁగ ॥ ౩౮౬ ॥ (మ) త
గ నూర్జస్వలమైన యొక్క వృష ము,ద్యచ్ఛక్తిచే మాంసలో । పగ
తాభీకపరోక్షసంచయములం, బల్మీఱు నిర్జించి జ । న్యగతానూ
నజయోద్ధురాయతవిషా, ణోగ్రంబులుం గల్గు న । ట్లుగతారివ్రజ
మై తమిం జనియెగో,లోకంబు వెంట న్విహర్ ॥ ౩౮౭ ॥ (మ) స
ముదగ్రానన మాయతావ్యథమ హోహా,చ్ఛగ్రీవమై చూడ నొ । ప్పు
మహోష్ట్రవ్రజమభ్రచుంబ్యభినవ,ప్రోద్యద్ఘనాస్వాదవం । తములా
మంజులపల్లవప్రచయము,ల్దత్పర్వతాధిత్యకా । ద్రుమజాలంబుల మీఁ
దనుండి తిగిచెన్, లోలోష్ఠము ల్గల్గఁగన్ ॥ ౩౮౮ ॥ (గీ) మఱియు
నొక యుష్ట్ర ముచితనిం,బచ్ఛదప్ర । విష్టమృదులామ్రపత్రంబు, వెడ
లఁగ్రక్క । మున్ను గరుడుండు మ్లేచ్ఛస,మూహమిశ్ర । గళగతమ
హీసురవర్ణనిఁ, గ్రక్కి నట్లు ॥ ౩౮౯ ॥ (గీ) బయలనున్న భృత్య,
పాళితో రాజుల । వార్త తెలుఁగఁ బల్కి, పాఠకులును । విపులఫ
ణితిఁ బ్రకటి,తపదార్థమౌ నట్లు । పాడి రవసరప్ర,బంధతతుల ॥
౩౯౦ ॥ (ఉ) ఉన్నతధాతురాగ విప్రు,లోచ్ఛ్రిత వస్త్రకుటీర యుక్త
మై । పన్నగనంజనాభగజ, భాసితమై ఘనసాంధ్యరాగసం । భిన్న
పయోదకర్బురిత,విశ్రుతచారునభంబు కైవడి । న్నున్నత లీల నొప్పె
హ్వారి,సద్మము భూరిమనోహరాకృతిన్ ॥ ౩౯౧ ॥ (మ) విలసత్సై

న్యపినద్ధమై కుధర మొప్పెన్ దంతిభగ్నద్రుమా । వళిశబ్దంబులఁ గృ
ష్ణ నీవునలువొప్ప న్సర్వతోద్ధతరవం । చిలఁ బ్రఖ్యాతి వహించి
నాఁడ విపుడిప్పెల్లెలా ననుం గిన్క నా । కులపాటొందఁగఁ జేసె
దంచు వెస నాక్రోశించు చందంబునన్ ॥ ౩౯౨ ॥ (ఉ) సారమ
హీధ్రధీర సురసన్నుత శౌర్యవిహార వార్ధిగం । భీర మదోద్ధతారి
గణభేదనదక్షభుజప్రచార గో । త్రారికుమారమారబలతుల్యరాజమ
నోజ్ఞశరీర సద్యశః । పూరితలోకవార గుణపుంజవిభూషణ మంజు
భాషణా ॥ ౩౯౩ ॥ (క) నారాయణాంశభవ సుగుణారామ
వసంత వితరణామరభూజా । సూరిజనస్తుతమదనా । కారా గో
పాలకృష్ణ కరుణోదారా ॥ ౩౯౪ ॥ (మాలిని) పరహితసుచరిత్రా,
పండితస్తోత్రపాత్రా । తరణిసదృశతేజా, దండితద్విట్సమాజా । ప
రిచితబహువిద్యా, భవ్యసౌందర్యహృద్యా । నిరుపమగుణజాలా, ని
త్యకళ్యాణశీలా ॥ ౩౯౫ ॥

(గద్య)

ఇది శ్రీరామచంద్రకరుణాకటాక్షలబ్ధ విద్యాసాంద్ర గోపి
నాథ వేంకటకవీంద్రప్రణీతంబైన శిశుపాలవధమహాకావ్యంబు
నందు నారదాగమనంబును శ్రీకృష్ణసందర్శనంబును హిరణ్యా
కశిపుదశగ్రీవప్రభావవర్ణనంబును శిశుపాలవధపూర్వకంబై
న శక్రసందేశంబు నారదుం డెఱింగించుటయు నుద్ధవబలరామ
సమేతుండై కృష్ణుండు మంత్రంబు గావించుటయు నింద్రప్రస్థ
యానంబును రైవతకపర్వతవర్ణనంబును రైవతకాద్రిప్రవే
శంబును గజరథహయాదివర్ణనంబు నను కథలం గల ప్రథ
మాశ్వాసము సంపూర్ణము. శ్రీకృష్ణం.

శ్రీరస్తు.

శిశుపాలవధమహాకావ్యము.

ద్వితీయాశ్వాసము.

(క) శ్రీరాధా రమణీశా । పారక్యపాలబ్ధ రాజ్య, వైభవ జగతీ । హారాయమాణకీర్తీ । హారాగోపాలకృష్ణ, యాచనరేంద్రా ॥ ౧ ॥ (వ) అవధరింపు మవ్వలి కథ యెట్లనిన నిట్లు సేనానివేశనంబు గావించిన యనంతరంబ॥ (గీ) ధరముపయిఁ గ్రీడ సలుపంగఁ, దలఁచు సాధు । హితకరునిఁ గృష్ణు సేవింప, ఋతుసమూహ । మేకకాలంబునందె స్వీ,కృతయథాస్వ । వృక్షఫలపుష్పమగుచు నా,విర్భవించె॥ ౨॥ (గీ) నవపలాశపలాశవ,నంబు మఱియుఁ । బటుపరాగపరాగత,పంకజంబు । మృదులతాంతలతాంతమై, మెఱయు కుసుమ । సురభిసురభిని గృష్ణుండు, చూచె నపుడు ॥ ౩ ॥ (గీ) విలుళితాలకనికరమై, జలజముఖుల । యొడలి చెమ్మట లాఱ్పుచు,నుత్పలములు । తరళత వహింప సరసుల, తనుతరంగ । విసరము చలింప వాయువు, విసరె నపుడు॥ ౪ ॥ (గీ) లలితకురువక స్తబక సం,కలిత మగుట । గుణవదాశ్రయసంలబ్ధ, గుణము నైన । భృంగి యందలి మలినిమ, కృష్ణయువతి । జననయన తారకాస్ఫూర్తి, ననుకరించె ॥ ౫ ॥ (చ) సలలితహేమవర్ణనవ, చంపక మధ్య గతారుణప్ర

భా । విలసదశోకపుష్పము వి,భిన్నవియోగవతీవిశాలహృ । త్కలిత మనోజబాణశిఖి,గాఢశిఖాకపిశీకృతస్ఫుటో । జ్జ్వలపిశితంబు చంద మున, వావిరిఁ జూడఁగ నయ్యె నెంతయుఁ ॥ ౬ ॥ (క) సురసాల ర జఃకణములు । స్మరవహ్నిప్రతుషాగ్నిచూర్ణసమ,తఁగనిన వై । ఖరి వెసఁ బాంథజనులపైఁ । బరిపతితములై యొనర్చెఁ బరితాపంబుఁ ॥ ౭ ॥ (క) పతులపయిఁ గుపితలైన యు । వతుల యలుక దీర్పమరుఁ డు,పంపె నన మధు । వ్రతపాళి వెడలె వకుళ । క్షితిజసుమమరంద పాన,కృతనిస్వనమై ॥ ౮ ॥ (చ) గురుతరమత్సరచ్ఛిదుర, కోమలవా క్పరపుష్టకాంతచే । గిఱికొని చెంగటన్ బ్రియసఖీసదృశంబగు న ట్లు పథ్యముఁ । గరము పదిష్టలై సురత,కాంక్షమెయిన్ బ్రియులై న వారికిన్ । వరుస నయాచితంబయిన, వర్షమొసంగిరి కామినీ మణుల్ ॥ ౯ ॥ (గీ) పరఁగ నళులచే నపవాద, కరులచేతఁ । బో లెఁ బధికులు మృగముల, లీల మధుర । వల్లకీస్వరజిత్పిక,వైభవమున । నలరి స్మృతిభూవశంగత,లైరి యపుడు ॥ ౧౦ ॥ (చ) చెలువుగ నొక్క యిందుముఖి, చేఁ గుసుమాపచయార్థ మింపు సొం । పల ర రసాతిరేకమున, నట్లవలంబిత మయ్యు సంభ్రమం । బొలయ వ నాగముఁ వశత, నొందని దౌట వృథోన్నతాకృతిన్ । జెలఁగి యు సత్యపుంస్త్వమునఁ, జెన్ను వహింపక యుండె నత్తఱిన్ ॥ ౧౧ ॥ (వ) మఱియు నొక్కపురుషుండు స్వయంగ్రహాశ్లేషసుఖంబు గోరి కుఁ బ్రియురాలి నళిపాతవ్యాజంబున భర్త్సింపుచు నిట్లనియె ॥ (సీ) స్తనయుగ్మభరవిజిత,స్తబకానమత్ప్రత్యగ్రవల్లివి, రాగినైన । యీ మధువ్రతకులం, బెలమిఁ బరాగవంతములైన నవపంక,జములు విడిచి । మును కొని నీకభి,ముఖముగాఁ జఱియింపుచున్నది సమ్మోద,యుక్తము గుచు । భవదీయసురభిని,శ్వసితమందును సుధారసపూర్ణ మధురాధ,

రంబునందుఁ॥ (గీ) దృష్టి నొందిన యీచంచ, రీకనిచయ । మునకు నాకును బోలె సౌ,మనసగంధ । రసము లాత్మకు సంతోష, మొసఁగఁ జాల । వయ్యె నేమని చెప్పుదు, నంబుజాక్షి ॥ ౧౨ ॥ (గీ) అనుచు నిబ్బంగిఁ జతురోక్తు, లాడు ప్రియుని । గురుభుజోన్నమనోరువ,క్షోజ యగుచు । వళియుతోదరరుచులపైఁ, బొలయు నళికిఁ । గాంత వెఱచిన కైవడిఁ, గౌఁగిలించె॥ ౧౩ ॥ (గీ) వదనసౌరభలోభవి,భ్రమదళీంద్ర । సంభ్రమార్జితశోభయై, చలిత యగుచు । నన్యసతి చేసె నలకలో,లాక్షు లలరఁ । గ్రమతరమేఖలాకల, కలకలంబు॥ ౧౪ ॥ (మ) వినతు ల్చేసి ప్రియు ల్మనోరార్తు లగుచు, స్వేమాఱుఁ బ్రార్థింపఁ గై । కొన కెవ్వా రభిమానితల్ బెరసి యె,గ్గు ల్చేసి రాయా దవాం । గన లెల్ల న్మధుమాస మౌటు మిగులం, గామాస్త్రు సంతప్తలై । తనియం గౌఁగిటఁ జేర్చి రట్లు దమయం,తం దామె ప్రాణేశులన్॥ ౧౫ ॥ (గీ) సూనకార్ముకకార్ముక, చ్యుతశితాస్త్రు । పాటితశరీరలై గత, భర్తృకలగు । సతులు కొందఱు గడసిరి, సారెసారె । కలసి మూర్ఛితలై రని, పలుక నేల॥ ౧౬ ॥ (వ) ఆసమయంబునఁ బ్రోషితభర్తృకయగు దాని నొక్కతన్వి నాశ్వాసింపుచు బాంధవు లిట్లనిరి॥ (గీ) అశ్రుమోక్షంబు భవదాన,నాబ్జలక్ష్మి । కరయ సమ్యగలంకృతి,కొఱకు నిక్క । మైనను వసంతమహము సం,ప్రాప్త మయ్యెఁ । గాన నిప్పుడు దుఃఖింపఁ,గాదు తన్వి॥ ౧౭ ॥ (చ) తలఁచుగ నీవెలంది మరు,తాపముచే నసువు ల్త్యజించు దు । ర్భర మతికష్ట మంచు వెస, బాంధవు లిష్టత నాడు నట్టి సుస్థిరతరవాక్యము ల్నిజము,సేయకు మమ్మని జేశుఁ డాత్మలో । మఱవఁడు మాధవోత్సవము,మానక యిప్పుడెవచ్చుఁగోమలీ॥ ౧౮ ॥ (క) అని యిటు బంధువితతి చె । ప్పిన ఋతవచనముల చేత, వెలఁ

చుక బయలఁ । దనపతి కంఠస్వరముఁ । విని యమృతము చేతఁ
బోలె, నిర్వృతినొందెఁ॥ ౧౯ ॥ (క) మధుబోధితవాసంతీ । మ
ధుమేధితమేఘమైన, మధుకరరవభృ । న్మధురమధు వ్రతభామిని ।
మధురంబుగ గాన మపుడు, మానుగఁ జేసెఁ॥ ౨౦ ॥ (క) అరుణి
తసకలాద్రివనో । త్కరమై పథికజనతాప,కరమై వికచ । స్ఫురదు
రుకింశుకసంహతి । యురుదార వహించె దవహు,తాశనశోభఁ ॥
౨౧ ॥ (గీ) పరఁగ నెప్పుడు శైరీష, పాంసుసుచులు । హారితురం
గమలోమతు, ల్యత వహించె । నట్టి శుచికాల ముపగతం, బయ్యె
మల్లి । కలకుఁ జిరగంధ మొసఁగుచు, లలితఫణితి॥ ౨౨ ॥ (గీ)
స్వరమణీశ్వసితోపమ,సాంద్రదళిత । కోమలనితాంతపాటల, కుట్మ
లంబు । నున్మదోచ్ఛలి తాళివై, యొప్పు గాఁప్పు । పోలయు మద
లౌల్య మొందెఁ గా,ముకజనంబు॥ ౨౩ ॥ (గీ) చంచలాక్షులు త
త్క్షణ,స్నపనజలతు । షార భృత్కుచములు ప్రియా, జనుల వక్షు ।
మందుఁ జేర్చిరి నెమ్మేన, నంచితముగ । సరసచందనరేణువు, ల్చల్లి
రపుడు॥ ౨౪ ॥ (గీ) ప్రస్ఫురదధీరతటిదక్షి, భాసమాన । మగళి
తోరుపయోధర,మైన జలధ । రాళి యనపేక్షితాత్మీయ, వేళ యి
గుచు । నద్రివిభువల్లభునిఁ బోల్చె, నధిగమించె॥ ౨౫ ॥ (క) జగ
తి నభోమాసంబున । గగనముపై దంతియూథ, కాలాభ్రములం ।
పుగఁ గని యంగన యేప్రియుఁ । దగ నేకరసుం భజింపఁ, దలఁప
దు బుద్ధిఁ॥ ౨౬ ॥ (క) ధృతశక్రచాపవలయాం । చితఘనరుచి
వివిధమణిర,చితకుండలభా । తతివళితాంశుకమగు శ్రీ । పతి గా
త్రము ననుకరించె, భాసుర లీలఁ॥ ౨౭ ॥ (గీ) ఘనసమీరణచలిత
మేఘముల చేత । క్షణికలక్షితవ్యవహిత, చపలచపల । విటపముల
చేఁ దమాలప్ర,ఢ్యజనసదృశ । గగన పాదపముఁ జని, కరణి నలరె ॥

౨౮ ॥ (చ) స్ఫుటతరవాతసంచలిత, ఘూరిఘనంబులచేత నింగి నం। తట క్షణలక్షితవ్యవహి, త స్ఫుటచంచల యొప్పె న త్తఱిన్ । జటుల సమీరణోచ్ఛ్వలిత, శాఖలచేతఁ దమాల సన్నిభో । త్కటగగ నావనీ రుహావి, కాసితమంజరిఁ బోలె హృద్యమై॥ ౨౯ ॥ (గీ) పథిక యువతి యొకతె, ప్రాణసంశయ మొంది । సనయనోదకాళి, సంభ్రమమున । విధురబంధు వగుచు వీక్షించె నంబుద । పాళి నపుడు కర మ,బంధురముగ ॥ ౩౦ ॥ (గీ) విదళకందళ కంపనా, విష్కృతుండు । కామినీమానహరణుండు, ఘనపవనుఁడు । క్షితిని వనములఁ గంపింపఁ, జేసె ననఁగఁ । జెలఁగి విరహులఁ గంపింపఁ, జేయుటరు దె ॥ ౩౧ ॥ (గీ) పటుతరాత్మీయనినదసం, పదలచేతఁ । గృతసమా జనమదకేళి, తతినినాద । జయముగు ఘనాళి వీక్షించి, సమ్మదమునఁ। గలవిలాపకలాపిసం, ఘము నటించె ॥ ౩౨ ॥ (చ) అతులకదంబపు ష్పకర, జారుణితాంబరముల్దు పారసం । గతములు కందళీకుసుమ, గంధ యుతంబులు నైన వాయువుల్ । చతురత నూత్న నూత్నను గఁ, జంచలనేత్రల మీఁదసారెకం । చితగతి రాగముల్ గలుగఁ, జేసెను గాముకమానసంబులన్॥ ౩౩॥ (గీ) వారిధరములు ప్రవిరళ, ప్ర థమబిందు । శమితతాపం బహోఘర, జంబు గంధ।వంతమును నైన తాఁచ ల, ప్రాంగణమును । మానినీగతి యోగ్యంబు, గానొనర్చె॥ ౩౪ ॥ (క) కరిరథధవళస్ఫురదళి । వరమృగరుచికై తకంబు, వారిదకషణో।త్కర పతితకృశశశిఖైందవ।సురుచిరఖండంబు పగిదిఁ, జూడఁగనయ్యెన్॥ ౩౫॥ (గీ) దళితమౌక్తికచూర్ణాకృతి, ధవళములును। గిరిసరిద్వారిబిందుసుం, దరములైన । చారుకుటజ ప్రసూనర, జఃకణములు । బహుళదధిరే ణుకణముల, భంగి నొప్పె॥ ౩౬ ॥ (చ) అసదృశనిమ్నగామ్మ పు ష, యఃకణకోమలఘూరిమాలతీ । ప్రసవవితానసంతతని, బద్ధము లౌ

టఁ బ్రసన్నతారకా । విసరనిభంబులైన ఘన, భృంగసమూహము
లు న్నమంతతతః । ప్రసరించెఁ బోటి గోష్ఠపరి, పొంటినఁ దాల్చి చెలంగ
నత్తఱిన్ ॥ ౩౭ ॥ (గీ) ప్రియునివిముక్తపథూజన, హృదయపాంత్రి ।
ద్యైన నవనీపవనరాజి, యుభ్రియసన । సంవృతములైన దిశలపై, సాం
ద్రనిజర । జంబు పటువాసనము బోలెఁ, జల్లె నపుడు ॥ ౩౮ ॥
(క) పూల యలుకఁ బూని పతులం । గలయక యున్న చెలు లపు
డు, ఘనఘననాదా । కులలయి కౌఁగిలింపఁగ । వళిరేచితమధ్య
లగుచు, వర్తించి రాగిన్ ॥ ౩౯ ॥ (చ) పునుకొని వృష్టిగంధవహ,
ముత్ వడి వీవ విరక్తులైన సె । వ్వని హృదయంబు ధైర్య మెడఁ,
బాసి చలింపక యుండు నంచు ని । ట్లనిశము సత్యవాక్యము మ,దా
శిగణంబు పచింప రక్తిపొం । దినసపపల్లవావళి న,టించిన భంగిఁజ
లించెఁ గొమ్మలన్ ॥ ౪౦ ॥ (గీ) అచిరరోచికి వెలిచిన, యట్లు, ప్రి
యుల । మందిరనుఁ బాసి పోవంగ, మనసు రాక । యాతను మంథర
భావలై, యంగె యుండె । చెలులు నృపతుల రంజిల్లఁ, జేసి రపుడు॥
౪౧ ॥ (వ) అంత దురితనాశన కీర్తనుండును రథావయవాయుధుం
డు నగు కృష్ణుండు తిరోహితత్స్మయయూఖంబును బత్రిసంఘంబు
కొఱకుఁ గులాయనిలాయుస్వసంపాదకంబును బ్రాచ్యాదిదిగ్వివేక శూ
న్యంబు నగు ప్రావృట్కాలం బతీతం బగుచుండ వికచోత్పలనేత్రయు
విస్రస్తధవళాంబరసాదృశ్యయోగ్యమేఘయునై గైవతక పర్వతోత్సం
గగతయైన ప్రియురాలి చందంబున నందం బగుచున్న శరత్తు నవలో
కించె నక్కాలంబునందు ॥ (చ) ఖరకరుఁ డాత్మభానువుల, గహ్వరి
నైశతమంబు మింటదు । షురమగుమేఘబృందమయు,గాఢతమంబును
వెంట బల్విడి । న్నరసులయందుఁ గాల్కొనిన, నైద్రతమంబును బోవఁ
జేసెను । ర్వర మహనీయకీర్తులగు, వారికిఁ గల్గదు శత్రులెక్క

డ౯॥ ౪౨ ॥ (గీ) కాలమె బలాబలంబులు, గలుగఁ జేయుఁ। బాఁ
ణులకు నంచుఁ బలికెను, భంగి హంస । రవము రమణీయతా స్ఫూ
ర్తి౯, రహి వహించెఁ । గఠిన నాదమయూరంబు, గలుగు నట్లు॥ ౪౩॥
(గీ) విశదపక్షకవిధ్వని,విజిత నాద । శిఖితనూరుహచయ మిష్య౯, చే
తఁ బోలె । విరిసి ధరవాఁ్రిలె మానిమై, వెలయు వాని । కరిభవపరా
భవము దుస్సహంబు గాదె ॥ ౪౪ ॥ (చ) ప్రతివనమందు సాంద్ర
తర, రాగజపాకుసుమాభగోల్లస । ద్విత తవనావళీమదవతీ వదనంబు
న భాసురేక్షణా । ప్రతితరవిభ్రమంబులగు, చాణదళావళు లప్పు డెం
తయుం । జితలలితోత్పలద్యుతివి, శేషములై యలరె స్వగంబున౯ ॥
౪౫ ॥ (సీ) కనకభంగపిశంగ, ఘనపలాశములు పరాగశోణితకేస, రం
బులైన । యసనవృక్షములు ప్రి,యావమానిత మానినీమణి పటుకోపా
నిరసనంబు । లగుటచే ధాత్రి నన్వర్థనామము లయ్యె బాలాతపా
రుణ, పంకజంబు । మదపాటలాంగనా, వదనాబ్జరుచి నను కరణంబుఁ
జేసిన, కారణమున ॥ (గీ) నెవ్వని మనంబు హరియింప, దిషమునం
దుఁ । గలమగోప్త్రి ప్రిత దీరిత, గానము విని । మిలితాక్షుమైసస్యంబు, మె
సవ మఱచి । యున్న మృగతతి నదలింప, దురుమదమున॥ ౪౬ ॥ (చ)
గురుతరసప్తపర్ణతరు,గుచ్ఛ సుగంధి మధువ్రతవ్రజో । చ్చరిత సుగీత
నాదములు, సంతతగంబులునైన వాయువుల్ । విరళమదంబు వ్యాకు
లిత,విష్టపమై తగునాజదంతి చె । చ్చెరఁ జనుదెంచు చున్న దని, చె
ప్పెడు కైవడి వీచె నంతట౯ ॥ ౪౭ ॥ (వ) మఱియు యాదవులొక్క
యెడ విగతమేఘావరణంబు లగుటవలనఁ గోశోద్ధృతాసిలతా సితం
బులై యొక్కయెడ శుభ్రమేఘచ్ఛన్నంబు లగుటంజేసి పురుహూత
గజాజినకూపాసకంబులైన వాని చందంబున నందంబులై యొప్పు
దిక్కుల నవలోకించిరి మఱియును ॥ (క) శరదంగనమరుదుద్ధిత।

సరసిజ కేసరరజంబు, శౌరి సతులపైఁ । బరిహాసార్థము చల్లెడు ।
తెఱఁగున నెల్లెడలఁ బటుగ, తి న్వెదచల్లెన్॥ ౪౮ ॥ (గీ) అరుణము
ఖమైన శుకపఙ్క్తి, హరికిఁ బ్రీతి । గాఁగ నమరులు మింటిపైఁ, గ
ట్టి నట్టి । హరితపత్రమయంబు త,దగ్రబద్ధ । కిసలమగు తోరణము
భంగి, నెసఁగె నపుడు॥ ౪౯ ॥ (క) శరదంతురదిఙ్ముఖయును ।
దరదబ్జాక్షియును హంస, ధవళిమహాసదం । బరయు నగు నల శర
త్తును । హరిముదికను బోలెఁ జూచె, నతిరమ్యముగన్॥ ౫౦ ॥ (వ)
ఇట్లు శరత్కాలంబు ప్రవర్తించిన యనంతరంబ మహాగజప్రమాణం
బులైన తరంగిణుల హిమోపేతంబులుగాఁ జేయుచు హేమంతకాల
సంజాతమారుతంబు ప్రోషితభర్తృకలగు యువతుల నేత్రంబులకు న
తనుసంతాప కారిణియగు సలిలసంతతి నొసంగ హేమంత కాలంబు
సంప్రాప్తం బయ్యె నక్కాలంబునందు॥ (సీ) అనిలుండు గ్రీష్మాది,
యందు వియోగికిఁ జెలుల మీఁది తలంపు, గలుగఁ జేయు । టది వి
క్కలి నయుక్త,మహహ హేమంతమం దుపగతతుహినుఁడై, యుం
టఁ జేసి । స్మృతసయౌవనసోష్మ,వితతవక్షోరుహుం డగు వియోగి
ని జంప, నలవి యగును । మఱియు నేయంగన, మగనితోఁ గూడక
పొలయల్క నైకొని,తొలఁగి యుండె॥ (గీ) నట్టి యంగన హేమం
త,మందుఁ బూర్వ । మగణితుండైన ప్రియునె స్మి,తాస్య యగుచుఁ।
గవియ నేతెంచి కౌఁగిట, గారవించి । యలిగి చనకుండ నమోఘా
క్తు, లాడుచుండు॥ ౫౧ ॥ (గీ) ఆవరణశూన్యమాట హి,మానిలము
న । దూషితంబైన యధరవి,ద్రుమవ్రణంబు । సీత్కృతంబులచే దం
త,సితవిభాప । టావృతంబైన పగిది సౌ,ఖ్యంబు నొందె ॥ ౫౨ ॥
(గీ) పేశలంబౌట హిమవాత,పీడితవ్ర । ణాంగనాధర లేఖ య,వ్య
క్తమధుర । రమ్యసీత్కృతస్ఫురితోరు,రదమరీచి । మయపటాచ్ఛాది

తంబైన,మాడ్కి నలరె ॥ ౫౩ ॥ (క) ధృతహిమకణమారుతతరు । లతికాంగుళితర్జనోజ్జ్వ,లవిలాసము లి । క్షతముల పరిరంభణసుఖ। సతతాన్వితమైన చెలి క,సహ్యము లయ్యెన్ ॥ ౫౪ ॥ (సీ) స్మర సంప్రచోదిత,సహజానురాగంబు ప్రకటింపఁ జేయుట,వలన మిగుల । గార్యభూతస్వేద,కలన నత్యంతోపకారియై హేమంత, కాలమైనఁ । బ్రస్విన్నగాత్రలై, పడఁతులు ప్రియులను జెలువుమీఱరమింపఁ,జేసి రపుడు । మదవికాసిషడంఘ్రి,మధురనాదాహిత హుంకారుఁడై శిశి,రోరుపవనుఁ॥ (గీ) డనువనంబులయందుఁ బ్రి,యంగులతలఁ । జాలఁ బుష్పింపఁ జేయుచు, సంతతంబు। పతుల నెడఁబాసి యున్నయు,వతుల సతుల । విడిచి యున్న వియోగుల, బెగడు పఱచె ॥ ౫౫ ॥ (గీ) మాఘమాసమందు, మంద గభస్తియై । హేళి హిమము నడఁపఁ, జాలఁ డయ్యెఁ । బరులు వృద్ధినొంద,బలవంతుఁడైనను । గాలవశతఁ జేసి, గ్లానిఁ జెందు॥౫౬॥ (గీ) క్షుభితసైన్యపరాగవి,శుభ్రవర్ణ।మగుట లోధ్రరజము చైత్ర,యాత్రకొఱకు । నభిషేణయిషుండైన,యతను నెఱుఁగఁ। జెప్పఁ గైవడి దిక్కులఁ,గప్పుకొనియె॥ ౫౭॥ (చ) కరముపభోగ్యమౌ శిశిర, కాలము పోయిన వెన్క శీతసం । హరమగు మక్కుచోష్ణమున,కవ్వల నేమి ఫలం బటంచు సుం । దరులు నిరస్తకోపలయి,తప్పక వేఁదమయంతఁ దామె యు । ర్భరమదనజ్వరాతురలగు, భర్తలఁ గౌఁగిటఁజేర్చిర త్తఱిన్॥ ౫౮॥ (చ) ఫలితసుగంధబంధుర ల,వంగము లందుఁ బ్రసూనపత్రతా । ళులగు మధువ్రతంబులు వి,లోలరజోమలినీకృతంబులై । మలయుచు నుండ మ్రోలఁ గని, మంజులకుంద లతల్ దరత్ప్రసూనం । బులఁ బరిహాసమున్ సలుపు,పోలికఁ జూడఁగ నయ్యె నయ్యెడిన్॥ ౫౯ ॥ (వ) మఱియు నత్యంతసురభి సంతానకంబు ప్రసూనసంపద తనుతరత్వంబున భంజింపంబ

డినయట్లుండె వసంతానకంబైన తరుణపరభృతంబు కామకుల రాగ వివర్ధనంబు కొఱకు మధురంబుగాఁ బంచమస్వరంబు గావించె మిక్కిలి నిష్టమధువాసరస యగుటం జేసి బంభరశ్రేణి యంగనామానని రాసకుశలంబును మధువాసరసారంబు నగు చూతంబును బరిత్యజింప నోపకుండె॥ (సీ) అతులప్రభావని, యగు వసంతేందిర సకలజగజ్జయ, చతురమదన । వీరసైన్యము నందుఁ వితతజిత్వరకేతు వైజయంతులు గూర్పు, వలయు ననుచు । విసువక కదళులు, విస్తరింపఁగఁ జేసె న సతియా స్మరనిమి,త్తానురాగ । రూపసాంద్రతమిస్ర, లోకబాంధవ మండలంబు వరించెన,వాతసరణి॥ (గీ) తారరవమైన కోయిల, చారుఫణితిఁ । బంచమశ్రుతినంతటఁ, బలుకుచుండఁ । బవటియందును యువతుల,వశ్యులైన । ప్రియుల వశ్యులఁగాఁ జేసి, పెనఁగిరపుడు॥ ౬౦ ॥ (చ) కమలవిహారశీతలము, గావుననుజ్జ్వలమైన గాత్రము । న్సముచితభంగిఁదాల్చియతి,సాంద్రరుచిన్ జెలువొందుచంచలా । క్రమమునఁ జూడనొప్పియను, రాగరసంబది వెల్లిఁ గొల్పఁగా । రమణుని యంకపీఠమున, రమ్యగతిన్విలసిల్లెన త్తటిన్॥ ౬౧ ॥ (చ) ఘనభవ వారిలాభమది, గల్గుచునుండ మయూరము ల్ముదం । బుననటియించె నేఱులు స,ముద్ధతిఁ బాఱెషడంఘ్రిదంపతుల్ । పనిఁబడి సాంధ్యదీప రుచి, పాటలభూరిసుగంధబంధుర । ప్రణుతశిలీంధ్రపుష్పముల, రక్తిమెయింజరియించె నత్తటిన్ ॥ ౬౨ ॥ (ఉ) రైవతకాద్రిచెంగటి ధ,రాతలమందు లసన్మరాళిసం । ఘావృతపుష్పితాగ్రకుట, జావని జంబుల వారిపూరసం । భావితనీలమేఘచయ, భాసితమైన నభంబుఁ జూచి బ । ర్హావళిగీతనాదసదృ, శార్భటిమై నటియించె నెంతయున్॥ ౬౩ ॥ (సీ) మఱియుఁ గాముకులగు, మగువ లత్యున్నతోకాశమై తగు శర, త్కాలమందు । వితతమన్మథసుఖా, విర్భావముల

యందు భృతతర్షులైన స్త్రీయుల దీర్ఘ । సమయంబునకుఁ బొం
సంకోచ మెడఁబాసి కడు వేడ్క సురతసౌఖ్యంబుగనిరి । రసమ
చారుసారసనమయంబున నభినద్ధమైనవరాంగనోరు॥ (గీ) కుచక
శసంభవోదకప్రచయ మపుడు । మహితమౌక్తికహారాయమా
మగుచు । రాగరసమున ఘనపరిరంభరుచిని । నింపు సొంపార
పుడు ఛేదింపదయ్యె॥ ౬౪ ॥ (సీ) వినుతింపనేతన్విపిపినమధ్యం
నఁబృథుసారసాంగనామధురకాకు । నినదంబు విని కామునిభుఁడై
దయితుపై రమణతోసంజాతరాగయయ్యె । నట్టిలీలావతియైన
రారోహ ప్రేమతోఁదనమనఃప్రియునిఁగలసి । యేకాంతసీమయ
దేక్రీడసలుపదుకమనీయమగుశరత్కాలమందుఁ ॥ (గీ) గొలఁకులఁ
యునందందకలఁకదేఱె । నూర్మికాదోలికలహంసలూఁగసా
బండువెన్నెలజగతిపై మెండుకొనియె । నలినవనములఁ దేఁట్లు
నంబుఁ జేసె ॥ ౬౫ ॥ (చ) రతిపసహాసవోల్లసితరంజితముక్
హాసవంత ము । ద్యుతయువమానసోషితము నైనవరోరుచయంబు
త సం । తతముగృహీతకేశసురతక్రియయందటు తృప్తినొందివే
చతురులునిద్రవోవుదురు సంతతహైమనరాత్రులందిలన్ ॥౬౬॥ (
అసకలామలమంజులకిసలలీల । చేతవిస్మయమొందిన రీతినలరు ।
శులలవలీలయావలికలరవంబు । మిక్కుటంబుగఁ గావించెఁ బె
మాళ్లు॥ ౬౭ ॥ (వ) మఱియుఁ బ్రసూనవిసర కృతభారంబున
షుంబులకు నమ్రత్వంబును బంభరపరిష్వంకార నాదంబుల కవిరా
బులనుసంపాదించునట్టి ఋతుగణంబు సానువులయందు భరియిం
యున్నయారైవతకాచలంబుమీఁద విహరించుటకుఁ గృష్ణుండు మ
యూరకేకారవంబులచేతఁ బ్రేరితుండైన వానియట్ల గిరివిహారకా
హలియయ్యె॥ (చ) సరసిజలోచనుండపుడు శైలమునందు ఋతు

తానసం । భరితవనాంతలక్ష్మినిగ్ర,మంబుగఁ గన్గొననిర్గమించె సు ।
స్థిరముగ సేవఁ జేయఁ జను,దెంచినవారి ప్రయాసమెల్లస । త్పురుషుల
యందు నిష్ఫలతఁ, బొందునె యెన్నఁటికైన నుర్వరన్॥ ౧౮ ॥ (ప్ర
భాతవృత్తము) వివిధసుమావళి, భృద్వనాళిలోయా । దవులు సతీస
హి,తంబుగాఁ జరింపం । గవిసిరి యవ్విధి, గానిచో సుమాస్త్రో। గ్ర
విశిఖవిద్ధులు గారె యొంటిఁ జన్నన్॥ ౧౯ ॥ (తరల) గరిమతో సమయో
చితంబుగఁ, గాంతిమోముల హెచ్చఁగా గరితలప్డుస్వభావసుందర, గా
త్రలై కడుహృద్యలై । ధరణిపైఁ జరణంబులుంచిరి, తప్పకప్పుడె వా
రిపైఁ । దరతరంబు పదంబుఁ బెట్టెని, తాంతవిభ్రమసంపదల్॥ ౨౦ ॥
(గీ) లలితగతులందు నఖరుచి, రచితశక్ర । చాపరేఖ గలుగు నట్లు,
సంభ్రమమునఁ । గలితకలకంకణధ్వను, ల్పెలఁగ వీచు । బాహులత
జాతెఁ దన్నితం, బముల మీఁద ॥ ౨౧ ॥ (మాలినీవృత్తము) అతిశ
యపరిణాహం,బై విచిత్రప్రకాశాం । కితఘనమణి భాస్వ, త్కింకిణీ
కాంచితంబై । చతురతఁ గలకాంచీ,సత్కలాపంబు రమ్యా । న్నత
జఘనమునందు, న్నాదము న్విస్తరించెన్ ॥ ౨౨ ॥ (క) నిరుపమనితం
బబింబా । త్యురుభారనిపీడ్యమాన,యోషిత్పదము । ల్బరుచిరలాక్షా
చ్ఛలమునఁ । జరణన్యాసములయందు, స్వరసము నించెన్ ॥ ౨౩ ॥
(వ) మఱియు నొక్కసఖి కుపితయైన యొక్క నాయికను బ్రియవచ
నంబుల ననునయింపుచు నిట్లనియె॥ (చ) రయమున నేను పోయి సు
క,రంబుగ నిప్పుడె మాటలాడి నీ । ప్రియు నిటు దెత్తుఁ జూడు మని,
వేగఁ బ్రతిజ్ఞ యొనర్చి వచ్చితిన్ । దయయుఁ బ్రియంబు దక్షిణత, ధై
ర్యము గల్గిన గౌరి వీవు మ । త్ప్రియసఖి నాదు వాక్యమును, రిత్తయొ
నర్పకు మమ్మ కోమలీ ॥ ౨౪ ॥ (చ) సరసిజనేత్ర నీమత ము,సాధ్య
ము పిన్నటనాఁట నుండి నే । నెఱుఁగని దానఁ గాను పరు, లెవ్వరు దీ

ప్పఁగ లేరు నాపయిన్ । దఱసిన ప్రేమచేత జవ, హాఁటవు నావచనం బటంచు నే । గరువముఁ బూని యుందుఁ, జెలికత్తెల మధ్యమునందు మానినీ॥ ౭౫ ॥ (మత్తకోకిల) ఏను చెప్పిన మాట నీవివు, డెంత లేదని చేయఁగాఁ । బూనవేనియునీకు నాకిఁకఁ, బొంద దెప్పుడుభాషణం । బైననేమిగొఱంత నాకని, యాత్మ నెంచితివేని య । ల్లైన శత్రుల వాంఛితంబుర, యంబునన్ ఫలియింపదే॥ ౭౬ ॥ (వసంతతిలకావృత్తము) మానంబు కల్మి నిటు, మాటలుపల్క వేనిన్। మేనన్వసింపవుసు, మీ యిఁక జీవితంబుల్ । కానిమ్ము కోపమునఁ, గాంతునిఁ గూడకున్నన్ । బ్రాణావనార్థమయి, నంబ్రియుఁ గూడరాదే॥ ౭౭ ॥ (చ) అనియిటు పల్కి యాసఖి త్వదంఘ్రులపైఁ బడిలేవకుండినన్ । వనితప్రియాపరాధభవ బంధురకోపకషాయితాక్షియై । ననువినమత్సఖీకృతప్రణామనిరోధముచేతఁ బోలెఁ జ । య్యనఁ బొలయల్క మాని యతియత్నమునన్ గరుణించె వల్లభున్॥ ౭౮॥ (వ) మఱియు నొక్కసఖి పురోభాగంబున శీఘ్రగమనంబునం బోవునొక్క పురుషునిం గని యిట్లనియె॥ (గీ) రమణివెనుకఁ జిక్కె, రాఁజాలకీవు ముం । గలఁజనంగఁ దగునె, కడు రయమునఁ । గటికుచోరుభార, గరిమచే నెలనాగ । లలసగమన లగుట, దెలియవొక్కొ॥ ౭౯ ॥ (క) అనియిటు సఖిపలికిన విని । వనితామణి తన్నుఁ గలయ, వచ్చిన దాఁకన్ । దన యడుగు లెన్నికొనుచు । న్పన మెల్లననడుగులిడుచుఁ, బోవుచునుండెన్॥ ౮౦ ॥ (వ) మఱియు నొక్క యువతి ముంగలం బోవు ప్రియతమునిం గూడుటకు శీఘ్రానుధావనంబు ప్రార్థింపుచున్న సఖి కిట్లనియె॥ (తరువోజ) కలికి నాకిటు స్వయం, గమనలాఘవము గలుగుట నీకది, ఘనమయ్యె నేని। పలుక కిప్పుడె యయ్యె, వస్థను బొందఁ గల దాన నని పల్కి, కడు వేగమునను । బలు చెలితోడఁ గో, పవ్యాజమునన యెలమితో నొక్క నా,

యొక శీఘ్రపాద । తలపాతమగు నట్లు, తప్పక పఱచి చెలువుని తోడఁ
జెచ్చెరఁ గూడుకొనియె ॥ ౮౧ ॥ (చ) తన విభుపార్శ్వ భాగము
నఁ, దద్దయు వేడుక వచ్చు భామినీ । ఘనపులకాంకితైకతర, కాంచన
కుంభసమస్తనంబు చ । య్యనఁ బతివక్షమందు ఘటితాఘటితం బగు
చుఁ మనోజ్ఞకాం । చనమయకందుకంబు క్రియఁ, జారుతరద్యుతి నొ
ప్పె సారెకున్ ॥౮౨॥ (సీ) పడఁతి యొక్కతె దృఢ, పరిరబ్ధభూరి బహి
స్స్తనమై పరి, హృష్టలోమ । పత్త్రిక్కమై తగు భర్తృ, వామబాహువు
చేత సాంద్రంబుగాఁ బరి, ష్వక్త యగుచుఁ । దనదు దక్షిణకరం, బను
వొందఁ బతియంసభాగంబుపై నిడి, బాగుమీఱ । మొలనూలి ఘంటలు
మ్రోయనితంబమండలమునఁ బ్రియకటి, తాడనంబు॥ (గీ) సేయుచును
హారవల్లులు, చిక్కుపడఁగ । రెండవ కుచంబు ఱొమ్మునఁ, వెండినూ
పు । రములు ఘల్లన సవ్యపా, దముచలింపఁ । గంతు మంథరమైప్రి
యుఁ, గదిసి నడిచె॥ ౮౩ ॥ (వ) మఱియుఁ గొందఱయంగనలగతివి
శేషంబులెట్టి వనిన॥ (చ) వెలఁదియొకర్తు భర్తృభుజ, పీఠమునన్ దన
పాణిపల్లవం । బులుగదియింపుచున్ గఠిన, భూరిపయోధరచూచు
కంబులన్ । దొలఁగక పృష్ఠభాగము ప్ర, తోదమొనర్చుచు మందసుం
దరో । జ్జ్వలగమనంబునన్ జనియెఁ, జారుసలీలవిలాససంపదన్ ॥౮౪॥
(గీ) అలఘు పీవరసక్థియు, నతివిశాల । గిరిసమనితంబ భారప్ర, ఖిన్న
మైన । భూరిజఘనమునతికష్ట, ముగవహించెఁ । బ్రియగళార్పితబా
హమై, వెలఁదియొకతె ॥ ౮౫ ॥ (పుష్పితవృత్తము) పురుషుఁడొకఁ
డుద్వృత్తిన్, మ్రోలఁగక్షుద్వయాం । తరసిహితహస్తుండై, తత్కుచ
గ్రాహుఁడై । సురుచిరనిజోష్ఠాంచ, చ్చుంబితోద్గండుఁడై । చరణము
లు ద్రొక్కాడన్, జాన వెన్కన్ జనెన్ ॥ ౮౬ ॥ (స్రగ్ధరావృత్త
ము) కాంతారత్నంబు వేడ్కన్, గతిపయసఖులం, గాంతుతోఁ గూడి

యొంటిఁ । గాంతారోర్విం జరింపం, గడువడిఁ జనినన్, గాంచిత
ద్ధృతిన్ వెంటన్ । గంతుక్రీడాక్షుణ్ణోరః, కలితరుచిరలా, క్షౌర సా
ద్రాఙ్ఘ్రిరేఖా । కాంతంబై యొప్పె దానిన్, ఘనసతిపదమున్,
గాంచి యాజాడ నేగెన్॥ ౮౭ ॥ (సీ) స్ఫురదనంగరసౌఘ,పూర్ణ
నాభిహ్రదపరివాహకృతరోమ,పఙ్క్తులైన । లలన లెవ్వారుసవి, లా
సయానరవితహంసకభూషలై, యరిగి రట్టి । సతులాపగాతీర గతల
యి జనమనోలక్ష్యవేదనచటు,లప్రసూన । శరధనుజ్యానాద, శంక
ను బుట్టించు శ్రితిహితసారస,రుతము వినిరి॥ (గీ) యుత్సుకాళులు
మాధవ,యువతిజనులఁ । బిలిచి నటువలె గానంబు, సలిపెఁ గాన ।
నాళి పల్లవాంగుళులచే,నభినయించి । యాడి నటులుండె గానంబు,
ననుసరించి॥ ౮౮ ॥ (చ) కుసుమసుగంధియై విపిన,కుంజమహీజనిరు
ద్ధవేగుఁడై । యసమజలాశయప్రచలి,తాచ్ఛతరంగజలార్ద్రుఁడై వ
న । శ్వసనుఁడు సంచలద్భ్రమర,పక్షవిఘట్టనసంభవోల్లస । త్ప్రసవ
రజంబు భామినుల,పై వెదఁజల్లుచు వీచెన త్తఱిన్॥ ౮౯ ॥ (క) వన
మారుతానుగమనం । బునఁ దుమ్మెద లనుభవించె, ముదితల ముఖ
వా । సనలు మహాత్ముల వెంటన్ । జనినఁ బురస్థములు గావె, సం
పద లెందున్॥ ౯౦ ॥ (గీ) శౌరియువతికరాబ్జసం,సర్గసంప । ద
త్తసౌమనస్యంబులై, యలరు విరులు । సార్థముగ నాఁట నుండియు,
నవనితలము । నందు సుమనోభిధానంబు, నధిగమించె॥౯౧॥ (చ) ఉ
రువడి నాభిముఖ్యమున, నుద్ధతిఁ జెంది విరు ల్దెమల్పఁగాఁ । దిరముగఁ
జాఁచి పైకిఁ జను,డెంచు వరోరుకరాగ్రరాజిచే । వరుస గుణప్రక
ర్షమునఁ, బల్లవపాళిబలాత్కృతంబుగాఁ । బరఁగ నఖంబులం జిది
మి, భంగము నొందె సమత్సరంబుగన్ ॥ ౯౨ ॥ (చ) తతమకరం
దపాన ముది,త భ్రమరాంచిత భూరిశాఖలన్ । జతురతఁ గంకణ

ధ్వనులు, సాంద్రముగాఁ జెలఁగెఁ గరద్వయో । ద్ధతిఁ గదలించు రూపజిత, దైవతసుందరియైన కాంతపై । హితమతిఁబుష్పవృష్టిఁ గురియించె మహీజము సంతసంబునన్॥ ౬౩ ॥ (గీ) సతతరసరాగవంతమై, చారుకరరు । హక్షతిప్రాప్తసంస్తవం, బై యదయతఁ । దరుణిచే ఖండితంబైన, తరుణపల్ల । వంబుమిక్కిలి మలమల, వాడఁజూచె॥ ౬౪ ॥ (వ) ఒక్కతనుమధ్య ప్రియుని కభిముఖంబుగా వికసితకుసుమవిసరసంగ్రహార్థంబు సముద్యతబాహులతయై వినూతననఖక్షతమండన సుందరంబైన కక్షభాగంబుసందర్శింపంజేయుచుసారెసారెకు సవ్యకరంబునఁబిహితంబైన సూక్ష్మోత్తరీయంబుచేతఁబీనపయోధరావరణంబు తిరోహితంబుగావించె మఱియు నొక్కసుందరియగ్రపుష్పగ్రహణార్థంబు శరీరోన్నమన విశ్లిష్టవళులచేతఁ జూడందగిన వళిత్రయాంతరాళపాండుర రేఖాకృతవర్ణోత్కర్ష నీలరోమరాజియు విపులతరోర్ధ్వముఖలోచనయుస్వభావకృశంబైన మధ్యంబును సారెసారెకతికృశత్వంబునొందించునట్టిదియుసమగ్రకుచోన్నతానతనిర్భరవక్షస్స్థలబలాత్కారవిశ్లిష్ట సూక్ష్మోత్తరీయబంధయునంతర్లీయమానశాతోదరోచ్ఛ్వసద్దుకూలస్ఫుటతరపరిదృశ్యమాన గంభీరనాభిమధ్యాంతరాళయునై యలరు వనాభ్యంతర ప్రదేశంబునందుఁ దిరోహితుండై యభిముఖావస్థితుండై యున్నవల్లభునెఱింగియునెఱుంగనిదాని యట్ల సలీలంబగునట్లు వృక్షాగ్రంబునం గలసుమంబులుగోయు నెపంబున నిజాంగప్రదర్శనార్థంబు కాలవిడంబనంబు గావించి విడంబనాంతరంబ ప్రియుండు సఖీజనంబులునీవల్లభుం డిచ్చటనున్నవాఁడని యెఱింగించి ననదరిపడి యెంతయవివేకి నైతినని వంచనోక్తులు పలుకుచుఁ బుష్పగ్రహణనివర్తితకుసుమవ్యాపృతాగ్రపాణియుఁ బ్రతిపదంబునందు సంయమితసూక్ష్మవస్త్రాచ్ఛాదిత శరీరయు భర్తృదర్శనసంభూతసాధ్వసస

మ్మోదసంకరయు మీనకేతనాచార్యతత్క్షణోపదిష్టానిర్వాచ్యకేలికించి
తంబును రాగంబునభజియింపుచున్నది గావునససంభ్రమసస్మితవక్త్ర
కాంతియునై లజ్జావనతవదనమై యధీరత్వంబున నొక్కెంత వ్యవధా
నంబు గోరుచున్నదానియట్లు ప్రియునికొఱకు నిజాభిప్రాయంబుప్రకా
శింపంజేయుచుఁ ద్రపాగుణంబువలన దయితునిమనంబు హరించెఁగాం
తలపత్త్రపావిభూషణలగుట లోకప్రసిద్ధంబై యుండు॥ (గీ) పరఁగ
నఖపదలిపులు వి,భావితార్థ । ములును బులకితాంగని,షేయములు న
వాచ్య । ములునగు ననంగలేఖ లిం,పలరఁ బ్రియులు । వరుసఁ బల్ల
వముల మీఁద, వ్రాసి రపుడు ॥ ౯౫ ॥ (చ) అరుదుగ నొక్కనా
యిక ర,యంబునఁ గృత్రిమరోషయై సఖీ । గుఱుతుగఁ బూలదండ
సిగఁ, గూర్పఁగ నేరుపు లేదు చాలు నిం । కరుగు మటంచుఁ బల్కి
పతి, కప్పుడు తానె కృతోరు వాంఛయై । మురువుగఁ జుట్టె మాల
భుజ,మూలరుచు ల్వెలఁగ న్శిరంబునన్॥ ౯౬ ॥ (చ) ఘనకచ చూ
డు నీకెదురు, గా మధుపావళి వచ్చుచున్నదా । ననమును వాంఛి
వాఞ్ఛయెమ,నం బొనరింపుచు నూర కున్న ష। ద్యనిబిడగంధబంధుర
ము,ఖాబ్జముపై వెస వ్రాల కవ్వలం । జను నటు వ్రాలె నేని పెలు,
చంగడు బాధ యొనర్చు భామినీ ॥ ౯౭ ॥ (పంచపాదిగీతము)
నెలఁతసరజసమకరంద,నిర్ఝరప్ర । భూతభూరుహ ప్రసవవి, భూ
తులందు । వాంఛ మాని యమృతపాఖ్య,వాంఛచేత । మధుపరా
జంబునీదగు, నధరమునుభ । జింపవచ్చుచునున్నది,యింపుమీఱ॥౯౮॥
(క) అనియిటు సఖిపలికిన నది । వినికన్నులు మూసివనిత, ద్విగుణి
తఘనలో । చనపక్ష్మమాలయై పె । ల్చనఁ బతి యంకంబుఁజేరె,
షట్పదభీతిన్॥౯౯॥ (చ)ఒసరఁగ బల్మిమై పురుషుఁ,డొక్క నవోఢ ము
ఖంబు నెత్తి చుం । బనమొనరింప దానిఁ బరి,పాటిగఁ గన్గొని తత్క్ష

ణంబ నూ । తనమృదుపల్లవగ్రహణ,తత్పరయాచతురాళిచేత గ్రిద్ద
నఁ బెఱవారిచే నవిది,తంబగు నట్లొనరింపఁ గాఁబడెన్॥ ౧౦౦॥ (సీ)
సవతి యొక్కతె లతా,జాలంబు చాటునఁ బొంచి యుండఁగ వల్ల,
భుండు దయిత । యాస్యపాన మొనర్చె, నటుదాని నధర ఖండన
భవవ్యథచేతఁ, దగఁ జలించు । కరకంకణస్వనో, త్కరముచే విప్ర
తంబు గావించె మఱియొక్క,కాంత మ్రోల । వృత్తరాజముఁ బ్రాఁ
క్కి, విలసిల్లు ఘనలతా చేష్టితంబును జూచి, చెలఁగి దాని॥ (గీ) నభిన
యింపుచు ఋజుగతి, నాశ్రయించి । వరుని చాపల దోషంబు, పరి
గణింప । కంఘ్రిమంజీరములు మ్రోయ, హస్తయుగము । సాఁచి
కాఁగిటఁ గదియించె, సంభ్రమమున॥ ౧౦౧ ॥ (గీ) వనిత యొకతె
యున్నతగుచ్ఛ,వాంఛచేత । సలలితంబుగ సహచరాం,సంబుమీఁద।
సవ్యకరమిడి కరికుంభ,సదృశకుచయు । గంబుచేఁ బ్రియు వక్షంబు,
గప్పె నపుడు ॥ ౧౦౨ ॥ (గీ) కుజములందున్న పువ్వులు, గోయఁ
బోయి । లలితపాదాగ్రదుస్థ్సితి,వలన నొకతె । నిబిడ కుచకుంభ
భరమున, నిలువ లేక । పార్శ్వమున నున్న ప్రియునిపై, వ్రాలె న
పుడు॥ ౧౦౩ ॥ (చ) విరులవె కోసి యిమ్మనుచు, వేడుకఁ బ్రార్థన
న సేయు దాని దు । స్తరకరికుంభసన్నిభకు,చంబులు గల్గిన దాని
ముగ్ధనుం । దరిని బరిష్వజించు తమిఁ, దత్పతి మోదముతోడ నంగ
నా । గుఱుతుగ నీవె గోయుమని, కోమలి నెత్తె భుజద్వయంబునన్॥
౧౦౪ ॥ (గీ) అరయు మిది గ్రాహ్య మిదగ్రాహ్య, మనుచుఁ దావి ।
విరులొసఁగి సారెసారెకు, మరులుకొలిపి । ప్రియుఁడు సఖిఁ దోడు
కొని యేగె, విజనమునకు । మదుఁడు త్వరసేయు జనులను, సురత
మునకు॥ ౧౦౫ ॥ (వ) మఱియు నొక్క ప్రగల్భనాయిక యేకాం
త దేశంబునకు నిజవల్లభుని బలాత్కారంబుగా నాకర్షించి తత్స

మీపదేశంబున సపత్నీజనంబు నవలోకించి లాఘవ భయంబున నప సతుఁ కామ యయ్యె నప్పుడు దాని వల్లభుండు విడువకున్న నది స్వయంగ్రహలాఘవ తిరోధానంబువలనను వల్లభవాల్లభ్య ప్రకాశ నంబువలనను నతిగౌరవంబు నొంది యొప్పె మఱియునొక్క ఖండితనాయిక రాత్రి సమయంబున సపత్నీగృహంబునకుం జనియె ననెడు రోషంబున వల్లభు నొక్క పదంబైనఁ జలింపకుండఁ బుష్పమాలికచేత బంధించిన నతండు భయంబువలనఁ జలించుటకు సమర్థుఁడుగాక బద్ధుండై యుండె నబలాకృతమాలికాబంధంబైనను బ్రియతమునైన యావనపురుషుల శక్తిహరించు టది యుక్తంబె కదా యని పలికె వెండియు వేఱొక్క ఖండిత నాయిక యపరాధ కారియైన నిజకాంతుండు పల్లవ దానంబునఁ బ్రసాదంబు వడయ వచ్చిన నతని భర్జింపుచు నిట్లనియె॥ (చ) వలవదు నీవు మాకిపుడు, పల్లవదాన మొనర్పమేము యో । గ్యలమె ప్రియార్హమైన మఱి, యొక్కతె యున్నది దానియింటికి । ట్లలవునఁ బోయిదానికిడు, మాన్యముముద్దిడు రక్షసేయుఁ బో । పొలుపుగఁబల్లవద్వయికిఁ, బొందొడఁ గూడుట యుక్తమేకదా॥ ౧౦౬ ॥ (గీ) వినుముమత్కర్ణములు జన,విదితతావకాప్రియోక్తులఁ బూర్ణంబు,లయ్యెనింకఁ । గితవ భూరుహ పల్లవో,త్కర్ణకర్ణ । పూరములు వీనులకు వృథా,భూషణములు॥ ౧౦౭ ॥ (గీ) సవతి యింటనుండి, సారెకునళినాద । హసితమైనదాని, యట్లనున్న । కళికఁ దెచ్చిమాకు, గరిమనిచ్చెదవేటి । కిదియె కలహమునకు, మొదలుగాదె॥ ౧౦౮ ॥ (క) అని రోషకషాయితలోచనయై విభు మోముఁజూచి, శ్రవణరహితనూ । తనరమ్యపత్మ్మ కేసర । కనదుత్పలసుముచేఁ ద,గఁ బ్రహరించెఁ॥ ౧౦౯॥ (క) ప్రియుఁడు ముఖమారుతంబునఁ । బ్రియమైకదృగ్గతరజంబు, వెసఁబోనూ

దన్ । రయమున సపత్ని నయన । ద్వయ మప్పుడు నిండె రోష,
పాంసుచ్ఛటలన్॥ ౧౧౦ ॥ (గీ) ప్రియుఁడు మఱపున సవతిని, బేరు
కొనుచుఁ । బుష్పమున వ్రేయనది దాఁకి, మూర్ఛపోయెఁ । గావు
న సపత్నినామంబు, కామినులకు । ధరణిలో నభిచారమం, త్రంబు
గాదె॥ ౧౧౧ ॥ (చ) వరుఁడనురక్తిఁ గర్ణముల, వారకనించిన పు
ష్పగుచ్ఛములే । కరము లఘుత్వ మొందియును, గ్రక్కునఁ జాల భా
రంబులయ్యె బల్ । తఱుచుగఁ దానెయంగమునఁ, దాల్చిన కాంచన
భూషణంబులున్ । బరువయి తోఁచకుండెను స,పత్నిక మాల్యము
లైన నేమగున్ ॥ ౧౧౨ ॥ తలఁప విలాసినీశిరోగత,తస్ఫుటితోత్పల
మేను నీల స । చ్ఛలితవిశాలనేత్రరుచి,సంపదచే జిత నైతిఁ జూడు
మం । చాలసిన లజ్జచేత శిర,మొక్కట వంచి తదీయకర్ణమం । దళి
కృతభూరిఝుంకృతుల, నాసఖితో మొఱపెట్టె నత్తఱిన్ ॥ ౧౧౩ ॥
(గీ) అపగతసుమంబులగు తీఁగె, లవల విడచి । యళులు నవమాల్య
భూషిత,లైన యువతు । లందుఁ జేరెను భువిమలి, నాత్మకులకుఁ ।
బరిచయం బప్రధానమై, పరఁగుఁ గాదె॥ ౧౧౪ ॥ (వ) శిథిలశిరో
రుహకలాపభారసమున్నతాంసభాగంబులు నతిదీర్ఘపక్ష్మభారనయ
నముఖారవిందంబులును బరిచితనాయకపరిచుంబనాభియోగ విగతకుం
కుమరేణువు లగుటం జేసి యత్యంతనైర్మల్యంబువలనఁ బ్రతిఫలితతు
షారమరీచిరశ్మిజాలంబులచేత నతిలోహితమృదుకపోలభాగంబులును
శ్రమసమాప్తసుకుమారచేష్టలు గలుగుటంజేసి మృదుతరతనుతర బా
హువులును సరససాంద్రకిసలయాను రంజితంబు లగుటంజేసి పునరు
క్తరక్తకాంతివిభ్రాజితహస్తకమలంబులును మదనసానురాగంబుగలు
గు నట్లుదయితవక్షస్స్థలంబుచేత వ్యతిహార సంక్రమితానులేప రంజ
నాతిశయభేదసంపదితరేతరనిషణ్ణవక్షోజయుగళంబులును బృథుతరవ

క్షోరుహభారనమ్రంబు లయ్యును వెండియు వనవిహార పరిశ్రమజనితానతంబులైన శరీరంబులు ననభ్యస్తపాదసంచారకార్శ్య నిస్సహత్వధారణకలభహస్తోరుసక్థిప్రదేశంబులును జిరమహీగమనాపగతనూతనలాక్షారాగంబులు గల వయ్యును సౌకుమార్యంబు వలనఁ దగ్ధమనంబుచేతనె వెండియు వితీర్ణరాగంబులై పరస్పరభృశనివేశవశంబువలన నతిప్రయత్నసంచలచ్చరణోత్పలంబులును గలిగి సమ్యగుప్తధర్మవిశేషోపలక్షితలైన యువతులచేత సారెసారెకు నిట్లు విభ్రమానుషంగంబువలన నితాంతతాంతత్వంబునధిగమింపఁబడియె యువతులుస్వభావంబుచేతనె కోమలాంగు లగుటం జేసి యలసలై యుండుదు చిరకాలంబు వనవిహారప్రయాసంబు ననుభవించుటం జేసి మిక్కిలి నలసలై యుండు టది యేమి చిత్రంబు మఱియును ॥ (సీ) అతివల ఘర్మతో,యంబులు మొదల నుజ్జ్వలరమ్యగండమం,డలములందు। గొప్ప ముత్తియముల, చొప్పున విలసిల్లి కఠినవక్షోరుహా,గ్రములమీఁదఁ। బడపడి వ్రాలిత,ప్పక శతశకలంబు లయ్యె యౌవన సము,దగ్రలైన। వెలఁదుల చన్గవ,విపులకమయ్యును నవిరళ ఘనపుల,కాంకురములు॥ (గీ) గలిగి విలసిల్లె నవిరత,ఘనసుమాప। చాయభేదంబుచేఁ బ్రియ,చారుకంఠ। దత్తభుజలతమైపయో,ధరయుగమునఁ। బ్రియుని వక్షంబు గప్పుచు,వ్రేలె నొకతె॥ ౧౧౫॥ (సుగంధివృత్తము) ఇంతియోర్తు భర్తమోౖల,నింపు మీఱ నిల్చిబ। ల్వింతగాఁ గుచంబు లెత్తి, వేల్లితోరుబాహుయై। పంత మొప్పఁగా శరీర,భంగ మాచరించి త। చ్ఛ్రాంతివాయఁగౌఁగిలించె, సంతసంబుమీఱఁగా॥౧౧౬॥ (క) తరుణుఁడు నవోఢముగ్ధను । బరిచితి లేకునికినెంత, వలదన్నను నే। మఱియుండఁ బట్టిబలిమిని । బరిరంభణ మాచరించెఁ, బటుమోహమునన్॥౧౧౭॥ (గీ) వితతహిమసమఘర్మాంబు,బిందువులను । దుమువఁ బోవునెపం

బున, ఘూర్ణుఁడోకఁడు । చెలఁగి నూత్నోఢసతి నివ,ంచి కుచక ।
లశ కిశోరకములనంటె, లఘుతరముగ॥ ౧౧౮ ॥ (సీ) నారీసరిద్ఘు
ర్మ,పూరంబు జఘనప్రదేశంబులందు ను,ద్రేక మొంది । సక్థివత్తు
ముల ఘు,జాకచ్ఛరుహాల నాక్రమణంబు గావించి, ఘనగభీర । నాభి
హ్రదంబులు,నయము గాఁబూరించి తతపయోధరబృహ, త్తటులు దాఁ
టి । పటురోమరంధ్రకూ,పంబులు నిండించికటతటీభూమిభా, గము
లనాంచెఁ॥ (గీ) బ్రియకర స్పర్శనంబున, స్వేదతోయ । మధిక మ
య్యెనస్నానశో,భాఢ్యలైన । సతులు విపినాంతవిహరణ,శ్రమమువా
యఁ । దనువులు జలార్ద్రముగఁజేయఁ, దలఁచిరపుడు॥ ౧౧౯॥(చ)
అలఘుతర స్తనంబులు వ, రాభరణధ్వనితంబులుఁ రజ । శ్చలననిమీలి
తాక్షివన,జంబులునైన నితాంతతాంతకాం । తల గణముల్ ధరిత్రిఁ
జర,ణంబులు మెట్టఁగనెత్తలేక గా । సిలుచునతిప్రయత్నమునఁ, జేరె
మనోజ్ఞసరోవరం బాగిఁ॥ ౧౨౦ ॥ (చ) సమముగఁ గాంతలంద
ఱును, జాల్గానిపోవుచునుండ వారియం । సములు వినమ్రతఁ గడువి,
శాలముగల్గియుఁ దద్బృహన్నితం । బముల పరస్పరాధికవి,మర్దము
చే విపులాధ్వభాగమ । శ్రమగమనంబుసేయుటకు, సంకటమయ్యెన
తిప్రయత్నతఁ॥ ౧౨౧ ॥ (చ) అవిరళవృక్షజాలశిశి, రావనియందద
టు పోవుచుండ న । య్యువతులఁ గాంచు చేతఁ బలె, నుష్ణమయూ
ఖుఁడు సారెసారెకుఁ । బవనరయాహతోరు విట,పంబుల సందున
సాధ్వసంబునఁ । దవిలి నిజోరుభానువులఁ, దత్పరతఁ స్పృశియించె
నెంతయుఁ॥ ౧౨౨ ॥ (చ) నిరుపమవక్త్రపద్మమున, నిజితుఁడై
హిమధాముఁ డత్తఱి । స్చరువడి సేవఁజేయుటకు,వచ్చిఖరాంశుక
రాళితాంగమై । వెఱవఱి యేగు భామినికి,వేగసితాతపవారణత్వ
ము । న్వరుస భరింపుచు న్ప్రియము,నర్చెఁ దదీయకటాక్షు కాంక్షి

మై॥ ౧౨౩ ॥ (చ) ఒక ప్రియురాలి మాళిపయి, నుత్సుకతం దన
యుత్తరీయము । న్ప్రకటముగాఁగ హస్తములఁ, బట్టి వెస న్ప్రియుకె
త్తి పట్టు నా । యకమణిచే నిరస్తనివి, డాతపమైన వెలందిసాతప। త్ర
కలగు వారి కన్న వితతంబుగ సౌఖ్యము నొందెన త్తతిన్॥ ౧౨౪॥ (సీ)
తనమనోహరునిహస్తముఁబట్టుకొని యేగు వెలఁది సర్వాంగముల్ప్రి
యకరాభి । మర్శనజనితాస, మానసుఖంబున నుపచయ గరిమచే,
నొప్పుచుండ । నతిసుఖపారవశ్యమున నీవిగ్రంథి వదలి వేమొల ను
న్నువలువజాఱె । మఱియు హంసాంగనల్మందంబుగాఁ బోవు నతివ
లఁ గని విస్మయంబు నొంది ॥ (గీ) లజ్జచేత నిజోరులీలాగతులను ।
జూపకూరక యుండె నీశ్రోణి యందుఁ । బరజితగుణం బెఱింగి
యెవ్వాఁడు సిగ్గు । లేక స్వగుణంబు నావిష్కరింపఁ జేయు ॥
౧౨౫॥ (మ) సముదంచత్పృథులాతిరమ్యకటిప, శ్చాద్భాగము ల్చారు
శో । భములౌ యాదవభామినీ కటిపురోభాగంబులన్ధూతగ । ర్వ
మహాప్యత్పులినంబులై నదులు వైలక్ష్యంబునన్భూరి వి । భ్ర
మదశ్మస్థలనాతిలోలగతులన్, బాఱెన్సమగ్రంబుగన్॥ ౧౨౬॥ (గీ)
సలిలరయనున్నశుక్తికోశప్రముక్త । చారుమౌక్తికకృతిరుచి, సైకత
ముల । విరళవిగళితహారసుం, దరములైన । లలిత నిజతల్పములయ
ట్లుఁ, దలఁచిరపుడు॥ ౧౨౭ ॥ (చ) శ్రమజనితం బనింద్యమును, సాం
ద్రమనోజ్ఞసుగంధబంధువౌ । ప్రమదల వక్త్రమారుతము, గ్రక్కున
మూర్కొని చంచరీకము । ల్గ్రమమునఁ గానన ప్రసవ, రాజిపయిం
దమి గూర్పవయ్యెవి । భ్రమత విశేషకామియగు, ప్రాణిగణించునె
పూర్వసంస్థితిన్ ॥ ౧౨౮ ॥ (చ) సమయ మెఱింగి వేశ్య నొక,
జార శిఖండిని గూడి యుండఁ ద । త్ప్రమద వనోర్వి నుండి వెస వ
చ్చినఁ గన్గొనిసాధ్వసంబునం । గ్రమమున నాత్మ పింఛములఁ, గప్పు

మయూరముగాంచి భామిను । ల్రమణులయందులేదని తలంచిరియా
ర్జవ మంచు నెమ్మది౯ ॥ ౧౨౯ ॥ (మ) అతిసంతోషవిధాయికంసరి
పుకాం, తాలాపసంపత్తిర । స్స్ఫుతమాధుర్యనినాదమైన సితపత్త్రి
శ్రేణి నీరేజసం । తతులందు న్వెసఁదాఁగి యుండెనదియు, క్తంబే క
దావైరిని । క్షితుఁడెవ్వాఁడు తదగ్రభాగమున వ, ర్తింపం దలంచున్న
ది౯॥ ౧౩౦ ॥ (సీ) చక్రవాకాంగన, శంక లేకప్రియుండు చుంబ
నంబొనరింపఁ, జూచిముగ్ధ । యగుటచేమీఁది కా,ర్యములైనసీత్కా-
రముఖకామచేష్టితం,బులు నెఱుంగ । కున్నఁ గన్గొనియదు, యోష
లుతమయంతఁ బ్రియుల ముంగలనిల్చి, విధృతహస్త । లగుచును త్తర
కృత్య,మైనసీత్కారాదికంబు గావించిరి, కౌతుకమున ॥ (గీ) నవు
డుపద్మిని నవకంజమర్ఘ్య మిచ్చి । హంసరుతముల స్వాగతం, బడిగి
ఫేన । హాసమై భంగ కరముల, నాదరమునఁ । బాద్యమొసఁగిన
యట్లుండె, భామినులకు॥ ౧౩౧ ॥ (వ) మఱియు నమ్ముకుందసుంద
రులు పాణిపల్లవంబులచేత రాగంబువలనఁ దద్గతలక్ష్మిని నిత్యనివాసం
బైన యరవిందంబుల నుండనీకనిష్కాసంబు గావించి లక్ష్మినియతసా
పత్న్యంబు వ్యక్తంబుఁజేసిరంత నయ్యంగనలు సలిలప్రవేశంబు గావిం
చుటకు భయభ్రాంతచిత్తలై ప్రియకరావలంబనంబుఁజేసి యతిప్రయ
త్నంబునఁ బ్రవేశించునంతలోనఁ దత్సారజలంబు సంక్రాంతప్రతి
బింబ లగుటంజేసి యాత్మైక్యంబుననతిశీఘ్రంబుగా నయ్యువతుల నం
తఃప్రవేశంబు గావించుకొన్నదాని యట్ల ప్రకాశించెమఱియుఁ గామి
నులు కాముకుని మనంబునుంబోలె లోతెఱుంగక మొదలజలంబుప్రవేశిం
చుటకు భయంబునొందిపదంపడి గమనంబుచేతనగాధత్వంబెఱింగి ప
దంపడిరాగంబుచేత నభ్యంతరంబుప్రవేశించి సరాగంబైనయంగంబు
చేత రంజిల్లఁ జేసిరంత॥ (గీ) కుంభికుంభసదృశ,కుచ తాడనంబునఁ।

గలుషమొందియున్న, జలమునందు । నుండలేక చక్ర, యుగమేగె ను
ద్వృత్తుc । డరులకెవ్వcడగు సు, ఖావహుండు ॥ ౧౩౨ ॥ (గీ) శీ
తభీతినొక్క, చెలినీరుసారక త । త్కాలమందు నొంటి, గూరుచు
న్న । దానిభర్త నీటి, లోనుండిదోయిట । జలముc బట్టిమీcదc, జ
ల్లెనపుడు॥ ౧౩౩ ॥ (గీ) ధవునితోcగూడసిగ్గున, భువనమందు ।
మునుcగుటకునిచ్చగింపని, ముగుదcబట్టి । సఖులు బలవంతముగ లా
గc, జలితనేత్ర । యగుచుభర్తనుగౌcగిట, నదుముకొనియె॥౧౩౪ ॥
(గీ) కంఠదఘ్నజలస్థిత, కాంతుcజూచి । తనకునంతియ లోతని, త
లcచియొక్క । యబలమౌర్ఖ్యంబుచేc బతి, కభిముఖముగc । జని
యెజలములో నత్యంత, సాహసమున॥ ౧౩౫॥ (సీ) తరలాక్షిచే స
రో,వరమది నాభిపర్యంతంబు నవగాధ, మగుచు నుండ । సలిలచాప
ల్యంబు,వలనcబుట్టిన యూర్మి శయముల బృహదురో,జద్వయంబు।నా
రూఢమై యొప్పె,నది యుక్తమేకదాచర్చింపలబ్ధసం, స్పర్శులకును ।
బుడమిమర్యాద యె,క్కడిది లోలోర్మితోయములందు రాజీవ, మంచి
తముగ॥ (గీ) మానినీముఖరుచులచే, నేనొకండ । నరయనజితంబ
నై తిcద,దక్షిరుచుల । నిర్జితములయ్యె మేచక,నీరజంబు । లనుచు న
ళినాదములగాన, మాచరించె। నిబిడతరభంగములమీcదనృత్యమాడె॥
౧౩౬ ॥ (చ) చలశఫరీవిఘట్టితల, సన్మృదుపీవరసక్థియైన చం ।
చలశఫగాక్షిభీతిగొని, చారువిలాసభరంబు నొందెనీ । యిలసయిc
గామినుల్తగిన,హేతువు లేకనె విభ్రమంబులున్ । సలుపుదురేమి చె
ప్పనగc, జాలినబీజము గల్గియుండcగన్॥ ౧౩౭ ॥ (వ) మఱియు
సమాకృష్టకాంచనగుచ్ఛచ్ఛవిశరీరకచ్ఛరుహాలచేతc బరివృతప్లవమాన
విలోలాయతబాహుపక్ష సముల్లసదుద్వేషిద్ఘ్నస్తనగండశైలసంక్షోభిత
సరోవరమహార్ణవసలిలంబై యొప్పె నగాధంబయ్యును గ్రీడార్థంబు కా

మినిజఘనవిఘట్టనచలన ప్రాపితవికసిత సరోజాననజలాశయంబు మ
ర్యాదాలంఘనంబు గావించినట్లుండెనొక యువతివితతచలితశిఖాంగు
ళీకంబును శోభావంతంబునైన కేశకలాపంబు సమీపంబున జలాంతర్ని
మగ్నుండైనవల్లభునిఁబరిగ్రహించుటకుం బలె వితతతరంగసమూహం
బులచేత నంతటఁ బ్రసార్యమాణం బగుచుఁ బ్రకాశించె క్షాళితాంగ
నాహరిద్రాలేపనకచకలితతోయంబై యమునా సరస్వతీజలమిశ్రితగం
గాజలంబు కైవడినొప్పుచుండె మఱియును॥ ౧౩౮ ॥ (చ) ప్రియు
కసుమాతిహృద్యమగు, ప్రేయసి గాత్రము నీటిలోమునిం । గియుఁగ
డు నిర్మలత్వమునఁ, గేవలకాంతి బహిష్కరించెఁద । ద్దయుఁదగనా
క్రమించియును, దజ్జల పూరము యుక్తులన్ దిర। స్కరియ నొనరిం
పఁజాలదిది, సిద్ధము కేవల యుక్తమేకదా॥ ౧౩౯ ॥ (ఉ) దూరము
నందుఁ దోఁచునొక, తొయ్యలి వక్త్రముఁజూచి పంకజం । బారసి
జీమనోజ్ఞముఖ, మాయిదియంచిటు సంశయించి దు । ర్వారబకావ
ళీసహచ, రత్వములేమి విలాసి పుంగవుం। డారసి నిశ్చయించె హృద
యంబున నాననమంచు నేర్పునన్॥ ౧౪౦ ॥ (సీ) ధృతకనకోజ్వల,
క్రీడాంబుయంత్రము ల్ఘనపటీరాదిను, గంధివస్తు । వులును బృథుస్త
న,కలశసంగికుసుంభదివ్యాంబరములు మా, ధ్వీకరసము । ప్రాణనా
థుల సమ్మి,పత్వంబుమొగలగు జలకేళికోచిత,సాధనంబు । లన్నియు
నొడఁగూడె, నంతమరుచ్చలితాంబరలగుచు న,య్యబ్జముఖులు ॥ (గీ)
గురునితంబభార,గరిమచే మెల్లన । సరుతటాంతభూమి, నుండిలేచి।
భయముఁ జెల్పునట్టి, బంధు ప్రియులతోడఁ । గూడ నీటఁబడిరి, కో
ర్కెమీఱ॥ ౧౪౧ ॥ (వ) అప్పుడు కొందఱుముగ్ధాంగనలు సుఖసే
చనాదికపటాచరణంబులెఱుంగని వారగుటంజేసి ప్రియులతోఁ గూడఁ
బండెంబువైచి కరపుష్కరప్రేరితజలంబులు నొండొరులపైఁ జల్లుకొను

చుంగొంతదడవు క్రీడించిరిమఱియును ॥ (గీ) హరదృగగ్నిదగ్ధుఁ, డ గుమన్మథ బలాధి । రాజ్యలక్ష్మియైన, రమణి వదన । శశికిఁ బాణి కలశ,జలములచే నభి । షేకమాచరించెఁ, జెలువుఁడొకఁడు॥౧౪౨॥ (గీ) అతనుసంతాపదుర్బల, యగుటఁజేసి । కర మతిప్రయత్నమున నెత్తి,కాంతుమీఁద । జలముఁజల్లుచో వలయంబు,జాఱిపడియె। భూరిలావణ్యశేషంబుఁ, బోలెనపుడు॥ ౧౪౩ ॥ (సీ) మన్మథపరవశ మానసయై యొక్కతరలాక్షితనచూపు,తరుణుమీఁదఁ । జేర్చిత ద్దృష్టివి,శేషంబుచేతన సఖ్యంబుఁ జూపుచు, సంభ్రమమున । సఖిశిక్షా వ్యాజ,చతురత మూర్తిమత్ప్రణయరసంబుచే, బలెజలంబు । చేతఁ బూర్ణాంజలిఁ,జేసి యాయావన పురుషునిఁ బ్రార్థించెఁ, బొలుపు మీఱ॥ (గీ) మోదమొందిన యొకశ్యామ,ముఖముప్రియుక । రాంబువులచేతసేచితం, బగుచునుండ । నది సహింపని సవతియా,స్యం బనల్ప । ఘర్మజలముల సిక్తమై, కాన నయ్యె ॥ ౧౪౪ ॥ (గీ) యువకరోత్క్షిప్త జలసిక్త,యువతికుచయు । గంబు గనుఁగొనిసవతిదుఃఖంబువలనఁ । గనులఁ గాఱెడు బాష్పోద,కంబు చేతఁ । దన యురోజద్వయంబును, దడిపికొనియె॥ ౧౪౫ ॥ (గీ) వదనరుచివిస్తరించు నే,వారిచేతఁ । బ్రియును సేచనమొనరించెఁ, బ్రియుఁడు చంద్ర । ధవళమైన యవ్వారిచేతనె సపత్ని । కధికకాలుష్య మొనరించె,నప్పు డచట ॥ ౧౪౬ ॥ (వ) మఱియు విపక్షానురాగాంధీకృత నయనుండైన ప్రియునిచేత విపక్షనామగ్రహణపూర్వకంబుగా నభిముఖంబుగా సముత్క్షిప్తంబై శరీరంబునం బడుచు స్వభావమందంబయ్యును హృదయవిదారణంబు గావించు సలిలాశనివిపక్షనామశ్రవణసంజాతరోషయైన నాయికచేతఁ దీక్ష్ణయోగంబువలన సహింపంబడ దయ్యె మఱియును ॥ (చ) ప్రియుఁ డొక కాంత వక్షమునఁ, బ్రీతిమెయిన్సలిలంబుఁ జల్లిన ।

న్రిరయమునఁ దజ్జలంబు కఠి,న స్తనమండలి సోఁకి శీర్ణమై । దయ
చెలఁ గంగ బిందువులు, దాని మనోగత తాప మెల్లఁ ద । ద్దయుఁగొ
ని పోయి సంభ్రమత, దానిసపత్నికొసంగెన త్తఱిన్॥ ౧౪౭ ॥ (సీ)
కాంతుండుకౌఁగిటఁ,గదియించు తఱివాని యురముననుండి య, త్తరు
ణి వక్ష । మందులగ్నంబైన,యంగరాగంబు తోయముచేతనపహ్మ
తం,బగుచునుండ। సంతసించియుదాని, సవతివక్షంబునఁ గ్రాలునఖక్ష
తు,ల్గాంచిమఱలఁ । దపియించెమఱియొక్క, దయితుచే సఖిసమక్ష
మునందుభ్రమగొని, సవతిపేరఁ॥ (గీ) బిలువఁ బడినదిగావున, విగళి
తాన । నాబ్జకాంతిమై వ్రీడాన, తాస్యయగుచు । నున్నసవతినంత
ర్ధాన, మొందఁజేయు । టకుఁజలంబును లోచనోదకము వలన । వృద్ధి
నొందింపఁగలఁచెన,దెంతచలమొ॥ ౧౪౮ ॥ (చ) మఱియఁప్రియుం
డునొక్కతఱి,మాత్రమునుందరఁ దత్సపత్నిపై । శరములఁజల్లిపిమ్మ
టఁబ్ర,సన్నమతిన్ దనమీఁదఁ జల్లినన్। గరముఁకోపకాళిమను,ఖంబు
నఁగక్కనవావరించె ద్రు । క్పరిగళదంజనాంబువహ,వాదము నొందె
నదెంతచిత్రమో॥ ౧౪౯ ॥ (చ) కనక విభూషణావళులు,గక్కనఁ
దాల్పనశక్తమౌటచే। ననుచరకంకణీకృత న,వాంబురుహోచ్చమృణాళ
సూత్రమ । య్యనుబ్రతికామినీసముది,తోరుకటాక్షకృతోరుభారమై।
వనరుహనేత్ర దోర్యుగమ, వార్యగురుత్వమునొందె న త్తఱిన్॥ ౧౫౦ ॥
(చ) అనవరతంబు పుష్కరవి,హార మొనర్చుటఁ జేసి కామినీ। జ
నమణికింకిణీకలిత,చారుసువర్ణ విశాలమేఖలల్ । ధ్వనియొనరింప వ
మ్మ్యొ సజ,లస్ఫురితోరుగుణంబు గల్గినన్ । బనిఁ బడి మొందునైన ఘ
న,వాక్పటిమం బది గల్గనేర్చునే ॥ ౧౫౧ ॥ (చ) సరసవిలోల వీచి
కలఁ,జారుపటంబులు సంగ్రహించినన్ । దరుణులు తన్నితంబములు,
తప్పక చూచుచు నుండ సిగ్గునన్ । శిరములు వాంచి యున్న యలు

చెల్వలఁజూచి తరంగహస్తభా । స్వరదళవస్త్రదానమునఁ, బద్మిని
మానము గాచె వేడ్కతోన్ ॥ ౧౫౨ ॥ (చ) గురుజఘనస్థలాభిహత,
కోమలవక్త్రరుచిచ్ఛటాజిత । స్ఫురితసరోరుహంబు లగు, సుందరవ
క్త్రలయంగరాగము । ల్బిరబిర లోలతన్ దగహ్రించిన దౌటజలా
శయంబు భా । స్వరతరగంధమై సకలు,షంబయి చూడఁగ నయ్యె
నయ్యెడన్ ॥ ౧౫౩ ॥ (మ) వనజాతంబది నీటిలో మునుఁగుట, ల్వా
ణిఁజంప నేనింతకున్ । మును దూరంబున నుండియు న్బరిమళ, స్ఫూ
ర్తిన్ వరస్త్రీల యా । ననసాదృశ్యము నొంది యుంటి నిపుడం,ద
బొప్పఁగా డగ్గఱన్ । ఘనతన్ నిర్జిత నైతి నంచుఁ బలుకి,నక్కన్ ల
జ్జచేతన్ జుమీ ॥ ౧౫౪ ॥ (వ) మఱియు జలావగాహక్రీడావిగళితం
బులును వికసితయూధికాపిశంగంబులును హిరణ్మయంబులునగు యా
దవాంగనాకల్పంబులచేత బాడబానలజ్వాలాఖండంబులచేతం బోలె
నజ్జలాశయంబు శోభింపం బడియె మఱియును॥ (సీ) అరయ నేతన్మ
ద్యచ్ఛాయయే చాలు నిత్యంబు భామినీ, నేత్రములకు । నెడలేని సౌం
దర్య, మిచ్చుట కీయంజనంబుచే నేమి కా,ర్యంబు దలఁప । నని యెంచి
నిజగుణ,వ్యాప్తితిరోధానసాభ్యసూయాచ్ఛతో,యములచేతఁ । గర
ము నిశ్శేషంబు,గా నంజనంబులు ధౌతం బులయ్యె నం,దముగ మఱి
యు॥ (గీ) సలిలపూరంబుచే హరి,చందనంబు । ధౌతమైన నాపాం
డుర, స్తనయుగంబు । వలనఁ గృతపరభాగయౌ,లలితహార । యష్టి
సౌహృదమున లూన, మయ్యె నపుడు ॥ ౧౫౫ ॥ (వ) మఱియు స
మగ్రామృతగుణధారిణియు వికచోజ్జ్వలారవిందావతంసయు సదయి
తరమణీనిషేవ్యమాణయునైన పుష్కరిణి యువతిజననేత్రంబులకు సుర
యుంబోలె నారుణ్యం బొసంగె మఱియు మజ్జనంబు గావించు వరా
రోహల విశాలస్వచ్ఛసలిలబిందుచిత్రంబులైన కుచకుంభంబులు భిన్న

సూత్రముక్తాహార ఘుటికలచేత గుణపహాశ్రయాపేక్షచేత నంతటను
పాశ్రితంబులైన చందంబునం బ్రకాశించె మఱియు సరసిజలంబు
లు వధూజన శ్రవణ పతితంబులైన నీలోత్పలంబులు తమయందుఁ
బొడమిన వైనను నిజతరంగంబులచేఁ దటతలంబునకు నిష్కాసం
బు గావించె స్వసంభవుండైనను గొంతకాలం బున్నత స్థానగతుం
డై యుండి పదంపడి పతితుండైన వాఁడు నిర్లేపులకుఁ బరిత్యా
జ్యుండగుటది యుక్తంబే కదా మఱియుఁ దోయపూరంబుచే నంగ
నలధౌతలాక్షారసంబైనదంతాధరంబు దంతక్షతులచేతఁ బ్రక్షాళితాం
గరాగంబైన శరీరంబు ప్రత్యగ్ర నఖక్షతంబులచేత నలంకరింపఁ బడియె
నదియుచితంబు గాదె సజ్జనులగు వారిని సదాశ్రితులగు వారలు విభవా
పాయకాలంబునందు శోభావైభవంబులచేతఁ బ్రకాశింపం జేయుదురు
గదా మఱియును॥ (ఉ) క్షాళితపత్రపఙ్క్తియగు, కాంతలమోములఁ దో
యపూరసం । చాలనలంబమానవిల, సన్మృదుకేసరమిశ్రపింజరో ।
ద్వేలితమధ్యభాగలగు, విశ్రుతమేచకహృద్యసుందరా । గ్రాలకనుంజ
రుల్సహృద,లౌటరచించెను బత్రరేఖలన్॥ ౧౫౬ ॥ (సీ) అంభోధిజ
లముచే, యదువులయంగరాగము వక్షముల నుండి, కడఁగఁ బడియె ।
ఘనకేశములయందుఁ, గల్గు శేఖరములు హరియింపఁ బడియె నేత్రాం
చలంబు । లందున్నమదరుచి, హరియింపఁ బడదయ్యె నదియు క్రమేక
దా,యువనినాత్మ । వంతుల చక్షుర్భ,వప్రియం బన్యులచేత నలంఘ్య
మై, చెలఁగుఁగాదె॥ (గీ) మఱియు నయ్యాదవులమేన, వఱలునంగ ।
రాగము హరించె హృద్గత,రాగమండె। కదలకుండెధీరాంతరం,గత్వ
మొందు । నట్టి వారికిఁ బరులచే, హాని గలదె॥ ౧౫౭ ॥ (గీ) చారు
డిండీర మఱుతకు, హారమయ్యెఁ । జారుపట మయ్యెఁ గటికట్లు, శైవ
లంబు । చెక్కులకుఁ బత్రరచనమై, చెలఁగె నదియె । జలము లిట్లు

కాంతలకుచభూషణములొసఁగె॥ ౧౫౮ ॥ (చ) బలుపుగ నంగనాగముల,నుండి రయంబున సిగ్గుచేబలెన్ । నిరుపమహేమహారములు, నీటమునుంగుటఁ భుక్తమాల్యము । ల్పరువడి సిగ్గులేమి సలి,లంబులపైఁ బడి తేలి యాడుటల్ । పరఁగ లఘుత్వ మొందియును, బాయరు ధాష్ట్యము తుచ్ఛు లుర్వరన్ ॥ ౧౫౯ ॥ (చ) శరములచేతఁ బత్ర రుచి,సంతతి క్షాళిత మయ్యె మాల్యము । ల్పరువడిఁ జేలరాగము ని,రస్తము లయ్యె వరాంగరాగముల్ । బరిహృత మయ్యె నన్ని యిటు, వ్యర్థము లయ్యె నటించుఁ దాపిమై । సరసిజబాణుఁ డంగనలఁ, జారులఁగా నొనరించె నత్తఱిన్ ॥ ౧౬౦ ॥ (గీ) ఉదకముల చేత శీతార్తి, నొంది నట్లు । వలె సుశీతలవాతచం,చల వసనము । యౌవనోష్ణత్వ మొందిన, యబ్జముఖుల । స్తనతటంబుల యందు సం, సక్తమయ్యె ॥ ౧౬౧ ॥ (వ) ఇట్లు జలక్రీడ గావించి యనంతరంబ గాత్రసంపర్కంబువలన సంసక్తసమధికరక్తంబై మూర్తిమంతంబైన లావణ్యసారంబునుం బోలె నొప్పు సరోజలంబు స్రవింపుచుండఁ జంచలాభంగతరంగరంగస్థానలీలానర్తనకుశలవసనాంచలంబులచేత నుపలక్షితంబులగు నారీసమూహంబు లమ్మహాహ్రదంబు వెలువడి రప్పుడు సౌందర్యాతిశయంబున సురాంగనలకైన నద్భుతంబుఁబుట్టింపుచు నవారవిందహస్తయై మౌళిజలంబు నిర్గమించివచ్చునా కర్ష యువతిని మధ్యమానమహార్ణవంబువలన నప్పుడు ప్రాదుర్భవించి వచ్చు నిందిరాదేవిం బోలె నిరీక్షించి కృష్ణుండు సముద్రమథనంబును సంస్మరించె మఱియు నూరుప్రదేశాంతర్ధానార్థం బతిస్నిగ్ధంబైన మేదుకూలంబాచ్ఛాదితం బయ్యె జలసేకంబువలనసంసక్తంబైన యద్దుకూలంబును విమలతరాంగనాపీవరస్థలుబహిర్గతస్వకీయకాంతిచేత నాచ్ఛాదించె నవ్వారారోహలు కటితటంబులం

చేవస్త్రంబులుధరించి రాశరత్కాలమేఘచ్ఛాయ గలవసనంబులు కా
మినీనివసనానందంబున దరహాసంబు గావించి నట్లుండె విడిచి వైచిన
యంబరంబులు గళజ్జలంబులగుటం జేసి స్థూలాశ్రుపాతనంబునరోదనం
బు గావించినట్లుండె మఱియుసరసత్వంబువలన నధికసంసక్తినొందినవ
గుటం జేసి మిక్కిలిబహుప్రకారంబుల నిష్కాసితంబులయ్యును నూత
నరక్తకంబులచేత యువతుల సుందరాంగంబులనుండి యతిప్రయత్నం
బున విశ్లేషితంబులయ్యె మఱియును॥ (సీ) లలన యొకర్తె యంస,
విలుళితకేశయై తోయార్ద్రతనువును, దుడిచికొనియె । నటులైనఁద
న ప్రోల, నంతికంబునఁ బ్రియుఁగని వెండి స్వేదోద, కంబుచేత । నా
ర్ద్రమాయెఁగాక, యత్తన్విదానెన్నిమాఱులుదుడిచిన, నారదయ్యె।
మఱియొకర్తె వనితసీ,మంతంబు కరముల దిద్దుచుండుటఁ జేసి, సుద్దిగలి
గి॥ (గీ) చాల నాలత్యకుచబాహు, మూల యగుచుఁ । బరఁగనభి
లాషవంతుఁడౌ, భర్తచేత । వేడుకలు మీఱసారెకుఁ, జూడఁబడియె।
విషయములయందుఁ గామికి, విరతి గలదె॥ ౧౬౨ ॥ (మ) ధవళాం
భఃపరిధౌతగాత్రము లస, త్తాంబూలరాగోష్ఠముల్ । నవసూక్ష్మా
చ్ఛవివిక్తచేలము రహి, న్నారీమణిశ్రేణి క । ట్లనియెచాలు నలంకరిం
చుటకు, బం, చాస్త్రోరులీలావిలో । లవిభావోజ్జ్వలుఁడైన వల్లభుఁడు
గ, ల్గన్ సౌమ్యు లింకేటికిన్॥ ౧౬౩ ॥ (వ) ఇట్లు సరసి మజ్జనవి
ధౌతమానినీమానులును నతిశయశోభావంతులును నతివిమలాంగకాం
తులునైన యాదవులనవలోకించి యుష్ణాంశుండు వారియట్ల నపరవా
రాశిపూరంబునందుఁ బ్రవేశించుటకు నిశ్చయించెనంత॥ (గీ) తపనుఁ
డాత్మీయతేజోభి, తాపజనిత । వైభవంబు సహింపని, వాఁడు పోలె।
నబ్ధిసలిలంబులోఁ గ్రుంక, నాత్మఁ దలఁచి । యస్తశైల మారోహిం
ప, నరిగెనపుడు॥ ౧౬౪ ॥ (మ) స్మరలీలోత్సుకయైన యొక్కసతి

చం,చత్ప్రీతితో నాత్మమం । దిరమందుంటి గవాక్షమధ్యగతదృష్టి న్వే
గ నస్తాద్రిభా । స్వరమధ్యంబికె హస్తమాత్ర మవకా,శంబున్నదం
చున్ దదం । తరమానంబు గణింపుచుండెఁ దపనా, స్త్రప్రాప్తిఁగాం
క్షింపుచున్ ॥ ౧౬౫ ॥ (చ) పరిణతి నొందినందున వి,భాపరిహీన
ప్రకాశయుక్తమై । స్ఫురితవిపాండురాభశిర,ము న్వహియించియు
నుష్ణగాత్రమై । మఱియు ననాతపంబగుట, మందదివాకరబింబ నేత్ర
మై । యరుదుగ నత్తఱి న్శిథిల,మై కననయ్యె దినంబు చూడఁగన్॥
౧౬౬ ॥ (చ) ఉరునవకుంకుమారుణప,యోధరమై స్వకరావసక్త
భా । స్వరరుచిరాంబరాఢ్యయయి, బంధురరాగసమేతమైన య ।
వ్వరుణదిశాంబుజాక్షిమణి, పైనతి సక్తినిబొంది భానుఁడున్ । గర
మనురక్తుఁడయ్యె నథి,కద్యుతి నెల్లనడంచి ప్రీతితోన్॥ ౧౬౭ ॥ (చ)
అలరు దినాంతశీతలత, రానిలలోలిత నూత్నవల్లికాం । గుళియగు
టన్ నివాసమున,కుఁన్వేగ నంగుళిసంజ్ఞ చేఁ దగం । బిలుచుచునున్న
దాని క్రియఁ,బెంపగు శాఖికిఁ బక్షిసంఘముల్ । మరలఁగ నుత్తరం
బిడిన,మాడ్కిఁ జెలంగెఁ దదారవంబులన్ ॥ ౧౬౮ ॥ (గీ) అరయ
సంధ్యాసమీపమం, దబ్జసఖుని । గరము లప్పుడె శైలశృం, గంబుఁ
జేరె । సజ్జనులు నాశకాలమా,సన్నమైన । నున్నతస్థానమున నుం
డు, టుచితమె గద॥ ౧౬౯ ॥ (గీ) జగతి దైవంబు ప్రతికూల,మగు
చు నుండ । సాధనములెన్నియుండిన, సఫల మగునె । కరసహస్ర
మున్నఁ బతన,కాలమందు । నూఁతగొననాఁగనే హేళి, కొక్కటైన
న॥ ౧౭౦ ॥ (క) అతులజపాసుమగుచ్ఛ । ద్యుతియగురవి యస్త
మాన, మొందుచు నుండన్ । దతదిగ్వలయము కురువిం । దతతిగ
తసుమధ్యమైన, నలువున నొప్పెన్ ॥ ౧౭౧ ॥ (గీ) తప్తకనకాభ మ
గు రవి,తనువు సలిల । మందు నర్ధనిమగ్నమై, యలరె నప్పు । డ

జనకభవిభిన్నభూరిబ్ర,హ్మాండకైక । ఖండము విధంబున మనోజ్ఞ,కాం
తి యగుచు॥ ౧౭౨ ॥ (చ) నిరుపమరాగవంతుఁడును, నేత్రసుఖప్ర
దదేహధారియు । స్వరఁగ నతోపకారియును, భావితమిత్రుఁడునైన
సూర్యుని । న్వరవసుహీనుఁ డౌటవల,న న్వియదాలయసీమనుండిబల్।
వెరవునఁ బాశిదిగ్గణిక, వెల్వడఁ జేసె గతాభిలాషయై ॥ ౧౭౩॥ (వ)
మఱియుఁ బద్మిని యినుండు గ్రుంకు నంతకు సంకుచద్దళంబులచేత న
ర్ధనిమీలితనేత్రయై యుండి యస్తమయానంతరంబున స్వాంతర్ని
ర్గతమధుపస్థూలబాష్పజలంబులు నించుచుఁ గమలలోచనంబులు ము
కుళింపం జేసె నస్తమయానంతరంబున నంతరిక్షం బించుక సేపలక్ష్య
నక్షత్రంబై యదృష్టశశాంకమండలంబై యుండి పదంపడి యర్కా
స్తమయం బగుటవలనఁ బ్రశాంతసంతాపంబై యనుదితాంధకారం
బై ప్రకాశించె గుణహీనుండగు వానికి నిర్దోషత్వంబె గుణం బగు
మఱియును॥ (గీ) విపులరుచిధాముఁడగు భర్త,తపనుఁ డట్లు । న
పగతుం డగుచుండ న,వ్విపులరుచులు । చిచ్చులోఁ జేరెనటు ప్రవే,
శింపవేని । పరభవంబున నాతండు, భర్త యగునె॥ ౧౭౪॥ (మ)
జనసందోహకృతప్రణామయును జం,చచ్చారు కౌసుంభర । మ్యని
తాంతారుణకాంతియుక్త యగు సా,యంసంధ్యమున్ ధాతచేఁ । బ
నిగా నుజ్ఝితమైన దేహ మగుట, న్వర్జింప డయ్యెన్ జగ । జ్జన
వంద్యత్వనిజాతి ధర్మమహిమన్, జర్చింపఁగా నేటికిన్॥ ౧౭౫॥
(సీ) అప్పుడు సాంద్రసాం,ధ్యాంశుచ్ఛటారుణితం బౌట విరహా
ర్తి,దళితహృదయ । సంజాతశోణిత,స్నపితమై నది వోలె గ్రక్కు
నఁ జక్రవా,కద్వయంబు । జోడ్వీడి వేఱ్వేఱ, సుక్కుచుఁ బఱచె
నెయ్యది జలంబులఁ బుట్టె, నట్టి పద్మ । మనిశంబు లక్ష్మికి, నాలయం
బై యుండు ననుట ప్రసిద్ధ మ,య్యబ్జమునకు॥ (గీ) హీనదశవచ్చి న

ప్పుడు, దాని విడిచె । నది కృతఘ్నత్వ మగుఁ గాదె, యవనిలోనఁ। గరము చపలుర కీకృత,ఘ్నత్వబుద్ధి । గలుగు టది యొక్క చోద్య మే, తలచిచూడ॥ ౧౭౬ ॥ (గీ) అకట మిత్రునితోఁ గూడ, నరిగె దివస । మేను మిక్కిలి నబల నిం,కెటుల నుందు । ననుచు రవివిరహంబున, నతనితోడఁ । జనియె నన్నట్లు వెంట నె,చనియెసంధ్య॥ ౧౭౭॥(చ) వనరుహమిత్రకేసరిస్వ,వమ్మునము తోయధి నీటఁదోఁపఁ గ । న్గొని ప్రతిసింహమంచుఁ గడు,కోపముచే వెస దాని పైకినే । గినక్రియనీటిలోనము నిఁ,గె న్వెనుకన్ బటుదంతిసంఘము । ల్వనిఁబడి నిర్గమించిన తె,ఱంగున దిక్కులనిండెఁజీఁకటుల్॥ ౧౭౮ ॥ (గీ) నిబిడపంకరుచుల,నెగడు చీఁకటి గుంపు । కొండగుహలలోన, నుండి వెలికి । నరుగుచెంచె నొక్కొ,మఱియుబాహ్యంబున । నుండిచొచ్చెనొక్కొ, కొండగుహల॥ ౧౭౯ ॥ (గీ) ఉరుతమంబు క్రింద, నుండి మీఁదికి వృద్ధి । నొందెనొక్క మీఁద,నుండి క్రింది । కట్లుజాఱె నొక్కొ,యటుగాక యడ్డంబు । దిరిగివచ్చె నొక్కొ, తెలియరాదు॥ ౧౮౦ ॥ (గీ) మిన్నుమన్నునిండ, మెఱసిచీఁకటి గ్రమ్మఁ । గన్ను పొడుచుకొన్నఁ, గానరాక । యున్నవేళయోష, లాగిరసాంజనముచే । నెఱిఁగి రపుడు ప్రియుల, యింటితెరువు॥ ౧౮౧ ॥ (చ) అరుదుగ గాఢసంతమస, మప్పుడుకాంతలకున్ బ్రియానుసం । సరణమున ందుఁ గల్గు రతి,సౌఖ్యమవశ్య మఁటంచునాత్మలో । నరసిసదాభయం బొసఁగ, దయ్యెఁగుచద్వయ మప్డు నీలయో । గరుచిర రోమరాజిపథ, కంపమొనర్పక యుండెనెంతయున్॥ ౧౮౨ ॥ (గీ) పవలు రవిరుచిచే నద్ధి,ప్రబల దయ్యె । నట్టిగ్రహణ మతితమో,వ్యాప్తమిని । బొంది మిగులఁ బ్రకాశించెఁ,బుడమిలోన । నల్పులధికులు గారె నీ, చాశ్రయమున॥ ౧౮౩ ॥ (వ) మఱియుఁ బటీరకుంకుమాద్యనులేపనంబు

లును గుసుమమాల్యంబులును భర్తలయందుఁ బోల యపల్కఁ బూని యున్న యువతులునుదీపజ్వాలలు నివియన్నియునా ప్రదోషకాలంబు చేతఁ గృతప్రసుప్తమన్మథోద్దీపనంబుగలుగు నస్త్రైక కాలంబునఁ బ్రబోధితంబులయ్యె మఱియును॥ (చ) ధరణితలాభినిస్సృతప్ర, దాకులేంద్రఫణాసహస్రసం । భరితమణీరుచిప్రతతి, భంగి సుధాకరదీప్తిజాలముల్ । చిరముగఁ దాక శాసనుని, దిక్కులయంబు నలంకరించెను । ర్వరనటు పద్మము ల్విరమువంపఁగఁగల్వలు దెల్వి నొందఁగ౯॥ ౧౭౪ ॥ (సీ) విమలప్రభాసమ,న్వితము పూర్వాచలవ్యవహితశశిబింబ,మైన వాస । వాశాముఖంబప్ర, కాశదంతంబయి భాసురవిలాస,హాసమైన । దాని చందమున మం,దముగాఁ బ్రకాశించె నగ్రభాగంబున, నమృతభాను । భానూపలక్షితం, బై నెఱిఁ బరిమందవిదళితతిమిరౌఘ,వితతచారు॥ (గీ) జటలు గలిగియు గగనంబు,సేర్వమంగ । శాదిపతిమూర్తి యనిపల్కు,టదియుసత్య । మనుచుజనములచే నిశ్చి,తార్థమయ్యె । భూతపతి కంబరం బాకు, మూర్తి గాదె॥ ౧౭౫ ॥ (చ) నవఘనకౌముదీసుమపి, నద్ధతమఃకబరీభృదింద్రది । గ్వ్యవతివిశాలఫాలతట, యోగ్యమనోహరచంద్రఖండము౯ । సవరణమీఁదఁ బొందుమ్మదు, చందనపుష్కర సిక్తమైన య । ట్లవిరళకాంతిమై వెలసె, నంచితవైఖరి నద్భుతంబుగ౯ ॥ ౧౭౬ ॥ (క) మొదలఁ గళామాత్రుండై । పదపడి యర్థమయి పిదపఁ,బరిపూర్ణుండై । విధుఁ డొప్పె నెంత శోభా । స్పదుఁడైననువృద్ధినొందు,జగతిఁ గ్రమమున౯॥ ౧౭౭ ॥ (గీ) వికచపాండు సరోజరు, గ్వమలవిధుఁడు । మొదల మేల్కొన్న నదరాజ,పుత్రి ముఖము । భాంశుఁడును బోలెహరితల్ప,మైన యట్టి । యుదధిలో నుండిమీఁదికి, నుదితుఁ డయ్యె॥ ౧౭౮ ॥ (గీ) వితతలక్ష్మణాను,గతరమ్యగాత్రుఁడై ।

బలసి చుట్టుబుట్టు,పటలిగొలువ । జలధి నుత్తరించి,శశిరామభద్రుం డు । ప్రబలతిమిరదనుజ,రాజిఁ దునిమె॥ ౧౮౯ ॥ (గీ) శశివణిగ్వ రుండు, సతతంబుముగ్ధత । నలమి గగనవిపణియందుఁ జేరి । యుడు గణేంద్రు కళల, నుపచయమొందించు । కుతుకమును భజించెఁ, జతురుఁ డగుచు॥ ౧౯౦ ॥ (గీ) రాత్రికువలయనాథున,లంకరించె। రాత్రిరినలంకరించెఁగ,శావిభుండు । ఘనులచరిత మన్యోన్యోప,కార వంత । మగుచునవిలంబితక్రమ, మైతనర్చు॥ ౧౯౧ ॥ (గీ) అర్క పాదాభినిహతమై, యశ్రుతములఁ । బవలు రోదనమొనరించు, వె గిదినున్న । కుముదినీసతి శశికరా, గ్రములచేత । నపుడపుడు సం స్పృశింపుచు, నాశ్వసించె॥ ౧౯౨ ॥ (గీ) విభునిమ్రోలసతులు, వి భురశ్మిగళదంబు । కణహిమాంశుమణివి, కారప్రతిమ । నతనుఘ ర్మసిక్త,యగు సపత్నియటంచు । భ్రాంతినొందికనిరి, భయముగదు ర॥ ౧౯౩ ॥ (సీ) అరయ నోషధిపతి, యమృతరసద్రవకరములనం గనా,గాత్రములను । బరిమార్జనముఁ జేసి, పరితాప మొనరించుఘ నమానవిషముతత్ క్షణమె డించె । నధికప్రకాశితా, శాంతశశాంక రుజ్జీకరంబు విమలమా,ననికపోల। ములయందు వెసఁబ్రతి,ఫలనంబు నొందిసమంచితభంగి వ్యా,పించె నపుడు॥ (గీ) సితరుచిబ్రహ్మార్శ్మి భుజసమా,శ్లిష్టభూరి । వేలమైనను గడలి క్షో,భింపఁ జేసె । న నఁగ మన్మథగతసార,యదుగణమును। క్షోభమొందించె నను టెంత, చోద్య మహహ॥ ౧౯౪ ॥ (వ) అంత మదనుండేకాకి యగుటం జే సియసామర్థ్యంబున గృహాంతరంబులయందు సుప్తుండై యుండి గవా క్షవివరప్రవిష్టంబు లగుటం జేసి స్ఫటికదండసంకాశంబులైన చంద్రకిర ణంబు లవలంబించి లేచి చంద్రోదయంబు కంటె మున్న గాఢసంత మసంబుచేత నలక్షితబాణలక్ష్యుండైయుండి శీతకరుం డుదితుండై ది

శలు ప్రకాశింపం జేయుచుండ నప్పుడు నిజకాముకం బాకర్షించె॥ (చ) ప్రసవధనుర్ధరునుశ్చలిత,రమ్యశిలీముఖజాలము ల్నశాం । కసురుచిమండలోదయవి,కాసము నొందుచు నుండఁగా సము । ల్లసితనవాసితోత్పలక,లాపములందును బంకజాక్షిమా । నసములయందు నొక్కతఱి, నల్వురఁ జేరె రొద ల్సెలంగఁగన్ ॥ ౧౯౫ ॥ (గీ) దిఙ్ముఖంబుల కత్యంత,తేజ మొసఁగి । సరసరతి కాకులత్వ మొ,సంగి యత్రి । వీక్షణోద్భవాపరవహ్ని, విధుఁడు కామ । దేవున కొసంగె నధికప్ర,దీపనంబు॥ ౧౯౬ ॥ (వ) ఇట్లు చంద్రుం డుదయించి సాంద్రచంద్రికాజాలధవళీకృతదిశాముఖుం డై వెలుంగుచుండ నక్కాలంబునందుఁ గృతంబైన సమస్తకార్యం బుపకారకంబు గావున నప్పు డంగనలు ప్రియతమాగమనంబు నిశ్చయించి నైపథ్యంబు గావింపం దొడంగి రెట్లనిన ॥ (క) తరుణీకుచతటములు గురు । తరైకహారమును సమవి,ధంబుగఁ దాల్చెన్ । ధర సంహాతత్వజనిరం । తరాళత భజింప నవ్వి,ధంబె ఘటించున్॥ ౧౯౭ ॥ (గీ) తరుణి కదళీప్రకాండోరు,తరువు మొదలఁ । జారుజఘనస్థలీపరి,సరమునందు । సాంద్రతర మేఖలోరుపా,శంబుచేతఁ । గంతుదంతావళంబును, గట్టివైచె॥ ౧౯౮॥ (గీ) సతులకెమ్మోవులందులా,క్షాద్రవంబు । తతకపోలములందు లో,ధ్రకరజంబు । కనులఁ గాటుక విశదశం,ఖముననిడిన । పాల కరణి నభిన్నమై, చాల నొప్పె ॥ ౧౯౯ ॥ (సీ) చలదుజ్జ్వలాధర, దళయుతంబులు వికసద్దశనాంశుకే,సరభరములు । ప్రకటితగండఫలకములైన ముఖాంబుజములచే నొప్పిరి, రమణు లప్పు । డధికునిచే జితుం,డైన వాఁడు విదేశగతుఁడయి చను నట్లు,గాక కుశలుఁ । డైయుండె నేని న,య్యధికునిఁ దగ నాశ్రయించి తత్కృపను జీ,వించు నట్లు । ప్రతిమాచ్ఛలమున ని,ర్మలల కపోలములైన యింతుల ముఖ మాశ్ర

యించె విధుఁడు ॥ (గీ) గరిమ నెయ్యది నిజభర, గ్లపితమధ్య ।
మగుట నితరాంగములు వోలె, నతికృశత్వ । మొంద దయ్యె,దత్క
ఠినత,రోరుకుచము । లందుఁగామాస్త్రములు ప్రతి,హతములయ్యె॥
౨౦౦ ॥ (వ) మఱియు నక్కామినులు విశేషవిశారద లయ్యును ప్రి
యతముండైన నాయకుండు తమ మందిరంబులకు వచ్చుచుండఁ బ్రి
యాగమనసంభ్రమాతిరేకంబున వారి మనంబు ముంగల నున్న మ
నోహరంబులైన సువసనాంగరాగసుమనోవిభూషణంబులలోనిదిమన
కు ధరింప నర్హం బని నిర్ణయింపం జాలక తడఁబడుచుండె మఱి
యొక్కయంగన యాలింగన సుఖవిచ్ఛేదభీరుత్వంబుననంగరాగమాత్ర
వ్యవధానంబైన సహింపంజాలక తనశరీరంబునందనులేపనంబు సేయ
కుండె నీయనవలేపంబు ప్రియసంగమంబునందు మిక్కిలి యుక్తంబై
యుండుమఱియును ॥ (గీ) కలిత నిజపాణి పల్లవ, స్ఖలితములయి ।
ఘ్రాణరంధ్రంబుల నేగఁ,బ్రాఁకునట్టి । శ్వసితములచేత వదనవా,సన
గ్రహించి । ప్రమదయొక్కతె యానంద,భరితయయ్యె॥ ౨౦౧ ॥(గీ)
విష్ణుపదముచే సఖిచేత,విధృతమైన । చారుపరిపూర్ణమండల,చంద్రు
నందు । విమలదర్పణమందున,వ్రేలఁదు లాస్య । శోభనటు సారెసా
రెకుఁ, జూచిరపుడు॥ ౨౦౨ ॥ (వ) మఱియు నప్పుడొక్కవిరహో
త్కంఠితమైన విలాసవతి కపోలార్పణంబు కొఱకుఁ బ్రహ్వాభూతపా
ణిపల్లవార్పితకపోలతలంబైన నిజబాహువునుజానుభాగంబుననునిచికా
లక్షేపార్థంబు కంఠపరివర్తిషడ్జాదిస్వరవిహీనంబయిన గానంబవ్యక్త
మధురంబగు నట్లొనరింపుచునుద్గ్రీవమై ప్రియుని రాకకెదురుచూచు
చుండె నప్పు డత్యంతకామమోహితంబైన యువతిజనం బను రాగ
వ్యంజనచతురలును మధురవచశ్చమత్కారలును రమ్యస్వరూపలును
బ్రియచిత్తసమాకర్షణ సమర్థలునైన దూతికలను నేత్రంబులం

బోలెఁ బ్రియులయొద్దకుం బని చిరంతఁ బ్రియులకడకుం బోవ సమకట్టి
యున్నదూతికలతో నాయికలు వేఱ్ఱేరనిట్లనిరి॥ (సీ) దయితుఁడు నా
మీఁద, దయదప్పకుండునట్లొగి లాఘవము నొంద,కుండు నట్లు । నే
ర్పుతో నాదు సం,దేశంబు దెల్పి చయ్యన నిందుఁదోడి తె,మ్మనియె నొక
తె । యపరాధకారియై,నట్టి కాంతుని ధిక్క-రించి క్రమ్మరనే నె,మం
చి గోరి । యనుసరణము సేయు,టదికడు లాఘవం బైననుసాధ్వీక,
ట్లనఁగ రాదు॥ (గీ) విభుని యలుక దీర్చి, వెండియు నతనితోఁ । గూ
డియుండుటదియె, కువలయాక్షి । సతికి ధర్మమీవు, చయ్యనఁ జని వే
గఁ । బతిని దెమ్మటంచుఁ, బలికె నొకతె॥ ౨౦౩ ॥ (గీ) మనసు
చాఁచనేల, మగువ వల్లభునితోఁ । జర్చ సేయునంత, సాహసంబు ।
లేదు నాకు వేగఁ, బ్రియునిఁ దోడ్కొ-నిరమ్ము । పొమ్మటంచు నొక్క-,
బోటి పలికె॥ ౨౦౪ ॥ (చ) చెలియరొ నీవు మత్ప్రియుని, చెంతకుఁ
బోయి తదీయదోషము । న్బలుమఱు లెక్క-సెట్టక ఘ,నంబుగఁ దో
డ్కొ-ని రమ్ము నేరము । ల్దొలఁగక యింతయు న్మనమె,యుంగని య
ట్టుల నుందమీవు నే । ర్పలరఁగఁ బొమ్మటంచు నయ, మారఁగ నొ
క్క-తెఁ బంపె దూతికన్ ॥ ౨౦౫ ॥ (చ) మతియొక బాలచాల నభి,
మానముచే నిజభర్తయొద్ద కీ । వరుగు మటంచుఁ జెప్పితను, నంపక
యున్నసఖీలలామ గ । చ్చుటఁ బ్రియుపాలికేగెఁ దన, యంతనె మి
త్రులు మిత్రకార్యముల్ । వెరవునఁ జెప్ప కున్న నెర, వేర్చి కృతార్థు
లు గారె ధారుణిన్॥ ౨౦౬ ॥ (ఉ) స్థిరముగ నొక్క- వాచికముఁ,
జెప్పుమటంచల దూతి వేఁడినన్ । బరువడి లజ్జ నుత్తరముఁ, బల్క-క
నాయిక యూరకుండె దు । ర్భరతర పంచబాణశిత, బాణకృశీకృత
మైన గాత్రముల్ । గుఱుతుగఁ జూపెఁ బైఁట చెఱఁ,గుల్ దొలఁగిం
చి నతాననాబ్జయై॥ ౨౦౭ ॥ (వ) ఇట్లు దూతికలు నాయికలచేతఁ

ప్రేషితలై ప్రియులకడకుం జనియకుటిలచిత్తులగువారి సుహృదర్థంబైన చేష్టితంబు స్వభావవిపరీతంబైనను బ్రకాశించుం గావునఁ బురుషులవలె నప్రగల్భంబులును బ్రతిభాగర్భంబులునగు వాక్యంబుల నిట్లనిరందొక్కదూతికయొక్క ప్రియునింబ్రార్థింపుచు నిట్లనియె॥ ౧౦౮ ॥ (గీ) వసుధ మద్రూపకీర్తి నెవ్వఁడు హరించె । నట్టిపురుషున కనుకూల, యయ్యెననుచుఁ । బొసఁగ నీమీఁది మచ్చరం, బునమరుండు । నీదు ప్రియ నేచుచున్నాఁడు, నెనరులేక ॥ ౧౦౯ ॥ (చ) యువతి భవద్గుణాళివిన,నుత్సుకయై యటు సారెసారెకున్ । శ్రవణము నంగుళీముఖము,నన్ బరిఘట్టన మాచరించున । య్యవిరళ ఘట్టనంబు భవ, దంచితసద్గుణపూగపూరిత । శ్రవణము తృప్తిలేమిమర,ల న్వినఁ గోరుటచేతనే కదా॥ ౧౧౦ ॥ (సీ) అలఘు తరోష్ణత, నధిగమించిన యూర్పుసెగలచే నెండిన,మగువమోవి । నాగవల్లీదళ,రాగరసంబది సరసత్వమొందింపఁ,జాలదయ్యెఁ । గమలాక్షి నీరంధ్ర,కఠినబృహత్కుచ మండలావరణ మ్ము,ద్దండవృత్తి।విదళించెనటుగాన, మదనశరంబులునిశితత్వమొందుట, నిశ్చయంబు॥(గీ)కుసుమశరుఁడునిర్దయుఁడయి, కుసుమసాయ । కములననిశంబు తాపంబు, గలుగఁజేసెఁ । గావునభవత్ప్రియాంగనాం,గంబు మిగులఁ । గుసుమములకంటె నత్యంత, కోమలంబు॥ ౧౧౧ ॥ (గీ) ఒనర నపకృతిచే నుష, యయుక్తమైన । సర్వమమృతమైనను సుని,షత్వమొందు । నమృతము స్రవించు శశిరుచు,లహహ నీదు । విరహమున నేర్చుఁ దొడఁగెను, వెలఁదినిపుడు ॥ ౧౧౨ ॥ (క) అనియిట్లు దూతికపలికిన । వినియె వ్వాక్యములు నమ్మెఁ, బ్రియుఁడటు మునుపే । మన సెఱిఁగి యున్నవానికి । నను మానములేక యతుకు,టను దేమాటల్॥ ౧౧౩॥(వ)అప్పుడు ప్రియులు చంద్రోదయంబుకంటె మున్న ప్రస్థానమార్గాభిజ్ఞత్వంబు నొందియుం

డిపదంపడి నిశాకరుం డుదితుండగుచుండ లబ్ధపదచిహ్నలగుటంజేసిద యితలచేత సమాకృష్టంబైన మనంబునకునన్విష్టులైన యౌవనపురుషులు ప్రియురాండ్రయిండ్లకుం జనిరంత॥ (చ) వరుఁడరుదేర నప్పుడాక, భామిని గ్రక్కునలేచిసంభ్రమ । స్ఫురితవిశాలనేత్రయయి, సొంపుగఁ గన్గొనుచుండ శ్రావణా । భరణనవోత్పలంబు ప్రసతి, భాగము నీడిధరిత్రిపైఁ బడెన్ । గరమఖినాదము ల్సెలఁగఁ, గన్తుదఁ ద్రోపుడు వద్దచాద్పునన్॥ ౨౧౪ ॥ (చ) తరుణుఁ డొకండుశీఘ్రమునఁ, దప్పక వచ్చుచునుండఁ జెచ్చెరన్ । సరభసమొప్ప లేచివిల, సత్సముదగ్రకుచద్వయంబునం । బిఱుసున మింటి కెల్లెగయ, మీటుటకున్ గమకించుదానినుం । దరినవు డడ్డగించె విత, తంబుగఁగౌఁగిటఁ బట్టిబల్మిచేన్॥ ౨౧౫ ॥ (గీ) వెనుకడాఁగియున్న ప్రియువల్లభునిప్రతి । బింబభారవహన, విధురమైన । యద్దమును వెలంపి, యతికష్టముగఁ దాల్చె । వడఁకుచేతజాఱి, పడకయుండ॥ ౨౧౬ ॥ (క) వడలక ప్రియుండు కౌఁగిటఁ । గదియించినవానితో మ్ము, కఠినకుచములన్ । విదళింపుచు మొలగజ్జెలు । పదముల నందియలు మొరయఁ, బరిరంభించెన్॥ ౨౧౭ ॥ (గీ) ప్రియుఁడు రాఁగ వేగఁ, బిరివిడిచిలేచి । చానయొక తెచీర, జాఱిపోవ । హస్తయుగ్మనీవి, హ్రైక్షణదృష్టోరు । కదళిగలుగునట్లు, గప్పికొనియె॥ ౧౨౮ ॥ (గీ) ప్రియుఁడు చప్పుడు గాకుండ, వెనుకనొదిగి । యతనులను మూయు నితఁడెవ్వఁ డనుచునడుగు । చెలులకునవోఢ సిగ్గుచేఁ, జెప్పలేక । మేనఁబొడమి నపులకలు, గానుపించె॥ ౧౨౯ ॥ (చ) ప్రియుని సమక్షమందును బ్ర, వేపితమై పృథులోరుసాదమై । రయమున లజ్జచే నతివిలక్షణమై ప్రతిపత్తిమూఢమై । ప్రియుమిగురింపఁ జేయునొక, ప్రేయసి దేహము వక్త్రి రక్తిచే । నయనవిలోలతం దెలిపె, నవ్యత రాదర సంభ్రమంబునన్ ॥

౨౨౦ ॥ (ఉ) ఇంతులుకాంతులిట్లు తమయిండ్లకు వచ్చినఁ జూచియా
త్మలో । సంతసమందివారి యుప, చారవిధానము నందుభూరిదీర్ఘం
తికరోపమోరుయుగ, గాఢభరాలసయాన లయ్యె న । త్యంతగతిప్ర
చారముల, నమితాలి నొందిరి ప్రేమ నెంతయున్॥ ౨౨౧ ॥ (వ) మఱి
యు మనోహరోచ్చలిత భ్రూయుగంబును నయనచేష్టావిశేషంబును
హస్తాభినయసహితచతురవచనంబును యువతికి స్వభావసిద్ధంబైనను
నిపుణాచార్యునిచేత నభ్యాసితం బగుటం జేసి ప్రథితంబైన నాట్యవి
లాసంబునుం బోని విలాసంబు గలదియై యొప్పె నప్పుడొకనాయిక
సపత్నినామంబునఁ దన్నుఁ బిలుచు వల్లభునితో సోపాలంభంబుగా
నిట్లనియె॥ (సీ) నలువ నీకు సహస్ర,నయనముల్ గలిగింపఁ డది స్ర
ష్టికర్తకు, ననుచితంబు । నరయ మద్విషయమం,దది ప్రస్ఫుటం బ
య్యె నిటు గోత్రభేదివై, యెసఁగు నట్టి । నీచేత నింద్రత, నిజము
గాఁ బ్రకటీకృతం బయ్యె నిఁక వేయి, తలఁప నేల । విను మఱి గత
నైన, ననుఁ జూడ కిపుడు హృద్గతయైన సతి నెట్లు, గాంచి తహహా॥
(గీ) యనుచుఁ బల్కి యలుక, నవ్వలఁ జనఁ జూచు । నట్టి సతిని
దృష్టి, ననునయించి । కాంచి ఘంట లపుడు, ఘల్లని మ్రోయంగఁ ।
గదియఁ దిగిచి ప్రియుఁడు, కౌఁగిలించె ॥ ౨౨౨ ॥ (చ) మఱియునొ
కండు కోపమున, మానిని పల్కిన మాటకల్గి చె । చ్చెరఁ జనఁ గృ
త్రిమత్సుతముఁ, జేసె వరోరువు మ్రోల నుండి బం । ధురకృపచేత
వల్లభుఁడు, తుమ్మఁగఁ బోవఁగ రాదటంచుఁ దా । మరలెను బోవ
కిర్వురు స,మానులు గారె కృతానురాగతన్ ॥ ౨౨౩ ॥ (గీ) ప్రియు
నిఁ జూచి నంతఁ, బ్రేయసి నీవిబం । ధంబు వదలె హ్రీగు,ణంబుచే
త । వదనశశిని వంచె, వల్లభాలోకన । మాత్రమునఁ దొలంగె,మా
న మపుడు ॥ ౨౨౪ ॥ (ఉ) అచ్చుపడంగ మన్మథశ,రాగతతాపము

యావనోష్మము । న్మై చ్చ్యగ వల్లభుండు దను, నెంచక చేసిన నేరమి ట్టి మ । చ్చిచ్చునఁ జాలఁ దప్తమయి, చెల్వునకుం దగఁ దత్కుచో రుభా । రోచ్చయ మీఁదుదుష్ట మిడ, దొప్పఁగఁ గాఁగిటఁ జేర్చుఁ వేళ లన్ ॥ ౨౨౫ ॥ (చ) స్మరగురుయావనోష్మముల, సాంద్రతరోష్ణత నొంది యున్న సుం । దరకుచకుంభయుగ్మమును, దాల్చి మనోజ్ఞ ముఖంబుచేత నీ । స్థిర విహరించు వేడ్కఁ జను, దెంచిన యుర్వశి పోలె నొప్పె నా । సరసిజపత్రలోచనకు, సాటియె మేనక రూప సంపదన్॥ ౨౨౬ ॥ (వ) ఇత్తెఱంగున నప్పుడుపశమితకోపాంతరా యంబులైన శశాంకకిరణంబులు కామినీకాముకులకు దూతికల కరణి న న్యోన్యసంఘటనంబు గావించుటకు సమర్థంబు లయ్యె విలసన్మణితసీ త్కారాదిమదనాతిరేకవికారంబులైన మద్యంబులు లజ్జా ప్రత్యూహ నివారణకుశలంబులై యన్నెలంతలకు సురతకార్యంబులం దాచార్య త్వంబు వహించెఁ బానగోష్ఠీప్రస్తావానంతరంబున ధావనక్షాళనాది సంస్కృతంబులును స్వభావసంస్కారసౌరభ్యయుక్తంబులునుసముల్ల సన్నయనవారిరుహంబులునునవయువసుయోజితంబులునగు కామినీవద నంబులుయావనపురుషులకు సురాపాన భాజనత్వంబు ప్రాపించెనప్పు డు॥ (చ)సతతముసోపచారముప, శాంత విచారము చిత్తకాంక్షణే । యతమముసానుతర్ష మగు, నట్లనుతర్షపదంబునన్ సము । న్నతగతిను న్నసత్తనువు, దాల్చినప్రేమను బ్రాణనాథుల । ప్రతిమ సుధారసంబు బలెఁ,బాన మొనర్పఁగఁజేసిరింతులన్ ॥ ౨౨౭॥ (సీ)అనుపమాక్రాంత కాం,తాననప్రతిబింబమగుటచేఁ గన్నుల, కతి సుఖంబు । లలితరసాల పల్లవగంధియగుటచే, ననిశంబు నాసిక, కధికసుఖము । సారభాగ తసము,జ్వలభృంగరవముచే శ్రవణంబులకును నిర్భర సుఖంబు । గు రుతరమాధుర్య,గుణయుక్తమగుటచే రసనకుమిక్కిలి, రమ్యసుఖము॥

(గీ) పదపడి సుశీతలత్వంబు, వఱలుచునికిఁ । జర్మమున కెప్డు డంచి తత్స్పర్శసుఖము । నిచ్చుచుఁ దదాసవంబు పం, చేంద్రియముల । నధికసంతుష్టినొందించె, నద్భుతముగ॥ ౨౨౭ ॥ (గీ) మఱియు నున్మద భ్రమదళి,మద్యసురభి । ఫుల్లలోచనకామినీ,ముఖముమద్య । పూర్ణచషకంబు గనుఁగొని, మొదల నెచట । వ్రాలుదు నటంచు సంశయా, క్రాంతమయ్యె॥ ౨౨౮ ॥ (గీ) భరితవారుణియగు పానపాత్రమందు। బింబితంబైన యువతిము,ఖంబుకమల । మనిభ్రమించి తుమ్మెద వేగ, నచటవ్రాలె । భ్రమణశీలికిఁ గలదెత,త్వప్రచింత ॥ ౨౩౦ ॥ (క) ప్రియురాలొసఁగినమద్యము । ప్రియుచే నతి మధుర మనుచుఁ, బీతంబయ్యెన్। రయమున నచేతనములగు । ప్రియకాంచనమకుటరుచులు,పీతంబగుచోన్ ॥ ౨౩౧ ॥ (గీ) తరుణిమొదలఁ ద్రావఁ, దన్మధురోష్ఠర । సంబు మద్యమందు, సంక్రమించె । నడియు భుక్తపూర్వ,మైనను బ్రియతముఁ । డన్యమద్యమనుచు, నారగించె ॥ ౨౩౨ ॥ (గీ) అధికమాధుర్యమొందిన, మధురసములు। కాముకుల రమ్యవికచవ, క్త్రముల చేతఁ। జెలువుమీఱు ఘ్రాణంబుల, చేతఁ గలువ । తావియేక కాలమునఁ బీ,తంబు లయ్యె ॥ ౨౩౩ ॥ (గీ) మఱియు సుపదంశకాంక్షియా, నరుఁడు మధుస । మానమధురాధరంబున,ట్లానుచుండ । యావకం బపగతమయ్యు, నపుడు దంత । పీడచే వెండి రాగాభి, వృద్ధి నొందె ॥ ౨౩౪ ॥ (వ) మఱియు సమదనం బగు నట్లు మదకారిప్రేయసీ వదన పానపరుండైన కాముకునకు సకృదాస్వాదితమద్యంబె వైపరీత్యంబున నొక్కఁతుణంబుపదంశస్థానంబునం దయ్యె మధుపానాసక్తచిత్తులైన వారల కథరాస్వాదం బుపదంశం బగు మఱియును॥ ౨౩౫॥ (గీ) మద్యపానంబుచేఁ గదు, మధురము లగు। కామినీకాముకులసువ, క్త్రముల చేతఁ । జషకనిహితోత్పలం బళి,స్వానరుదిత । మైనక్రియలజ్జచేఁగ్రించి,

కరిగె నప్పుడు॥ ౨౩౬ ॥ (వ) మఱియుఁ ద్రిదివారమధుపానసముత్కటమ
దోద్బుద్ధసంస్కార ప్రతిభావితప్రగల్భమతులైన కామినుల ప్రతికూల
వాక్యప్రయోగరమణీయంబై మొదల లజ్జచేత సూచితంబులై ప్రస్తు
తమదాతిరేకంబునఁ బ్రకాశితంబులైన గ్రామ్యావయవచేష్టా ప్రల
పితంబులు గల పరిహాసంబు ప్రవృత్తం బయ్యె నప్పుడు ॥ (గీ) చె
లఁగి తరుణమదము, చేఁ గామిచేఁ బోలెఁ । బరఁగ ముగ్ధ యువతి,
వాక్చతురిమ । హృద్యహాస మస్య, దృగ్వికారవిశేష । ములు కృతం
బు లయ్యె, లలితఫణితి ॥ ౨౩౭ ॥ (సీ) అరయ నాగస్కారి, యగు
పతివిషయామం దంగీకృతోరుధై, ర్యంబుకలుష । మతికోపదీప్తంబు, న
గు కామినులహృదయము ఘనమద్యవా, రములచేత । ద్రావితంబయిక
డు, ధాతమై శమితమైయల రారె మధుమదం, బంగనాంగ । మందునె
ప్పుడునుండు, నైననప్రస్తుతత్వమున హృద్యంబైన, తద్విలాస॥ (గీ) మ
ప్రకాశమయ్యె, నది పానవశమున । ధాతులీనమైన, తన్మహార్థ । మొ
నరఁ బ్రాదిగ్రమైన, యుపసర్గచేఁ బోలె । నతిప్రకాశ మయ్యె, నద్భుత
ముగ॥ ౨౩౮॥ (గీ) అరయ నస్పష్టపదవాక్య, మంగవిగళి । తాంబర
స్రగ్విభూషల, యందుపేక్ష । తూఁగుటయు కారణంబుగా, నేగుట
యును । రమణుల మదోత్థబహువికా, రములు దెలిపె॥ ౨౩౯ ॥ (గీ)
మద్యపానంబుచేఁ బత్రి, మందలజ్జ । యగుట నర్ధనిమీలితా, యతసు
నేత్ర । యైనవోఢయు శిరమించు, కంత వంచి । కాంతు నీక్షించెఁ
దిర్యగీ, క్షణముచేత॥ ౨౪౦ ॥ (చ) ప్రియమునమద్యపానమొన, రింపక
మున్న సఖీనియుక్తయై । రయమున భర్తృముంగల వి, లాసముఁ
జూపుచు నుండు నట్టిత । త్ప్రియసురఁ గ్రోలినందున వివేకము
చేఁ గడు ముగ్ధ యయ్యెఁ ద । ద్దయు నిల నెల్లవారును మ, దంబున
నొందరొ కోస్వభావముఖ॥ ౨౪౧॥ (శా) ప్రాగల్భ్యంబునఁ గాంతుపై

ప్రియకుసాంద్రిప్రక్రియం దొల్లియే । రాగంబుద్భవమై హృదంతరము
నన్, ప్రచ్ఛన్నమైయుండెనా । రాగం బప్పుడు మద్యపానమదసంరం
భోద్దీపితంబై రహి । న్బాగొప్ప న్వెలికుద్గమించెరయ మొప్పన్నేత్రమా
ర్గంబులన్ ॥ ౨౪౨ ॥ (వ) మొదలఁ దమయంతంబాము సమాగతులైయగణి
తప్రీతియాతులైన వల్లభుల గ్రమ్మరఁ దమయంతం దామె యనుసరిం
ప నిశ్చయించిన మానినులమనంబు పశ్చాత్తాపంబు నొందుచుండ న
ప్పుడు సరకంబుచేత స్వయంగమనావసరంబు ప్రాపింపం బడియె మ
ఱియును॥ (ఆర్యాగీతి) మదమోహితాత్మయగు నొక । మదవతియ
పరాధియైన, మత్పతి నింకన్ । గదియ నని మధువు విడిచెను। మదికిఁ
బ్రియం బగునె సుఖము, మానము కన్నన్ ॥ ౨౪౩ ॥ (చామరవృ
త్తము॥ సరోజలోచనల్కాంత, సప్రసాద మంచుని । భర్తరంబు న
న్భజించి నట్టి,రమ్యమద్య మప్పుడే । కరంబు సత్ఫలంబొసంగెఁ, గా
ఢహ్రీవిమోహముల్ । హరించె భర్తృసంగ, సౌఖ్య మప్పు డిచ్చె
స్త్రీలకున్॥ ౨౪౪ ॥ (గీ) కాంతుఁ డొసఁగి నట్టి, గండూష సరకం
బు । గ్రోలి యహహ యెంత, రుచ్య మనుచుఁ । బ్రమద మొందినం
దు, వలన భామినులకుఁ । బ్రమద లనెడు పేరు, ప్రబల మయ్యె ॥
౨౪౫॥ (గీ) పొసఁగ నన్యోన్యమేళనం,బున నుపాత్త । గంధ గుణ
మాట ముదితపు,ష్పంధయమయి । సరకగంధంబుప్రమదాస్య, చషక
గంధ । మేకమై యన్యతను బొందె, నింపు మీఱ ॥ ౨౪౬॥ (ఉ) కోప
మడంప శక్తము న,కుంఠితవైఖరిఁ బుష్పసాయకో । ద్దీపనమున్నితాం
తముగ, దృగ్ద్వయరాగరసప్రకాశము । న్బ్రాపితసంగమ ప్రియము,
భావసురంజనమా మదంబుచేఁ । బ్రాపుగ భర్తచేత వలె, భామలు
రంజిత లైరి యత్తఱిన్॥ ౨౪౭ ॥ (సీ) సఖిసమక్షుం బొట, సరస
నిగూఢచుంబనదక్షమైన భామిని మనోహ । రాధరంబప్పుడు,శీఘ

పానవిధౌతరమణీయయాపక, రాగ మయ్యె । రమణుఁడేఁ దాంబూల, రాగరసంబున నింపు గామరల రం,జింపఁ బటిమె । మఱియుసపత్నిన్నామము నుచ్చరింపుచుఁ బ్రియుఁడర్థినిచ్చిన, ప్రథుమదంబు॥ (గీ) ద్రావియును మదిరాక్షిమ,దంబు విడిచెఁ । ద్రావకుండియు వీక్షించి, దానిసవతి । మత్తయ్యెయుండెనుర్వి బోఁ, జిత్తసుఖమె । ఘూరిమదహేతు వగుచున్నొ,ప్పారుఁ గాదె॥ ౨౭౮ ॥ (క) మనుకోపిత యగుటఁ బ్రియుఁడు । వినయంబున నెంత దన్ను, వేఁడినవినదా । వనితవిరహమునఁ బ్రియునిం । దనయంతనె వేఁడె మధుమ,దంబున లఘువై॥ ౨౭౯ ॥ (గీ) ముకుళితాక్షులు తుంఠిత,వికటవచన । లైనయువతుల లజ్జాప,హరణమంగ । సాదమును జేయు మద్యమ,త్యూంతిచేతఁ । బోలెఁదాఁజేసెఁ దద్గుణ,స్ఫూర్తినపుడు॥ ౨౮౦ ॥ (చ) చెలువలుమద్యసేవనము, సేయకముందె బ్రతిబింబచంద్రుఁడ । య్యలఘుకపోలభిత్తికల,యందువిభిన్నతనొందకుండె నవ్వలమధుపానజోరుమద,పాటలితద్యుతిగండభిత్తులం । దలరఁగ లోధ్రచూర్ణతిల,కాకృతిఁదాల్చె విచిత్రవైఖరిన్॥ ౨౮౧ ॥ (వ) మఱియు విలాసాతిశయపోషకంబులైన తచ్ఛరీరంబులు దృష్టకుచకుంభ తటపరస్పరపీడాకరంబులైమదంబునఘూర్ణిల్లుచుండెనప్పుడు॥ (గీ) పరఁగ మత్తతనొందుట్వవలన సారె । సారెకును రోషసంతోష,సహితలైన । యింతులందును గార్శ్యకం,బెక్కుఁబెట్టె । నెక్కుడించెను గ్రమముగాఁ, జక్కనయ్యె॥ ౨౮౨ ॥ (గీ) అన్యసతిఁగూడె నిజభర్త, యనిభ్రమించి । నెలఁత కరమల్లి వల్లభు,ని గ్రహించెఁ । బిదప నిజ మెఱింగియునల్క, విడువదయ్యె । వాఁడిగలదాని కిదిస్వభా,వంబు గాదె॥ ౨౮౩॥ (చ) రమణులమ్రోలఁగామినుల, రమ్యతరాయతహాసభాషితా । స్యములు వికాసమొందెఁ, బులకాంకిత మయ్యె శరీర మంత

యుఁ । గ్రమమున మానసంబు సుక,రంబుగ నార్ద్రిత నొందె నేత్ర యు । గ్మమున సరోషరాగరుచిఁ, గ్రక్కునఁ బాసెను మద్య సేవ చేఁ॥ ౨౫౪ ॥ (గీ) తరుణుల శరీరములను సౌం,దర్యగరిమ । దా నినవయౌవనంబును, దానిమదన । సంపదయు దాని వల్లభ,సంగమం బు । దానిమధ్యంబు భూషించెఁ, దరతరముగ॥ ౨౫౫ ॥ (గీ) వ రుస నప్రతియత్నస్వ,భావరమ్య । తనువు ప్రేమ యకృత్రిమో,న్నత విలాస । మలఘుతరచాటువాక్య మ,య్యంగ నలకుఁ । బతి విషయ కార్మణత్వసం,పదను బొందె ॥ ౨౫౬ ॥ (గీ) మఱియు లావణికం బును, మానవంచ । నజ్ఞమగుప్రియురాలి యా,ననముచేత । నల ఘుతరమైన ప్రియుహృద,యంబు లీల । నవలఁ దులనుంచి విక్రీత,మ య్యెనపుడు॥ ౨౫౭ ॥ (గీ) అతిసుఖస్పర్శమై విశ,దాతికాంతి । క లితమై సురతార్థంబు, కల్పితమయి । సన్నతిని గన్నయట్టి త,చ్ఛయ నము పయిఁ । బతులపైనొక్క పరివ్రాలె, సతులదృష్టి॥ ౨౫౮ ॥ (గీ) రాగతరళంబు లయ్యెను, రమణు మీఁదఁ । దివిరి తిర్యక్ప్రసా రులు, దీర్ఘఁదశుఁ । లైన యువతుల నేత్రంబు,లపుడు శ్రుతిగు । ణాన్వితశ్రవణము దాఁటు, వయ్యె నహహ ॥ ౨౫౯ ॥ (సీ) మఱి యు నొకతుఁ సం,భాషణేచ్ఛావతి యయ్యెను బలుక నో,రాడ ద య్యెఁ । బ్రియుని వీక్షించు కో,రిక గలదయ్యె నట్లభిముఖి గాద య్యె, నంగసంగ। కాంక్ష గల్గియు నాయ,కస్పర్శనంబునఁ గంపితవ తి యయ్యెఁ, గడు భయమున । నతివ యొకతుఁకు,చాంశుకాకర్ష ణంబున బ్రీడ నొందియుఁ,బొలుపు మీఱ॥ (గీ) నాత్మనాథుని దృక్ప మార్గ, మడ్డగించి । నటువలెఁ దదీయవక్షంబు, నాత్మవక్ష । మం దుఁ గదియించి కుచయుగ్మ, మంచితముగఁ । గప్పి మనసారబిగియా రఁ, గౌఁగిలించె ॥ ౨౬౦ ॥ (పంచపాదిగీతము) అంశుకంబు వ్రా

రించిన, యధిపుచేతఁ । దను భుజస్వస్తికాఖ్యబం,ధంబుచేతఁ। బిహి
తముగ్ధకుచాగ్రమై, వెస నవోఢ । బలిమి మెయి భిన్నవలయంబు,గ
లుగునట్లు । గాఢపరిరబ్ధయయ్యెను, గాంతుఁదిఱ ॥ ౨౬౧॥ (గీ)
ప్రణయకలహంబు మాని యా,వనపురుషులు । నొంటిఁ బరిరబ్ధయు
వతులై, యుంటఁ జూచి । యతనుఁడు స్వయత్నము ఫలించె, నను
చు నగుచు । మిగులఁగాముకారోపితా,శుగము డించె॥ ౨౬౨ ॥
(సుగంధివృత్తము) ఒప్పుగా సపత్ని చూచు,చుండ భర్తఁ ప్రేయ
సిఁ । గొప్పగాఁగవుంగిలింపఁ, గోకజాతి పోమెనా।చొప్పెఱుంగ
దయ్యెనప్డు,చూచి మధ్యభాగమే । గప్పెఁ బోతనంతఁ దానె,ఘుమఁ
సిక్త మాటచేఁ॥ ౨౬౩॥ (రగడ) సవతి చూచుచుండ నొక్క,యువ
తి కుచయుగంబుచేత । వాఁడి మెఱసి పతి యురంబు,పీడసేయుచుండ
గాంచి।దళితమైనసవతిహృదయ, మెలమిఁ దన్మయత్వ మొందెఁ। గలిత
దీపితస్మరుండు,గలుగునట్లుపతియురంబు।విడువకటుపరిష్వజింపఁ,బడు
చునుండనురువులైన।తొయ్యలులకుచంబులొంద,వయ్యెనుపరిమండలత
ను । బాగుమీఱఁ దమ్ముఁ బ్రీతిఁ,గౌఁగిలించు పతుల హృదయ ।మందుఁ
జొరఁదలంచిరప్డు,మందయాన లధికప్రేమ।నెంతవెఱ్ఱులైరి యహహ,
సంతతంబుగోరి పతుల। స్వాంతమునవసించియుండు,టెంతొ లెఱుఁగరై
రి మదిని। బరఁగఁబ్రేమవలనఁ బ్రియుఁడు, కఱవు దీఱఁగౌఁగిలింపు।చు
న్న వాఁడుగానసతుల,సన్నతాంగ మపుడుచాల।స్నేహపూర్ణమగుచు
లోన,మోహ మతిశయించిద్రవత।నొందెనందువలన సతుల, యందమై
న మేనిచేత । వసనముద్రవింపఁ జేసి,పొసఁగనొక్క దృష్టినించె।రం
గుమీఱనిష్టభర్తృ,సంగమోత్థ విపులహర్ష । మంతరంగమందు నిలు
వ,కెంతపైకి నిర్గమించి । వికసనంబు నొందిలోమ,నికర మెల్ల నిండి
తెలఁగెఁ । బతికరప్రసారణమున, నతిశయముగ నంగజాత । విపు

లపులకరాజిచేత, నపుడు సిక్తమయ్యెఁ దనువు । అవిరళపులకోదయమునఁ, దవిలి యుచ్ఛ్వసితములైన । సంధి నీవికములచేత, బంధమోక్ష మొందఁబడియె । నవయావములు వెసఁ గరములఁ, దవిడి తవిడి కళలు రేఁపి । యువతిమదన మందిరముల, ద్రవము గలుగఁ జేయ నతను । మత్తయగుచుఁ బాన్పుమీఁద, నత్తమిల్లి సిగ్గుచేత । లోచనములు సగము మూసి, చూచిచూడ నటులనుండె॥ ౨౬౪ ॥ (గీ) సరసపరిరంభమందు లజ్జాభరాన । తంబయి సమర్పితాధర,దళములైన । వదన కమలంబు పతి కొప్పఁ, బట్టి యెత్తి । యత్తు లటు మూసిచుంబన,మాచరించె ॥ ౨౬౫ ॥ (గీ) పరఁగఁ బల్లవోపమితి స్వపక్షమైన । యధరబింబంబు వల్లభుఁ, డానుచుండఁ । దనర సవ్యథమైనట్లు, తారలోల । వలయమునఁ జేయి కూజిత,ధ్వని యొనర్చె॥ ౨౬౬ ॥ (గీ) అధికవిరహోష్మసంతప్త, మగుట వలన । రాగిమధురంబు నుల్బణ,రాగమైన । యధరపల్లవమును వీడి, సార్ద్రమైన । వనితయాక్షియుగంబు చుంబన మొనర్చె॥ ౨౬౭ ॥ (వ) పరిజనరహితం బగుట వలన నతివివిక్తంబై కేవలాభిరతదంపతి ప్రవేశనార్హంబై విశాలంబై యున్న యొక్క క్రీడామందిరంబుఁ గేవలలక్ష్మీమాత్రసహాయుండైన విష్ణునిచేత సేవితంబైన యుగాంత పయోనిధికి సామ్యం బగు దానిఁ బ్రవేశించి రంత ॥ (గీ) ఊరుమూలంబుపై హస్తముంచఁ బోవ । మానవతి గాన సిగ్గున, మగని కన్ను । లొకకరంబున మూసి వే,ఱొకకరమున । నజ్జముఖి పతి హస్తంబు, నడ్డగించె॥ ౨౬౮ ॥ (క) గురుతరకుచద్వయంబున । నిరావృతములైన యట్టి,నెలఁతల యురము । ల్సురతాభిలాషవత్ప్రియు । కరములు గ్రహియింపఁ బడియె, ఘనరాగమునన్॥ ౨౬౯ ॥ (చ) చెలువుగ్ర ఘుమణ వారికణ,సిక్తము లౌట మృదుత్వసంపద । ల్గలిగి వినమ్రిభా

వమునఁ గ్రాలు బ్రియోరుల సన్నఖాగ్రము । ల్పలునఁబు భామినీకరిన, భవ్యకుచాగ్రములందుఁ గాంతులిం । పలరఁగనించె నప్పు డస,మగ్రపదంబులతిప్రయత్నతన్ ॥ ౨౭౦ ॥ (చ) సముచితయౌవనోష్మకుచ, శైలశిఖాగ్రసమాత్తఘర్మతో । యములగునూత్నయౌవనల,హస్తతలంబులు వేగ నుచ్ఛ్వస । త్కమలమనోహరంబులగు, కాంతల నాభిసరోవరంబులం । దమితరసంబునన్ బతిత, మయ్యె సమగ్ర విలాససంపదన్ ॥ ౨౭౧ ॥ (చ) అరయఁదరంగతుల్యవళు, లంచిత వైఖరి సంస్పృశించు సుం । దరతరముద్రికాంచితత,తస్ఫురదంగుళిహస్తపంకజో । త్కరములుగల్గునట్టి ప్రియు,కాంతులు కాంతల మధ్యదేశము । ట్లరుదుగ ముష్టిమేయమని, యాత్మ నెఱింగిరి స్వానుభూతిచేన్॥ ౨౭౨ ॥ (క) ఘన నాభిహ్రదమున మ । జ్జనమాని పటంబు కొఱకు, సతిమొలచీరన్ । గొనసివి విడువఁబోయినఁ । దనపతి కరమడ్డగించెఁ, దనకరములచేన్॥ ౨౭౩ ॥ (గీ) ప్రియకర నివారణవ్యగ్ర, ప్రేయసికర । సక్తమును మేఖలాగుణ, యుక్తము తత । తంతువును గృతరతిమహో,ద్భ్యంతరంబు । నైనవసనంబు స్వేచ్ఛావి,హారబంధ । కమునఁ గామికస్ఫూంతిని, గలుగఁజేసె॥ ౨౭౪ ॥ (చ) పడఁతి యధోంశుకంబు విడు,వం గమకించెడు భర్తపాణికి । న్విడువకుమంచు నడ్డమిడు,ప్రేయసి బాహులకు న్నిరంతరం । బడఁగక కల్గుపో రుడువు, నట్లుగ హస్తగకంకణంబులున్ । గడువడిఁ గాంచిబద్ధమణి,ఘుంటికలున్ రొదఁ జేసె నత్తఱిన్॥ ౨౭౫ ॥ (చ) పెనఁగి విభుండు కోక ముడి, విచ్చిన భామిని మానవిత్తగా । వునఁ బ్రియవల్లభు న్వెసఁగ,వుంగిటఁ జేరిచి భ్రూయుగంబుపై । ననుపమసూక్ష్మలోమనిచ,యంబులచేఁ బటుకోపము న్విహిన్ । గనుపడఁజేసె సాంద్రపుల,కంబులచే ముద మొక్కసారిగన్॥ ౨౭౬ ॥ (సీ)

పతికరాగ్రము నీవి,బంధంబు రయమున లంఘించి యూరుమూ,లము స్పృశింప । నతిసుఖపారవ,శ్యమున నర్ధనిమీలితాక్షి,యై యొక త న్వి, యంచితముగ । రక్తవైణికహత, రంజితాధర తంత్రి మండల క్వణితస, మానచారు । మణితంబు గావించె, మధురంబుగా రతి గళనిస్వనంబులు, గలుగు నటుల ॥ (గీ) నాయతాంగుళిపతిక రం, బధికకార్శ్య । శాలియగునాతి మధ్యదే, శంబునందుఁ । జూ డనతిరిక్తమై పృథు,శ్రోణియందు । నఖిలపాణితలస్పర్శ,మై తనర్చె॥ ౨౭౭ ॥ (గీ) సక్తి సంస్పర్శతృష్ణాతి,శయము చేతఁ । జలితనిజహ స్తులైన కాం,తులనఖములు । కదళికాండోపమానోరు,పదములందు। నిపుణముగఁ జారు లేఖలు, నించె నపుడు ॥ ౨౭౮ ॥ ॥ (గీ) సక్థి మూలవిలోలలో,చనునిఁ బ్రియుని । రమణి కర్ణావతంసపు, ష్పముల వ్రేసె । వ్రేయనవి మేనఁ బడిరతి, విభునకపుడు । ప్రసవశరుఁ డను పేరుసా,ర్థకముఁ జేసె ॥ ౨౭౯ ॥ (సీ) రాజాస్య లుద్వృత్త,రతి రాగయుత లయ్యురమణులయందు ధైర్యంబుఁ జేసి । రంగంబు ప్రి యులకు,నర్పించియనుజాలవక్రత్వ మొనరించి, రాక్రమమునఁ । బ టుతరసురతసం,బంధిధార్ష్ట్యముగల వారయ్యుఁ బ్రీడభా,వంబుగనిరి। గరిమరాగాదులా,గంతుకంబులును ధైర్యాదులుసహజంబు, లంగనల కు॥ (గీ) వనితయునిరోధితప్రియు, వాంఛగలుగు । నట్లుపాణినివార ణం, బాచరించెఁ । దవిలిపరిహాసగర్భభ,ర్త్సనముఁ జేసెఁ । గప టరుదితంబుఁజేసె సు,ఖంబునందు॥ ౨౮౦ ॥ (గీ) సిగ్గుచేతనీర్ష్య,చేత నిషేధోక్తిఁ । బలుక కూరకున్న, బాలికలకుఁ । బతులు సేయుక్రీడ, ప్రతికూల మనుకూల । మయ్యెఁ గష్టసుఖద,మగుటవలన ॥ ౨౮౧ ॥ (గీ) సురతవేళసతుల, కరయభర్తలయందు। ధార్ష్ట్యమబలలందు,ద క్షితతముల । కదయతయును గల్గు, నివిరెండితరకాల । మందువైప

రీత్యఁ, మొందియుండు॥ ౨౭౨ ॥ (చ) నెలఁతల దేహమందు శయ, నిం చిన యవ్విషమేష్టుఁ డ త్తఱిక్ । జలమున బాహుపీడనక, చగ్రహణం బులచేత సంతతో । జ్వలనఖదంతపీడలను, జయ్యన మేల్కనిజాడ్యహీ నుఁడై । యెలమిరమింపఁజేసెఁ దగ, నిర్వ్యర నాత్మవిచేష్టితంబులక్ ॥ ౨౭౩॥ (వ) మఱియు నొక్క కాముకుండు వస్త్రాపకర్షణక్షణంబునఁ గామినిచేతసమాశ్లిష్టుండై వ్యగ్రకరుండగుచు దుకూలంబు నాకర్షింపం గడంగి నిరంతర స్తనతిరోహిత నేత్రుండగుటం జేసియంతకుమున్నె విగ ళితంబైన వస్త్రంబు నెఱుంగం డయ్యెనప్పుడు ॥ (గీ) తరుణికుచముచే తఁ, దాడిత నైతినిం । కిచట నాకు నుండ, నేటికనుచుఁ । దుటితహార యష్టి, ప్రియునెదమౌక్తిక । వృష్టిఁగురిసెఁబుష్ప, వృష్టికరణి॥ ౨౭౪॥ (గీ) స్నిగ్ధవాక్యంబుదీనోక్తి, సీత్కృతంబు । మణితము నిషేధ వచనం బు, మఱియుభూష । రవంబులు వాత్స్యాయ, నాదిరచిత । మై నస్మరశాస్త్రపద్యార్థ, మధిగమించె ॥ ౨౭౫ ॥ (గీ) నిభృతమేకంబువి చ్ఛేద, నిరతమైన। సతులమణితంబవిచ్ఛేద, చారుమధుర। బహుళతరకాం చినూపుర, ధ్వనులచేత। నశ్రుతముగాకవినవ య్యె, నద్భుతముగ ॥ ౨౭౬॥ (వ) అప్పుడురతిసంభ్రమంబువలనధరణీతలంబునఁ బాతితంబైన కాంచీ దామం బిదృశంబైననిజఘనంబునకుపరిసురతంబులందు ముహుర్ముహు రుత్పతన పాటవం బెట్లుగలిగెననివిస్మితంబైనజఘనమహత్వంబు దర్శిం పం జేయుచున్నదానిఁబోలెనొప్పెమఱియును॥ (సీ) విగతచిత్రకచిత్ర, విపులకపోలంబులం దార్ద్రనఖపద, వ్యాపనములె. చిత్రరూపములయ్యెఁ, జెలఁగివిచ్యుతకుసుమాలకాగ్రము లందు, నంచితముగ । శ్రమవారికణ ములె, సుమవితానములయ్యె మఱియుఁగామినులు ర, మణుల కౌఁగిటఁ। గ్రమతనేయే చేష్టి, తముప్రియంబైయుండునింపుగా నదియుఁ గా, వించి ౨౭౭॥ (గీ) డుచితముగ వేషభాషల, నుత్సుకత్వ। మునను రాగంబువ

లనను, మోహమునను । లలితగతులచే నానుకూల్యంబు వలనఁ । జె
లుల హృదయంబు రంజిల్లఁ జేసి రపుడు॥ ౨౮౭ ॥ (చ) తెమలక కామి
నుల్ తనివి దీఱ సమోపరతిక్రియ ల్సమ । గ్రముగ నొనర్చి చొక్కి తనువుల
గ్నశ్రమాంబుకణార్ద్రచేలలై । శ్రమమునఁ దత్కుచోరుయుగ, సాం
ద్రభరంబు సహింపలేక సం । భ్రమమునఁగొప్ప లంసముల, పైనటి
యింపఁజరించిన త్తఱిక్ ॥ ౨౮౮ ॥ (గీ) రతిసమయమందు మిగుల
దూరగతమైన । వ్రీడసురతాంతమందుఁ దద్విరహమోర్వ । లేని
ప్రియసఖిచందాన మానితముగఁ । గ్రమ్మఱఁ బ్రవేశ మొనరించెఁ
గాంతలందు॥ ౨౮౯ ॥ (గీ) పరఁగ లజ్జాస్ఖలితనేత్ర పాతములను ।
సంభ్రమాశుగృహీతవిశాలపటపి । నద్ధగాత్రంబులగు మైథు నక్రి
యాంత । ములుత్క్షణము చూడఁ దగియుండెఁ బాలుపుమీఱ॥ ౨౯౦ ॥
(గీ) యువతి మొలచీరగట్టుచో నొక్కతొడను । గ్రమ్ముటకె కాని
కటిచుట్టు రాకయున్నఁ । బతి కరంబునఁజిక్కిన పైఁటచెఱఁగు। లా
గికొనినవ్వుచును గట్టె బాగుమీఱ॥ ౨౯౧ ॥ (సీ) ప్రవిమృష్టచందన
రచనంబు విభ్రష్టమండనంబును ద్యక్తమాల్యమునగు । సుపభోగ మ
పరాధయుక్తమైనటువలెఁ దనయంతఁదానె యవ్వనితలకును। స్వా
పగాఢనివృత్తికై మండనంబయ్యె రతిసంభ్రమంబునఁ బతితహేమ ।
కాంచియైనవరోరు ఘననితంబమునందుఁ గడునఖక్షతరేఖ కాంచియ
య్యె॥ (గీ) వనితలయురోజపీఠిపైఁ బతికరాభి । మర్శనచ్ఛేదగత
ముక్తమౌక్తికంబు । లతిలఘువులయ్యు గుణశేష హారయష్టి । త
లఁపమిక్కిలి శ్లాఘ్యమై యలరెనపుడు॥ ౨౯౨ ॥ (మ) కలయం
గాంతల పాటలోరు దశనాంకంబచ్ఛగండస్థలం । బుల వైజాత్యము
చేత భేదమయి వైముఖ్యంబుఁ బ్రాపించెను । జ్వలదోష్ఠంబునఁ దుల్య
వర్ణమగుటక్ సౌముఖ్యముం జెందె మి । క్కిలి రాగాతిశయత్వ మొంది

యలరెన్, గేళిక్రియాంతంబునన్ ॥ ౨౯౩॥ (గీ) ప్రథమసురతాంత
మునవనిజ,పతులు విశ్ర । మార్థమేయుపగూహనం, బర్థి నొసఁగి । ర
దియె యుదితమన్మథమయి, యంగనలకు । వెసఁబునారతి కవకాశ,
మొసఁగెనపుడు॥ ౨౯౪ ॥ (చ) అనిశము క్రీడనాభిరత, యైనలతాం
గికి సౌఖ్యదంబుల । య్యనుగతమోహులై క్షణద,యొక్కటె గాద
టు మద్యమన్మథుల్ । మునుకొని పల్లవప్రసవ, భూషితతల్పతలంబు
లందుఁజ । య్యనఁబవళింప నొక్కక్షణ,మైన నొసంగరదెంతచిత్ర
మో॥ ౨౯౫ ॥ (వ) మఱియు మిక్కిలి నఖలూనంబయ్యును సము
జ్జ్వలత్వంబుననూనం బగుటంజేసిశీఘ్రంబునఁ బ్రియులచిత్తంబువికా
రంబునొందింపని వరారోహలగాత్రంబు యాదవులకురాగవృద్ధి గొ
ఱంతపడకుండంజేసె నిట్లుమదనులచేత నభివ్యంజితరాగులు నవిచ్ఛిన్న
సురతసంపదలచేత నతిలంపటులునగురాగవంతుల విలోకించియనంత
రంబ పరివృత్తహస్తయు నవనతశశాంకయునైన యారజనిగ్రామ్యచే
ష్టాసందర్శనసంభూతలజ్జచేత నమ్రముఖియైనదాని పోలికఁ బ్రభా
తప్రాయయై యొప్పెనప్పుడు॥ (ఉ) సాంద్రయశఃప్రతాపజిత, చం
ద్రదినేంద్రమహేంద్రవైభవో । పేంద్రవరాంశసంభవగ, జేంద్రవృషేం
ద్రమృగేంద్రయానయ । క్షేంద్రకుమారమారదివి, జేంద్రకుమారసమా
నరూపభో । గీంద్రసమానసారసుస,మృద్ధభుజాగ్రనిషణ్ణభూభరా ॥
౨౯౬॥ (క) విద్వన్నుతచారిత్రక।సద్వంశప్రభవ వాగ్మి,శారదధాత్రీ।
భృద్వరశేఖర సమద । ప్రద్వేషణహరణసుగుణ, రాజ్యాభరణా ॥
౨౯౭ ॥ (స్వాగతవృత్తము) దీనపోషకసు, ధీజనమాన్యా । దాన
శౌండవసు,ధామరవంశో । ద్యానమాధవ సు,ధాసమభాషా। మా
నవిత్తనృప,మాన్యచరిత్రా॥ ౨౯౮ ॥

(గద్య)

ఇది శ్రీరామచంద్రకరుణాకటాక్షలబ్ధవిద్యాసాంద్రగోపినాథ
వేంకటకవీంద్రప్రణీతంబైన శిశుపాలవధ మహాకావ్యం
బునందు షడృతువర్ణనంబును వనవిహార వర్ణ
నంబును జలక్రీడా వర్ణనంబును సూర్యా
స్తమయవర్ణనంబును రాత్రికాల వర్ణ
నంబునుమద్యపానవర్ణనంబును
బాహ్యాభ్యంతరసురతవర్ణనం
బును నను కథలంగల ద్వితీ
యాశ్వాసము.
సంపూర్ణము.

శ్రీరస్తు.

శిశుపాలవధమహాకావ్యము.

తృ తీ యా శ్వా స ము.

(క) శ్రీపద్మనాయకాన్వయ । దీపక ఫణిరాజతుల్య, దృఢతర భుజసం । స్థాపితధరణీభార ర । మాపతిచరణాంబురుహాస, మర్పితహృదయా ॥ ౧ ॥ (వ) అవధరింపు మవ్వలికథ యెట్లనిన ॥ (సీ) చతురత నవికృత, శ్రావకసుస్నిగ్ధకంఠులై యొప్పుమాగధులు వచ్చి । సమధికశ్రుతులైన, షడ్జస్వరంబును బంచమస్వరము ప్రభాతకాల । మందునిషిద్ధంబు, లౌటచే వర్జించి తతవేణువీణామృదంగతాళ । కలితంబుగఁ బ్రభాతకాలము చ్చైస్స్వరఘన రాగ మునమాధ్వునకుఁ దెల్పి ॥ (గీ) రతనురతితాంతనయనద్వయంబు మూసి । మాయకయు మున్నె గురుతర, మురజరవము । కల్యసమయంబు దెలుపుచు, గాంతభావి । విరహసూచకమగునట్లు, వేగ మ్రోసె ॥ ౨ ॥ (మ) భవదీయోజ్జ్వలశైశవంబునఁ బదప్రక్షిప్తమైపోయివే । గవియన్మార్గమునఁ భ్రమించు శకట, క్రవ్యాదుచందంబునన్ । దివిపైనల్పశరీరుఁడైన ఘుర్వుపై, దేవర్షి రాణ్మండలం । బు వికాసస్థితిఁ దక్కి యొప్పెడు నిశాభోగాంతముం దెల్పుచున్ ॥ ౩ ॥ (చ) మెలపున యామపాలకుఁడు, మేల్కొనియుం డిస్వపాల్యయామమున్ । బొలుపుగఁబుచ్చి-

తానిదుర,వోవననంతరయామపాలకుం । బిలుచుచు లెమ్ము లెమ్మను
చుఁ, బేర్కొ-న వాఁడతినిద్రచే రహిన్ । బలుమఱు నర్థవాక్యములు,
పల్కుచు మేల్కొనకుండె నత్తఱిన్ ॥ ౪ ॥ (చ) లలనబృహన్నితంబ
విపు,లత్వనిరుద్ధమనోజ్ఞశయ్యపై । నలువుగఁబవ్వళించుటకు,నట్లవకాశ
ములేక యున్ననే । యలవున నిద్రఁబోనడఁతు, నంచటుసారెకు మ
న్మథక్రియా । కలన నతిప్రయాసముగఁ, గాంతుఁడు వుచ్చెను రాత్రి
శేషమున్ ॥ ౫ ॥ (చ) క్షణశయిత ప్రబుద్ధులు ర,సాపతులున్ గవి
శేఖరు ల్వర । క్షణదలయందు మేల్కొని వి,కాసితసంతతధీప్రచారు
లై । ప్రణుతికినెక్కు- వార్ధిసమ,రాజ్యసుకావ్యములందునున్ బ్రతి ।
క్షణము ప్రయోగకల్పనలు, సాధుగతిన్ దలపోసి రెంతయున్ ॥ ౬ ॥
(ఉ) ఉర్వితలంబునందు శయ,నోత్థితమౌట మహాంబు పంకిలా । ఖ
ర్వశరీరమైన యొక,గంధగజంబును యంతనేర్పుతో । గర్వ మడంచు
చున్ వెనుక, కాళ్లఁదగిల్చినశృంఖలధ్వనుల్ । పర్వఁగ నొండుప్రక్క-
నవ,లన్ శయనింపఁగఁజేసె నెంతయున్ ॥ ౭ ॥ (చ) అతిలఘుహ
స్తగోపులు స,మాహితమంథకదండమై సము । ద్ధతబహునాదయు
క్తమయి, తద్దయునొప్పు దధిప్రకాండమం । దతులజలంబునందుసు
ర,లబ్జునిఁ బోలెను వెన్నఁదీయఁగాఁ । జతురత వార్ధిథింబలెఁ బ్ర,స
న్నతఁద్రచ్చిరి కుంభిచుద్ధతిన్ ॥ ౮ ॥ (గీ) మగని ప్రార్థనవినక తా,మొ
గము ద్రిప్పి । కూర్కి-నట్లుండి యటుకోడి,కూతను విని । లేచినిద్రచే
ముకుళిత,లోచనయయి । కనవియట్లుగ, బిగియారఁ,గౌఁగిలించె ॥ ౯ ॥
(చ) అనుగతవేణువల్లకిర,వైకత నొందిసమగ్రతాలమై । యనుపమ
బోధసాధనము,నైకలమై యవిగర్హితంబునై । ఘనముగ నొప్పుగీత
మును,గాయకులుందగఁ బాడుచుండఁగాఁ । బసిఁబడి యాల కింపుచు
న్నృ,పాలకులున్నిదురించి రింపుగన్ ॥ ౧౦ ॥ (మ) నలువొప్ప న్గాయ

రాజిముగ్గళితకర్ణగ్రీవము ల్గల్గున । గ్లొలమింగన్నులు మూసి జాను
యుగళంబిఁ బొందఁ బైకెత్తి సోం । పలరఁగ గోంౘెము గూర్కి లేచి
చపలోష్ఠాగ్రంబునై వేడ్క ముం । గలిఘాసంబు గ్రసించెఁ బ్రస్ఫుర
దుదగ్రప్రోథముం గల్గఁగఁ॥ ౧౧ ॥ (మ) మునుమత్స్యంగతిచేఁ బ్రవృ
ద్ధరుచిమై, పోల్పం౯ చంద్రుండు పె । ల్చనఁ బ్రాప్తోదయుఁ డవ్యో
నేఁడపరతో సంబంధముం జేసినం । దునఁబాత్రత్వము నొందెనిట్లగుట
నెందుం జూడ నర్హంబుగా । దనుచుఁ బ్రాచి హసించెనో యనఁగఁ
దూర్పుచ్ఛత్వ మొందెన్రిహిఁ॥ ౧౨ ॥ (మ) సరసఁ భర్తలు సుప్త
లైన వెనుకఁ, సంసుప్తలైవారు గ । మ్మర మేల్కాంచక మున్నె మే
ల్కొనియు భామారత్నముల్ భీతిన । త్రటి నస్పంద శరీరలై సురత
ఖేదప్రాప్తనిద్రాసుఖో । త్కరులౌ కాంతులఁ గౌఁగిట న్నిడరు ని
ద్రాభంగమంచు న్రహిఁ॥ ౧౩ ॥ (వ) మఱియు నప్పుడు శశాం
కుండు సంధ్యాసమయ రాగంబుచేత లోహితావయవంబులై పరిపక్వ
రాజీవకందచ్ఛేదశుభ్రంబులైన నిజమయూఖంబులచేతఁ గుంకుమంబు
చేత నీషద్భగ్ననిజధావళ్యంబులైన సరసచందనరేణువులచేతఁ బోలెఁ
బశ్చిమాశనలంకరించె మఱియును॥ (సీ) రమణీయకుముదషండము
ముకుళీకృతపత్రమై క్షీణశోభనువహించెఁ । గమల షండంబు వికా
సితదళమయి పరివర్ధమానశోభను ధరించె । నవ్యక్తమధురమౌ న
ట్లుతుమ్మెదలచే నుపగీతమైన యయ్యుభయమపుడు । ననురూపదశ
నొందె నబ్జారికిరణసందోహంబనూరుచేఁ దుల్యరుచిని ॥ (గీ) బరఁ
గఁ బ్రాపించి రయమునఁ జిరపరిచిత । క్రీడనటువచ్చినట్లున్న, వృత్ర
వైరి । దిక్సతీవక్త్రమునకు నుద్దీపితావ । కుంఠనపటంబు క్రియఁగ
ప్పెఁ, గోర్కులలర॥ ౧౪ ॥ (చ) అనిశరతిప్రయాసజని, తాంతిపరిశ్ర
మనిస్సహాంగనా । తనువున శాంతి నొందిన తఁ తత్స్మరపావకు నట్లు

వెండిమె । ల్లనవనమాలతీసుమప, రాగకరీషరజంబుచేఁబ్రభం । జనుఁ
డొగిఁగుల్లగించి పెలు, చన్ జ్వలియింపఁగఁజేసెన త్తటిన్॥ ౧౫ ॥(చ)
ప్రకటితపద్మబాంధవవి, ఘాపరిహీణనిజౌజమైన దీ । పకళిక రాగవం
తులగు, వారిరతిక్రమ మెల్లనర్థిఁ ద । క్కకయటు సర్వరాత్రమును,
గన్నులు మూయక చూచినందునన్ । నికట సనిద్రమైన గృహానేత్ర
ముక్రైవడి నుండెన త్తటిన్॥ ౧౬ ॥ (సీ) మఱియు మోదానంగ, మా
ద్యత్సుయౌవనోన్నత కామినీమనో, నాథసురత । సంరంభసంభవ, శ్ర
మజాతఘర్మనివారణచణుఁడు ప్ర, భాతకాల । పవనుండు వికసిత, ప
ద్మగంధములచే భృంగపాళికలమో, హింపఁజేసి । మంజులసురభిత,
మకరందములు వెదఁజల్లుచువీచెను, సంభ్రమమునఁ ॥ (గీ) గోరియీ
రాత్రి శశికాంతుఁ, గూడియుండి । శ్వసనసురభియై యిప్పుడిం, పెసఁ
గఁ దత్క । రాంగరాగవిమిశ్రాంబ, రాంతమును వ । హించిరయ
మునఁ జనుచున్న, దేవుమీఱ॥ ౧౭ ॥ (చ) విలుళిత నేత్ర తారకలు, వి
శ్రుతసుప్తినితాంత మేచకో । త్పలనయన ల్వికాసరహెం, తస్ఫురదాస్య
సుధాంశుబింబలున్ । జలితశిరోజపాశలయి, చయ్యన నారవధూము
ఖు ల్నిశ । ల్వెలయఁగ రాజవేశ్మముల, వెల్వడెరప్పుడు సంభ్రమంబు
నన్॥ ౧౮ ॥ (చ) అతిరుచిమైన చంద్రుఁడు న, వాసితకంజవనీరమా
సము । న్నతపరిహాసవైఖరులఁ, దప్పక రాతిరిమెల్లఁబుచ్చి యం । చి
తముగ ప్రస్తహస్తుఁడయి, చెచ్చెరనిద్దుర పోఁదలంచి ర । మ్యతరసి
తాంగమస్తకుధ, రాంకమునం దగఁజేర్చెన త్తటిన్॥ ౧౯ ॥ (గీ) రా
త్రివేళ సత్వరపరి, రంభసంభ్ర । మంబుననపాస్తమైన రా, మాపటం
బు । తత్పృథునితంబలోలనే, త్రయుతుఁడైన । పతియొసఁగఁడయ్యెఁ
గ్రమ్మఱఁ, బత్నికపుడు॥ ౨౦ ॥ (గీ) అకట నిశవోయెఁ గుమిడిని,
ముకుళితాక్షి । యయ్యెఁదారక ల్నశియించె, ననుచుఁ బ్రియుక ।

శత్రుఁడగుశశిదుఃఖించి, భ్రష్టశోభుఁ । డై కృశతనొందెనోయన, నపుడు దోఁచె॥ ౨౧॥ (గీ) ఎంతలో రవిగనుపట్టె, నంతలోన । నరుణుఁడుతమంబు నంతయు, నపహరించె । మునుకొని ప్రతాపవంతుల, మ్రోలనున్న । యతఁడును రిపుప్రహర్తయై, యలరుఁగాదె ॥ ౨౨ ॥ (గీ) విరహఖిన్నమాకోకంబు, విగతతిమిర । మగు నభముఁజూచి పక్షుంబు, లటువిదిర్చు । నంతలోఁ దత్ప్రియాంగన, యైన కోక । రమణి చను దెంచెఁ దటినీతీరముననుండి॥ ౨౩ ॥ (వ) మఱియు రాత్రికాలంబున యువతులును బుష్పమాల్యంబులును సంతుష్టయువమనస్కులై యుపభోగంబు కొఱకుసంపాదితంబులైన వలయవసనాది భూషణంబులచేత భూషితంబులై యుభయంబుతుల్యకాంతిని వహించి యుండియుఁ బ్రభాతకాలంబగుటయు యువతులు వల్లభాలింగనంబులచే విమృదితంబులై నిష్ప్రభత్వంబు నొందినమాల్యంబులం బరిత్యజించిరప్పుడు॥ (సీ) ప్రిఱివనమందుఁ జలితకమలౌఘుండు విక్షిప్తవల్లికా, విస్తరుండు । కంపితాశేషవృక్షప్రసూనుండునై యెచ్చోటనిలువంగ, నింపులేక । శ్వాసనుండు కామినీ, ప్రసవసంఘర్షణోద్గంధిని శాంతభాగముల నిలిచె । నఖచిహ్నావళులందు, నాభిసంధులయందు దంతక్షతముల నొక్కింతసేపు॥ (గీ) విద్యమానమగుట, సద్యఃపరిదృశ్యమై । భోగినీవరాంగ, రాగమప్పు । డతిరహఃకృతంబు, లైనను సుదుచిర । సురతవిలసితముల, నెఱుఁగఁజెప్పె॥ ౨౪ ॥ (చ) మఱియుఁ బ్రభాతకాలసరి, మందవిభాయుతుఁడౌట దృష్టివి । స్ఫురితకళంకుఁడైన యల, సోముఁడు ప్రోషితపతిపజ్ఞులై । పరిగతభోగలక్ష్ములయి, పక్వశరోత్కటికార్జునంబులై । వఱలుసతీకపోలములు, భర్తృసుతుఁడైన క్రియం జెలంగడెఁ॥ ౨౫ ॥ (వ) అంత ఖండిత నాయిక యపరాధియై ప్రాతఃకాలసమాగతుండైన ప్రియుని నిందింపుచు నిట్లనియె॥ (చ) అతనువి

లోలచిత్తయగు,నన్యసతీరతిసంభ్రమప్రమ । ర్దితరుచిరాంగరాగము
శ,రీరము సర్వము వాసిపోవఁగాఁ । దతమతిసంతతా ద్భుతని,దాన
మునైన భవన్ముఖంబు నం । చితగతి నంగరాగను,విశేషము పాయ
దదెంత చిత్రమో ॥ ౨౬ ॥ (గీ) పరసతీభుక్తమైన యం,బరము దా
ల్చి । యహహ మాయింటి కరుదెంచి, నందువలన । మాకుఁబ్రియ
వని నీవన్న,మాట నిజము । ప్రియుని పటము ప్రేయసులకుఁ, బ్రియ
ము గాదె॥ ౨౭ ॥ (గీ) ఘననఖక్షతతను వంశ,కంబుచేత । దంతద
ష్టాధరంబు హ,స్తంబుచేతఁ । గప్పితివి మేన నలఁదిన, గంధపరిమ ।
ళంబునెబ్బంగిఁదాఁచెదో, లక్షణాఢ్య॥ ౨౮ (చ) పరువడి నీనఖక్షతి
స,పత్నులుచూచెదరేమొయంచుఁద । త్వరమతికౌశలంబునభ, వప్రి
యచేనటు తద్వ్రణంబుత । చ్చరణసరోజ ఘాతమున, సంక్రమితంబ
గు లాక్షచేతఁబ్రి । స్ఫురితసవర్ణ మాటవెస, సొంపుగరక్షిత మయ్యె
వల్లభా॥ ౨౯ ॥ (చ) అనియిటు పల్కికన్నుఁ గవ, నశ్రుకణంబులు
వ్రాలమ్రోలనుం । డిన ప్రియురాలిఁగన్గొని క,డింది భయంబున వల్ల
భుండు గ్రి । క్కుననటు దాని పాదముల,కుంబ్రణమిల్లెను రోదనంబు
గ్రి । న్ననటు మాని మానహర,ణక్షమసాధనమా నిజంబుగన్॥౩౦॥
(సీ)మఱియు సుమాంబక,మదవికాసస్పష్టధాష్ట్యులైనట్టి సుం,దరుల
ప్రణయ । కలహమందు వికీర్ణ,ఘనభూషణములచే సంపూర్ణమైనవే,
శ్మంబులందు । విఫల ప్రయత్నులై, వెస వయస్యులుకును మోపహార
మొనర్ప, కుండిరవుడు । విలసనశీలుఁడై, వెలయునొక్క ప్రియుండు
తనమేని నఖరదం,తక్షతంబు॥ (గీ) లన్యసతిచేఁ గృతము లయ్యె, నని
తలంచి । కోపముననున్న సతిఁజూచి,కువలయాక్షి । యివియునీచేఁ
గృతములయ్యె, నెఱుఁగవేల । యనుచు లజ్జిత యగుదాని, ననునయిం
చె॥ ౩౧ ॥ (వ) మఱియు నొక్కప్రియుండు కృతగురుతరహారచ్ఛేదం

బగునట్లు గాఢాలింగనంబు గావించి శిథిలీ కృతాంగుండై ప్రయాణంబున కామంత్రణంబు ప్రార్థించిన నప్పుడయ్యువతి వక్షోజయుగ్మంబు పరిగళితప్రత్యగ్రస్థూల మౌక్తిక బాష్పాంబు బిందువులు గలుగునట్లు గారోదనంబు గావించినట్లుండెమఱియు నొక్క ముగ్ధాంగన పగటియందునిజవయస్యలచేత విదితంబైన రాత్రికాలస్వచేష్టితం బంతయు మదమూఢనైన యేను ప్రియుని మ్రోల ననేకప్రకారంబుల నొడివితిఁ బ్రౌఢకాంతవలెఁ బ్రియుని ప్రియవచనంబుల నాలించితినెంత వెఱ్ఱి నైతి ననిలజ్జానమ్రవదనయై యుండెనప్పుడు॥ (చ) అనుపమరక్తపంకజద, ళావళిముగ్ధకరాగ్రపాదయై । ఘనతరచంచరీకచయ, కజ్జలపూర్ణనవోత్పలాక్షియై । వినుతపతత్త్రిరావముల, వేమొఱ వెట్టుచుఁ బూర్వసంధ్యచ । య్యనన టు రాత్రి వెంటఁజనె, నప్పుడు బాలకుమారి చాడ్పునన్॥ ౩౨ ॥ (వ) మఱియు నాహితాగ్నుల ప్రతిగృహంబులందు నక్షతజ్యోతిర్మైన యాహవనీయంబు శాస్త్రోక్త ప్రకారంబునయథాయోగంబుగాఁ బఠితస్వరంబులుగల యధ్వర్యుప్రభృతిబుత్విగ్వరులచేతఁ బ్రవోవాజాద్యగ్నిసమింధనీబుక్కులనుబఠించి కృతగురుదురితౌఘవిధ్వంసనం బగునట్లు దేవతోద్దేశంబునఁ దత్తంబైనహవిశ్శేషంబాస్వాదితంబయ్యెమఱియుఁ బ్రక్రాంతజపకర్ములైన తపస్విజనంబుల యోష్ఠప్రభవంబులైన యపూపధ్మానీయవర్ణంబులచేత నావృతంబై పదంపడినిరోష్ఠ్యవర్ణంబులచేత దర్శనీయంబగుటం జేసియుద్గతాంశురదనంబైన ముఖంబుప్రతిక్షణంబునందును ఘటిత విఘటితంబైన సుందరముక్తాఫలకోశసామ్యంబు నధిగమించె మఱియును॥ (గీ) వజ్రిదిశయందు నవహేమ, వర్ణభాను । దీప్తిపుంజంబు జలధి భే,దించి వచ్చు । కృతజగద్దాహసంరంభ,వితతమైన । బాడబానలశిఖ భంగిఁ, జూడనయ్యె॥ ౩౩ ॥ (సీ) ఘనరజ్జుసంకాశ, కరములఁ గుంభంబు మా-

డిక్క-సమాకృష్య్య,మాణుఁడగుచుఁ । కృతచంచలవిహంగ, వితతశబ్ద
ములైన యాశలచేజల, రాశి నడుమ । నుండిదివాకరుం, డుత్తారితుం
డయ్యె రమణీయముగఁదోయ,రాశిలోన । నిశ యంతమగ్నుఁడై,నిలి
చియుండుటఁజేసి యార్వాగ్నికీలల, నధికతప్తుఁ॥ (గీ) డయ్యెఁ గాఁ
బోలుఁ గాకున్న, నంబువులను । వెడలి చనుదెంచి నప్పుడు, వితతవ
హ్ని । కలితఖదిరకాష్ఠాంగార,గౌరగాత్ర । మెత్తెఱంగునఁ గలిగె
ది,నేశ్వరునకు॥ ౩౪ ॥ (గీ) క్షణముపయి నున్నరవినవ,కరచయము
లఁ । బ్రాక్కు-ధర మొక్కటియె కాదు,బంధుజీవ । కుసుమకృతశే
ఖరముఁ దాల్చి,యొసఁగుటరయఁ । దరణి రుచిచేతనట్లయ్యె,ధరము
లెల్ల॥ ౩౫ ॥ (చ) అలయుక బాలసూర్యుఁ డుద,యాద్రిశిఖాంగణ
మందునాడుచుఁ । జెలువుగఁ జారుపద్మినుల,చే ససరోరుహావక్త్ర
హాసముఁ । గలుగఁగ వీక్షితుండగుచుఁ,గ్రమఖగధ్వనిఁ జేరఁ బిల్చి
న । ట్లలరు నభోంకమందునిహి,తాగ్రకరుండయి యొప్పెలీలతోఁ॥
౩౬ ॥ (చ) పరువడి భానురాజుదయ,పర్వతపీఠమునందొకింతసే ।
పరుడుగనుండి భూతలము, నందటుపాదము లుంచి సజ్జనో । త్క
రరచితప్రణామములు, గైకొని వారిబహూకరించి చె । చ్చెర భువ
నంబుఁజూచుటకుఁ, జెల్వుగనుత్థితుఁడయ్యె నయ్యెడఁ॥ ౩౭ ॥ (వ)
మఱియునదులు బాలాతపచ్ఛురితంబులగుటంజేసి పరిపక్వసురాభంబై
యుభయతీర నిరుద్ధంబైన సలిలంబును సూర్యకిరణ సాయకదళితఘనతి
మిరదిశాగజఘటాశోణితంబునుం బోలెవహించిప్రకాశించె గవాక్షవి
వరంబుల గృహాభ్యంతరంబులు ప్రవేశించిన తరుణ తరణికిరణంబులు
ప్రాతఃకాలంబునఁగాంతల బరిత్యజించి యిండ్లకుంబోవఁ దలంచినపు
రుషులయందుఁ గుపితుండైమన్మథుండు ప్రయోగించిన వహ్నిసంతప్త
నారాచంబులుం బోలెవెలుంగుచుండె మఱియు రాత్రియందు యువ

తులచేతఁ బీతమై రేయురిక్తంబైన కాంచనపాత్రంబు ప్రాతఃకాలంబున గోరోచనారుణంబైన భానుతేజంబున సంక్రాంతాభ్యంతరం బగుచునిప్పటికినిదొల్లింటి చందంబున మద్యపూర్ణంబైన దానిపోలికఁ బ్రకాశించె మఱియును॥ (చ) నలువుగ రాత్రియందు శయనంబున నించిన శుభ్రకాంతిసం । కలితప్రియోత్తరీయ మది, కంజసఖోస్రవిమిశ్రమౌటచేఁ । బలుమరు రక్తవర్ణమయి,భాసిలుచుండఁగ నాత్మచేలమం । చెలమిభ్రమించి కైకొనిన, యింతినిగన్గొనినవ్వి రంగనల్॥ ౩౮॥ (చ) వరరజతాద్రిభంగిఁ జెలువంబగుసౌధము రాత్రిచంద్రికా । స్ఫురితమునై లసత్స్ఫటిక,సుందరరోచుల నొప్పియుండి సు । స్థిరమృదుభాస్కరాంశువుల, చే నరుణీకృతమై దినంబు నం । దఱుచుగఁ జాజుఁ బూసినవి,ధంబునఁ జూడఁగనయ్యె హృద్యమై॥ ౩౯ ॥ (సీ) నాయకుండొకరుఁడు, నలినాక్షి సరసనఖక్షతాంతరలగ్న,కచవిమోచ । నము సేయుచుండఁ గ, స్వనసీత్కృతులచేత నావిష్కృతములైన, యుచ్ఛదంత । ములయందు నటుప్రతి,ఫలితంబులైన నూతనభానుకరములు, వినుతభంగి । ఘనపద్మరాగాను,కారంబు గావించె రమణాంగసంగసం,క్రామితంబు॥ (గీ) కోకనదకాంతియైన కుం,కుమముచేత । గనకనికషోపలస్థరే,ఖయును బోలెఁ । గడు లలితమైన యువతుల, గాత్రమెండ । యందు లబ్ధవర్ణోత్కర్ష,మై వెలింగె ॥ ౪౦ ॥ (గీ) జలజవనకాంతమాలోక,శక్తిబీజ । మైన కరలోచనసహస్ర, మధిగమించె । పరఁగ నభ్రాంతవృత్తియా, హరిహరిక్రియ । నఖిలబాధకవృత్రసం,హారి యయ్యె॥ ౪౧ ॥ (చ) ఇరులనడంపఁ బూనియుద,యించినసూర్యునిచేత దర్శనీ । యరుచిరతారకానికర,మంతయు వేగనపాస్తమయ్యెఁ బో । యరివధకాంక్షియౌ జనున,కర్థిఁ దబాశ్రయణాత్తలక్ష్మిలై । వరలెడు వార లందఱు వి,పక్షులుగా రెతలం

చిమాడఁగ౯॥ ౪౨ ॥ (గీ) ఉష్ణకరుఁడు ప్రోల, నున్నచంద్రాంశు క । గౌరరజతభిత్తి, కటకమందు । సంక్రమింపుచుండ, శైలగుహాంతర । తమమునెల్ల నణఁచెఁ, దత్క్షణంబ॥ ౪౩ ॥ (గీ) భానురుచులునిండ్ల, బయల నుండి యుసద । నాంతరస్థ తిమిర, మణఁచివైచె । నదిజిగీషురుచి క, నల్ప తేజమునని । సర్గమఖిలరిపులఁ, జంపుటరయ॥ ౪౪ ॥ (వ) మఱియు నొకండుతోలుతఁ బదభ్రష్టుండై పదంపడిలబ్ధపదుండై పూర్వబద్ధులైనస్వబంధువులఁ దానె కారాగారకవాటంబు ఘాటించి విడిపించుకైవడి సూర్యుండుతన యభివృద్ధికొఱకు స్వకీయంబైనధామంబునొంది యతిమాత్రరసలౌల్యంబువలనఁ గమలంబునందుఁ జిరబంధనంబు ప్రాపించిన షట్పదంబులకు సత్వరుండై దళకవాటదళనంబుఁజేసి బంధమోక్షంబు గావించె మఱియును ॥ (సీ) సప్తాశ్వుఁడప్పుడు, సమకాలమునఁదుల్యసంఖ్యాంశువులచేత, సరిసహస్ర । సంఖ్యాతదళముల, సమ్మదంబున భేదమొనరించి షట్పద,ధ్వనులచేత । సత్కృతయగుదాని, జలరుహగర్భగృహంబున వసియించి, యులరుదాని । లక్ష్మి నాదరమున, లక్షించినట్లుండెఁ బ్రత్యూషమునరాగ,వంతుఁడగుచు॥ (గీ) భానుఁడు కరాగ్రముల సీత,భాను నదయుఁ । డగుచుఁబీడించి ఘనసిస్రుతాంబుశుభ్ర । కాంతినిర్యాస మంబుజా,భ్యంతరముల । నిలిపినట్లుండె స్నేహంబు,వలన నపుడు॥ ౪౫ (గీ) విశదితాశేషలోకుండు, దశశతోస్ర । గాత్రుఁడగుహేళి రెండవ,కన్నుపోలె । వికసనం బొందుచుండ ద్యో, వీథివిగళి । తాంశుసితకరత నువుచే, వ్యంగితైక । నయనమైనట్లు చూపట్టెనయనములకు॥౪౬ ॥ (చ) కుముద వనంబు మోడ్చెనవ,కోమలమయ్యె సరోజషండము౯। బ్రమదము వీడెఁగౌశుకము, గ్రాలెముదంబునఁ జక్ర మబ్జినీ । రమణుఁడుమీఱెఁజందురుని, రమ్యతరద్యుతి జాఱె సుప్తదై । వము౯విధ ప్ర

కారములఁ, బ్రాణులకిచ్చుఁదదాచ్ఛ్య నైచ్యముల్॥ ౪౭ ॥ (ఉ) చం
డకరుండు దిక్పతిని,సామియుఁబోలె క్షణంబు బ్రోష్యుఁడై । యుండి
యుఁబూర్వమార్గమున, నొయ్యననింటికి రాఁగఁజూచి యం । దుం
డఁగలేకభీతిగొని, యొప్పఱిజారుఁడుపోలెఁ జంద్రుఁడుం । గండుదొ
ఱంగిపాఱెనటు,గ్రిక్కునఁబశ్చిమమార్గగామియై॥ ౪౮ ॥ (వ) మ
ఱియు నఖిలతారాలోకంబు విలయంబు నొందించి సర్వాతిశాయిమ
హిముండును ధృతసానురాగలక్ష్మియునైన సూర్యుండు విష్ణుండునుం
బోలె రాత్రికల్పావసానంబున గగనమహార్ణవంబు నధిష్ఠించి యుండె
మఱియుఁగృతాఖిలలోకప్రబోధుండు నవధూతాంధకారోదయుండు
నైనసూర్యుండు మహాగుణగరిష్ఠుండయ్యెను వినాశితకుముద తారకా
లక్ష్మియుఁ గృతకామివియోగుండు నయ్యెను బహుతర గుణదర్శనం
బువలన లోకాంగీకృతస్వల్పదోషుం డగుటం జేసి కృతాఘుఁడైనటు
సుప్రభాతుం డగుం గాక యని యాశీర్వదించిరి ॥ (చ) ఇనుఁ డుద
యించు నంతట మ,హేంభరథాశ్వనిషాది మేదినీం । ద్రనికర మచ్యు
తాలయము, ద్వారము మోఁలఁ బ్రయాణకాలయో । గ్యనిరుపమా
నవేషరచ,నాధుఁ మొకించుక సేవఁజాగొన । చిఁన హరిరాక గో
రుచు వి,శేషమతిఁ గనుపట్టె నంతలోఁ॥ ౪౯ ॥ (వ) సర్వాలం
కారభూషితుండై కృష్ణుండు॥ (గీ) కాంచనోజ్జ్వలరుచియు స్వ,ఛ
ము సుపత్ర । మధికజవజితనాగంబు,నైనతార్క్ష్యుఁ । మెక్కె మింట
నుబోలె మ,హీతలంబు । నందనుత్సాతసుఖమాగఁ,మందుఁజనియె॥
౫౦ ॥ (సీ) శ్రీశ్రితవత్సు లం,చితకరస్థితచక్రకలితులు ద్విజరాజ,కాం
తు లరయ । సత్యానురక్తులు,సాంద్రనరకజిష్ణులగు భూపతులు వి
న,యాదిసుగుణ । ములచేత హరిఁ గూడి,పొలుపొంద నరిగిరి రమణీ
యశుచిసతా,రములు ముకుళి । తములగు పటమంట,పములచేఁ దు

లకుముదాకరంబులచేత,నంచితముగ ॥ (గీ) బరఁగ నుపలక్షితంబు
యి, విరహవేద । నాతిపరితప్తనారీక,మై కుముద్వ । తుల ప్రభా
తంబు యదుసైన్య,ముల ఘనప్ర । యాణమన్యోన్యసదృశమై, యల
రె నపుడు॥ ౫౧ ॥ (ఉ) ఉన్నమితాంగమౌట రభ,సోద్ధతి మింటికి
నుద్గమించున । ట్లున్న మహామహీధరము,నొప్పున నొప్పగు సామజం
బుబళ్ । మన్నన స్వానమత్స్వదస,మర్పిత పాదుని యంత్రవశ్యునిన్ ।
బన్నుగ నాత్మమస్తకము,పైఁ దగఁ జేయఁగొనెన్ ప్రియంబునన్॥ ౫౨॥
(వ) మఱియుఁ బాణితలాంగసంఘట్టనపరిత్యాజితోద్వేగం బగుటం
జేసి ప్రకాశమానశరీరంబులగు జాత్యశ్వంబుల నాశ్వికులు సందర్శ
నలాఘవోత్పతనకములై పల్యాణకోట్యవలగ్న ముఖరజ్జు సహితైక
హస్తులగుచు నారోహించి రుపరిభాగస్థితుండైన నిషాది దూరపథం
బు వోవుటకు శీఘ్రంబున నెంతలోన దూరమార్గగమనోపయుక్తం
బైన యాసనవిశేషంబు రచింపకుండె నంతలోనఁ దీవ్రంబున లేచి
దుస్సహవేగంబు లగుచుఁ గరభంబులు విశృంఖలత్వంబునం బరువెత్తె
సుఖగమనాకాంక్షియు సుసారథియునైన యొక్క రథి గండోజ్జ్వల
యు నుజ్జ్వలన్నాభిచక్రప్రత్యగ్రోదర శ్రీవిరాజితయు నవిధురయునై
న శకటిని యువతిం బోలె సన్నద్ధంబు గావించె శీఘ్రంబున లేచి
పోవం గమకించు నట్టి రవణంబు పురోభాగంబున బలాత్కారంబు
గా నిగృహీతంబై భారయుక్తయంత్రకంబు నిక్షిప్యమాణం బగు
చుండ నత్యంతభారంబున నధోద్గారిస్వజగ్ధపిచుమందాగ్రగ్రాసంబు
న విషమస్వరం బగుచు నిజనామంబు సార్థకంబు గావించె॥ (మ)
అనువొంద న్మృగుదాత్రిటిచేతను ధృతం, బయ్యు న్విషాణద్వయిన్ ।
దనుఁ గంపింపఁగఁ జేయుచు న్వెస సశూత్కారానుకంప్రత్రికంబు
న్గు మోత్రియం గడు దుర్బలోక్షము జనం,బుల్పృష్ఠభాగంబు మీఁ।

దనిడఁ గోణి భరింప దమ్యోఁ గడుఁ జి,త్రస్ఫూర్తిఁ శోభిల్లఁగన్॥
౫౩ ॥ (మ) వివిధావిష్కృతసామజస్వరసము, ద్వేలంబు సాహస్రి
మా । గణవరిష్ఠంబు మహోదురధ్యయనముఁ, గాంధర్వ భూయిష్ఠ
తా । తివిలోక్యం బతులప్రభావ మగుచుఁ, దెల్యొందు సేనామ
హా । ణవ మొప్పెఁ బటుసామవేదసమతం, బ్రాపించె,దుష్పార
మై॥ ౫౪ ॥ (మ) ప్రతినాగేంద్రముతోడ యుద్ధ మొనరిం,పం బో
వు నాగేంద్రము । ద్గతకుంభాంకుశముఁ ద్యజించి నిశితా, గ్రింబైన
యన్యాంకుశం । బతివేగంబునఁ దాల్చి యంత్ర వరుచే, నాగావ
ము ల్మీఁటఁగా । నతికష్టంబుగ నిల్చెఁ గంపితశిరం,బై యూర్ధ్వఁ దం
తాగ్రమై॥ ౫౫ ॥ (మ) జలజాతాత్మప్రయాణవేళ విలస,త్సమ్యా
ఘఁ దుచ్ఛృంఖలో । జ్జ్వలశంఖాదికనాదమైన పటహ,స్వానంబుగం
భీరమై । దళితాశాతలమై మహీభృదురుస,త్వశ్రేణులఁ బల్విడిన్।
జలితస్వాంతులఁ జేసె సర్వజలధు,ల్సంక్షోభముం బొందఁగన్॥౫౬॥
(చ) గురుతరదిక్చయంబునకుఁ, గుంకుమచూర్ణవిలేపనద్యుతిన్ । బ
రువడినిచ్చుచుఁ స్ఫురిత,భాస్కర శోభయుఁ గల్గి ముద్గభు । క్ష్వర
ఖురఘాత రైవతక,పర్వతప్రాంతసువర్ణభూములన్ । వరుస జనించి
నట్టిపృథు,పాంసుచయం బెగసెన్ ఖవీధికిన్॥ ౫౭ ॥ (గీ) లలితగం
భీరరథమండ,లస్వనములఁ । దాదృశంబైన కరిబృంహి,తముదిరస్క-।
రింపఁబడియె నారెంటిని, గ్రిందుపఱచె । నశ్వతార హేషాధ్వనుల
ధిక మగుచు॥ ౫౮ ॥ (గీ) పరఁగ నంతికాగతమ్మైన, కరణిఁ గూడఁ ।
జనఁ దలఁచె ఘూతస్పృణియయి, సస్పృణితిర్య । గురుశిరముదాల్చిచటు
లాగ్రి,కరము సాఁచి । కదియనేగె స్థూలోచ్చ్రయ,గతుల గజము॥
౫౯ ॥ (గీ) అవనినంటె యంటకయుండ, నడుగులిడుచుఁ । జారు
చామరయుతములై, సైన్యవాజు । లిప్పటికి సపక్షంబులై, యొసఁగు

చున్న । వనుచు నీక్షింపఁ బడుచుండె, నద్భుతముగ॥ ౬౦ ॥ (వ)
మఱియు సముత్క్షితబుజకంధరంబులును జంచలకర్ణచామరంబులునుస
మాకులఘుర్ఘురస్వరంబులునునైన యుష్ట్రంబులు విశాలంబైన మార్గం
బునుద్రుతచరణనిక్షేపంబు గలుగునట్లు తత్క్షణంబ చూర్ణీకృతంబుగాఁ
జేయుచుండ నిరుమె మార్గంబునందు సారథిచేతఁ ద్రాసార్థంబు కృతతా
రనాదంబుగలుగునట్లు శీఘ్రంబునఁ బ్రచోదితంబై వేసరయుక్తంబైన శ
కటంబు నిజచక్రధారోత్థితసాంద్రమహీపరాగచయాక్రాంతభయంబు
ననతిరయంబునం బోవుచుండెఁ గంచుకి భయంబున నగ్రభాగంబునం
బోవుచున్నవారగుటవలనఁ బరావర్తితముఖులైన సకలచమూచరపు
రుషులచేతక్షణంబు సమీక్షితముఖసరోజలైన యంతఃపురకాంతలుతు
రంగాధిరూఢలై తురంగవల్గనంబువలన నుల్లలితబృహత్తరకుచప్రచల
కూర్పాసకంబు గలుగునట్లు రయంబునం జనిరి ॥ (మ) అరయన్మంద
రఁ జక్రనేమిదళితం,బై వెంబడిన్ భూరికుం । జరపాదాక్రమితోన్న
తస్థలమునై, సంచారభగ్నోన్నతాం । తరశూన్యం బగునట్లుపూరిత
మహాశ్వా,ద్యన్నిమ్నభాగంబునై । ధరయొప్పెన్ హలభృత్సమీకృత
మహీ,స్థానంబుచందంబునన్॥ ౬౧ ॥ (చ) చెలఁగి యుశిక్షితంబగు
ట,చేఁబయికల్లెగయంగ దానిపై । నిలువఁగ లేక సాదియవ, నిం
బడఁబల్యయనంబు జాఱిభా । రలఘుతనొందిచెచ్చెర ను,రంబునవ్రే
లఁగఁబాఱు గుఱ్ఱముల్ । వలనుగఁజూచియచ్చటి జ,నంబిహిహీయని
నవ్విరత్తఱిన్॥ ౬౨ ॥ (సీ) సకలమహీభృద,స్ఖలితోరుయమునాది
తటినుల స్వమహో,త్కటముచేతఁ । గప్పుచుమూఁడుమా,ర్గంబు
లఁ నేగెఁదద్వాహిని బహువిధ, ధ్వనులు సెలఁగ । దంతావళోరు
శూ,త్కారభీతములైన కరభంబులు నియంత, కడురయమున ॥ (గీ)
వ్యగ్రుఁడైచేతి పగ్గంబు, వదలమీఁద । నుండఁ జాలక యవరోధ,

యువతులుర్విఁ । బడిన లఘుగతి భువి దాఁటి, పటురయమునఁ। బఱచి శకటసమూహంబు, విఱుఁగఁదన్నె॥ ౬౩ ॥ (గీ) అరయ స్రస్తాంగ సంధిగ, తాక్షు పాట । వంబగు రథంబుశకలిక్రృ,తంబు గాఁగఁ । ద క్షు వైద్యులచేతను, దక్షణంబ । గఱపె లంఘనపూర్వక,క్రమము దె లియ॥ ౬౪ ॥ (గీ) స్థాణు సంస క్తశకటంబు, సాంద్రభార । భంగ సంక్షోభ చారిత,భాండకలిత । మద్యవి ప్లావితోన్నత,మార్గ మగుచు। నుండశోకించె సార్థ వాహుండు చూచి॥ ౬౫ ॥ (చ) నిరుపమ భేరి కారవవి,నిందితభూరిగుహాముఖంబు భూ । ధరనిభ దంతి రాజవిజి,త స్ఫురితోపలముఁ ధ్వజాంకుశో । త్కరపరి వర్జితోచ్ఛలిత,కందళికా న్వితమైన శైలముఁ । గుఱుతుగ సైన్యము ల్వెనుక,కుంబనిచెం గడు దూరమాటచేఁ॥ ౬౬ ॥ (చ) ఘనవనదంతి రాజమద, గంధవహాధిక దుర్ధరంబులై । యనుపమరోషభంజితమ, హాతరుశాఖములై మదో త్కటం । బునఁ జరియించు దుష్టగజ, పుంజములఁ గడు నేర్పుతోని షా । దినిచయమధ్వమందోలఁగఁ, దీసివశీన్నడిపించె నుద్ధతిఁ॥౬౭॥ (సీ) ఘన వైజయంతికా,వనరాజి రమ్యముల్ శైలప్రతిచ్ఛంద,సామజ ములు । సతతవిసర్పిత,జనతా తరంగిణీశతములు నగు చమూ,తతుల చేత । బహుభూమి తలములు ప్రచ్ఛాదితము లయ్యెఁ జారుమృగీవి లో,చనసమాన । లలనావిలోక నం,బులఁజూచి కృష్ణసారంబులుఘ టికాద్వ,యంబు నచట॥ (గీ) వీఁకమృగనేత్రశంక చేఁ, బోకనిలిచి । యుండిపదపడి నానావి, ధోన్నతోరు । విభ్రమ వికారములు నిరూ, పించి తెలిసి । సంభ్రమంబునఁ గడువడిఁ,జనియె నపుడు॥ ౬౮ ॥ (గీ) హరులుసాదులచే దృఢ,కర గృహీత । కశములయి మెల్లమెల్లనఁ,గ ష్టతరము । గాఁగ నిమ్నభూములుడిగ్గి, వేగమడర । నుత్తరించెఖు రధ్వను, లుప్పతిల్ల॥ ౬౯ ॥ (శా) ఆరూఢుండయి వెనక్రవచ్చు జన

ముల్, వ్యాప్తిం బ్రతీక్షించు దో । స్సారోదంచిత సాదిచేత మిగు లన్, సంస్థాపితంబయ్యెఁదా । నేరంబుల్ బిచుమందపత్రములు భ క్షించెన్వడిం బోయి స । చ్చారిత్రంబును చాతుర్యముల్ జగతిలో,స ద్యఃఫలంబేకదా॥ ౭౦ ॥ (మ) హరిసైన్యంబు ప్రతాపదీపితములై, ప్రాప్త ప్రమోదంబులై । యిరుపార్శ్వంబులఁ గూడినప్రమతనుల్, హే లాగతిన్వచ్చు ని । ర్ఝరనానా వనిరాట్సమూహములచే, బహ్వాతప త్రాఢ్యమై । కరమర్థింగననయ్యెఁ జూడ్కులకు నేకచ్ఛత్ర మైనట్లు గాన్॥ ౭౧ ॥ (గీ) వెంటవచ్చుకరటి, ఘంటాధ్వనులు విని । యదరుచేత వ్యాకు,లాంగనులగు । సైన్యచరులు భార, సంచయంబుల తోడఁ। ద్రోవవిడిచి యొండు, త్రోవఁజనిరి॥ ౭౨ ॥ (వ) అప్పుడు స్తుతి పాఠకులు తేజస్వి వర్ణోజ్జ్వల వృత్తశాలియు సుప్రసాదియు న త్యక్తగోత్రసంవిదుండునగు మురారిగుణంబుల నధికరించి పద్యంబులఁ జదువుచుఁ బురోభాగంబునం జనుచుండిరి మఱియుఁ గల్పాంతక్షుభి తంబైనసముద్రంబు సలిలంబుచేత నిమజ్జితాశేష భూగోళంబై వేలాలం ఘనరూపమర్యాద నతిక్రమించెమాధవుండు ప్రచలితుండయ్యెనపరిమి తసైన్యంబులచేత నిశ్శేషంబుగా నాక్రాంతమహీతలుం డయ్యెనుగ్రా మాదికంబునుబరిత్యజింపుచు మర్యాదాపాలనంబుగావించె మఱియుఁ బటోలీపుష్పగుచ్ఛసచ్ఛాయ ముఖోపలక్షితలును వికసితవిపులబాణపు ష్పసమానలోచనలగు గ్రామ్యకాంతలు వల్లికాతిరోహిత గాత్రలగు టంజేసిచమూచరులచేత నలక్షితలైకృష్ణుండుగ్రామం బతిక్రమించునం దాఁకఁగంటకశాఖావరణోపరితనావకాశంబునందు విలోకింపుచుం డిరిమఱియుఁగోష్ఠ ప్రదేశంబులందు గోష్ఠీకృత మండలాకారోపవేశను లైశ్వేళాట్టహాససనినాద సహితంబగునట్లుగా శీఘ్రంబున లేచికాపిశా యనపానేచ్ఛులైనిజనామ సంకీర్తనప్రవర్తితచిత్తులైన ఘోషజనుల వి

లోకింపుచుం జనియె నంత॥ (సీ) అరయ నేకాంత మా,ర్గ్యంబున న
జ్ఞానవిభ్రమంబులు నతి,విస్మృతములు । సులలితాలస పక్ష్మములును
సకృద్దర్శనంబున నతికృతా,ర్థంబు లయ్యె । నకులులచేఁ గృష్ణ,సటు
సారెసారెకు వీక్షింపుచునువల్లి,వీజనంబు । తనివి గొందకయుండెఁ,
దమవామపాద సంసక్తవత్సములవా,త్సల్య గరిమ ॥ (గీ) జిహ్వతో
మూరుకొనుగో వి,శేషములను । జారుదోహన పాత్రను,జానుయు
గ్మ । మధ్యమందిడిక్షీర సం,పాతరవము । సెలఁగఁ బితికెడు జను
లవీ,క్షించెవిభుఁడు ॥ ౭౩ ॥ (చ) పరఁగనిదాన హస్తుఁడయి,పా
ల్పితుకంజను డెంచుదోగ్ధముం । దరవెస బాలు ద్రావుటకుఁ, దప్పక
వచ్చెడు లేఁతదూడ న । త్తఱిఁగని హుంకరింపుచు ము,దంబున నా
వులలోననుండి సు । స్థిరముగ దూడపాలికరు, డెంచుపసింగ నెఁగృ
ష్ణుఁడయ్యెడన్॥ ౭౪ ॥ (చ) చిలుకలు ప్రాలఁదోలుటకుఁ, జెచ్చెర
నేగెడు నంతలో మృగం । బులునొకవంక సస్యముల, మోసులుమే
యఁగవానిఁ దోలుచున్ । బలుమఱు నక్కడిక్కడికి,వచ్చుచుఁ బోవు
చుఁ గూఁకలేయుచున్ । గలయఁగ జుట్టునుం దిరుగు, కాంతలఁ గ
న్గొనె శౌరినవ్వుచున్॥ ౭౫ ॥ (చ) చిరగతిశాలిరక్షణము, సేయు
మృగాక్షులగీతనాదము । ల్సరసత నాలకించి ఘన,సమ్మద పూరిత
చేతనంబులై । పరువడి నిల్చిమేఁతలకుఁ,బాసి నిమీలితలోచనంబులై।
కరమరుదారఁ జొక్కెడుమృ,గంబులఁ జూచె రమేశుఁ డయ్యెడన్ ॥
౭౬ ॥ (మ) అతులానూప సమీపమందు ఘనహే,లాంచచ్చలద్వ్యోషి
తాం । చితపాదారుణ పంకజస్ఖలితమం,జీరాతిమాధుర్యనా । దతి
రస్కారి మరాళికామధుకరీ, ధ్వానంబుశ్రీనాథుఁడా । శ్రితమందా
రుని మానసంబునుహరిం,చెన్ గణ్యమార్గంబులన్ ॥ ౭౭ ॥ (గీ)
హరియుదవ్వులఁ జనుచుండ, నప్పుడుచ్చ । గతమునస్ఖలితంబును, గొ

రవంబు । నైన సేనాపరాగంబు, నవనిభృత్తు । లటుశిరంబులఁదా
ల్చిరి, యాజ్ఞయట్ల ॥ ౭౮ ॥ (గీ) జనముకుబ్జనగంబుల, సమపథము
న । నెక్కుహరిసేనయు మహామ, హీధ్రములను । సుగమ పథముల
యట్లుబ, ల్సుఖతరముగఁ । బెక్కుతోవల నెక్కెన, భీతమగుచు ॥ ౭౯ ॥
(సీ) గంధగజము లున్న, ఖంబులై దంతాగ్ర ఘట్టితాభ్రంబులు, గలు
గు నట్లు । కలితతిరశ్చీన, కటతట ప్లావితమదజలపరిపూర్త్యా, మాణిక
ణాఁ । బిలములు గలుగున, ట్లిలమి మహామహీ ధరములారోహించె,
మఱియు గండ । గళదంబుకళికమై, ఘనతుల్యకాంతిన్నై యలరు నా
గంబుచే, నఖిల జనులు ॥ (గీ) పథమునందు నిరోధింపఁ, బడిరిగాని ।
యధిక తరమైన యగముచే, నడ్డగింపఁ । బడక యుండిరి గావునఁ,
బథము నందు । నగము కన్నను నాగమ, త్యధిక మయ్యె ॥ ౮౦ ॥
(మ) కరులాత్మీయ కరప్రభగ్న బహుళ, త్క్ష్మాజంబులో దిక్కులన్ ।
గరమొప్ప న్నిజపృష్ఠ కేతన వనా, క్రాంతంబులో నట్లుగాఁ । జరణ
క్షేపణ పిండితాద్రివర పృష్ఠక్ష్మాప్రదేశంబులన్ । స్థిరకాయా చల
దుర్గమంబులుగఁ జే, సె న్భూరి సత్త్వంబునన్ ॥ ౮౧ ॥ (క) హరి
గిరులనధిష్ఠించిన । కరులనుపత్యకలనుండి, ఘన ప్రతికూల । స్ఫురద
నిలాఘాతంబునఁ । బరువడిఁ బైకెగయు శిలల, భంగిన్ గాంచెన్ ॥
౮౨ ॥ (మ) అను వొందన్ గుధరాధిరోహణ సదా, భ్యాసంబుచే
నుద్ధుర । స్తనశైలయామలకీ వనాంతరముల, న్సంచారము ల్సల్పునా ।
తన హేలాంచిత విభ్రమాత్ములఁ గిరా, తస్త్రీల వీక్షించె న । వ్వన
జాతుండు తదీయ విభ్రమములన్, వాక్రుచ్చి వర్ణింపుచున్ ॥ ౮౩ ॥
(గీ) గణుతిసేయక నేత్రము, ల్క్షణమువిచ్చి । మరలనిద్రింపఁదలచు కే, సరి
సమీప । సరణిఁజనుసైన్యములఁజూచి, వెఱవకవని । సార్థకముఁజేసె
మృగరాజశబ్దమపుడు ॥ ౮౪ ॥ (గీ) హస్తిచూర్ణితోపలమార్గ, య

దుబలంబు । ధ్వజసముచ్ఛేద నిర్ఘాత,తరులుజనస । మూహరుద్ధన
దీవేగ,ములును నగుచు । దారికెదురైన గిరులన్ని,దాఁటి చనియె ॥
౮౫ ॥ (గీ) కరికట విఘట్టనంబునఁ, దరువులూఁగ । గడ్డములభం
గిఁగొమ్మలఁ,గ్రాలు పెరల । సిరవుకొనియున్న సరఘుల, నెగయఁ
జోఁప । నవియుఝుమ్మని మ్రోయుచు,నరిగె నపుడు॥ ౮౬ ॥ (గీ)
ఉపచితనగంబు తొల్లింటి,యొడలిభంగి । సామజాంతకు చేతనా,శం
బునొంద । నొండు తనువును బోలె వే,ఱొండు తపువు । ఋణము
లొఁగవులాత్మల, కరణిఁజేరె॥ ౮౭ ॥ (గీ) హరిబలము లొక్కచో
టఁబ్రబ,హ్వంబు లొకట । నద్ధతములు ప్రకాశంబు, లొకటగహ్వ ।
రంబులొకటనపేత సా,మ్యంబులొకట । గురువు లైనను లంఘించె,
గిరులనపుడు ॥ ౮౮ ॥ (వ) మఱియు నమ్ముకుందుం డపథంబులైన
నుసమంతతవ్యాప్త సర్వపథీనంబైననిజసైన్యంబు చేతసలిలంబు చేతయు
గపదఖిలసేనా ప్రవేశంబు వలనఁ బర్యాక్రాంతాత్యున్నతతీరంబులైన
నదుల నప్రతీపనామంబు గలవానిఁగాఁ జేసెమఱియు ॥ (గీ) దంతు
లుజలంబులోఁ జొచ్చ, నంతలోన । వాజులు ఖురోద్ధితోరుదు,ర్వార
వాత । రయవికీర్ణ నీరంధ్రి భూ,రజము చేత । మంచిసలిలంబు బుర
దగా,వించెనపుడు॥ ౮౯ ॥ (చ) అరయఁగఁ గ్రీడసేయుటకు,నైఋత
ఘూర్ణితంబభూములై । యరుదుగ నాత్త సమ్మదము, లైకరతోలిత
భూరి శైవలాం । బరములునై మహేభములు, మానుగవార్ధిని జేరఁ
బోవుని । ర్భరజలరాశి పత్నులకుఁ,బంకముగల్గఁగఁ జేసెనత్తఱిన్ ॥
౯౦ ॥ (మ) గుములై భూరి విషాణకోటులదరు,ల్గొరాడి తన్మృత్తు
చేఁ । దమితోబల్విడిఁ బూర్వవాహినులునిం,డం బూడ్చితద్ధాత్రితో ।
సమముంజేసిగజంబులు న్నిజకట,ఘ్మోభృద్దళద్దాన నీ । రములన్ నూ
త్ననదుల్సృజించి భువిఁబా,ఱంజేసెఁ జిత్రంబుగన్॥ ౯౧ ॥ (గీ) కా

మినీముఖరుచిజిత, కమలములుమ । హాతపత్ర ప్రభాజిత, హంసము
లగు । నదులతీత శిలాసామ్య,నాగబలక । దంబముల చేత దూరీ కృ,
తంబులయ్యె ॥ ౯౨ ॥ (గీ) అనుపమానాంజనసవర్ణ, తనువులున్న ।
తములగు గజేంద్రములుసుధా,ధవళితోరు । విపులసౌధపురంబుల, వి
ప్రకృష్ట । దేశమును బొందె దీపిత,దిశములగుచు॥ ౯౩ ॥ (ఉ) ద్వా
రకఁ బాసివచ్చునెడఁ, దద్విరహంబు సహింపలేక సొం । పారఁగ
నప్పురీరమర,యంబునఁ గృష్ణుని ముంగలన్నుదం । బారఁగవచ్చినట్లల
రెనమ్మురవైరి నివాసముల్రహి । న్వారక సౌధశోభగల, భవ్యమనో
జ్ఞ పటాంబరంబులన్ ॥ ౯౪ ॥ (గీ) కరిఘటా ఘర్షణో ద్భూత,
గంధదాన । సలిల సంసిక్తఘనతరు, స్కంధ వాసి । మధుపములు
సైన్య దంతి వ, ష్మఁ ప్రమాణ । మనువుఁ జెప్పెస్స్వరవముల,
వనచరులకు ॥ ౯౫ ॥ (వ) మఱియునాయత కరిఘటా తిరస్కృ
తాట్టాలకంబైన యాచమూసందోహంబుమహోన్నత పటమంటప
జితోదగ్ర గృహంబులైన పట్టణంబుల నతిక్రమించి చనియెఁ జమూ
కదంబంబుచేత నూర్ధ్వ క్షిప్తం బగుటం జేసి సూర్య కిరణంబులచే
తఁ బ్రతప్తంబైన దాని [illegible] సమాహ్లాదక సౌగంధిక మారుత
కంపిత యమునాజలంబునందు మహీపరాగంబు పురోభాగంబునం
బడియె ॥ (గీ) ఖరకరునిపుత్రి యయ్యును, గాలు చెలియ । ల
య్యును విసీల యయ్యు శీ,తాఖిలజన । జీవనామల జలముల, చేత
యమున । సకలపాపంబులు హరింప, శక్తయయ్యె॥ ౯౬॥ (సీ) మి
హికాఘసంకాశ, మేఘంబు లార్ద్రమహానీలతటుల చం,దానఁగృష్ణ ।
వర్ణ కాళిందీప్ర,వాహ జలముద్రావితన్నీల జలరంజి,తంబులగుచు । నా
తుణంబునవిభి,న్నాంజన వర్ణత నధిగమించినభంగి,నలరెమఱియు। స
రగనిర్వంకలఁ, జలదరిత్రములచేఁబదములచేఁ బోలె,బంధురముగ॥(గీ)

నడుచుసువిశాలనౌసాధ,నములచేత । రయభవభ్రాంతి చేతనే,త్ర
ములుమూయు । నంగనలచేత నాలింగి, తాంగు లగుచు । జనముల
య్యేఱు దాఁటిరి, సంభ్రమమున॥ ౯౭ ॥ (వ) మఱియు గంగానదిసా
గరంబునుంబూరించెనని వేదప్రమాణంబె కాని ప్రత్యక్షంబుగాదు య
మునానదియె నిజజలంబుచేతసముద్రంబునుంబూరించె నట్లుగాదేనిగం
గాసలిలంబుపగిది సముద్రోదకంబు శుద్ధస్ఫటిక సంకాశంబై యుండు
నట్లుండకజలధిజలంబు గంగాసంబంధి జలప్రవాహత్రిగ్జితశంభుకంఠస
మానవర్ణంబై యుండుటవలన యమునచేతఁబూరింపం బడెననుటకు
సందియంబులేదు ॥ (గీ) మదగజేంద్రఁబులంసప్ర, మాణసలిల । మని
మొదలడిగ్గినిజమద, వనముచేత । నంతకంతకు మిక్కుటం,బైన యా
ము । నాంబువులనుత్తరించె న,త్యద్భుతముగ॥ ౯౮ ॥ (చ) అతుల
తమాలనీలసలి,లాయత భూరికళిందకన్య[illegible] । ద్యతబహు సాధనో
ర్మ్ములర,యంబునమేదిని నాక్రమింపనౌ । యిఱపడి వచ్చుతద్బలన,దీశ
రయోద్ధతినడ్డగించె ను । ద్ధతినటువేలమాడ్కి,నిత, తంబుగనవ్వలనిచ్చె
మార్గముఁ॥ ౯౯ ॥ (గీ) అధికదుస్తరమైన ప,ద్మాప్తసుతను । ఘన
ప్రతిజ్ఞనుబోలె వే,గమున దాఁటి । యుక్షములు శృంగ లేఖితా,త్యురు
తటములు । గలుగునటుమోర లెత్తిరం,కెలునిగుడ్చె ॥ ౧౦౦ ॥ (వ)
మఱియు స్పష్టధ్వానంబుగలుగునట్లు చలద్ఘోణోపలక్షితోర్ధ్వముఖంబు
లునున్నమిత కర్ణంబులు గలుగునట్లూర్ధ్వ ప్రసారితనిశ్చల కంధరంబు
లైనహయంబులు పురోభాగంబునఁ దటదత్త లోచనంబులై ప్రసారిత
విక్షిప్తపాదులుగలుగునట్లు నమ్మహానదినుత్తరించె నుత్తరించు యాదవ
భూపాలసైన్యంబులచేత సీమంతీ క్రియమాణ మహిష విషాణ మేచక
ప్రభయుసిందూరిత గజశేఖరాన్వితయునైన యమ్మహానది ధరిత్రికా
యతవేణియుంబోలెఁ బ్రకాశించె మఱియుఁ గొందఱుజనంబులు నా

వ్యంబైనజలంబున ప్రతిహత శీఘ్రగమనంబులునను జ్ఝితదైర్ఘ్యంబులున
పాకృతమహోన్నత గురుతరతరంగంబులగుటంజేసియపర తరంగం
బులుంబోలెనుపస్థితంబులైన బాహువులచేతను త్తరించిరి మఱియుఁబ్రి
యవల్లభుండగుకృష్ణుని వరూధినిమహోక్ష శృంగాఘాత విదళితమహా
కూలయునుగ్భూత మదవిషాణి గురుచరణా కృష్టజలగ్రాహయు బృ
హద్రథవ్యాకులిత పుష్కరయునైన యమునానది నప్పుడు త్తరించి సు
ఖంబుగాఁజనియెఁ దదనంతరంబ ॥ (సీ) కడువేడ్క ద్వారక, విడిచిన
దాదిగాహరినిజసైన్య స,మన్వితముగ । నిచ్చోట విడిసెనేఁ,డిచ్చోటు
వెలువడెనననిదినదిన వా,ర్త,లరయుచున్న । వాఁడు గావున మహీ,వ
రుఁడు ధర్మసుతుండు కమలలోచనుఁ డట్లు, యమున దాఁటి । వచ్చుచు
న్నాఁడను,భవ్యవా,ర్తను వినిసంలబ్ధసాంద్రహ,ర్షంబువలన॥ (గీ) వర్ధి
త శరీరుఁడైతన, వారినెల్ల । నాక్షణమె పిల్వనంపించి, యనిలనంద ।
నార్జునాదిసహోదరు లనుగమింప । నెమరుగా వచ్చెమంత్రులు,హి
తులుగొలువ॥ ౧౦౧ ॥ (వ) మఱియుఁగృష్ణాగమనసంతోషప్రవృత్త
కౌరవసేనాతూర్య ఘోషబధిరీకృత కర్ణేంద్రియంబైన శ్రోతృ జనంబు
నకుఁ గథకులచేత స్పష్టాలాపముల యందుఁ బ్రకాంతాభిధేయ శే
షం బుపరతవాద్యఘోషంబైన యనంతరంబ హస్తసంకేతంబుచేత
సంపాదితం బయ్యె శీఘ్రపరివర్తిత కనకచక్రనేములగుటంజేసి వే
గవన్మారుతాకంపితపరస్పరోపమమహీరేణుకేతనవసనంబులైనరాజ
సంబంధి రథంబు లంతటఁ బాదమాత్రంబైన యవకాశంబు లేకుండనిం
డె॥ (చ) హరిఖురఘట్టితావనులు, దంచిత పాణితలాభిఘాతభా ।
స్వరపణవాఖ్య వాద్యముల,భంగిద్రుతంబుగ మ్రోసె వెంబడిన్। ఖర
మురువారివాహ పటు, గర్జితవారణ నాదహృష్ట వి । స్ఫురితకలా
పబర్హిణలటు, ముంగల నృత్యముఁ జేసె న త్తఱిన్ ॥ ౧౦౨ ॥ (చ)

వనరుహనేత్రు సైన్యములు , పాండవసైన్యములు న్పరస్పరం । బను
పమమిత్రభావమున , నైక్యమునొంది చరింపుచుండఁగాఁ । బనిఁబడి
గుంపులై యుభయ, పక్షగజంబులొకింతసేపుచ । య్యనఁ గలహం
బొనర్చెను మ, దాంధులకుం గలవే వివేకముల్॥ ౧౦౩ ॥ (ఉ) అ
వ్వలధర్మపుత్రుఁడు మ, హారథమెక్కి మనోజ్ఞమూర్తియై । దవ్వుల
వచ్చు కృష్ణుఁగని , తానురథంబటు డిగ్గునంతలో । నవ్వుచు నమ్మహా
త్ముఁడు ఘ, నంబుగ రాజనుగౌరవంబు లో । నివ్వటిలంగఁ దానె క
డు, నేపున డిగ్గెరథంబు మున్నుగన్॥ ౧౦౪ ॥ (తరల) అపుడుశౌ
రిపురాణ పూరుషుఁ, డగ్రవంద్యుఁడు సర్వవి । ష్టపనమస్కృతుఁ డ
య్యుగౌరవ, సంభృతాత్మకుఁడై రహి । న్విపులకుం బడిమేనయత్తకు,
బిడ్డఁడౌయమ సూతికి । న్విపుల హారము భూమిసోఁకఁగ , వేడ్క
ప్రమొక్కె రయంబునన్॥ ౧౦౫ ॥ (గీ) మహితమకుటాంశు రంజిత,
క్ష్మాతలంబు । హరిశిరము సోఁకు నంతలో, యమసుతుండు । క్రమ
మపేక్షింప కటువంగి, కడురయమునఁ । బ్రతిభుజపంజరమునఁ బ ,
రిగ్రహించె॥ ౧౦౬ ॥ (గీ) గురుకవాట విస్తీర్ణమౌ, హరియురం
బు । యమసుత తనూరమందప, ర్యాప్త మయ్యె । నైనదీర్ఘదో
ర్యుగమున, నంచితముగ ! గాఢతరముగ రయమునఁ, గౌఁగిలించె॥
౧౦౭ ॥ (గీ) నాభికమలంబు విడిచి క్ర, న్ననురంబు । నందు ని
త్యంబు వసియించు, నట్టిలక్ష్మి । పృథివిపతినిర్దయాశ్లేష, పీడనము
న । నచటనుండక హరిముఖ, మాశ్రయించె॥ ౧౦౮ ॥ (చ) బలి
నటుగట్టువేళ ఛల , వామనుఁడై ప్రతిపత్తిసేయుచో । వలనుగనత్త
ఱి న్వినయ, వామనుఁడైన హరిన్యుధిష్ఠిరుం । డలయక బాహువీర్యవి
జి, తామరభూజ సుమంబుచేతను । జ్వలతరకీర్తిచే బలె ను,వాసి
తశీర్షమునందు మూర్కొనెన్॥ ౧౦౯ ॥ (సీ) వృష్ణివల్లభుఁడు

పాత్రి, గ్విశ్లేషితుండైన వాఁడైన నాశ్లేష, భవసుఖాను । భవసంతత్రో
ద్గత, పటులోమ కూపమై యలరు కౌంతేయుని, యంగ లతిక । వి
కసత్కదంబక , నికురుంబ చారుత్వమును బాయదవ్యాస, మ్మోద
మెసఁగ । ఘనవీర్యనిర్జిత , దనుజ సమూహుండు నతిహృష్టమాన
సుం, డఖిలలోక॥ (గీ) సంస్తవోచితుఁ డగుశౌరి, సమ్మద ప్ర । ఫు
ల్ల నేత్రుల వినయన, మ్రులసమీర । ణాత్మజాదుల ధర్మజు, ననుజు
లను య । థోచితంబుగ నానంద, యుతులఁజేసె॥ ౧౧౦ ॥ (వ)
అప్పుడు సమానతేజస్కులును శలాకతనులును విశాలవక్షుదీర్ఘ తర
బాహులునగు మహీపతులను మహీపతు లేక కాలంబునం గూడుకొని
కులిశక్షతంబుకంటె ముందున్నమహీధరంబులు మహీధరంబులంబోలెఁ
బరస్పరాలింగనంబులు గావించిరి మఱియును॥ (గీ) కరటికుంభసదృ
శ, కఠినేతరేతర । స్తన భరాతిదూర, దారితోద । రలును ఫుల్ల
గండ, ఫలకలునగు కౌర । వులును కుకురసతులు , గలసికొనిరి ॥
౧౧౧ ॥ (క) కరిణి హయరథ పదాతులు । పరువడి నొండొరులు
గలసి, బంధుర భంగి । స్మరమోత్సవమునఁ జనిర । క్కరీంద్రము
లు చనియెవారిఁ, గలయక యొంటిన్ ॥ ౧౧౨ ॥ (గీ) అరద
మెక్కఁడనుచు , నలధర్మజుఁడు వల్క । హరికిరీటి దత్త, హస్తుఁ
డగుచు । నరదమెక్కెఁ ధనద , హస్తావలంబిమై । యింద్రుఁ డంబు
దంబు, నెక్కినట్లు ॥ ౧౧౩ ॥ (వ) అప్పుడింద్ర ప్రస్థాభిముఖుండైచ
నుశ్రీకృష్ణునకు లోకేశ్వరుండగు ధర్మరాజు కరగృహీత ప్రతోదుండై
తొల్లి త్రిపురాభిముఖుండై రథంబెక్కి చనుశంకరునకు బ్రహ్మయుంబో
లె సారథ్యంబు గావించెమఱియును॥ (చ) హరితనుజాల రంధ్రకలి
తాబ్జలసత్కిరణోత్కరాకృతి । న్వలిప్రకీర్ణకం బపుడు, వారిధి
గంధవహుండు ఘూరిఫే । నరుచిర పుంజముంబలె ఘు, నంబుగమూ

రుతనందనుండు నా । సరసిజనేత్రుపార్శ్వమున, సమ్మద మొప్పఁ
గవిచె నత్తఱిన్॥ ౧౧౪ ॥ (చ) అలఘుతరోడు పాండురుచి, యా
టఁ గళింద సుతాప్రహదోపరి । స్థలగత హంసమండలము, చాడ్పున
నొప్పెడునాతపత్రము । న్బలరిపు నందనుండపుడు, పట్టెఁ దమాలసు
మాభవర్ణుఁడై । యలరు యదుప్రవీరునకు, నంచితభంగిముదం బె
లర్పఁగన్॥ ౧౧౫ ॥ (ఉ) మారుత పుత్రశక్రసుత, మధ్యమునం జె
లువారు చక్రిసాం । పారఁగ భాస్కరేతర గ్ర, హాంతరవాస సమా
జితంబునై । హారిరుచిస్ఫురద్ధురు ధు, రాభిధ మొందివెలుంగు పూ
ర్ణకం । జారివిధంబున న్వెలసె, నక్షులకుం గడువిందొనర్చుచున్॥
౧౧౬ ॥ (చ) యమనియమంబులున్ యతి న, యంబునయంబు జనా
ధినాథునిన్ । గ్రమమునఁ బద్మబాంధవుఁడు, గంధవహుండు జిగీషు
నింబలె । న్బ్రిమద మెలర్పమాధవుని, పార్శ్వములందును బృష్ఠభా
గమం । దమలిన భక్తిమైఁ జనిరి , యశ్వినుతుల్ రచితానుసారులై ॥
౧౧౭ ॥ (చ) అకపట సంభ్రమ ప్రకటి, తాధికభక్తులుభూరిసమ్మ
దా । త్మకులవినీత శిక్షకుల, మానుషచర్యులు పాండురాజ పు। త్ర
కులసురారిపైనవిత, థంబగు భక్తినొనర్చి రప్పుడా । ద్దికపడిశిష్య
వర్యులు ప , దేష్టపయింబలె నంచితంబుగన్॥ ౧౧౮ ॥ (వ) ఇట్లు
భయసైన్యంబులు గంగా యమునా ప్రవాహంబులుంబోలె నొండొం
టిం గూడుకొని యన్యోన్య మైత్రిం బ్రకటింపుచు నేకగ్రీవంబుగాఁ జనియె
నప్పుడు ప్రతినాదితాంబర విమానంబులు గలుగునట్లుగా మంగళదుం
దుభులు మ్రోసెనంత దనుజాంతకుండు యుధిష్ఠిరముఖావలోకనకౌతు
కాతిరేకంబున సర్వదేశంబులనుండిచనుదెంచిన మహీపతులసైన్యంబుల
చేతఁబురబాహ్యదేశంబులయందు నిర్మితంబులైనని కేతనంబులచేతను
వైరిసేనావరుధ్యమానంబై వైరిసేనావేష్ట్యమానంబైన దానిపోలికన్నా

ప్పుచున్నయింద్రప్రస్థపురంబు నవలోకించె మఱియుఁ బ్రతిశబ్ద పూరిత దిగంతరాళంబైన సేనాసముద్రంబు తుషారాచలగుహాముఖోన్ముఖసుర నదీప్రవాహంబు కరణిఁ బురద్వారంబుగదియనడిచె లోక సంరక్షణార్థంబున సకృద్గృహీతశరీరసంభవంబుగల యప్పురుషుండు ప్రవిభక్త ప్రత్యగ్రగోపురద్వారంబులు గల యప్పురంబు పంచేంద్రియ సమానులైన ధర్మనందనాదిపంచపాండవులతోఁ గూడఁ బ్రవేశించె మఱియును॥ (చ) హరనయనాగ్నిఁ గాఁగనిసు, మాత్రసముద్యుతిరూపసంపద । న్వఱలెడు పూరుషుల్మఱియు, వారకమున్నటు రాజయక్ష్మరో। గరహితపూర్ణచంద్రనిభ, కాంతియుతోజ్జ్వలవక్త్రసంపద । న్వరగెడు కామినుల్గలిగి, భాసిలునప్పురిఁ జొచ్చిరందఱున్ ॥ ౧౧౯ ॥ (చ) హరిపటహాదివాద్యనిన, దాభటుల న్విహితోపహూతులై । పురితరుణీమణుల్కుతుక, మున్దొరసేయఁగసద్మకృత్యము । ల్మఱచి మురారిఁజూచుటకు, మక్కువతోనటు వీధివీధికి । న్గరమరుదారవచ్చిరిము, ఖద్యుతివెన్నెలగాయుచుండఁగన్॥ ౧౨౦ ॥ (చ) మలయుచు వేడ్కనర్ధకృత, మండనులై కరరుద్ధనీవులై । గళితమనోజ్ఞచేలలయి, క్రాలువెలందులఁ జూచిసౌధపఙ్క్తులు పటహప్రతిధ్వనులఁ, దోరముగాఁబ్రకటాట్టహాసము। న్సలిపిన కైవడిందనరెఁ, జారుతరంబుగ సర్వవీథులన్॥౧౨౧॥ (చ) తత్తరపాటుతో రశన, తప్పకవక్షమునందుమంజుభా । స్వత్తరకణపూరములు, వారక కేశములందుఁ గంచుకం । బుత్తలపాటుతో నడుము, నొప్పమెయి న్మొలచీరచన్నులం । దత్తఱిఁ గుండలంబు లటు, హస్తములం ధరియించి రంగనల్॥ ౧౨౨ ॥ (చ) వెలదియొకర్తు కృష్ణముఖ, వీక్షణరాగవశంబునం బదం । బులనటుయావకద్రవముఁ, బూయుచు నొక్కటిఁ బూయకంతలోఁ । బొలుపుగ శంకరార్ధతను, బొందినగౌరియుఁ బోలెమార్గము । న్జెలువుగ యావకైకపద, చిత్రి

తథాత్రిని జేసెన త్తతిన్॥ ౧౨౩ ॥ (చ) లలితవిశాలమధ్యశిఖ, రస్థలి
తధ్వనితోరుమేఖలా । కులలగుపౌరకామినులు,గొబ్బునఁగాంచనతుం
గసంక్రమం । బులనిరువంకల న్సఖులు,పొల్పెసఁగంగయిదండ లీయఁ
గాఁ । గలయఁగ నెక్కిరంభిక్రికట, కస్వనముల్సరవిం జెలంగఁగన్॥
౧౨౪॥ (మ) హరిసందర్శన జాతకౌతుకమునన్, హైమోజ్జ్వలచ్చి
త్రమం । దిరకుడ్యస్థగవాక్షమధ్యవిలస,న్నీరేజపత్రాక్షిసుం । దరవ
క్త్రాంబురుహంబుచూడఁబడియెం,దత్పూర్వభూభృద్గుహాం । తరరం
ధ్రోదరమధ్యగైందవసము,ద్యత్పూర్ణబింబాకృతిన్॥ ౧౨౫ ॥ (ఉ)
కాంచనసౌధవీధిపయిఁ,గ్రాలుచు గంధవహావధూతచే । లాంచలమై
నయొక్కనగ,రాంగనచేహరివచ్చుచుండన। భ్యంచితలీలనన్నగర,మా
యతకేతుకృతోరుశోభమై । మించినమాడ్కిశోభిలెస,మృద్ధపటీరజలా
వసిక్తమై॥ ౧౨౬ ॥ (చ) అరుదుగనప్పురీరమణు,లప్పుడుమేడలమీఁద
నుండిసు । స్థిరకరపంకజాంజలుల,చేఁగుసుమోపచితాచ్ఛ లాజము ।
ల్స్ఫురదురుశుక్తిసంపుటవి,ముక్తమనోహరచారుమౌక్తికో । త్కర
ములు వోలెశౌరిపయిఁ,దప్పకచల్లిరిసంభ్రమంబునన్॥ ౧౨౭ ॥ (చ)
లలితహిమప్రముక్తశశి, రమ్యతరుండుసపద్ముఁడు న్ద్విజా । వళికధిక
ప్రియుండునువి,వర్ధితమన్మథుఁడున్బ్రసాదితో । జ్జ్వలసురుఁడైనయా
వ్విధుఁడు,సంభ్రమత న్బ్రమదాజనాలికిన్ । జెలువుగ సంతతోత్సవ
ముఁ,జేసెమహత్తరులుత్సహింపగన్॥ ౧౨౮ ॥(గీ) మఱిస్వబాహుకుఁ
డగు శూలి,గిరిసుతాభ । యమునఁ బౌరాంగనలఁ జూడఁ,డనుచు న
మ్మి । యభయమునఁబంచశరునిచే, నాక్రమింపఁ । బడిన సుదతులఁ
జూచెశ్రీ,పతిక్షణంబు॥ ౧౨౯ ॥ (గీ) పరఁగఁ గల్పాంత మందునె,
వ్వాఁడుకుక్షి । చేతభువనంబులన్నిగ్రసించెనట్టి । హరినిబురకాంత
మదవిహ్వ,లైకలోచ। నాంచలంబునగ్రసియించె,నప్పుడహహ॥౧౩౦॥

(గీ)శౌరిమ్రోలనొక్క, సతియధికోన్నత।కఠినకుచయునీల, కంఠమధుర।
వలయనాదయగుచుఁ, జలదంగుళుల చేత।ఘట్టనంబుఁజేసెఁ, గర్ణబిలము॥
౧౩౧॥(సీ)పరిపాటలాంభోజ, సురుచిరంబుననసక్తచ్ఛంచలాంగుళీ, వి
సలయంబు।నగుపాణిచేనొక్క, యజ్ఞాక్షిఘనశిరఃకంపంబు సేయుచుఁ,
గంజనేత్రు।ననుదీర్ణవర్ణంబు, నవిదితార్థంబుగా నాహ్వానమొనరిం
చె,నంచితముగ।వరనలినాంతికో, పహితపల్లవకాంతికలతైక పాణిచేఁ,
గ్రమముఖులు॥(గీ)గప్పుకొనియొక్క సుందరి, క్రమతరక।రాంగుళీరంధ్రవి
సృతవ్యాప్త, ధవళ । దంతకాంతులుగలుగుస, ట్లంతికస్థుఁ। డైన శౌరిని
జూచెన, త్యాదరమున॥ ౧౩౨ ॥ (చ) హరిముఖవీక్షణంబునస, మాద
రవిస్మయ సంభ్రమంబునన్ । స్థిరతర నేత్రయైనయొక, చెల్వసుఖంబు
నవిస్మృతాంగయై । పరిగళదుజ్జ్వలాంశుకము, భాసురనీలనిబద్ధకంకణ।
ప్రరుచిరరోమరాజియగు, పాణితలంబునఁ గప్పె సిగ్గునన్॥ ౧౩౩ ॥
(చ) ఘననిజసౌరభభ్రమణ, కారితబంభరపఙ్క్తిప్రభం । జనరయనా
శితశ్రమజ, సాంద్రజలంబని మేషదృష్టియా । ననుపమసుందరాంగమున
నంగనయోర్తుఁదరస్మితాస్యయై । తనరుపురాధిదేవతవి, ధంబునఁజూ
చెహరిస్ముదంబునన్॥ ౧౩౪ ॥ (సీ) అకటకృష్ణుఁడుమన, యక్షులుతృ
ప్తినొందకమున్నెదృష్టిప, థంబు దాఁటి । పోవుచున్నాఁడని, పురకాంత
లెంతయువగనొందిరనిశంబు, పాయకహరి । నీక్షించువారికే, తృప్తిలే
దనిమెఱుంగరువారికేలాగుఁ, గలుగుతృప్తి । హరిదూరమున నేగ, న
మ్మహామహుమీఁదవ్రాలినచూడ్కులు, క్రమ్మఱించి॥ (గీ) రంతెగాని
యత్యాశతో, నరుగుమూన । సంబుమఱలింపఁ జాలక, సద్మకృత్య। ము
లుమఱచి చిత్రనిర్మిత, లలితరత్న । పుత్రికలుపోలెనుండిరి, చిత్రభంగి॥
౧౩౫॥ (చ) అలఘుతరప్రసారితద్రు, గంజలిపీతమనోజ్ఞమాధవో।జ్జ్వ
లరసపూర నిర్భరల, సన్మదమందశరీర యుక్తలై । తొలఁగి చనంగఁ

బాదములు,తొట్రుపడంగనతిప్రయత్నతన్ । మెలఁకువఁ జేసియంగన
లు,మెల్లననిండ్లకుఁ బోయిరంతటన్॥ ౧౩౬ ॥ (వ) ప్రత్యగ్ర గంధ
వాసితోదకవిరజీకృతంబులును సాంద్రాగరు ధూపధూమకృత రేణువి
భ్రమంబులును సముచ్ఛ్రితోన్నతధ్వజస్తంభవిలంబిపటపతాకంబులు
నగుపురవీధులతిక్రమించి తొల్లి ఖాండవదాహంబునందుధనంజయునిచే
తమోచితుండైన మయుండుప్రత్యుపకారార్థంబు తనచేతనె బిందు
సరోవరంబునందు నిక్షిప్తంబైన వృషపర్వగృహనిర్మాణావశిష్ట మణి
శిలాకలాపంబుచేతఁ దిరస్కృతేంద్రసద్మసంపదం బగునట్లుగానిర్మిం
చి ధర్మరాజున కొసంగిన సభాసదనంబుడాయం జనిరి॥ (గీ)పరఁ
గనేసభయందున,భ్రంకషాచ్ఛ । రాజతస్ఫాటికాగార,రమ్యరుచులు।
చేరిచంద్రుండు క్రమ్మర,క్షీరవార్ధి। గర్భవాసంబుఁ జేసిన, కరణిన
లరె॥ ౧౩౭ ॥ (గీ) అరయనేసభాసదనంబు,లందునీల । మణివిభా
హరితీకృత,మధ్యపద్మ । రాగరచితావనులుభృగు,రామపితృస। మూ
హతృప్తికృజ్జలములఁ, బోలెఁదాల్చె॥ ౧౩౮ ॥ (గీ) ఎచటస్ఫటికాశ్మ
సంఘాత,రచితములగు । నిశలఁ జంద్రికైకతనొంది, నెగడుకతన। మ
ణియునిరులందునుగ రావ,మర్శగమ్య । గృహములు జనంబు చేతలం,
ఘింపఁబడియె॥ ౧౩౯ ॥ (గీ) ప్రోలనిశ వాస్మగృహములఁ,బోలఁజూ
చి । కౌముదీభ్రాంతినవలికిఁ,గడచిపోయి । వెనుకహస్తావమర్శనం
బుననెఱింగి । జనములతికష్టముగఁ బొచ్చి,చనుచునుండ్రు॥౧౪౦॥ (సీ)
ఏసభాగృహములం,దేపారనిశయందుఁ బద్మినీభామినీ, పరిభవస్ఫు। టా
పరాధములైన,యబ్జాంశువులనంగ సన్నిద్రనీలాశ్మ, సంచయములు ।
పటుగౌరవముననుఁ, పాంశుతాడనమాచరించెనేసభయందు, నంచిత
ముగ । నభినవసంగంబు, లౌటసాంద్రత్రపాభరపరాఙ్ముఖులయ్యు,
భాసురముగ॥ (గీ) సదనరత్నభిత్తికలందు, సంక్రమించి । నట్టి

ప్రతిబింబములయందు , నగ్రభాగ । మందునెదురు గాఁ జనుదెంచు,
నతివలపుడు । సుఖులకుముదంబొసంగిరి , సురుచిరముగ॥ ౧౪౧ ॥
(చ) అరుదుగ నెందునూత్నహరి, తాశ్మవినిర్మితవేశ్మపఙ్క్తుల ।
స్ఫురిత తృణంబులంచునమి , తాస్యములై రసనాగ్రలగ్నభా । సుర
కిరణాంకురంబులగు, చున్న బళంబు గ్రసింపుచున్నవై । ఖరిఁగనుపట్టు
పెంచిన మృ, గంబులఁ జూచెజనంబు సొంపుగన్॥ ౧౪౨ ॥ (గీ) అ
రయ నెద్దానిచెంగట, నాలవాల । భృతజలాదర్శ బింబిత, పృథుత
రాత్మ । తనువుచే సపలాశసం , తతిసమూల । సంతతిని జూచిన
ట్లుండె, క్ష్మారుహములు॥ ౧౪౩ ॥ (గీ) మఱియుసురగేంద్రమూర్ధ
జ, మఱిసమీప । మందుముహురున్నతాంభోధ, రారవముల । చే
తఁ దత్ప్రాంగణోర్వ్యలు, వ్యూఢవాల । వాయుజమణి స్థలాంకుర ,
చ్ఛాయనలరె॥ ౧౪౪ ॥ (చ) అలవుగనెందు గూఢసలి, లాశయముం
గని ధార్తరాష్ట్రుఁడు । స్థ్సలమను భ్రాంతిచేతడిగి, తత్సలిలార్ద్ర
శరీరుఁడైననిం । పలరఁగ వాయునందనుఁడు, హాసముఁ జేసినఁదద్ర
వంబున । న్గలఁగిరిరాజులెల్ల లయ, కాలమువచ్చె నటంచు భీతులై॥
౧౪౫ ॥ (గీ) మఱియు నెచటనిశిత, కరవాలకోమల । స్ఫురితశక్ర
నీల, భూములందుఁ । దెలుపువారులేక, జలమను భ్రాంతిచే । ము
లపటంబుజనులు, మడిచికొనిరి॥ ౧౪౬ ॥ (చ) అపుడమలాంశుపుం
జరుచి, రాంగులు నేత్రసుఖప్రదుబ్రమా । ధిపయమజుబ్రథంబుల న,తి
ప్రియులై సభకున్ముఖంబుగా । విపులరుచుల్ శశాంకుఁడు క, విప్రవ
రుండుదయాద్రినుండిమింటిపయికి నుద్గమించుటకు , డిగ్గినకైవడి డిగ్గి
రింపుగన్॥ ౧౪౭॥ (వ) ఇట్లురథావతరణంబుఁజేసిమాధవుండుధర్మనం
దనుండుమార్గంబుఁ జూపుచు నగ్రభాగంబునం బోవుచుండఁ బ్రభా
పటలవ్యాప్తిచేత నదృశ్యరత్నమయకుడ్యంబై బహురత్నప్రభాపుంజం

ము చేతనవిభావితద్వారంబై యొప్పుతత్సభాసదనంబు మెల్లనం బ్రవేశిం
చి యేమందిరం బభ్రంకషరత్న ప్రభాసమూహంబు చేత దేవతామంది
రంబుల నెల్లఁ బరిహసింపు చున్నదాని యట్లనలరునట్టి నూతనహిరణ్మ
యమేష్టకారచితంబైన యమ్మహాసదనంబు విలోకించి యుదయశిఖరి
శిఖరయుగపత్ప్రకాశమాన దివాకర పూర్ణచంద్రుల యభూతపూర్వ
శోభ నధిగమించి ధర్మనందనకృష్ణులు సముజ్జ్వలదీప్తి విపులసింహాసనం
బులమీఁదసుఖాసీనులై రనన్తరంబ రాజకులంబునకు సకలదుఃఖాపకారి
యగు యదునందనుండగు కృష్ణుని చేత నిదాఘసంతప్తంబైన యంగం
బు వాయువు చేతంబోలె సాగరజలంబు శశిచేతం బోలె మిక్కిలిసుఖం
బు చేతనానందింపం బడియె విలాస యుక్తలాసిక విలాసినీజనం బనవ
ద్యవంశాదివాద్యగీత సమకాలత్వ ద్రుత విలంబితాది వాద్య మానాను
వర్తియునవగీతం బయ్యునవగీతత్వంబు ధరించినదై స్ఫుటసాత్వికాంగి
కవాచికంబును మధురంబునైన నృత్యంబు గావించె మఱియు నాధర్మ
నందనుండు శ్రీకృష్ణుండు సభా ప్రవేశనంబు గావింపుచు నుండ నమ్మహా
నగరంబునందుఁ బ్రసిద్ధ వసంతాద్యతిరిక్త కాలంబునందును మహోత్స
వంబు నాజ్ఞాపించెఁ గృష్ణాగమన సముత్కంఠా నందుండైన ధర్మనంద
నునినగరంబు సంతతోత్సవంబై శీఘ్రంబున విస్మృతంబయ్యె నప్పుడు
సకలనామప్రపంచాభిజ్ఞుండైన కృష్ణుండు బాలకులు మొదలుగ బంధుజ
నారోగ్యంబును బ్రాహ్మణులఁగుశలంబును రాజుల ననామయంబునడి
గె మహాసంపద నధిగమించియు నిరహంకారుండగు సుజనుండొకానొ
కప్పుడైనను గర్తవ్యకార్యంబు మఱువఁడు గదా యిట్లు సర్వజనంబుల
కుశలంబరసిన కృష్ణుండును యుధిష్ఠిరుండును బరస్పరంబు మనుష్యలో
కంబునందు దుర్లభంబైనరసోత్కర్షంబు నొందిరతిస్నిగ్ధత్వంబున నను
క్షణంబు ప్రతివాక్యం బపూర్వత్వంబును ధరించెబహుళ శిశుపాలజరా

సంధాదివధకార్య చింతారూపామృతంబు నాస్వాదింపుచుండిరి॥(ఉ) అప్పుడుసాధువాది నృపుఁ, డధ్వరకర్మము నందుమానసం । బొప్పఁగఁజేర్చిసాంద్రసుఖ, యోగకృతాస్య ప్రసాదదృష్టిచేఁ । గప్పినస్నేహభావముదగన్ బ్రక,టంబుగఁ జేయుచు న్రిహిన్ । దప్పక వాగ్విశారదునిఁ, దామరసేక్షణుఁజూచి యిట్లనున్ ॥ ౧౪౮ ॥ (సీ) అనఘాత్మనీకంటె, నన్యుఁడేపురుషుండు బ్రీడనొందక యుండు, వినుతుఁడగుచు । వినుతించువాఁడును, బ్రీడితుండగుచుండు మనకెర్వ్వ రకునట్టి, మాటలేదు । ఈవనంత గుణుండ, వేనాత్మ బంధుండస్తుత్యుఁడ వీవేను,స్తుతికరుండ । నవనిలో భవదన్యుఁ,డగువాఁడ సత్య స్తవంబులచేఁ జాలఁ, బ్రమద మొందు ॥ (గీ) నట్టియన్నృత స్తవంబులు, ప్రాణులకును । సులభము లనంతకల్యాణ, లలిత గుణుఁడ । వైననీయందు సత్యంబు,లగుచునుండు । నెటులఁగి వినుతింపనెవ్వారి, తరమధీశ॥౧౪౯॥ (గీ) పరఁగ సర్వాప గుణజాల,వర్జితుండ । వైననీయందు నిఖిలకల్యాణసుగుణ । సంపదలు చేరియున్నవి, సతతమునినుఁ । బొగడువాఁడుమిథ్యావాది, యగునెకృష్ణ॥ ౧౫౦ ॥ (మ) అనఘా భారత ఖండమంతయును మ,త్స్వాధీనమై యుండుటల్ । ఘనతన్సర్వ సుపర్వసంపదలు వి,ఖ్యాతోరుసౌభాగ్యముల్ । వినుతైశ్వర్యముఃజిత్వరానుజులుభూ, విఖ్యాతియుం గల్గుటల్ । దనరందావక సత్కృపాకలనఁగా,దాపద్మ పత్రేక్షణా॥ ౧౫౧ ॥ (చ) నలువుగ ధర్మరాజనెడు,నామముగల్గుట నాకుమీకృపా । బలమునఁగాదె మూలతను,బ్రాపుగమీరిపు డొందనేనుసాం । పెలయఁగధర్మ వృక్షుతవ, హించెద నేను మఖంబుసేయఁగాఁ । దలఁచితి నీవుతద్ధ్వరము, దాల్చి కృపామతినుద్ధరింపవే ॥ ౧౫౨ ॥ (శా) సంభారంబులు గూర్చియాజకులనో,జక్ బిల్వనంపించియా । రంభంబొప్ప మఖంబుసేయుఃటకుమీ,రా

కంబ్రతీక్షింపుచి । ట్లంభోజేక్షణ యున్న వాఁడనిటు ధా,న్యంబర్థిఁ దూర్పెత్తసం । రంభంబొప్పఁగఁ గర్షకుండనిలుఁజేరం గోరుచందంబునన్॥ ౧౫౩ ॥ (మ) ప్రమదంబొప్పఁగ నీవుసంగతుఁడవై, పాలింపుచుండన్మదీ । యమఖం బించుకవిఘ్నదోషములు లే,కంతంబుఁ బ్రాపించుదు । ర్దమసూర్యం బుదయించి భాసిలుచునుం,డన్ వాసరశ్రీనినీ । తమనెవ్వాఁడు హరింపశక్తుఁడగు నో,కంజాత పత్రేక్షణా ॥ ౧౫౪ ॥ (సీ) మహిలోనరాజు ధ,ర్మంబు దప్పక యుండఁ జెలఁగి విత్తంబునా,ర్జింప వలయు । నార్జితవిత్తంబు, నధిక యత్నంబున రక్షింపవలయును, రక్షితార్థ । మెలమితోఁ బాత్రభూ,తులయందువినియోగమొనరింప వలయు ని,ట్లునికిలెస్స । యజ్ఞంబనంగ న,న్యంబొందుగలదె యజ్ఞస్వరూపివినీవె, కావెయధిప ॥ (గీ) యగ్నిముఖమునహవ్యంబు, నవనిదేవ । తాస్యముల నన్నము భుజించి, యజ్ఞఫలము । కృపదలిర్పంగఁ గర్తకు,నిచ్చుదాత । వీవెగావె మహాత్మని॰న్నెన్నఁదరమె॥ ౧౫౫ ॥ (గీ) అనఘనీవుమున్ను, యాగంబుగావించి । యవభృథోక్షితుండ, వైనవెనుక । నీదుశాసనమున,నెమ్మితో రాజసూ । యాధ్వరం బొనర్తు,నంచితముగ॥ ౧౫౬ ॥ (వ) అని యిట్లుయుధిష్ఠిరుండు విన్నవించినవిని యమ్ముకుందుండుసర్వ మహీపతులువినుచుండ దశనాంశువ్యాజహారంబుచేత శబలాకార శరీరంబుధరించియతనికిట్లనియె ॥ (సీ) జననాథనీదు తే,జంబదినిజనీతి మహిమచేసకలభూ,మండలాది । పతులను సాధించి,వశ్యులఁగాఁ జేసెనింక నెవ్వనిచేత,నేమిగుణము । తగఁబథ్యవృత్తిచే,తనెరోగమునశింపనెలమివైద్యునిచేత,నేమిగుణము। అరిజయ ధూరత, ఞాదిగుణముల శుద్ధక్షత్రియుండవై, తనరునీదు॥ (గీ) మ్రోలనెవ్వాఁడు రాజార్హ,ముఖ్య సవన । మర్థిఁగావింపఁగా శక్తుఁ,డవనినుద్ధ । రింపవిష్ణు వారాహ

మూ, ర్తికినిదక్క । నన్యునకు శక్యమగునె రా, జన్యవర్య ॥ ౧౫౬ ॥ (వ) రాజేంద్రా యేనతిదుష్కరంబైన భవదీయ నియోగంబునందు వ్యవస్థితుండఁగావున నెద్దిపంచినఁ జేయంగల వాఁడవలసిన కార్యంబు లందునన్నునియోగింపుము ధనంజయుండనీకెట్టి వాఁడగు నేనట్టివాఁడ నగుదునరనారాయణ స్వరూపులమగుటంజేసి యేమిరువుర మేకరూపం బెగానిభిన్నంబుగాదు భవదీయ యాగంబు నిర్విఘ్నంబుగా సమాప్తి నొందించెదమమిత్రుం డెవ్వండైన విరోధించెనేని వానిశిరంబుమదీయ చక్రాయుధంబున ఖండించెద నీవునిస్సంశయంబుగా యాగదీక్షవహిం పుమని పలికిననమ్మధుసూదనుని వాక్యం బాలకించి ధర్మాత్మజుండు దేవా నీవుక్షేమంకరుండ వగుచుండఁ గాఁ బంతయేదినాకు సర్వసంపదలు సుస్థిరంబులయ్యె భవత్సహాయ సంపత్తిచేత సంతుష్టుండ నైతిఁగ్రతు కర్మంబుగావించుట కుద్యుక్తుండ నైతిననిపలికెనంత ॥ (గీ) ధవళకర శోభితాస్యుఁడై, దర్శనమున । క్షుభితకామ విగ్రహుఁడయి, సలిలవి ప్లు । తాంగుఁడై ధర్మనందనుం, డష్టమూర్తి । మూర్తివిధమున రాజిల్లెఁ, బొలుపుమీఱ ॥ ౧౫౭ ॥ అప్పుడు॥ (సీ) చెలువొప్పఁ గ్రియ లు తాఁ, జేయక సాంఖ్యశాస్త్రోక్తాత్మసామ్యంబు, నొందినట్టి । యవనీశ్వరునియంత, రంగంబు నంటుబుద్ధియందునుబోలెఁ, బొసఁగయాజ । కుఁడువృత్తిభాజియై, యడరఁదదుప లంభకలనచేఁ గర్తృత్వ, గరిమఁగాంచె । సకలమీమాంసాది శాస్త్ర విశారదుల్సవనయాజకు లప, శబ్దములును॥ (గీ) స్ఖలనదోషంబు లెవ్వియుఁ, గలుగకుండ । మంత్రవర్ణబలాహూయ, మానవాస । వాదిసురుల నుద్దేశించి, యగ్ని యందు । వేల్చిరాజ్య పురోడాశ, విసరములను॥ ౧౫౮ ॥ (గీ) ఘటితదర్భవికార యో, క్త్రియగుధర్మ । పత్నివీక్షిత హవ్యంబు, ప్రణయనాది । సత్కృతంబైన శిఖియందు, శాస్త్రఫణితి । హోమ

మొనరించిరపుడు క,ల్పో_క్తభంగి॥ ౧౬౦॥ (వ) మఱియు నమ్మహా యజ్ఞకమఱంబు నందూహాకుశలురగు ప్రయో_క్తలు వేదంబునందుఁబ్రథమాదిసకలసుబంత విభక్తులచేతను దిజంతవిభక్తులచేతను లింగంబుల చేతనుశీఘ్రి నిగదితంబుగానికర్మాంతవేదవాక్యంబును బలుకుచుసందేహోత్పాదనంబు కొఱకు సాదృశ్యంబు ధరించినవియుఁ బ్రకృతికర్మత్వంబునుద్దేశించి యత్యంతవిలక్షణ ఫలప్రదంబులునగు సమాసంబులు ప్రస_క్తంబులగుచుండ శబ్దశాస్త్రవిదులగు ఋత్విజులుత_త్తత్సమాసవిహితస్వరవశంబుచేత నీస్వరంబునీసమాసంబు నీవిగ్రహంబని యన్యతరపక్షావధారణంబు గావించిరి ప్రకాశమానంబైన లోలజ్వాలారసనాశతప్రభామండలంబుచేత హసింపుచున్నవానియట్లున్న పావకుండు వషట్కారంబుచేత వ్య_క్తంబైనపరిశుద్ధప్రభూతాజ్యంబు పెక్కుమాఱ్లునాస్వాదించె॥ (సీ) మఱియు నుత్పవనాది,మంత్రపూతహవిస్సుభుజియించు శిఖకతి, స్ఫురితరూప । వృద్ధినొందినతను, వేమహాజిష్ఠత్వమొందినయదియుఁ గా,దొప్పమీఱఁ । బరఁగ సువ్యక్తార్థ,వర్ణసంపదఁదాల్చియవనిలోన హవిర్భు,గాఖ్యగలిగె । స్వాభావికోష్ణ సం,స్పర్శంబుదాల్చిన యనలుఁడాజ్యాదికం,బునుదహించె ॥ (గీ) ననుటచిత్రంబుగాదు హ,వ్య ప్రభూత । సౌరభంబు నాఘ్రాణించు,సర్వజనుల । మూ_ర్తిమంతంబు గానట్టి,పూర్వపాప। సంచయంబుల నెల్లభ,స్మంబుసేయు॥ ౧౬౧ ॥ (చ) అనలునికేతనంబు రయ,మారఁగనప్పుడధఃకృతాభ్రమై । యనువుగ ధూమ్రపఙ్క్తినిఖి, లాశలుగప్పఁగ సాంద్రభంగిన । జ్జనపతి యజ్ఞవైభవము,సన్నుతిసేయుచు భాగముల్గొనఁ । మునుకొని వేల్పులంబిలువఁ, బోవుతెఱంగునఁ బోయెమింటికిన్॥ ౧౬౨ ॥ (మ) జితపాథోనిధి దేవదానవవర, క్షిప్తోరునానౌషధీ । లతికానిస్రుత సారమానమృతమా,లస్యంబు గాకుండన ।

ప్రతిపూామోదముతో భుజించి యమరు, ల్తద్ధవ్య పీయూషమే । సత
తంబున్మదిఁగోరుచుందు రతితృష్ణన్ రాజ సూయంబునన్॥ ౧౬౩
(మ) అరయం దత్క్రతు వందు యాజకులచే, నాహూతులై బల్వి
డిన్ । బురుహూతాదిక నిర్జరేంద్రులనిశం,బున్వచ్చు చుండంగఁద ।
త్తరుణుల్ప్రోషిత నాథలౌట సురమం, దారస్రగా బద్ధసుం । దరధ
మ్మిల్లలు గాకయుండిరి రహిన్,దద్యాగ కాలంబునన్॥ ౧౬౪ ॥ (గీ)
అమ్మఖమునందు సురలుహ,వ్యంబునర్థిఁ । బ్రాశనముఁజేసి దీర్ఘామ,
రత్వమొంది । రధిక దుర్జయు లైనపూ,ర్వామరులను । సంగరము
నందువధియింప, శక్తులైరి ॥ ౧౬౫ ॥ (చ) అలయక నమ్మహాక్ర
తువు,నందునొకింత క్రియా పచారమున్ । గలుగదు సర్వ సాధనని,
కాయసమృద్ధియుఁ గల్గియుండుసాం । పలరఁగ రాజసంపదలు,యా
జకవర్యులబుద్ధి సంపదల్ । మెలఁకువతోఁబరస్పరము, మించిచెలంగె
సమగ్రవైఖరిన్॥ ౧౬౬ ॥ (ఉ) దక్షుఁడు ధర్మపుత్త్రుఁడు వ,దాన్య
శిరోమణి యధ్వరక్రియా। ధ్యక్షులఁబ ట్టి పావనుల, యాజకులన్మఖ
దక్షిణార్థులన్ । బక్షివరాశ్వనాజ్ఞఁగొని, పట్టికలు దీర్చి సమగ్రభ
క్తితో । దక్షిణలిచ్చె శాస్త్రగది, తంబగుభంగియథాక్రమంబునన్॥
౧౬౭ ॥ (గీ) చెలఁగి సత్క్రియా లబ్ధ సం,సిద్ధులైన । యఖిలబ్రా
హ్మణ క్షేత్రంబు, లందుభావి । వివిధఫలదంబులగుధన,బీజములను ।
సలిలపూర్వకముగ, జల్లె, జనవిభుండు॥ ౧౬౮ ॥ (గీ) నృపుఁడు వే
దికయందు మ,హీసురులకు। దక్షిణలొసంగి పూతుఁడై, తనరుటదివి ।
చిత్రమాదక్షిణలుగొని క్షితిదివిజులు । దళితపాపులై రదివిచి,త్రంబు
గాక॥ ౧౬౯ ॥ (చ) బలరిపుతుల్యశాసనుఁడు, పార్థివ శేఖరుఁడ
ప్పుడాత్మహ । స్తలిఖిత నామలక్ష్మయుత, శాసనపత్త్రములన్ లిఖిం
చిసొం । పలరఁగ యాగకాలమున,నావిధు భాస్కర తారకంబుగా।

వెలయభుజింపు డంచుద్విజ, వృద్ధులకిచ్చె ననేకభూములన్‌॥ ౧౭౦॥ (వ) మఱియు నాధర్మనందనుండుశుద్ధంబును శ్రుతివిరోధ రహితశాస్త్రధారణంబును బ్రహ్మతేజంబున దేదీప్యమానంబును సారెసారెకు వాచ్యమానంబునగు బ్రాహ్మణసమూహంబును విభక్తిపరిణామంబు చేతనకలంకంబులును దివ్యాక్షర రూపంబులు సశాస్త్రధారణంబులునుబట్ట సూత్రాదికంబుచేత శోభ మానంబులును ద్విజగణంబుచేత వ్యాఖ్యాయమానంబు నసంకీర్ణాక్షరంబులునైన పుస్తకస్థ శాస్త్రంబులతోఁగూడఁదద్దాన కాలంబుననాకర్ణింపుచు ॥ (చ) అనిశము వారితాధియును, నాశ్రమధర్మ విధిజ్ఞుఁడైనయ । జ్జనపతి తన్మహోత్సవము, సమ్మతిఁజూడఁగవచ్చియాఁగద । ర్శనజనితప్రమోదమునఁ, గ్రాలుద్విజన్ములకశ్రమంబునన్‌ । ధనమణిభూషణాంబర వి, తానము లిచ్చెయథోచితంబుగన్‌॥ ౧౭౧ ॥ (గీ) మఱియు భూరిసారమున్మృగ్యమాణమెద్ది । దుర్లభంబెద్ది యట్టిచ, స్తువు నుపాయ। నమునుగొని రాజులుతదంగణంబునందు । గాచికొని యుండురవసరా, కాంక్షులగుచు॥ ౧౭౨ ॥ (చ) పనిఁబడి యొక్కభూవరుఁడు, పాయనమిచ్చిన యర్థజాతమే । యనువుగ భూరిదక్షిణకు,యాజకదక్షిణ కర్థికోటికిన్‌ ॥ దనియఁగఁజాలె ధర్మజుఁడు,త్యాగవిశారదుఁడౌచునుండన । ర్వన్నృప వితీర్ణభూరిధన,రాసులుసంక్షయమయ్యెనయ్యెడన్‌॥ ౧౭౩ ॥ (చ) నరవిభుఁ డయ్యుపాయనధ,నంబదియర్థులకిచ్చిమోదియై । వఱలె నృపాలకు ల్దమయు,పాయనవిత్తములర్థిసాత్కృతి । స్ఫురణమునొందినందునఁ బ్రి,మోదము తక్కినయర్థమిండ్లలోఁ । బరఁగనసార్థకంబగుటఁ, బాటిలు దుఃఖము నొందిరత్తఱిన్‌ ॥ ౧౭౪ ॥ (సీ) అల్పీకృతారాతి, యగుధర్మతనయుండు శిష్యభూతుండైన,క్షితితలేందుని । హవపశురక్షణా, ద్యల్ప కార్యములందు నియమింపఁ దక్కిన,

నృపతులతని । వీక్షించి యితఁడెంత, నృపతికాప్తుం డయ్యె సవనక
మఱంబుల, జాడలెఱిఁగి । యతికృతార్థుఁడయ్యెనని గౌరవించిరి
యాదికాలోద్ధృత,మైహిరణ్మ ॥ (గీ) యాతుముఖ దైత్య కంపిత,
మైనధరణి । తనదువాకృన నిడికొన్న, ధర్మజుండు । కలన ని
జితు లైనరా,జులకువారి । వారిభూములగ్రిమ్మర,వారికొసఁగె॥
౧౭౫ ॥ (చ) కనదురు సత్వసంపదవి,కారి మనస్కుఁడు ధర్మరాజ
నం । దనుఁడు మహాహవంబునను,దగ్రతనిశ్చయబుద్ధితోడఁజ । య్యా
నఁ జనుదెంచి నట్టి బహు,యాచక శత్రులవల్ల నెప్పుడున్ । ఘన
మతిమైపరాఙ్ముఖుఁడు గాక వెలింగె సమగ్రశక్తిచేన్ ॥ ౧౭౬॥ (సీ)
ధనకాంక్షమైయర్థిఁ, జనుదేరఁగని వానినాదరింపక పంపు,టరయ
లేదు । ఇంతకుమున్ననీ,కిచ్చితిఁ గ్రిమ్మర నేలవచ్చితివన్న, జోలిలేదు।
ఎంతసేపిచ్చిన, నిచ్చుటోపికగాని యిసుమంతమైనను,విసుకులేదు। వేఁ
డినదానికి, ద్విగుణమిచ్చుటెగాని కొంచెమిచ్చుటలేదొ, కించుకైన ॥
(గీ) జగతిసద్యోదదాతీతి,చతురయనెడు । న్యాయమదిదప్పకుండం
గ,నడిగినపుడె । యాపనముసేయకర్థులల, కర్థమిచ్చె । ధర్మ
జునివంటిదాత యి,ద్ధరణిఁగలఁడె ॥ ౧౭౭ ॥ (గీ) దానశాంతుఁ
డైన,ధర్మజుండర్థివి । ద్యావిహీనుఁడైన,నతని విడువ । కర్థ
మొసఁగె మేఘుఁ,డంతటవర్షించి । ధరణినూషరమునఁ, గురియకు
న్నె ॥ ౧౭౮ ॥ (చ) అనఘుఁడురాజు సద్గుణము,లందుఁ బ్రియత్వ
ము లేనివాఁడుగాఁ । డనిశము తద్గుణాంతరము, నాత్మ నెఱుంగని
వాఁడు గాఁడుత్యా । గనిరతుఁడౌట వీఁడు గుణ, గణ్యుఁడు వీఁడగు
ణుండటంచునె । మ్మనమున నెంచకర్థులకు, మానుగనిచ్చె ధనంబ
శేషమున్ ॥ ౧౭౯ ॥ (చ) పసిఁబడి యవ్వనీపకులు, ప్రార్థనలేక
యచూచినప్పుడే । ధనముమణుల్యథేష్టముగఁ, దప్పక కైకొనిరప్పు

దీయతా । మనువచనంబుదాతముఖ, మందున యాచక వక్త్రమందుఁ
దా । వినఁబడదయ్యెనవ్విభుని,విత్తవిసర్జనమందు నెంతయుఁ॥౧౮౦॥
(సీ) వందిమాగధసూత,వైణికవాంశికవాదులకహర్నిశం, భావనంబు।
బధిరాంధమూకుల,కధికధనంబును భోజనార్థులకిష్ట,భోజనంబు। నా
మయాతురులకుది,వ్యరసాయనంబును బ్రసవించుసతులకుఁ , బథ్యముల
ను । బీదసాదులకును,బెంపుగావిత్తంబుగణికాదులకునుబు , ష్కలధ
నంబు॥ (గీ) నడిగియడగకమున్నె తా,నరసియరసి।చాలనిప్పించియుంద
ఱ , సత్కరించె । నాగతజనంబులందొకర్కఁ, డైనఁగాని । కష్టప
డకుండనందఱు,తుష్టులైరి॥ ౧౮౧ ॥ (సీ) బహువిధసంస్కృత, ప్రాకృ
తంబులఁ గృతపాత్రసంకరములు, భావసిద్ధి । సహితంబులైనభో, జ
నములచేనాటకములచేఁ బోలెన, ఖండరసము । ననుభవించిజనంబు,
ననుపమానందంబు భరియించె నిబ్భంగిఁ , బార్థివుండు । నమ్మహా
రాజసూ, యాధ్వరమందు దుష్టాత్ముల శిక్షించు, నట్టిహరిని॥ (గీ) ర
క్షకునిఁ జేసిసంతత, మక్షతంబు । లైనదానంబు హోమంబు, యజ
నములును । గడమపడకుండ దోషంబు, స్ఖలనములును । గలుగకుండ
నిర్వర్తించెఁ, గౌతుకమున॥ ౧౮౨ ॥ (గీ) జగతి యాజులకెల్ల నీ ,
శౌరియొకఁడె । సత్సఖుండని తెలిపెడు, సరణిదేవ । యజనభూమి
చషాలతు, ల్యాంగుళీయ । యూపమంగుళిఁ బోలెసొం, పొందనొత్తె॥
౧౮౩ ॥ (గీ) ధర్మతనయుఁ డిట్లు, తత్క్రతువంతయు । సాంగ
ముగనొనర్చి, యఘదాన । మెవరికిత్తుననుచు , నింపుతోనడిగిన ।
సభవినంగఁ బలికె , శాంతనవుఁడు॥ ౧౮౪ ॥ (వ) నరేంద్రా గుణ
దోషకోవిదుండవైన నీవుకర్తవ్య కార్యంబులందుఁ బరోపదేశాపేక్ష
లేకయె నీయంతనీవె యెఱుంగుదువైననుగురుని యనుమతి వడసికాని
కార్యంబు సేయకుండుటది సదాచార పరిపాటిగావున నన్నడుగుటక

బికారణంబునా యెఱింగినంతఁ జెప్పెద స్నాతకుండును గురువునిష్టబంధుండును యాజకుండునుజామాత్రాది సంబంధిజనంబును ధార్మికుండైన భూపతియు నీయాఱ్వురు పూజార్హులగుదురని పెద్దలగువారు పలుకుదు రిప్పుడీయాఱ్వు రిచ్చటనేకూడియున్నవారు ప్రతాపవంతులును మంత్రశక్తివిని వారితాప దులును బరలోక శత్రుజన జయశీలురునై బ్రహ్మముఖంబునఁబుట్టిన బ్రాహ్మణులును రాజులును నీయజ్ఞంబు నలంకరింపు చున్నవారు గుణాఢ్యులైన పూర్వోక్తస్నాతకాదులువేర్వేఱ నకృత్రిమంబైనసత్కారంబు నధిగమించుటకు యోగ్యులైనను నతిగుణవంతుఁడైన వాఁడియ్యాఱ్వురలో నగ్రపూజార్హుండగుటదివిధి సమ్మతంబట్టివాఁ డియ్యాఱ్వురలోన నెవ్వండని యడిగితివేని చెప్పెద సర్వగుణబంధుండును సర్వపూర్వదేవ వినాశకరుండునగు శ్రీకృష్ణుండు ప్రథమపూజకర్హుండని నామనంబునకుఁదోఁచుచున్నదది యెట్లనిన వినుము॥ (సీ) అవనీశప్రహ్వీకృ, తాఖిలదైత్యదానవుఁడైన యీయదు, నందనుండు । మనుజమాత్రుండని , మదివిచారించితె సర్వాన్తరాత్ముండు, సర్వభూత । విభుఁడుసర్వాతీతుఁ , డభవుఁడవ్యయుఁడు సర్వేశ్వరుం డితఁడని, యెఱుఁగుమీవు । సనకాదియోగులీ, ఘను నద్వితీయుండు పరమాత్ముఁడజుఁడని , ప్రస్తుతింతు॥ (గీ) రరయ జ్ఞేయుఁ డయ్యెనుబుద్ధి, కందఁ డనుచు । స్తుత్యుఁడయ్యెనువాగతీ, తుం డటంచుఁ । బరఁగ సేవ్యుఁడయ్యెను దూర, వర్తియనుచు । పల్కు వేదంబులును సురవరులుమునులు॥ ౧౮౫ ॥ (చ) వితతరజోగుణంబుగొని , వేధయునై జగముల్సృజించు స । మ్మతినటుసత్వముంగొనిస, మస్తజగంబులఁ బ్రోచువిష్ణువై । యతులతమోగుణంబునల, యంబొనరించు గిరీశరూపుఁడై । తతత్రిగుణావలంబమునఁ , త్రైధమునొందు నితండుభూవరా॥ ౧౮౬॥(వ)మఱియు నిమ్మహాత్ముని సర్వజ్ఞ

నిఁగా ననాదినిధనుం డయ్యును ప్రాణుల ననుగ్రహింతు కాముండై భూ
భారనివారణార్థంబు మానుష విగ్రహంబు ధరించిన వానిఁగాఁ గ్లేశ
కర్మఫలభోగ వివర్జితుండైన పరమపురుషునిఁగాఁ బెద్దలు చెప్పుదు
రుభక్తవత్సలుండైన యీకృష్ణు నందనురాగవంతులైన జనంబులునిరం
తరధ్యాన క్షీణపాపులగుచు ననుధ్యాయమానంబైన సంసార క్లేశనా
టకాభినయవిధి నిర్హరణంబు ప్రాపింతు రమూఢులగువారు గ్రామ్య
భావంబు విడిచి మోక్షార్థులై పునరావృత్త్యభావంబు కొఱకు దు
ష్ప్రాపుండు నద్వితీయుండు స్వతంత్రుండునగు నీకృష్ణుని ధ్యానమార్గ
నిష్ఠంబైన మనంబుచేత ధ్యానంబుసేయు చుండుదురు॥ (చ) పొలు
పుగఁ బ్రాణికోటులకుఁ, బుట్టువుచావును గల్గఁజేయుచు । న్నలువు
గఁ దానుపుట్టువును, నాశములేక యపాయమొందక । ట్లలరునధో
జగంబు కమ, తాకృతిచేతఁ ద్రివిక్రమాకృతి । న్నలువజగంబు నిండి
నయ, నంతుననేను నమస్కరించెదన్॥ ౧౮౭ ॥ (వ) మఱియు సృ
జతిసంహృశాస్త్రులను ధాతువు లీ భగవంతుని విషయంబు నందనన్య
యోగవ్యవచ్ఛిన్నంబు లగునట్లుగాఁగర్తృకారకవాచకంబులైన ప్రత్య
యంబులను ధరింపుచున్నవి యొకా నొకప్పుడైనఁ గర్మార్థ విహి
తంబులైన ప్రత్యయంబుల ధరింప వింకనేమనిన స్తౌతి యనుధాతువువి
పరీతకారకంబై కర్మప్రత్యయాంతంబై యగుచున్నదిగాని కర్తృప్ర
త్యయాంతంబుగా నేరదు॥ (సీ) మొదలనీ భగవంతుఁ, డుదకంబుల
సృజించియందునాత్మీయ వీ, ర్యంబునునిచె । నదిహిరణ్మయమైన,
యండమై విలసిల్లెనందుఁ జతుర్ముఖుం, డవతరించి । సకలజగంబుల
సమ్మతి సృజియించె నింతటికిని మూల, మివ్విభుండె । క్షీరవారాశి
లో, శేషాహిశయ్యపై యోగనిద్రారతి, నున్నవానిఁ॥ (గీ) దొడరిమ
ధుకైటభాఖ్యులు, దుష్టచిత్తు । లాదిరాక్షసు లిద్దర, త్యాగ్రహమున।నై

ద్రసుఖభంగమొనరింప,రౌద్రభంగి। సమయఁజేసెనుదల్పకీ,టములఁబో
లె॥ ౧౮౮॥ (గీ) శ్రవణసుఖగానకోవిద,బ్రహ్మభృంగ।గర్భమై యేవి
భుని నాభి,కమలమార । మానసేందు నికటమందు,నలరెనమ్మ । హా
త్ముఁడీతండె సుమ్ముధ,రాధినాథ॥ ౧౮౯ ॥ (చ) జగదతివృద్ధుఁ డ
య్యునుబ్ర,సన్నతబాలకుఁడైయకృత్రిమో । పగతచరిత్రుఁ డయ్యు న
తి,బంధురమాయికుఁడైయజుండనా । నెగడియు రామకృష్ణముఖ, ని
ర్మల జన్మగుఁడై వినీతభ । వ్యగరిమఁదాల్చియుండియున,నాదియు
నై యితఁ డొప్పుభూవరా ॥ ౧౯౦ ॥ (చ) పొలుపుగస్థూలనాసిక
వ,పుర్ధరుఁడీహరిస్కంధధూననో । చ్చలితసటావకీర్ణఘన,సాగర
వార్లుప్లుతమైనమేదిని, న్వెలయననావృతత్వమున, వేగజలోద్ధృతమైన
దానియ । ట్లలవడఁ జూచెనొక్కక్షణ,మద్భుతవైఖరినంచితంబుగన్॥
౧౯౧॥ (చ) అతిబలశాలియైన యితఁ,డద్భుతవైఖరి దివ్యభూరిసిం।
హతనువుఁదాల్చి వజ్రముఖ, రాయుధకోటికభేద్యమైసము । ద్ధతరణ
కండువైయలరు,దైత్యవరేణ్యునిఘోరవక్షము । గ్రతివిదళించెఁగోమ
లన,ఖంబుల నీకథవింటివేకదా॥ ౧౯౨ ॥ (మ) వినుమెవ్వానికరాగ్ర
ఘట్టితహరి,ద్విక్రాంతదంతావళా । స్యనృసింహాకృతి సన్నఖంబులున
దీ,శాభంగరంగత్తరం । గనటచ్ఛుక్తులు పోలె భూరితరది, గ్గంధేభ
కుంభస్థనూ । తనముక్తాఫలరాజిగర్భతనుమో, దంబొప్పఁ జాల్చె
న్రిహిన్॥ ౧౯౩ ॥ (సీ) అనఘస్వయంజాతుఁ, డవరజాఖిలలోకుఁ
డైన యీహరిసము,దగ్రదీప్తి । జితవిరోచనుఁడయి,చెలఁగు విరోచ
నపుత్రునివలననీ,భువనములను । బ్రాపింపఁ దలఁచిన,పాకశాసనునకు
నవరజుండై పుట్టె,నంచితముగ । నీవామనుఁడు ధాత్రి,నెంతగైకొనఁ
జాలునని దానవులు నవ్వ,నంతలోన॥ (గీ) నంఘ్రివిక్షేపమునదివ,మా
క్రమించి । పొసఁగ శశిసూర్యమండల,ములనుదాఁటి । మూఁడు పద

ములఁ దృటిలోన, ముజ్జగంబు । లాక్రమించెనీమహనీయుఁ, డద్భుతము
గ॥ ౧౯౭ ॥(సీ) గగనంబులంఘించి, నగముభంగిగరీయమైన మహా
చ్ఛది, వ్యాంఘ్రిచేతఁ । గ్రాంతకంధరుఁడైన, గతిదుర్బలుండైనబలివా
సవునకును, బద్ధుఁడయ్యె । నింద్రనీలచ్ఛాయ, నెసఁగుతదూరువు కడుదీ
ర్ఘమైదూర, గతమునగుచు । వ్యోమంబు దాఁటిత, దూర్ధ్వముఖంబు
గాఁ జనుచుండస్వర్ణదీ, స్పర్శచేత॥ (గీ) దానిపయికుద్గమించియం,
దముగఁబాఱు । భానుతనయాప్రవాహంబు, భాతిసురలు । గాంచి
యచ్చెరువందిరి, కర్ణిదేవ । హితముఁ జేసినధన్యాత్ముఁ, డితఁడెసు
మ్మి॥ ౧౯౮ ॥ (వ) మఱియు నమృతవిభాగకాలంబున శిరశ్ఛేదంబు
చేత బద్ధవైరుండైన సైంహికేయుండీహరికప్రకృతిసేయ సమర్థుండు
గాకయతిరమ్యంబైన తదీయవదనంబుతో సాదృశ్యంబునొందిన శశాం
కునిప్పటికి బాధింపుచున్నాఁడు అనపాయస్వరూపకుండగుటంజేసి య
ప్రతిహతస్మరణశక్తిగల యీకృష్ణుండుపదేశపరంపరాపగమంబువలన
నధ్యయన విచ్ఛేదంబునొందిన వేదంబులను గ్రమ్మరఁబ్రవర్తింపం జే
యుటకు నత్రిగోత్రంబునందుదత్తాత్రేయనామకుండై జన్మించెమఱియు
నితండు పరశురామావతారంబునొంది యర్జునకాంతారంబునువినా
శితప్రచురపత్రసంపత్తిగలుగునట్లుగావిలూనభూరిబాహుశాఖంబుగా
సముజ్ఝితచ్ఛాయంబుగానొనరించె మఱియునివ్వాసుదేవుండురామనా
మంబున దశరథునకుఁ బుత్రుండై జన్మించివిధ్వంసితదృప్తదశాననం
బైన లంకను దేజంబుచేత నధికవిభీషణంబుగా నొనరించె నిప్పుడిం
ద్రశత్రులైన రాక్షసుల సంహరించుటకు విరించిచేతఁ బ్రార్థితుం
డై వసుదేవనామకుండైన కశ్యపునకుఁగృష్ణాభిధానంబున నవతరిం
చె నిమ్మహాత్ముని చరిత్రంబులు లోకపవిత్రంబులు భవలతాలవిత్రంబు
లైయుండు నిమ్మహానుభావుని ప్రభావంబు గొంత యెఱింగించెద

వినుము॥ (చ) అనిమిష లోకవల్లభుఁడు, నంత జగత్పతియైన యీ
నవా । బ్జనిభ విలోచనుండు సుర, పట్టికలచేతను వల్లవాళిచే ।
తనుదధి ద్రచ్చనిచ్చిడేచి, తాతయి కేముసహింపఁ జాలమం । చనిశము
ప్రీతిచే గదితుఁ, డైనవిభుండునృపాలశేఖరా॥ ౧౯౬ ॥ (గీ) కడిమి
రిపులచే ననవాప్త, గంధమగుచు । ఛాయచేవిజి తామర, శ్రమము
నగుచు । వెలయు పారిజాతంబు ని, వ్విభుఁడుదేవ । విభుని దర్పం
బుతోఁగూడఁ, బెల్లగించె॥ ౧౯౭ ॥ (గీ) విమలఫాలంబుచే శంభు,
విభ్రమంబు । గన్న చైద్యునిమూడవ, కన్నుచండ । మారుతస్పర్శ
మున దీప, మాఱినట్టియి। నీహరిస్పర్శనంబున, హీనమయ్యె॥ ౧౯౮॥
(గీ) పరుసఁగోలత్వమును వల్ల, వత్వమొంది । యనఘుఁ డీశౌరిదం
ష్ట్రాగ్రము, జాగ్రమెత్తి । యంబుసంకట నిమగ్న, మైనదానిఁ । బ్రే
మగోమండలము నుద్ధ, రించె నధిప॥ ౧౯౯ ॥ (వ) ఇట్టియనంతమ
హిమోన్నతుండైన యీకృష్ణుండు పరోక్షంబున యాగశీలురచేతఁ
బూజింపం బడుచుండునీ పురో భాగంబునఁ బ్రత్యక్షంబుగా సుఖాసీ
నుండై యున్నవాఁడు గావుననీవతిధన్యుండవై తివిమ్మహాత్మున కర్ఘ్యం
బొసంగి యెంతకాలంబు నీవంశంబుండు నంతకాలంబు వనంబులందు
సాధువాదంబు నొందుమని పలికిన భీష్ముని వచనంబువిని సామ్రాజ్యశ్రీ
ధురంధరుండైన యుధిష్ఠిరుండు సమస్తరాజ సమక్షంబున శ్రీకృష్ణునక
ర్ఘ్యదానంబు గావించిన నమ్మహాత్ముండనర్ఘ్యుం డయ్యెనంత॥ (క)
నరనాథవిరచితంబగు । హరిపూజనుజూచి చైద్యుఁ, డసహిష్ణుండై ।
నెఱిఁగసలెను బరశుభమ । త్సరిగాదొకొమానిమాన, సంబుధరిత్రిన్॥
౨౦౦ ॥ (గీ) శౌరియందు మొదల, సక్రోధుఁడగు చేది । నాథుఁ
గృష్ణపూజ, నమునఁగినుక । తీవ్రమగుచుఁ గ్రమ్మె, దేహినిసమదోష।
కాలమైనజ్వరము, గ్రమ్మినట్లు ॥ ౨౦౧ ॥ (ఉ) తెంపుననందుఁగల్గు

నర, దేవవరేణ్యగణంబు నెల్లఁ దర్జింపుచునున్నవానివలె, శీఘ్రమునన్ను వనత్రయంబుగం । పింపఁగఁజేయునట్టియతి భీషణక్రోధరసోల్లసచ్ఛిర॥ కంపముఁ జేసెమౌళిగత, కాంచనరత్నరుచుల్చలింపఁగన్॥ ౨౦౨॥ (చ) ఘనతర కోపవేగమునఁ, గన్నులనశ్రుకణంబు లొల్కఁగ్రో । ధనిబిడసోష్మవాగ్దలదు, దగ్రకపోలతలుండు స్వేదతో । యనికర బిందుదంతురక, రాగ్రుఁడునై శిశుపాలుఁడత్తఱి । న్దనరె సభాంత రంబునఁద్రి, ధాపరిభిన్నగజంబు చాడ్పునన్ ॥ ౨౦౩ ॥ (మ) పరిభూతాఖిలరాజలోకుఁ డగుచు, న్భాసిల్లుచైద్యుండుదు । స్తరక్రోధోద్ధితఘర్మవాలి స్తతనువుం, దత్పద్మమధ్యంబున । న్నరబిందుచ్యుతిగల్గినట్లుగవడిన్, జాడించె సంరంభియై । గురుపాథోధిసముత్థితాదిమ మహాక్రోడంబు చందంబునన్॥ ౨౦౪ ॥ (వ) మఱియును సంహాత పర్వతశిఖరసంకాశకరినాంసమండలుండైన యాశిశుపాలుండు క్రోధాతిశయంబుననవిగాహితకంపంబగు స్తంభంబును స్వనకంపిత సభాసదనంబుగలుగునట్లుగా నాశ్లేషణంబుగావించె నపుడు కమనీయకేయూర ద్యుతిపిశంగితంబైన చైద్యుని బాహుమండలంబు క్రోధవహ్ని జ్వాలాజాలపరీతంబైన దాని యట్లుప్రకాశించెనప్పుడుగురుతరకుటిలభ్రూభంగభీషణీకృతలలాటంబైన చైద్యునివదనంబు గ్రమ్మరమూడవ నేత్రంబుచేతఁ గృతసంసర్గంబైన దానిపగిది నతిభయంకరంబై చూపట్టెమఱియుఁజైద్యునిలోచనంబతిరక్తభావంబునొంది సాహసంబునందుఁ గృతనిశ్చయంబై యగణితభయంబై సమీపంబునందున్న ఖడ్గలతనుబ్రియసఖింబోలెనవలంబించె మఱియు మహోన్నతశైల శిలా కర్కశంబైన స్వకీయసక్థిప్రదేశంబునఁ బ్రసారితాంగుళి పాణితలంబుచేతనతిభీతచపల పలాయమానజనాకర్ణిత భయంకరనాదంబు గలుగునట్లు తారంబుగాఁబ్రహరించెనిట్లు చైద్యునిచేత మిక్కిలిఁ గ్రోధంబుగావింపం బడి

యెవికారగుప్తిగలదయ్యును జిత్తంబువిశేషంబుగా విప్రియంబునుబ్రా
పించివికారంబునొందుటది యేమిచిత్రం బివ్విధంబుననాచైద్యుండుమొ
దలం బూర్వోక్తశిరః ప్రకంపనాది గాత్రారంభవికారకృతముకుళబం
ధంబును భావికలహ ఫలయోగంబునైన కోపప్రసవంబు వక్ష్యమాణ
వాక్యంబుచేత వికాసంబునొందింపుచు నిర్భీకుండై సజలజలదగర్జిత
గంభీరస్వరుండైయాసభాస్థానంబునందుఁ బ్రతిధ్వనులు సెలంగనత్యంత
రోషవశంబున నతిపరుషస్ఫుటతరాక్షరంబుఁగలవాక్యంబున నిట్లనియె ॥
౨౦౫॥ (చ) నరవరపార్థ నీవు నర, నాథులచేతనపూజ్య మానుఁడౌ।
మురపరిపంథికఘనమతి, ముఖ్యమటంచు నొసంగి తక్కటా । స్థిరమతి
జుట్టమంచునిటు, చేసితివంతియెకాని పాత్రమం । చెఱిఁగి యొనర్పలే
వయిత్రి, వీతఁడు యోగ్యుఁడెయగ్రపూజకున్ ॥ ౨౦౬ ॥ (గీ) రాజగు
ణములేని, రామానుజుండురా । జార్హపూజగొనఁగ, నర్హుఁడ
గునె । రాజశిఖులుచుట్టు, రాజిల్లుచుండహ। వ్యంబుగొనఁగఁ గుక్క,
కర్హమగునె॥ ౨౦౭ ॥ (గీ) అనృతవాక్యమాడ, వనినీవుపటహావా।
క్యములబ్రోయఁ బడితి, వవనినింద్యుఁ । డైనశౌరికిప్పు, డర్ఘమిచ్చుటఁ
జేసి । యదియుఁ గార్యకలన, ననృతమయ్యె ॥ ౨౦౮ ॥ (చ) నృప
తియధర్మరాజవగు, నీకెటు ధారుణిధర్మరాజనాఁ । గపటపుపేరు
గల్గెనటు, గల్గుటయుక్తమదెట్టులన్నఁగ్రూ । రపుకుజవాసరం బునకు,
గ్రక్కునమంగళవారనామము । స్ఫురణతఁ గల్గ లేదెమఱి, నీకునునట్టు
లఁ గల్గెనామమున్ ॥ ౨౦౯ ॥ (శా) కుంతీనందనులారయీహరియె
మీ, కుంబూజ్యుఁడౌ నేనిబ । ల్సంతోషంబు మఖచ్ఛలంబునఁదిర, సా
రార్థమాహూతమై । పంతం బొప్పఁగ వచ్చినట్టినృపతి, వ్రాతంబు
సిగ్గేదిమీ । పొంతన్నిల్వఁగ నేమికార్య మిచటం, బోవచ్చువారిండ్ల
కున్ ॥ ౨౧౦ ॥ (గీ) బాలిశులుగానమీరుగో, పాలకునకు । నగ్ర

పూజయొనర్చి తీ,రన్ని దెలిసి। తలయుమూతియునరిసిశం,తనుతనూజుఁ।
డిట్టిగుణహీన దుర్బోధ మెట్లుచేసె॥ ౨౧౧ ॥ (వ) అనియిట్లు భీ
ష్మునిదిక్కుమొగంబై॥ (గీ) అరయనగ్రపూజకు యోగ్యు, లార్యవర
నుచుఁ। బలికితీవందుఁగృష్ణుఁడె,వ్వాఁడు చెప్పు। మిళని వైతాళికుని
భంగి,నుతి యొనర్చి। నందువలన నిందు్యండ వీ,వాపగాజ॥ ౨౧౨ ॥
(గీ) అతిజరుండవు చపలుండ, వైననీవు। విశ్రుతోర్వీ భృదధికుల, వి
డిచినీచు। నందు నిటునిత్యనిరతుండ,వగుటఁజేసి। నిమ్నగానందనుఁ
డవౌట,నిక్కమయ్యె॥౨౧౩॥ (వ) ఇట్లుభీష్ముని నిందించి పదంపడికృష్ణు
నుద్దేశించి॥ (చ) అగునగు రాజయోగ్యమగు,నర్హణ మీవుపరిగ్రహిం
పఁగాఁ। దగదది యేను చెప్పవలె, నాఘవిరాజునాకానానేనఁటం।
బాగిభవదీయచిత్తమున, యోజన సేయుము చేయవేని నీ। కగుబహు
రాజగర్హణము,నర్థము వాటిలునిక్కమచ్యుతా॥ ౨౧౪ ॥ (చ) ప్రథి
తముగానరణ్యమున, బాలురతోడుగఁదేనె యీగలన్। శిథిలముచే
సియమ్మధువు,చెచ్చెర సారెకుఁ ద్రావినందునన్। మధురిపు నామ
ముంగలిగె,మానక నీకిపు డంతెగాకయు। య్యాధమ మధున్వడిందు ని
ము,నందునఁగాదటు పేరుగల్గుటల్॥ ౨౧౫ ॥ (గీ) అల్ప బలుఁడవు
ముచుకుంద,తల్పరక్షు। ణుఁడవు మాగధక్షీణ వీర్యుఁడవునైన। నీ
కుబలదేవ సాహాయ్య, నియతిగాదె। సబలతాసిద్ధి గలుగుట,జాల్మ
వర్య॥ ౨౧౬ ॥ (గీ) శత్రుసైన్యభీతి, సంభ్రాంతనిజసైన్య। మా
జిఁబ్రోవఁజాల,నట్టి నీవు। చక్రధరుఁడటంచు,జనులు పేర్కొనసీర।
థాంగమిటులఁదాల్చి, తౌరనీవు॥ ౨౧౭ ॥ (గీ) మునుయయాతిశా
ప,మున రాజ్యలక్ష్మికిఁ। బతివి గావునీవు, బంధునిహిత। నామపద
నువార్ధి,నందినిఁగైకొంటి। శ్రీపతిత్వ సంజ్ఞ, చెల్లెనీకు॥ ౨౧౮ ॥ (గీ)
విమతు నెదిరించిరణము గావింప శక్తి। లేక యుండియు మింటన,

స్తోకపదముఁ । జూఁపి నందునవిక్రమ, శాలివనుచుఁ । బ్రస్తుతికి నె క్కితిదియొక్క, పౌరుషంబె॥ ౭౧౯ ॥ (గీ) మున్ను మేదిని నెత్తితి, వ న్నమాట । నిజమొకల్లయొ నేరము, నిశ్చయింపఁ । బ్రస్తుతంబు ప్ర త్యక్షకార్యంబుగాదు । భూమిధరుఁడను పేరెట్లు, పొందితీవు॥ ౭౨౦॥ (వ) మఱియునీవు సర్వమహీపతులచేత నవధూతుండ వయ్యును క్ష ణకాలంబు క్రాంత కరతల ధృతస్వల్ప శైలుండవగుచు మహీతలంబు నందుఁదులితమహీధరుండని పలుకం బడితివిదియు ధన్యత్వం బింతియె కానిమాయట్టి బలవదరాతితోలనంబు వలనఁ గలిగినది కాదుపాపాచా రపరుండవగుటంజేసి దుర్బుద్ధివైననీవు ఫలకాలంబునందు దారుణంబై ననరకంబును జయింపంజాలక నరకవిజయియను ప్రసిద్ధికొఱకు భూ పుత్రుండైన నరకునిజయించితి విదిలోకప్రతారణ మాత్రపరంబెగాని పరలోకశ్రద్ధగాదు నీవుగుణహీనుఁడవు సకలదోష రాశివైన యీనీ శరీరంబు సకలశౌర్యాదిగుణవర్జితం బగుచునుండ సత్వాదిగుణ త్రయ పరిత్యాగప్రయాసంబును వ్యర్థంబుగా నేలయధిగమించెదవునీ వసమీ క్ష్య కారివి నిరస్తగుణుండవైన నీయందుఁ బరిహాసకరంబైన యీపూ జనంబపగతకేశంబయిన శిరంబునందుఁ గంకతికయుంబోలె మిక్కిలిన సంగతంబైయున్న దనికృష్ణుని నిందించి పదంపడి యచ్చటనున్నరాజుల నందఱం జూచి వారలకు రోషాత్పాదనంబు సేయుచు నిట్లనియె ॥ ౭౨౧ ॥ (ఉ) ఓయువ నీంద్రులార వినుఁ, డుగ్ర మృగంబులఁ బోలు మిమ్ముఁగాం । తేయుల నాదరించి కడు, తెంపునఁ గుక్కకుఁ బోలె శౌరికిఁ । బాయక పూజఁజేసిరిది, పార్థివముఖ్యులకుంబరాభవం । బీయతినింద్యపూజను స,హింతురె మానముగల్గుభూపతుల్ ॥౭౨౨॥ (క) హతపుణ్యుండగుకృష్ణుఁడు । హతవృషభుం డగుటగోఘ్నుఁ, డ శుచితనువున । మ్మతినంట రాదురాజో । చిత మానము గొనఁగ

నెట్లు, చెల్లునితనికిఁ॥ ౨౨౩ ॥ (క) చనుఁ బాలిచ్చినభామిని । జ
ననీసమ యండ్రు బుధులు, స్తన్యము గొనిపూతనఁ జంపె నిర్దయుండై ।
యనయము శ్రీమాతృహంత, యగునితఁడుర్విఁ॥ ౨౨౪ ॥ (వ) మ
ఱియుఁ జపలుండగు కృష్ణుండు శకటమర్దనంబును యమళార్జున
భంజనంబును గోవర్ధనధారణంబును వాత్యాసురవిదారణంబు మొద
లగు నేనేకకర్మంబులఁ జేసె నాయాకర్మంబులచేత ధీరచిత్తులగు వా
రికి విస్మయంబేల కలుగకయుండు నదియునుంగాక యుగ్రసేన తన
యుండైన కంసుని పసులంగాచుచు నసుకరంబైన స్వామివధంబాపా
దించె నది పరమాద్భుతం బితండు నరపశువగుటకు సందియం బేమ
ని యిట్లుక్షాంతవైరి బలభరుండు నసహిష్ణుండు నగు శిశుపాలుండు
నిష్ఠురంబగునట్లుగా దుర్వాక్యంబులు పలికి యప్పుడు నరకపుత్రుని
తోఁగూడ దత్తంబైన పరస్పరకరతాడనంబు గలుగునట్లు తారంబు
గాఁ గృష్ణదోషోద్ఘాటన సమ్మోదంబున నట్టహాసంబు గావించె॥ (సీ)
పరుషంబులగు శిశుపాలుని మాటలువినివాసుదేవుండు, తనప్రతిజ్ఞ ।
కటుహాని గల్గునో, యను భయంబునఁగుపితుఁడు గాఁడు సత్యసంధు
నిమనంబు । చలియింపఁజేయనే, జనులకు శక్యంబుయాదవ వీరుల,
త్యాగ్రహంబు । గలిగియు విభుచిత్తగతి విచారించి చైద్యుని మీఁదఁ
గవియక, యూరకుండి॥ (గీ) రపుడు శౌరియలంఘ్యాత్మ, లపితపా
శ । బద్ధుఁడైవానితొల్లింటి, పాపవాక్య । శతమునటు ద్రోచిపుచ్చి
త, త్సమయనింద । నోక్తులన్నియు లెక్కింపు,చుండె నపుడు॥ ౨౨౫॥
(క) కృపణుఁడగు చైద్యుతొల్లిటి । యపరాధ ములనుదలంపఁ, డ
య్యోరమేశుం । డుపకార ములనె తలవుదు । రప కారములను ద
లంప, రార్యులు ధాత్రిఁ ॥ ౨౨౬ ॥ (క) మందాకినితన యుండు
స్వ । నిందన మెన్నకరమేశు,నిందనమునకుఁ । డెందమునఁ గనలి.

వాత । స్పందనజలరాశి రవము,చాడ్పునc బలికెన్॥ ౨౭ ॥ (చ)
గుఱుతుగ సర్వలోకముల,కున్ విభుండును గడుపూజ్యుండైన యి।మ్ము
రపరిపంథి యీసభను, బూజ్యుడు గాడని యెవ్వండుద్ధతిన్ । వెఱ
వక పల్కునట్టి యవి,వేకిశిరంబు పయిన్సభా సదుల్ । వరుసనుతింప
నా యెడమ, పాదముc బెట్టెద నేడు చూడుండీ॥ ౨౮ ॥ (చ)
అనియిటుజాహ్నవీ తనయుc, డాడిన తద్వచ నార్థమప్పుడే । యను
భవమైన యట్లుకలు,షాకుల మానసులై యితండుతా । మనలగణిం
పకేట్లు దుర,హంకృతి నింతటిమాటc బల్కునే । యనిపటురోషసం
క్షుభితు,లైరలచేదిప పక్షభూ-పతుల్ ॥ ౨౯ ॥ (సీ) అతులకో
పారుణీ,కృతమాటచే నీలతారకానమితోరు, తామ్రనయన । మైన
బాణాసురు,నాననంబుసశంకువగుసూర్యబింబంబు, పగిదిలోక । భీక
రంబగుచు దీ,పించెవికాసిత రక్తతరోగ్ర, నేత్ర ప్రసూన । దీప్రంబై
నిజకాంతి, దీప్యమానుండయి యర్యమారుణ దేహుc, డగుచుcజాల॥
(గీ) వెలుcగు దుమ్రుండను నామంబు,గలుగు రాజు । రెండవవిషద్రు
మంబుపో,లిక నలరుచు । జనులు భీతిల్లc దత్సభా,సదనమందుc। జూ
డc బడుచుc జరించెc బ్రస్ఫురణలీల ॥ ౩౦ ॥ (గీ) తగననిర్వాణ
వైరాగ్ని, యగుట మిగుల । నంత రాదగ్ధిత విడిచి కో,పా నిలము
న । విహతమై పొగలొందిన, వేణుధారి । చేజ్వలితమయ్యెవృక్షం
బు,చేతc బోలె॥ ౩౧ ॥ (గీ) ఉత్తరముc జెప్ప నోరెత్త,నుత్తమా
జు । రాహువదన కరాళమై, క్రోలు ముఖము । లక్షితాజునదం
తమై, యాత్మజంబ । గ్రస్తశశధరమైనట్లు, గానవచ్చె ॥ ౩౨ ॥
(వ) మఱియు స్వభావకోపనుం డగుటం జేసి ముఖరాగాది చిహ్నం
బులచేత నిరంతరంబు కుపితుండైన వానిరూపంబు పగిదిc జూపట్టు
రూపంబుచేతc బరిపంథిలోచన భీషణుండైన దంతవక్త్రుని యత్యు

చ్చాట్టహాసంబు వజ్రాపాత శైలతటధ్వని భంగిఁ గ్రుద్ధుండైన వానిఁ
గా సూచింపంజేసె నతిరౌద్రంబైన క్రోధం బాకస్మికంబుగా రయం
బునం జనుదెంచి రాజమండలం బాశ్రయించె మఱియు రుక్మియను
వాని హృదయంబునందు రుక్మిణీహరణ కాలంబునం జనియించిన సం
తాపవహ్ని భీష్మవాక్యశ్రవణంబున నభివృద్ధినొంది యధికంబుగాఁ బ్ర
జ్వలించె సుబలుండను రాజు శిథిలీకృతమహామహీధరబంధనయుఁ దీరం
బునందు భూకంపంబువలనఁ జలితజలరాశిసలిలయు నత్యంత భారం
బువలన నమ్రీకృతఫణిఫణామండలయునైన భూమిని గోపావేశంబునఁ
జరణతాడనంబుఁ గావించెఁ జక్రపాణిపూజనంబుచేత రాజులు కుపి
తులగుచుండ నాహుకియను రాజు యుద్ధలాభంబు గలిగెఁగదా యని
మనంబున మిక్కిలి సంతోషంబు నొందెఁ గాలయవనునివదనంబు జగం
బుమ్రింగ నప్పళించినట్లు వివృతం బగుటవలన నతివికృతంబై యతికో
పంబునఁ బ్రతిబద్ధవచనంబై యతిరౌద్రంబై యొప్పె సమస్త రాజుల వ
ధించుటకుఁ బ్రసారితంబైన దీర్ఘబాహువుపరిఘంబుచేత సత్వరంబు
గాఁ బదచలనంబుగావించు వసునామ రాజుచేత నుత్థానవేగంబు వల
న దుర్నిమిత్త సూచకంబుగా స్వకీయాంబరంబు స్ఖలితంబయ్యె॥ (సీ)
అప్పు డిప్పగిది ఘోరాకార రాజ మండలము కందర్ప సైన్యంబు
పగిది । నవికృతచిత్తుఁడౌ, హరిబోధిసత్త్వుని యగ్ర భాగంబున, నతి
భయంక । రత్వంబుఁ బ్రాపించె, రమణ ననభ్యస్త సాధ్వసు లగుట
చే,సంగరార్థు । లైన సభాస్థిత, మానవనాథులు శిశుపాలు నకుఁ
బ్రీతి,సేయఁబూని॥ (గీ) కనకమయచారు కోటీర, ఘటితరమ్య ।
సాంద్రమణిరత్న కిరణ సం,చలితభిత్తి। కలత నూతన స్ఫటికోరుకాం
తులగుచు । నొండొరులఁ బిల్చికొని లేచి, రుగ్రులగుచు ॥ ౨౩౩ ॥
(గీ) స్ఫురితలోచన సుమచలా, ధరదళములు । కంపిత భుజాగ్రశా

ఖలు, గలుగునట్లు । చలిత రోచుల చేతఁ ద,త్సదన మపుడు । మా రుతోద్ధూత వనవిభ్ర,మంబునొందె॥ ౨౩౪ ॥ (గీ) భూరిగర్వావ ధీరిత, భువనులైన । చైద్యపక్షావనీంద్రులు, శౌరిదృణము । గాఁ గనెంచిరి ధర్మజు,గణన సేయ । రైరిపీడరి భీష్మభ,యంబు మదిని ॥ ౨౩౫ ॥ (గీ) అంతఁజేదిపుఁ డహిభంగి, నధికఫూత్కృ । తంబు సేయుచులోక సం,తాప సహిత । గాత్రుఁడై కీర్ణదంతాగ్ని, కణములురులఁ । బటువిషప్రాయ వాక్యంబుఁ,బలికె నపుడు॥ ౨౩౬ ॥ (గీ) కుంతినందను లేవురు, కుండకులును । వృద్ధరాజ కన్యకయీస,రిత్సుతుండు । పసులగాపరి శౌరియీ, పంద లిపుడు । భూరమణులార వధ్యులు,గారెమనకు ॥ ౨౩౭ ॥ (క) బవరంబున నాయొక్కని । సవిధంబుననిల్వ లేఁడు స్వల్పపు కార్యం । బవధీరిత సురులగుమీ । రవనిం దోడ్పడిన నెంత, హాలియనమునకుఁ ॥ ౨౩౮ ॥ (గీ) భీష్మపార్థులీసభయందుఁ, బెద్దఁజేసి । పలికిరీ కృష్ణుని తనితో,బంధురగతి । సమరమొనరించిచూతము, సాధ్వసాధు । భావమది తెల్లమగువేయు, పలుకులేల ॥ ౨౩౯ ॥ (క) తడయక నాతోననికెం । గడఁగిన కృష్ణునిశరీర, గతరక్తము బ । ల్విడి మదిషుపీత శేషము । నుడుగక ధరగ్రోలు విహగ,యుతముగఁ గాంక్షఁ॥ ౨౪౦ ॥ (క) అనియిటు చైద్యుఁడు పరుషవ । చనముఁబలికి పాండుసుతులు, సాంత్వోక్తులనెం । తనివారించిననిలువక । చనియెన్నిజ శిబిరమునకు, సరభసమలరఁ ॥ ౨౪౧ ॥ (వ) అప్పుడు స్వభావదాక్షిణ్య సంపన్నులును క్షమచేతమహిత మానసులునగు పాండునందనులు మహాసంఖ్యాపకారి యగుటంజేసి సద్యోవధ్యుండైనను క్షమచేతను దాక్షిణ్యంబుచేతను మాతృబంధుత్వంబుచే తనుయాగార్థ మాగతుండగుట చేతను గృపచేతను శిశుపాలుని యందుఁగోపింపకుండిరంతఁ జైద్యునిర్యాణా నంతరంబ చైద్యపక్ష రాజకు

వారలందఱు యుధిష్ఠిరదేవ యజనంబున నుండి యప్రతిహత మనోర
థుండై చనుచున్న దమఘోషజుని వెనుకొని యశ్వమేధీయాశ్వంబు వె
నుకొని చనుతద్రక్షక రాజపుత్రులుం బోలెనతిరయంబునం జనిరి॥ (క)
జవనాశ్వంబులచేఁ జై । ద్యవిభుఁడు రథ్యాంతరముల, నటుదాఁటిచ
నన్ । దవిలి కనుంగొనవచ్చిన । యువతులకోరికలు సఫల,మొందక
యుండెన్ ॥ ౨౪౨ ॥ (గీ) జన సమూహంబు గుమిగూడి, సరణియం
దుఁ । గలసి గుసగుసలాడుచుఁ, గాంచుచుండఁ । జేదిపతివేగ శిబి
రంబుఁ, జేరఁబోయి । బలము సన్నద్ధముగఁ జేసె,బవరమునకు॥ ౨౪౩॥
(గీ) అపుడు శాంఖికసస్య దా,స్యానిలప్ర । పూరితంబయి గిరితట,
మూర్ఛిత ప్ర । తిస్వనంబయి తద్యోథ, తీవ్ర శంఖ । నిస్వనంబదివి
ననమ్యో, నిబిడముగను ॥ ౨౪౪ ॥ (వ) మఱియుఁ గల్పాంతకాల ప
వనప్రేరిత సంవర్తకాది మహాజలధర దారుణ నినాదంబును గం
భీర నిజ రవాంత గర్త గుగు ప్రతి శబ్దాంతరం బగు చైద్యుని
సాంగ్రామిక దుందుభిధ్వని చెలంగె దుందుభితాడ నానంతరంబునస
సంభ్రమ విలోల సకల జన సమూహ సమాకులంబై పరితశ్చంచల
జ్యోతిశ్చక్రంబైన నభస్థ్సలంబునకు సాదృశ్యంబు నొందె॥ (గీ) దృఢ
తనుత్రాణధీరులై, తేజరిల్లు । నృపవరులు ధూమ పటలప,రీత మగు
ట । నతిభయంకరమైన మ,హాద్రిసామ్య । మొంది చూపట్టిరప్పుడు
యుద్ధవాంఛ॥ ౨౪౫ ॥ (గీ) మఱియొకనృపుండు పరిమూఢపరిజనం
బు । చేతనాలస్యముగ సమా, సీతమైన । వర్మమువిలంబ రోషం
బు,వలనఁగరయు । గమున నప్పుడుచూర్ణంబు, గానొనర్చె॥ ౨౪౬॥
(గీ) సమరలాభజనిత, సంభ్రమ సైన్యకో । లాహలాకులిత మ,హా
హయోరు । హస్తియందు యంత్ర,లతి ప్రయాసముగఁబ । ల్యాణమె
త్తిపెట్టి,రతిభరముగ॥ ౨౪౭ ॥ (గీ) ధౌతముఖగతహేమముమ్, డన

ములందు । విలసదిన మండలములౌట, వెలికిఁబర్వి । నట్టి దర్పంబుగ
లవాన్వియట్లనలరు । నతను దేహాశ్వములు ధాత్రి,నావరించె॥౧౮౭॥
(గీ) చక్రమండలోత్థ, చటులపరాగాభ్ర । వలయ మధ్యవర్తి, వర
రథములు । సాంద్ర ఘోషభీత, జంతువుల్గలుగున । ట్లశనుల క్రియఁ
బఱచె, నతిరయమున॥ ౧౮౮ ॥ (గీ) సంభృతోరశ్ఛదం బౌట,శశక
లాంఛ । తేందు రుచియగు దేహంబు, నొందినట్టి । రాజులుయథా
ర్థసంసిద్ధి, రహిత మధువుఁ । ద్రావి రుత్సాహ వర్ధనా, ర్థముసనతు
లై॥ ౧౮౯ ॥ (మ) కమలాక్షీమణి భర్తకాసవ మొసం,గఁగా సాసవం
బైనకాం । స్యమయాం చచ్చషకంబు నెత్తి పసమిం, చన్వాసనార్థంబు
సం । భ్రమతన్నించిన పద్మగ్రంథము గ్రహిం,పన్వాలు భృంగౌఘ
భా । రమునన్ గ్రక్కున నేల వైచెఁ గరము, ల్గంపంబు నొందన్ర
హిన్॥ ౧౯౦ ॥ (చ) అసదృశశోకబాష్పమలినాంబకయై యొక కో
మలాంగిత్య । క్తసరకయయ్యె శీఘ్రమునఁ,దద్గుణమైనశరీరసాదమ ।
ట్లసకలవాక్యవైభవము, నచ్ఛకపోలము లందు దట్టమై । యొసఁగినర
క్తిమంబును వ,హించెవిభుండనికిం గడంగినన్ ॥ ౧౯౧ ॥ (చ) అని
యొనరింపఁగాఁ జనెద,మంచు యువుల్పలుకన్ దదంగనల్ । ఘనతర
శోకవార్విహిత, కంఠనిరుద్ధ సమగ్రభాషలై । చనుఁడను వాక్యముల్వ
లుకఁ,జాలకసాంద్ర శుగశ్రుపూర్ణలో । చనముల చేత నుత్తర మొ,
సంగిరి భావ్యశుభంబుఁ దెల్పుచున్ ॥ ౧౯౨ ॥ (చ) కలనికిఁబోవు
చోఁబతులు, గాఢవిశాల మహీధరోల్లస । త్ఫలకసమానవక్షముల,
బంధురపీనపయోధరావృతో। జ్జ్వలతరవారవాణములు, బద్ధలువారఁ
గనాత్మపత్నులన్। వలనుగఁగౌఁగిటం గదియఁ,బట్టిరి కన్నుల నీరునిం
పఁగన్॥ ౧౯౩ ॥ (చ)విలసనశీలమైనయొక,పీనపయోధర శోక మా
త్మలోఁ। గలిగియు యాన వేళ నిజ,కాంతజమై షణిగానఁగన్నులన్ ।

వెలువడు బాష్పతోయములు నించకయుండెనుగాని పోరమే । ల్దిలఁ
గఁగ జాఱికంకణ మ్మి, లంబడు టాత్మనెఱుంగ దెంతయున్॥ ౩౫౫॥
(చ) పొసఁగ నవోఢయోతుఱపతి, పోరికి నేగెదనంచుఁ బల్కినన్। స్వ
సమఱిపోయి రమ్మనుచుఁ, బల్కఁగ నేరకయూరకుండి బ ల్వ్యసనము
చేత వల్లభుని , పాదముపై నిగళంబుఁబోలె ను । ల్లసితవినీలపంకజ
ద, ళచ్ఛవినేత్రమునించెన త్తఱిన్॥ ౨౫౬॥ (చ) అవశకునాతిభీతిమెయి,నం
బిక పల్కినతఱిన నో త్తుం। దవిలి వివృద్ధమన్యుఁడయి,తప్పక బాలకుఁ
డెందుఁ బోయెదీ।వవిరళ భంగిఁదాతయని,యాడఁదదస్ఫుటవాక్య మెం
తయు।న్వవశిఖిమాడ్కి నజ్జనకు,ధైర్యము నీఱుగఁ జేసెన త్తఱిన్॥ ౨౫౭॥
(సీ) మఱియొకసతిశర,సురలోక గతకామినులసురత సుఖంబుఁ,దలఁచితి
ప్పు । డయ్యప్సరస్సురతా, నంద మదినేఁడె యబ్బినట్లుగ నవ్వె, ద
నుచునీష్యన్ । చేఁబల్కి మఱియొక్క, చేడియప్రాణేశుఁడనికిఁ బో
వుచునుండ, నశ్రుజలము । ధవునకుఁగీడని, ధార్యమాణంబయ్యె నెగ
డుదుఃఖంబున, నిలుపలేక ॥ (గీ) మోచనముఁజేసెనకపట, బుద్ధులై
న । కాంతలకు సంవరణమెయు, క్తంబువెలఁది । చెక్కిలనుడిగ్గ
నంజన , సిక్తబాష్ప । ధారశోకాగ్ని పదవిచం , దానొప్పె ॥
౨౫౮ ॥ (చ) బిఱబిఱఁగొన్ని పాదములు, వెట్టిప్రియుండతిశోకసా
దమౌ । తరుణివిలంబిహస్తమునఁ, దప్పక క్రాలెడుకంకణంబులుం ।
దఱుచుగఁ దత్ప్రకోష్ఠములు , దాఁకఁగ జాఱినతన్నినాదము । ల్గర
మదితుమ్మటంచుక్షణ, కాలముపోవక నిల్చెన త్తఱిన్॥ ౨౫౯ ॥ (సీ)
వల్లభతముఁడైన, వానిముంగల గాత్రసాదంబు వలన వి, స్రస్తనిర్మ।
లాయతాంశుకయయి , యవనినభంబుననతిరభసంబు గా, నరుగునా
క్క । రమణిమహోల్కతో, సమముగాఁ జూపట్టె జననాథ నికరం
బు, జన్యమునకు । నరుగంగఁ దత్సహా,మరణోద్యతైకమానసయయి

మిగులదై, న్యంబునొందె॥ (గీ) యున్నపరిజన స్రవితబాష్పోద మ
య్యు । నోజనిశ్చల స్వాంత భ, టీజనంబు । చిత్తమునఁగాతరత్వం
బుఁ, జెందకుండె । నవనిమతుఁ గాములకు భ, యంబుగలదె॥౭౬౦॥
(వ) మఱియు నొక్కయువతి పతిదర్శనంబు మఱలం గలుగుట యతి
దుర్లభం బనియెఱింగి యత్యార్తచిత్తయగుచు రణంబునకుం జను వి
భుండు దృష్టిపథంబతిక్రమించు నందాఁక విలోకింపుచుండె మఱియొక్క
యంగన యిప్పుడె యక్షతుండవై సంగ్రామంబుననుండి చనుదెమ్మని
స్నేహయుక్తంబుగా భర్తనుద్దేశించి చేసిన యాశీర్వాదంబప్పుడెవి
గళద్బాష్పమైన యవ్వనితయశ్రుపూర్ణ నేత్రద్వయంబుచేతఁబ్రత్యా
ఖ్యాతం బయ్యె నొక్కవనిత రజఃకీర్ణమై భిన్నవక్త్రేందులక్ష్మియై
దివంబు ననుకరించె మఱికొందఱు యువతులు దిశలుంబోలె పీతశోభ
లై యుద్భ్రాంతసత్త్వలై యంతదాహంబు ధరించిరి మఱియుఁ
గొందఱంగనలు వాతసమూహంబులుంబోలెఁ బ్రతిదిశయందుఁ బరిభ్ర
మించిరి మఱియుఁ గొందఱు వరాంగనలు భూమియుంబోలెఁ గంపం
బునొందిరిట్లు మహీపతుల సంగ్రామ ప్రయాణంబునందుఁ గాంతలు
భావికాలాశుభంబు పూర్వంబుననె సూచింపం జేసిరి॥ (మ) క్షితిక
న్యాగిరిజాశచీ సదృశల, క్ష్మీనర్సమాంబాసము । న్నతగర్భోజలశుక్తి
మౌక్తికమణీ, నానావనీపాల సం । స్తుతచారిత్ర మహాప్రబంధకథి
కా, స్తోకప్రభా వోదయా । శతమన్యు ప్రతిమానశౌర్యవిలస, త్సౌం
దర్యపంచాంబకా ॥ ౭౬౧ ॥ (క) బలవైరిగర్వ భంజన । లలనా
జనచిత్తచోర, లక్ష్మీరమణా । జలజాతపత్రలోచన। కలియుగగో

పాలకృష్ణ, కంసవిదారీ ॥ ౨౬౨ ॥ (వంశస్థవృత్తము) సదానతా రాతిప్ర, సాదదాయకా । సదానతోయార్ద్రశిల, సచ్ఛయాంబుజా విదగ్ధకాంతాజన, వీక్షణ స్పృహా । ప్రదాంగసౌందర్యవి, భావనో హరా॥ ౨౬౩ ॥

(గద్య)

ఇది శ్రీరామచంద్ర కరుణాకటాక్ష లబ్ధవిద్యాసాంద్ర గోపినాథ వేంకటకవీంద్ర ప్రణీతంబైన శిశుపాలవధ మహాకావ్యంబునందు సూర్యోదయవర్ణనంబును దత్కాలోచిత నానావిధ వినోద వర్ణనంబును రైవతకపర్వతంబుననుండి యింద్రప్రస్థపురంబునకుం బునఃప్రయాణవర్ణనంబును రథగజహయపదాతుల గమనవిశేష వర్ణనంబును మాధవుండు సర్వసైన్య సమేతంబుగా ననేకనదులు పర్వతంబు లుత్తరించు మార్గస్థిత గ్రామంబు లన్నియు విలోకింపుచు యమునానది డాయం జనుటయు యమునానదీవర్ణనంబు నమ్మహానది నుత్తరించుటయు హరిరాక విని ధర్మనందనుండు తమ్ములుం దానును సర్వసైన్యసమేతంబుగాఁ జనుదెంచికృష్ణు నెదుర్కొని రథారూఢునిం జేసి మహావైభవంబున నింద్ర ప్రస్థంబునకుం దోడ్కొని పోవుటయుఁ బురస్త్రీవర్ణనంబును సభావర్ణనంబును హరిసభాసదనంబుప్రవేశించుటయు ధర్మరాజు రాజసూయయాగారం

భంబును యజ్ఞ వైభవంబును ధర్మజుని మహౌదార్యంబు
ను రత్నసువర్ణాభరణప్రభృతిదానంబుల బ్రాహ్మణులను ద
క్షిణ వర్ణంబుల వారిని సంతుష్టులం జేయుటయు యుధి
ష్ఠిరుండు భీష్మవచన ప్రకారంబున శ్రీకృష్ణున కర్ఘ్యం
బొసంగుటయు దానిం జూచిసహింపకశిశుపాలుం
డు కోపంబున భీష్మధర్మరాజకృష్ణులనిందించిస
హచరరాజులంగూడిశిబిరంబులకుంజనియు
ద్ధసన్నద్ధుండగుటయు ననుకథలంగల
తృతీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శిశుపాలవధమహాకావ్యము.

చతుర్థాశ్వాసము.

(క) శ్రీరుక్మిణీశ చరణాం । భోరుహపూజావిధేయ, భూరిగుణాలం। కారరసకావ్యనాటక।సారవిశారదసమస్త,జననుతచరితా॥ ౧॥ (వ) అవధరింపుమవ్వలికథయెట్లనిన నిత్తెఱంగున వసుమతీపరివృఢులందఱు సేనాసన్నాహంబు గావించిన యనంతరంబ దమఘోషనందనుండైన శిశుపాలునిచేతఁ బ్రస్థాపితుండై సమయసముచితోత్తరస్ఫురణశక్తిమంతుండైన యొక్కదూతసభాసదనంబున నాసీనుండైన హరియొద్దకుం జనుదెంచి ప్రియాప్రియరూపార్థాభిధాయకంబైనవాక్యంబున నిట్లనియె॥(చ) అరుదుగ మున్నునీవచట,నఘాపరిగ్రహణంబుసేయన । త్తఱిశిశుపాలుఁడెంతయును,దాదృశవిప్రియ మువ్వచించి క్రమ్మరనను తాపముంగలిగి,మానుగఁ దానరుదెంచిరోషసం । భరితుని నిన్నభీకుఁడయి,మానన సేయఁదలంచె నెమ్మదిన్॥ ౨ ॥ (చ) స్థిరమతినున్నసన్కుఁడగు,చేదిమహీశుఁడు సత్వరంబుగా । నఱమఱఁబోవఁబెట్టిప్రచు,రాధిగతాంగసుఖుండవైనని‌న్ । జిరవిపులోరువిగ్రహము,చేదగనిదర్ణయపీడనంబుదా । నుగువడిఁ జేసిసమ్మదము , నొందును గాకనితాంత మచ్యుతా॥ ౩ ॥ (చ) వలనుగఁ జేరిభూపతిభ, వత్ప

రవంతుఁడు గాననిప్పుడే । తలఁగక సర్వభూపతియు,తంబుగవచ్చిశి
రంబు చేతసొం । పలరఁబ్రణామము న్సలిపి,యచ్చుగఁ దావక శాస
నంబుదాఁ । దలధరియించి చేయునిది,తథ్యము వేఱవిచార మేటికిన్॥
౮॥ (సీ) సన్నియతస్వాంత,శక్తికముఁడవధిశుక్రపతంగతే, జుఁడవు
సర్వ । రాజవిధేయువ,తఁనుఁడవు నగునీకుఁబార్థివు లెవ్వరు,ప్రణతి
సేయ । రధికసాధ్వసరహి,తాత్ముండవగుచుఁ బరాభిభూతజనత,
నంచితముగ । నవలంబనముఁజేసి, నందుననరులతోనట్ల సమానుండ,
వైననీదు॥ (గీ) ఘనగుణంబులగణ్యత్వ,మునుధరింపు । చున్నయవికృ
ష్ణయనుచుని,ట్లొప్పిదములు । గానియప్రియగభణంబు,లైనప్రియవ।చ
నములువచించి మరలని,ట్లనుచుఁబలికె॥ ౫ ॥ (వ) యదువరాసాధ్వ
సుండవనపత్రపుండవు నతిమాత్రోజ్ఝితభయుండవు ననాస్తికుండవునవి
స్మయుండవుగావునఁ ద్వత్సదృశమహాగుణవంతుం డెక్కడలేఁడు కృత
గోపవధూరతివి వృషఘ్నుండవు విగతపాపుండవునగునీదు భయంకరన
రకప్రతిపత్తియిప్పుడుజనంబుచేత మిక్కిలిఁ బ్రకటింపంబడియె సానుచ
రుండవు గామహీభృద్విహితాపచితివియుబలంబులచేత ద్విషత్సమాహి
తసాధ్వసుండవునయిమహామహీభృదుపరిప్రదేశంబుననున్నమునీ నగరం
బునందలివీధులు ఘనజాలనిభవనజమ్బ్వాదినాగ కదంబకంబులచేతఁ బ
రికీర్ణంబులైదురాసదంబులుగాఁ గలవు నీశత్రుండు సకలాపిహితనిజ
పౌరుషుండునునియత వ్యాపద వర్ధితోదయుండును సతత వ్యాధియు
ననీతియునగుం గాక రభసంబువలనను పాగతుండైన చైద్యుని సబలుండ
వుసగదుండవునైన నీవు సమితియందుసంభావించుట కర్హుండవగుదు
వు రణంబులయందు శత్రునిషూదనుండైన శిశుపాలునితోడంగూడి చిర
కాలంబు సహాసర్వసాత్వతుండవై విశ్వస్తవిలాసినీ జనుండవు గమ్ము
ఈశిశుపాలుండు విజితక్రోధుండవు నసకృజ్జిత సంయతుండవు సప్రమ

దుండవైన నిన్నుఁ బురోభాగంబున ముదితుండై విలోకించుఁగాక యని యివ్విధంబునం బలికి యూరకున్న శిశుపాలుని దూతనవలోకించి చక్రపాణిచేత భ్రూసంజ్ఞాప్రేరితుండై కృష్ణానుజుండగు సాత్యకి యిట్లనియె॥ (సీ) ప్రణిధిశేఖర నీవు, బహుచతురుండ వప్రియగర్భమైనట్టి, ప్రియము మధుర । మగునట్లు పలికితి, వదియె మాకిప్పుడు ప్రియగర్భమైనయ, ప్రియమునయ్యె । నరయ బాహ్యంబున, కతికోమలంబును నంతరంగంబున, కాదర్పపద్మ । వృత్తకర్కశమయి, వెలయు నీవచనంబు శాకపలాశదే, శ్యతవహించె॥ (గీ) వీనులకు నతిమృదులమై, మానసమున। కధికపరుషసూచకమయి, యలరు నీదు । వచనమది పింగళాదిక, పక్షిరుతము । కరణి సన్మార్గగతులక, గ్రాహ్యమయ్యె॥ ౬ ॥ (గీ) భూవిభుఁడు కృష్ణునకు నగ్ర, పూజఁ జేసె । నందు మత్సరమేల మీ, యధివిభునకు । మస్తకమున ససౌరభ, మహితవృక్షు । సుమమునపిడంప నెవ్వఁడ, సూయసేయు॥ ౭ ॥ (సీ) అల్పులమానసం, బతితుచ్ఛమైయుండు రయమునఁ దద్గతా, ప్రియమునుచ్చ । రింతురంతర్గతా, ప్రియమును లోపలనిడుకొని యధికులు, వెడలనీరు । సతతంబు సుజనుండు, సర్వజనోపకారపరుండునై యుండు, విపులనతని । యున్నతిఖలురకు, నురుతరహృద్రోగకారిణియగు విచ, క్షణుఁడు పరుల॥ (గీ) సంపదకసూయ పడఁడెందు, సంతసించు । మధ్యముఁడు పరజనులసం, పదకసూయ। కల్గియును నోటఁ బుచ్చఁడు, కపటి యగుచు । నధముఁ డప్పుడె వెలిఁ బుచ్చు, నాఁగలేక॥ ౮ ॥ (క) ఫలహీననసతిసుమనః । కులపరివర్జితనవార్య, గురుసంతాప । ఖలతను ఖలతనువలె మతి । గల బుధుఁడవలంబనంబు, గావించునొకో॥ ౯ ॥ (గీ) పరుషములు వల్కఁ జేదిభూ, పతికిశౌరి । యించుకేనియు నుత్తరం, బీయకుండె । వనదనాదంబునకుఁ బ్రతి, ధ్వని యొనర్చుఁ । గాకహరి నక్రియుఁబులఁ, గలఁక పడునె॥

౧౦॥ (క) మతిమంతులు జితరోషులు । మతిహీనులు రోషజితులు, మఱివారలకు । స్సతతమసఖ్యము వైరము । క్షితిలో నెన్నఁటికి నైనఁ, జెల్లునె తలఁపన్ ॥ ౧౧ ॥ (క) తరమెఱుఁగక ఖలుఁడార్యులఁ । బరుషోక్తులు వలుక గౌర,వంబది చెడునే । ధరణిరజము పైసోఁకిన। గురురత్నంబునకు విలువ,కొంచెంబగునే॥ ౧౨ ॥ (గీ) పరులకత్యంత మోదసం,పాదిగాని । గుణము గలవాఁడు తుచ్ఛుఁడు,కోర్కెమీఱ। నన్యజనులనిందింపుచు,నాత్మజనుల । కెలమి సంతోషమొనఁ గూర్పఁగఁ,దలఁచుఁ గాఁడె॥ ౧౩ ॥ (చ) ఖలురుస్వకీయదోషమధి, కంబయినన్సహజాంధలోచనుల్ । దొలఁగక సూక్ష్మమైన పర,దోషమునందును దీర్ఘలోచను । ల్పలుమరునాత్మసంస్తవప,రత్వమునందు గభీరభాషణుల్। నలువుగ నన్యసంస్తవము,నచేఁడు నప్పుడు మౌనులెన్నఁగన్॥ ౧౪ ॥ (గీ) ఆత్మసుగుణంబులను బోలె,ననవరతము । పరులదోషంబు లెవ్వియుఁ,బలుకరార్యు । లాత్మయందె సంగోపన,మాచరింతు । రల్పబుద్ధులు విపరీతు,లగుదు రెందు॥ ౧౫ ॥ (ఉ) విక్రమవంతుఁడైన పృథి, వీపతి క్రూరవిషాహిభంగిని। ర్వక్రత వైరిమీఁదఁ దఱి,వచ్చినయప్పుడు చూపు శౌర్యమున్ । విక్రమహీనుఁడెప్పుడును, వెంబరవిత్తును బోలి కార్యహీ । నాక్రమవాక్యముల్సభల, యందఱచుం బటహంబు చాడ్పునన్ ॥ ౧౬ ॥ (గీ) అఖిలలోకైక విఖ్యాత , మగుటచేతఁ । దనగుణంబును దాఁ జెప్పి, కొనఁడు సాధు । వర్యు లెవ్వా రెఱుంగని,దగుటఁ జేసి। తన గుణంబును దాఁ జెప్పు,కొను ఖలుండు॥ ౧౭ ॥ (చ) సరసతసంధి సేయుటకొ,జన్యమొనర్చుటకో యదూత్తమున్ । బరువడిఁ జూడఁ గోరె శిశు,పాలుఁడటంచు వచించితీవు సు । స్థిరముగ దాని కవ్విధము,సేయుటయుత్తరమింక జాగువ । ల్దరుగుము వచ్చినం బిదపఁ,బార్థివతాకార్యము చక్కనయ్యెడిన్॥ ౧౮ ॥ (చ) చతురతమీవిధుండు దగ,

సంధి యొనరుచుట నిక్కమేని సం । భృతమతి యుద్ధసన్నహన, మే
టికిఁ జేసె మహాత్మ శౌరి ను । ద్ధతి వెఱపింపఁ జేసె నొకో, తన్మహా
మంబెఱుఁగండె వ్యర్థమీ । యతులప్రయాసమంతయు భ, యంపడు
నే హరి యింతమాత్రకున్ ॥ ౧౯ ॥ (ఉ) పండితమానివైన శిశు,
పాలుఁడు శౌరిసమక్షమందుఁ దా । మెండుగ దుష్టవాక్యములు, మిన్ను
కపల్కె శతాపరాధము । ల్నిండిన దాఁకఁ బైఁ దెగుట, నీతియుఁ గా
దనియోర్చె నన్నియున్ । నిండెఁ గొఱంత లేదికన, నిన్వధియింపఁగ
లాఁడు చైద్యునిన్ ॥ ౨౦ ॥ (గీ) వినుమ గళ గోపురా, ననుఁడ
వీవు । పలికిన దురుక్తిసమయంబు, గలయవచ్చు । నంతదాఁక రో
షానలు, నడ్డగించె । నింకఁ బలికిన దండ్యుండ, వీవు నీచ ॥ ౨౧ ॥
(గీ) శినిమనుమఁడిట్లు పలుక నా, చేదినాథ । వాక్యహరుఁ డతి దుష్ట
త, ద్వచనము విని । త్యక్తసాధ్వసుఁడై నేపున్, దనర మరల । నిట్టు
లనిపల్కె వినయంబు, నెసకమెసఁగ ॥ ౨౨ ॥ బుద్ధిశూన్యుఁ డైన,
పురుషుండు పరులచేఁ । జెప్పఁబడిన యంత, చేయఁజాలఁ । డూ
హచేసి కొన్ని, యుక్తులు గల్పించి । చెప్పెననుట చాలఁ, జిత్రమ
రయ ॥ ౨౩ ॥ (గీ) అరయ సువివేకి యాగామ్య, నర్థములనె
ఱుంగుఁ దనయంతఁ దానె ప, రుండు చెప్పఁ । దెలిసి కొని విశ్వ
సించుఁ దాఁ, దెలియ లేఁడు । పరుఁడు చెప్పిన విన లేఁడు, బాలిశుం
డు ॥ ౨౪ ॥ (వ) యదువరా యేనిప్పుడు సంధియగుణంబని యు
విగ్రహంబనర్థంబనియు నెయ్యది పలికితినవ్వచనంబు నీకనుగుశలంబగు
సుజనులు ప్రబల విరోధంబువలన స్వవినాశహేతుభూత కార్యకరణా
ద్యుక్తులైనపగతురయందును హితోపదేశతత్పరులగుదురు నాచేతస
ముదీరితంబులైన యీరెండు పక్షంబులలోన నీకు నెయ్యది శుభోద
ర్కంబగుదాని విభజించి కావింపుము సుజన స్వాభావ్యంబువలన సు

భాషితంబైన హితోపదేశవచనంబు దురాగ్రహగ్రస్త చిత్తులగు వారి యందు సూర్యాంశురక్తంబులగు పద్మాకరంబులయందుఁ జంద్రకిరణ జాలంబులుంబోలె నిరర్థకంబగు మఱియు॥ (సీ) పార్థివోత్తమ శిశు, పాలునివర్జించి భీమాగ్రజుఁడునిన్నుఁ, బెద్దఁజేసి । పూజించెఁ గావు నఁ, బుడమిలో గుణదోషములు విమర్శింపక, మూర్ఖ జనుఁడు । తన యిచ్ఛకొలఁదిఁ గ్రన్ననజేయు నను మాటకిదియె ప్రమాణమై, యెసఁ గుఁగృష్ణ । తలఁప నీపైభక్తి, గలయుమనుతునిచేఁ జేదీశ్వరుండుపూ, జింపఁబడక ॥ (గీ) యున్న నేమి యన్న, రోత్తముండె గురుండు । పరఁగమాంస లుబ్ధ,హరివిసృష్ట । మత్తకరి శిరస్థ, మౌక్తిక రత్నం బు । లోకపూజితంబు, గాకయున్నె॥ ౨౫ ॥ (గీ) అమలుఁ డమ లురకేఁ బూజ్యుఁ,డై వెలుంగు । మలినులగు వారిచేనధః, కలితుఁడ గును । శివుఁడు శిరమున ధరియించె, దివిజనదిని । హరిపదంబునఁ దాల్చెఁబ్ర,త్యక్ష మిదియ॥ ౨౬ ॥ (గీ) అజ్ఞపార్థ కృతాఘప్రహ, ర్షితుఁడ । వైననీకెట్లు గలుగుయో, గ్యత సహించునఁ। బ్లవగసేవిత కాకఫ,లంబులుష్ణ । తనువహింప వెన్నటికైన, వనజనేత్ర॥ ౨౭ ॥

(వ) యాదవేంద్రా నీవుశిశుపాల కృతాపరాధశతంబు సహించియు న్నవాఁడవని శినివరుండుపలికెనది యొక్క-ఘనంబుగాదు రుక్మిణీహర ణంబునందుఁ జైద్యుండు సమర్థుం డయ్యునేక శతాపరాధ తుల్యం బైనభవత్కృత మహాపరాధంబు సహించి యున్నవాఁడు రాజులకు రాక్షస వివాహంబు ధర్మంబగుచుండ నది యపరాధం బెట్లయ్యెనని యంటివేని॥ (శ్లోకము) హత్వాచ్ఛిత్వాచ భిత్వాచ,క్రోశంతీం రుద తీంతథా । ప్రసహ్య కన్యా హరణం, రాక్షసో విధి రుచ్యతే ॥ యను న్యాయంబునఁ గన్యాహరణంబు గావించిన నదిరాక్షస వివా హంబనంబడుఁ బితృమాతృ భ్రాత్రాదులచేత దత్త యగుటంజేసి స్వ

జనబంధుండైన శిశుపాలునకుం బత్నియైనరుక్మిణి నపహరించుటవల
నంబరిత్యక్త ధర్మార్థుండవై కేవల కామమాత్రనిష్ఠుండవు పరదారాప
హారకుండవు బంధుద్రోహివి రాజ ద్రోహివైతి విదిపరమ సాహసి
కత్వంబు నీవజ్ఞాత రూప విశేషుండవు సర్వ గతుండవు పరభృతపక్షు
కాంతివట్టినీకుం దిమిరంబునకుం బోలెం జైద్యుండుసూర్యుండునుంబో
లెవినాశకరుండగు నట్లుగాకుండనేనైన సాంత్వవాక్యంబుల మహోత్కు
భితుండైన శిశుపాలునకుం గోపోపశమనంబుం జేసినీయందనుగ్రహం
బుగలుగునట్లు చేసెదనంటినేని వేలనతిక్రమించి వెల్లివిరిసి వచ్చుసము
ద్ర ప్రవాహంబును జగత్కృత జల నిర్గమమార్గంబేమి సేయంగలదు
యుద్ధంబు కొఱకు యాదవ సహితంబుగా నిన్నాహ్వానంబు సేయుట
కేనుచైద్యునిచేం బ్రేషితుండనై వచ్చినవాండ మహావీర్యులగు మహీప
తులు పరులయందుం జాటచ్చరుల కరణిం గపటంబుచేత నపకారంబు
గావింపరమ్మహీపతిరణార్థియై మహానదీప్రవాహంబు భంగివచ్చుచున్న
వాండునీవుతీరగత వృక్షవృత్తి నాశ్రయింపక వేతస వృత్తినాశ్రయించి
నిన్నురక్షించికొనుము ॥ (చ) పరువడిం జేదిభర్త శిశు, పాలుం డతండు
మఱుంగుసొచ్చినన్ । దరుణులం బ్రోచునేయని మ,నంబునం జూడకు
మమ్మహీసుధా । కరుండు దయాసముద్రుండటు, గావునం దన్నరణం
బునొందినన్ । దరుణుల నైనం బ్రోచునతి, ధార్మికుండాతని కెవ్వరీడి
లన్॥ ౫౮ ॥ (చ) చతురత స్వార్థలిప్సులగు, శాత్రవులెక్కుడు వా
నికిన్నము । చ్ఛితగతి విప్రియంబుదగం, జేయక యుండరు శంకచేత
న । ప్రతిమగుణాకరుండు శిశు, పాలుం డుదారుండు గాననీవునం ।
చితమతిభక్తితోం బ్రణతిం, జేసిన మాత్రనెప్రోచు సత్కృపన్॥ ౫౯ ॥
(చ) వినుమనపు డప్రియంబులయి, వీనులుసోంకిన పల్కులవ్వలన్ । సు
నసుఖమిచ్చుం దావినేడు, కాలము నందు నతిప్రియంబులై । తనరిన

పల్కులా వెనుకఁ, దద్దయుదుఃఖ మొసంగునాదు వా । క్యనిచయము ట్రీదైమెసఁగుఁ, గైకొనిచేయుము సంధి రాజుతోఁ ॥ ౩౦ ॥ (గీ) అనృతవచనంబు ప్రియకర, మైతనర్చు । సత్యవచన మప్రియ మయి, చాలఁదోఁచుఁ । గడఁగి యీ రెండుపరిణామ, కాలమందు । గరళ పీయూషసమములై, కానుపించు ॥ ౩౧ ॥ (సీ) అచ్యుత నీవ నే,కా రాతిహంతవైనను జైద్యుఁడాజిలో, నినువధించు । నిక్కువంబిది స ర్వ,నిబిడతమో ధ్వంసియైన సూర్యుని రాహు, వనెడుతమము । గ్రిం గనోలేదొ చ,ర్చింపుము జితమీనకేతనుండును రాజ, కేశ మణియు । వృష్ణిభోజకనమ, స్కృతుఁడు సర్వజ్ఞుండు నాహవతల నిర్జి, తాంధ కుండు॥ (గీ) నాత్త రాజర్ష భుండుదు,ర్గాధి పతియు । మేరుసార శరాసుండ, మేయ విష్ణు । సాయకుండయి కాలాగ్ని, శంభులీలఁ । దనరు చైద్యునిఁ గెలువనీ,తరమె కృష్ణ॥ ౩౨ ॥ (వ) మఱియుఁజేది విభుండు నిహత దుర్మదకుంజరుండును గ్రమ సంపాదిత భూరియ శుండునగుహరివలన భయంబునొందఁ డట్టిచైద్యునకు వృష్ణు లెంతవా రలురణంబులందు శత్రువులు భయంబుననతని వదనంబు వీక్షింపం జా లరనుట యెంత యాశ్చర్యంబతండు భయంబునఁ బలాయమానులగుప గతురశరీరపశ్చాద్భాగంబు విలోకించుంగాని యొకానొకప్పుడైనవద నంబువిలోకింపఁడు శరదృతునధిగమించి ఖండితేంద్ర చాపంబులై య త్యల్పస్ఫురితకాంతులైన మేఘంబులు శరవృష్టి శూన్యంబులగుటం జేసి యాశిశుపాలుని శత్రువులతోఁడ సామ్యంబునొందు మిక్కిలిఁ గర్కశం బునుసమరార్థంబా కృష్టంబునగుచు క్షణకాలంబా శంకిత భంగంబైన యెవ్వానిశత్రుకులంబు కార్ముకంబుతోఁ గూడనమ్రత్వంబు నొందుమ ఱియునసేకవారంబులు సంగ్రామ రేణువులచేత మలినంబగుటం జేసి పరిపంథిజనాంగనా బాష్పంబులచేత క్షాళితంబై యనంతరంబెవ్వ

నిచరణయుగళంబునకు నమస్కారంబు గావించునట్టి రాజుల కిరీటగత
మణికాంతివర్ణకంబులచేత విలేపనంబు గావింపంబడు మఱియుఁగు
శలురైన యింద్రజాలికులచేత సంజనిత దృష్టివిపర్యయులై యొక్క
టియైన రజ్వాదికంబును గొందఱు పుష్పమాలికనుగాఁ గొందఱు స
ర్పంబునుగా నెట్లుగనుఁ గొందురట్ల నా చైద్యుని సుహృజ్జనంబులు ప
రమాహ్లాదకత్వంబునఁ దుహినాంశునిఁగాఁ గొందఱువిరోధులు తా
పకరత్వంబువలనఁ దపనునిఁగాఁ దలంతురు మఱియును॥ (గీ) తొడరి
యెవ్వాని పగతురు, దుర్లభత్వ । యంబుఁ బ్రాపించి మఱియునే,
కాంతరతము । నగు నమానుషాంగము దాల్చి, యవనినడుగుఁ। బె
ట్టకసురాధములైయుందు్రి, పెంపుతోడ॥ ౩౩ ॥ (సీ) పరఁగ నత్యా
శ్చర్య, కరపౌరుషుండైన చైద్యున కెవ్వాఁడు, జగతివైరి । నృపుఁడు
లేఁడత్యక్త, నీతిమార్గుండైన యతఁడెన్నఁ డరులచే,నాహవమునఁ।
గడుపరాభవ మెఱుం,గనిశత్రు రాజుల నాశంబు నొందించె, నయమె
లర్పఁ । బ్రచలితోర్ధ్వ గతోరు, బహు కబంధంబులు జ్వాల మకర
వ్యూహ, సన్నిరుద్ధ ॥ (గీ) పదవులైనట్టి విలసద,పార ఘోర । భూ
రిసంగ్రామ సాగరం,బులు తరించె । భీషణోదగ్ర నిజభుజ,వీర్యగా
ఢ । తరణిచేఁ బెక్కుమారులా,ధరణి విభుఁడు॥ ౩౪ ॥ (చ) కర
మరు దారనే నృపతి, గర్వితుఁడై తనయుత్త మాంగమా । నరపతి
పాదపీఠమున, నమ్రితఁ జేపక యున్న సత్కృపా । పరుఁడటు గా
న నేరమును,భావమునం దలపోయ క త్తఱిం । బరువడి నాత్మపాదమి
డు, వాని శిరంబున గర్వహీనుఁడై॥ ౩౫ ॥ (గీ) పరఁగఁ జైద్యుండు
చతురంగ, బలము విడిచి । యురుభుజద్వయకేవలా,యుధుఁడునయి
పు । రందరుని దంతితోఁ జతు,రంత యుద్ధ । మథిఁ గావించె
నతనికీ,డగుదె నీవు ॥ ౩౬ ॥ (సీ) పొసఁగ విచారిత, భూరి చక్ర

త్వంబు చెలువొప్ప శ్రీసమా,శ్లేషణంబు । చైద్యునకునునీకు, సరియ గు నీరెండు నైనభేదం బించు, కంత కలదు । ఇంద్రి శత్రుఁ డతం డు, నిందారినుజుండవీ విదియ భేదంబు మీ,కిరువు రకును । జేదీశు తో సాటిఁ, జెప్ప నెట్లగు నిన్ను భవు నైన సాటి, జెప్పంగ రా దు ॥ (గీ) భూతి ధరుఁడును సదహీన, భోగ యుతుఁడు । నే కరిపు పుర విధ్వంసుఁ, డీశుఁ డితఁడు । నైన శశికళ గోరున,య్యా భవుఁ డితఁడు । పూర్ణ చంద్రాభుఁడై పొల్చుఁ, బుడమి యందు॥ ౩౭ ॥ (సీ) మఱియునాచేది భూ,వరుఁడు వర్షాకాల తటిని పూర మువటు, తరులతోడఁ । బోలె నమ్రములుగాని, భూమీశ్వరులతోడఁ గే ళిసల్పుచునుండు, లీలతోడ । మధ్య రంధ్రముసొచ్చి, మండలభేదంబు గావించి దళములు,గాసి పఱిచి । మూలంబు లెల్లను,న్మూలించిభూ ప్రసారిత భుజశాఖలు, వ్రేలునట్లు॥ (గీ) బలముచేఁ దలక్రిందుగాఁ, బడఁగఁద్రోచి । వేగనమ్రత నొందిన,వేతసాది । కములవృద్ధి నొం దించుచుఁ, గ్రమతనిట్లు । క్రీడగావించు సతతంబు,ప్రీతితోడ॥ ౩౮ ॥ (వ) మఱియు శిశుపాలుని పక్షావరోధస్త్రీలధిరూఢ నితంబభూము లునుగురూపల పఙ్క్తిశాలినులును నిరుద్ధ నిరంతరాంబరలును సంత్య క్తమేఖలలును నవముక్తాఫల భూషణచారు భుజోప లక్షిత కటకలు ను విశాలగండతల చిత్రక నియతాభి యోగ ధారిణులును నై తొల్లి గృహంబులందుం బోలె నాపత్కాలంబులందును బర్వతో పరిభాగం బులందుసమస్తంబు నిప్పటికి ననుభవింపుచున్నవారు॥ (గీ) ఘనతమీ ఱంగఁగుకురాంధ, కద్రుమములు । నెగడు దవశిఖిచందాన, నీఱుఁజే సి । యునుమహీనాథ వద్యుఁడీ, యుర్విపుడ । కృష్ణఁగావింపఁద లకొనె, నిచ్చనహహ ॥ ౩౯ ॥ (గీ) అరయఁ బ్రమితాక్షరయు న య్యు,నఖిలవిషయ । మధిగమించి ప్రతిష్ఠిత,మగుచు గరిమఁ । బా

లిచితదాజ్ఞ పరిభాష, లీలనొందు । మిగుల బాధింప బడకుండు నీ జగ
తియందు॥ ౪౦ ॥ (వ) తొల్లి పురాణ పురుషుండు ధృతవరాహశరీ
రుండై హిరణ్యాక్షాది రాక్షస దంష్ట్రాక్షతమైన యీధరిత్రిని ము
హూర్తమాత్రంబు ధరించె నిప్పుడు సంప్రాప్తసకల విపత్తుండైన యీ
రాజుచేత ననుపద్రుతమైన యీధరిత్రిని జిరకాలంబుననుండి ధరిం
చి యున్నవాఁడీ యిరువురలోన నధికుం డెవ్వండో విచారింపుము
మఱియు నమ్మహారాజ గుణతరంగంబులును సముద్ర తరంగంబులును
రెండు ననంతంబులై మిక్కిలిఁ దుంగత్వంబు ధరించియుండు నైనను
సముద్రమహోర్ములు తీరంబు ప్రాపించి నశించు నారాజ గుణమ
హోర్ములు పారంబు నొందియు నశింపకుండు నట్లగుటం జేసి స
ముద్ర మహోర్ములకంటె నారాజగుణమహోర్ము లాధిక్యంబు
నొంది యుండు ॥ (సీ) యాదవనాథలో, కాలోకరుద్ధ విహార మా
టనదృష్టమైన దుస్స । హార్క తేజంబు లో, కాగ్ర మందుచ్చావనీ
భృత్తులను దాఁట, నేరదయ్యెఁ । జేదీశు తేజో వి, శేషంబు పశ్యజ్జ
నాగ్ర మందతి దృష్ట, మై సమస్త । భూభృత్తులందు సం, పూర్ణమై
వ్యాపించె హరికన్న నతఁ డెక్కు, డగునొ కాఁడొ ॥ (గీ) యతని
పరిపంథి యువతులు, గతపటీర । యావకాంజన మేఖలా, హార త
నువ । రాధగాక్షి నితంబకు, చాఢ్య లగుట । వలన నిత్య విభూ
షలై, యలరు చుండ్రు ॥ ౪౧ ॥ (చ) అతులిత శౌర్యశాలి య
గు, నాశిశుపాలుఁడు పోరిలోననిన్ । జతురతఁ జంపి రోదనము,
నచుణ భవత్పతి బాల పుత్రులన్ । సతతము వైరము న్విడిచి,
సత్కృపఁ బాలన మదిఁ జేయుచున్ । క్షితి తల మందు సార్థ
ముగఁ, జేయును బో శిశుపాల నామమున్ ॥ ౪౨ ॥ (చ) అల
యక నిట్లు వాగ్మియగు, నా శిశుపాలుని దూత దిట్టమై । బల

సి యుగక్షయ క్షుభిత, వాతమహత్తర మైన వాక్యముఁ । బలికి నఁ దత్పదంబు తద,పాంనిధి సన్నిభమై రహిఁ మహా । ప్రళయ సముద్యతంబగుచు, బంధురకోపముఁ బూనెన త్తటిఁ ॥ ౪౩ ॥ (ఉ) అనుపమ రాగయుక్తయు స్రుతాంచిత ఘర్మయుసత్కరాహతి। స్వనితపృథూరుపీఠయును, సంతత దంత విదంశి తోష్ఠమై । తనరెడు సాంద్రరుడ్వనిత, తప్పక నప్పుడు సర్వరాజుల । న్మనుకొని యూవరించెఁగడు, మోదమునం బ్రియురాలివై ఖరిఁ ॥ ౪౪ ॥ (ఉ) సారకరోదరప్రహత, సాంద్రమహాభుజుఁ డౌటభగ్నకే । యూరుఁడునైనకృష్ణుని స,హోదరుఁడౌగదు నందు నుత్పత । చ్చారుతరాజ్ఞరాగవిల,సచ్ఛకలంబుల చేతఁ జూడ్కికిం । పారఁగఁ దోఁచెఁ గోపశిఖి,యగ్నికణాన్విత మైనచాడ్పునఁ ॥ ౪౫ ॥ (మ) బలరాముండుసముల్లసద్దశన శుం,భద్దీధుతుల్పర్వఁగాఁ। బొలుపారంగ నవజ్ఞచేతహాసనం,బుంజేసి తత్కాంతిచే । వలనొప్పన్ఘనకోపరక్తతనువు,న్బాగొప్పఁగా వెండియు । జ్వలతఁ శుభ్రముసేయుచుం దనరెఁదత్సాధంబుగంపింపఁగఁ ॥ ౪౬ ॥ (వ) మఱియు నుల్ముకుండనురాజు సముత్పతత్పృథుతర ముక్తాకలాపంబుగల్గునట్లుగా గిఱుక్కున దూతకభిముఖంబుగాఁ దిరిగినఁదద్వివర్తనంబువలనజగం బంతయు బహుళశిలాతలకఠినస్కంధఘట్టనంబువలన భ్రమితం బైనదాని యట్లఁ జూడంబడిమె నత్యంత కుపితుం డైన యుధాజిత్తను నృపతి వదన సరోజంబు నిశ్వాసమారుతాహతుల చేతఁ బ్రకటోష్ఠ్యంబైన సూక్ష్మపటాంచలమారుతంబులచేత నతిశీఘ్రవీజ్యమానంబయ్యెను వెండియు మిక్కిలిస్వేదోదకంబు స్రవింపుచుండె మఱియుశత్రువధార్థంబుసముద్యతుండైనవాఁ డగుటంజేసియత్యంత క్రోధుండును నప్రతీకారుండునైననిషదాఖ్యుండగు మహీపతినిదత్తాధ్వరధ్వంసనార్థం బావిర్భూతం

బైన యనౌషధతీవ్రరుద్ర సంబంధి వీరభద్రరూప మహాజ్వరంబునుం బోలె జనంబువిలోకింపుచుండె మఱియు సుధన్వుండను రాజత్యంత కోపంబునఁ బరస్పర పీడితకరద్వయుండై పరిపిష్టకాంగుళీయకసువర్ణ చూర్ణంబుచేతఁబంకిలంబైనదానియట్లకరద్వయజన్యనిరంతరవిస్రావస్వే దోదకంబులచేతక్షాళితంబయ్యెమఱియునాహుకియనురాజుప్రసారితా గ్ని జ్వాలోజ్వలనఖప్రభలచేతఁ గృతపరిధిశోభ యగుటంజేసి పరిభ్రి మత్పావకాలాత సంస్థానమైన తర్జనిని జగంబంతయు దహించుట కుంబోలెఁ బరిభ్రమణంబు నొందించె మఱియుఁ బ్రద్యుమ్నావతారుం డైన కాముండు దురంత కోపరసదుర్నిరీక్ష్యుం డగుటంజేసిహరుండు ను బూర్వజన్మంబు నందభ్యస్తదహన సాహసంబైన తృతీయ నేత్రం బున నప్పుడాప్రద్యుమ్నుని విలోకింప శక్తుండు గాఁడయ్యెమఱియును॥ (సీ) పృథుఁ డనుభూపతి, ప్రథనంబు కాంక్షించు వాఁడౌట నదిడా య, వచ్చెననుచుఁ । గడుసంతసంబునఁ, గఠినకర్కశసతీ స్తనతలప్రి ముషిత, చందనంబు । గలనిజవక్షంబు, కరతలతాడనం బొనరించె న క్రూరుఁ, డనఘుఁ డయ్యు । నతితీక్ష్ణమైన దూ, తాలాపములు వినిర హీనతిక్రాంత మ, ర్యాదుఁ డయ్యె॥ (గీ) నప్పుడచటి జనము, లక్రూర విక్రియా । వీక్షణమునవిలయ, వేళభూరి । వాతచలితఘోర, వసు ధాధరోన్నత । శిఖరమనుచు విశ్వ, సించిరపుడు॥ ౭౭ ॥ (చ) మ దకలుషీకృతాక్షులను, మాటికిఁ ద్రిప్పుచు స్థూలదీర్ఘబా । హ్ స్తదళి తమేదినీకృత వి, శాలపటుస్వనుఁడై రహిన్గృతా । స్పదపటుకోప లోహిత వి, భాప్రవిభాసిత దేహుఁడై ప్రమో । దదుఁడు ప్రసేనజి త్తలరె, ధాతువిభూషిత భూధరాకృతిన్॥ ౭౮ ॥ (చ) గుఱుతుగ సాంద్ర రక్త నవ,కుంకుమలిప్తశరీరుఁ డౌటచేఁ । బరిణతదాడిమీ కు సుమ, భాసురలోహితకోప సాత్త్విక । స్థిరతరవారి బిందువుల, చేఘ

నవైరవిభిన్నగాత్రజ । స్ఫురదురు రక్తసిక్తుఁడగు, పోలికనొప్పెఁగవే షణుండొగిన్॥ ౪౯ ॥ (చ) చటులతరాధికోపవిల, సచ్చిని పాదతలాభితాడన । స్ఫుటితభువన్మహీ వివర, పుంజ వితీర్ణబిలంబులై జనో । త్కటకరముల్రసాతలము, తప్పక చొచ్చి యొకింత తాపసం । కటము నెఱుంగ నట్టియుర, గంబులకుం గలిగించెఁదాపమున్॥ ౫౦ ॥ (ఉ) మానుగ సారణోర్విపతి, మాటికిఁ గోపవశంబున న్నిరో। ధూనన మాచరింపశిఖి, తుల్యతదగ్రసువర్ణ సత్కిరీ । టానుగతోరు రత్నరుచు, లాజికె నేగెడు రాజరాజికిన్ । జానుగ భవ్యదీపము లొ, సంగినభంగిఁ జెలంగె నవ్వేడన్॥ ౫౧ ॥ (చ) వితత బృహద్భుజాలతుఁడు, వీరవరుండు విదూరధాఖ్యభూ । పతియొకమాటఁ జెప్పుటకు, వారక విచ్చినవాటఁజంచలో । న్నతరసనాగ్రమైనలప, నస్ఫుటకందర మొప్పె భోగిసం । యుతవన వృక్షకోటరము, నొప్పున నప్పుడుభీకరాకృతిన్॥ ౫౨ ॥ (గీ) శాత్రవోక్తులనిట్లుత, త్సదనమపుడు । క్షోభమొందుచునుండము, కుందమాన । సంబుగలఁగదువారిద, జలముచేతఁ । గంధిజలమించుకైనను, గలఁగ నట్లు॥ ౫౩ ॥ (గీ) పరుల నిందించుటయుఁ దన్నుఁ, బ్రస్తుతించు । కొనుటఖలురకు భువి నైజ,మని తలంచి।యుద్ధవుఁడు కోపమూనక యుండెనతని।ముఖముస్మితయుక్తమైచంద్రుఁ, బోలియుండె॥ (వ) ఇట్లుప్రకటిత ప్రకోపులైన యాదవులచేత శిశుపాలప్రేషిత వచోహరకుండు నిరాదృతుండై మెల్లనంజనిన యనంతరంబ దుస్సహ స్వనభయానకంబు లైన యానకంబులు గలహరిబలంబు తత్క్షణంబ యుద్ధసన్నద్ధంబయ్యె యదువరేంద్రులు కవచధారణంబు న్యాయంబని యనేకవారంబులుభగ్న ప్రతిపక్షాయుధంబులును బరాక్రమానురూప ప్రకర్షవంతంబులు నద్రికటకనిర్ఝరంబులు నసంత్యక్త శౌర్యదంశనంబులునగు శరీరంబులయందుఁ

గవచ ధారణంబు గావించి రయ్యవసరంబున నైశ్వర్య వంతులైన రా
జులసంగ్రామ శ్రవణంబువలన రయంబుననుపచయంబునొందిన శరీరం
బునం దన్యులచేత క్షణమాత్రంబైన దుర్భరసంతోషంబులంతరంగంబు
ను నెట్లువిడువవయ్యె నట్లు బహిఃకంచుకంబులు విడువవయ్యె నప్పుడు
క్షుధాదిసన్నాహసహితంబైన దురంతదంతావళగణంబును రథగుప్తి
సహితంబులైన రథంబులును బల్యయనాదిసన్నాహ యుక్తంబులైన
హయంబులును దమయంతంబామె త్వరాయుక్తంబులైనను మహీభృ
త్తులు హస్త్యాదినియుక్త పురుషులను సారెసారెకుఁ ద్వరసేయుచుండి
రంత స్వభావసుందరమూర్తియు సంగ్రామంబులయందు భీమదర్శనుం
డు నగుమధుసూదనుని ప్రకృతిమనోహరంబులును రణంబులయందుభ
యప్రదంబులు నధిదేవతాయుక్తంబులుననపాయులునైన శార్ఙ్గచక్రా
ద్యాయుధంబులుపృథగవస్థిత స్వశరీరంబులుంబోలె సేవించెనప్పుడు మ
ధుసూదనుండు ద్వివిధంబునై మహీభృత్కూట కాంతరంబులం దనేకవా
రంబులురణంబులందు రాక్షసశోణి తాప్లుతనేమియైన రథంబప్రతిహ
తంబగునట్లుసన్నిహితంబైన దానినారోహించె నంతలోన నిజప్రభాక
పిశీకృత హరిన్ముఖుండగు గరుడుండు ధ్వనద్గురుపక్షమారుతంబు గలు
గునట్లు దివంబుననుండి వచ్చి ధ్వజదండాగ్రంబునఁ బదంబుంచె నంత॥
(చ) శరదగభీరతావిజిత, చారుమృదంగనినాదయున్నత । స్ఫుర
దరిహంసహర్ష యగు, శ్రోత్రమనోహర నాదసంపద । న్వరుసఁబ్ర
తిధ్వనుల్సలుపు, బర్హవిభూషితబర్హి పఙ్క్తికి । న్సురుచిరసంతసం
బొసఁగ, చుంజనెఁ దద్రథమంచితంబుగన్॥ ౫౫ ॥ (సీ) సాంద్రని
రంతర, స్థగితదిగంతరంబైన తద్భూరిసై, న్యమునుజూచి । జనము
ప్రక్రాంతవి, స్తారమహాపూరసంచలితాంభోధి, సలిలమందు । విగ
తకౌతుకమయ్యె, నగణితమత్తేభ బృంహితంబులువాజి, హేషితము

లు । నేకమైసర్వమ, హీంద్రగుహాద్వారములు నిండిమిన్ను, బ్ర, ద్దలుగఁ
జేసె॥ (గీ) ఘోరరణజయదుందుభు, లొర్లియుచుండ । నిబిడప్రతి
నాదములుభయ, నిగళతహారు । లగు గుహాముఖంబులచేత, నద్రిప
తులు । ప్రమదమును బొంది నవ్విన, భంగినుండె॥ ౫౬ ॥ (చ) అ
తిబధిరీకృతోన్నతగు, హాగత నిర్ఝరకర్ణమార్గమౌ । సతత చ
మూరవంబు సుర, శైలగుహాల్వెసనిండెపర్వఁగా । నతులవిదగ్ధకాం
తల స, మగ్రరతాంతర కూజితంబుసం । గతిశ్రవణాధ్వగోచరము,
గాక నిరర్థకమయ్యె నయ్యెడన్॥ ౫౭ ॥ (చ) శ్రుతతరణతూర్య
ఘోషలయి, సొంపుగ నిర్ఝరవారకామిను । ల్చతురత నింక ఘోర
మగు, జన్యము గాఁ గలదంచుఁ జచ్చిభూ । పతులుచిరాభికాంక్షితు
లు, వత్తురు వారలపొందుగల్గునం । చతులిత సంభ్రమంబుచెలు,వా
ర వెసంగయిచేసి రందఱున్॥ ౫౮ ॥ (వ) మఱియునభ్యస్తసాదికృ
త్యాలగుటంజేసి విదితయయాతాఖ్యపాదాంకుశకర్మలగు నిషాదు
లచేతఁ బ్రేరితంబులై గజంబులేకవారంబు కరతల లోలాంతర్నాడికా
హతంబు లయ్యును ముహుర్ముహుర్ధ్వనిత ఘంటలు గలుగునట్లు
గాఁ జనుదెంచె మఱియుఁ బాదవిన్యాస విశేషగమనచల చ్చామరం
బులచేత ఖురోద్ధతమహీరజంబీవ లావలం దట్టుచున్నవానివలె ధృతా
భినవభాండంబులైన తురంగమంబులవలనదృష్టులు ప్రసరింపకుండెస్ఫు
టతరకృత కర్ణతాళంబైన గజఘటలచేతఁ జలాంగుళికి సలయంబుగ
లుగునట్లుగా సముత్థిత హస్తంబులచేత నృత్యంబుగావించుటయుమదజ
లాద్రీకగండస్థల సంసక్త భ్రమరగణంబులచేత మధుర స్వనంబుగా
గానంబుసేయుటయు ద్రుతాభి నవపూర్ణకుంభంబులగు దంతిఘటల
చేతఁ బ్రశమితరజోజాలంబులగు మదజలంబులచేత మహీతలంబు సే
చింపం బడుటయు ముఖంబులచేత శ్రవణసుఖకరంబై సమున్నమత్స

యోధరగర్జిత గంభీరంబైన తూర్యంబు వాయించుటయుఁబవనావ
ఘాతపటంబులునభ్రంకషంబులునగు ధ్వజంబులీవలావల నుత్క్షిప్తంబుల
గుటయును నిట్లుదంతిఘటలచేతశత్రువున కభిముఖంబుగావచ్చు కృష్ణునిపు
రోభాగంబునఁ దనయంతమంగళంబు గావింపంబడియె నప్పుడు॥ (గీ)
విడిచిపోయినసేనాని,వేశభూమి । శూన్యతను బొందదయ్యెనీ,క్షోణి
తలము । మిగులఘనరససంప్లవం,బగుచునుండ । మానుగఁ బయోధి
సలిలవి,హీనమగునె॥ ౫౯ ॥ (సీ) హరిరవితోఁగూడ,నరుగనిష్టముఁగ
లదానినంతటఁ గ్రమ్ము,దానిశత్రు । బలరేణుమలినమై, పరగెడుదాని
దుస్తరజరన్మహిషవి,శాలశృంగ । ధూసరంబై మ్రోలఁ,దోఁచు దిక్కు
నుధూమితంబైన దానిచం,దానజనము । వీక్షించె నప్పుడిం,పెసఁగర
ణోద్యతవైరులసైన్యాన,కారవంబు॥ (గీ) పూనియెట్లుమనస్వుల, మా
నసముహరించెనారీతిసముదితో,దంచితోరు।ప్రతినినదమైన యాత్మీయ,
పటుమృదంగ।సాంద్రనాదంబుహరియింపఁ,జాలదయ్యె॥౬౦॥(గీ)హరివ
రుని మ్రోలమ్రోయుస,మగ్రపటహ।రవములంతంతకుసమీప,మవుచునుం
డ।శత్రుసేనావధూమణి,సంభ్రమమున।గాత్రముప్పొంగడగ్గఱఁ, గదియ
వచ్చె॥౬౧॥(చ) మిగులసమీరణభ్రమిత, మేదినిరేణుకణాభిభూషితం।బ
గుటనిరంతరోగ్రవిల,యప్రవిభావితకాళికాకృతిన్ । దగుప్రతిపక్ష సై
న్యసము,దగ్రసమున్నతకేతనాళిమె । ప్పుగఁగనవయ్యెనభ్రమున,భూ
రిచలత్పటునిస్వనంబునన్॥ ౬౨ ॥ (సీ) ప్రతిముఖతిగ్మాంశు,ప్రతిఫలి
తోగ్రదీధితులచేనధికప్ర,దీప్తమండ । లాగ్రపఙ్క్తులచేత,నతిదుఃఖకర
దర్శనంబయ్యెఁ జైద్యసై,న్యంబుశౌరి । సైనికులకుభీతి, సంపాదకం
బయ్యెనంతలోనమనోజ్ఞ,మగుచుఁదోఁచె । సమవిషమప్రదే, శములం
దుఁదుల్యసంచారంబుగలభూరి , సైన్యజలధి॥ (గీ) గగనమార్గంబు
నందుశీ,ఘ్రమునఁ దిరుగు । సాంద్రతరమేఘమండల,చ్ఛాయపగిది।క్షణ

ములోనవసుంధరాచక్రమెల్ల । నిండెఁగలకలనాదంబు, మెండుకొనఁ
గ॥ ౬౩ ॥ (వ) అప్పుడు క్షణమాత్రం బగ్రభాగంబున విలోకింపుచు
న్నతనుకుక్షిస్థితభువనత్రయుండైన మధుసూదనునివిశాల నితాంతాయ
తనేత్రంబునందుఁ దద్విపక్షమహాబలంబపర్యాప్తంబయ్యె మహీనాథసే
నావధూగణంబులు రణారంభంబునందు సురతారంభంబునందుం బో
లెఁబ్రస్విన్నగాత్రంబులును బులకవికాసితంబులును వీరశృంగారరసాధి
కంబైన చిత్తంబునందభినివిష్టసాహసంబులునుససంభ్రమంబులునై చూ
పట్టె మఱియు శిశుపాలపక్షరాజు లనుకూలమారుతప్రసారితకేతనప
టంబులచేతఁ బలాత్కారంబుగాఁ గతాహ్వానులైన చందంబున ద్రుత
తరంబుగా సముద్యతశస్త్రాస్త్రులగుచుఁ గోపంబుననత్యంతసంరంభం
బునొందిరి ధీరులగువారు రణాభిముఖులై చనుదెంచిన వారింజూచి కా
ల విలంబనంబు సహింపరు గావున నప్పుడు హరిసైనికులుశత్రువాహి
నిమీఁద నతిరయంబున నడరిరంత॥ (చ) జరఠకపోతకంఠగత, సాంద్ర
తనూరుహజాలచారుభూ । సరరుచియైన సైనికుల, సచ్చరణాహత
భూరిధూళియుం । బరపథమంటఁ బై కెగసి, బంధురమేఘచయంబుగ్రి
మ్మిచె । చ్చెరదెసలావరించి యతి,శీఘ్రతఁజేసె ఘనాంధకారముల్॥
౬౪॥ (సీ) మఱియుఁ జలాచల, ఖురములచేఁ బ్రతిపదమహాహతను ల
య్యు, బహుళసాంద్ర । ముగనిషంగులచేత, మిగులమిథస్స్పష్టకా
యంబుల, చేతనుపరి । రుద్ధంబులైనప్ర, సిద్ధపాంసుచ్ఛటలాకచోటమీఁ
దికి, నుద్గమింపఁ । జాలకక్రిందనే, సంచరింపుచునుండె మఱియు మహా
గ్రసం, గరము మీఁదఁ॥ (గీ) గలుగునప్పుడు సాయక,క్షతజరక్త । జల
ముచేఁ బంకిలత్వంబు, గలుగుమనకు । నిపుడెయాకసమున కేగు, టుచి
తమనుచుఁ । బవనకేతుసమూహము, భ్రమున కెగసె॥ ౬ ॥ (గీ) ప్ర
చురముఖుఁడు గరీయుండు, రాగియైన । జలజగర్భుని వ్యవహిత, సత్వ

రజము । లోకసృష్టినిమిత్తము, ద్రేకమొుండె । లోకనాశార్థమ
య్యెన,నీకరజము॥ ౬౬ ॥ (చ) ఒకయెడనూత్న మేఘనిచ, యోజ్జ్వల
కబుర్వర్ణతుల్యమై । యొకయెడఁదప్తకాంచనక, ణోపమపింజర
మైనిరంతరం । బొకయెడశారదాంబుదచ, యోన్నతపాండురమైఖుర
క్షత । ప్రకటవసుంధరోత్థఘన, పాంసుచయంబెగసె న్నభవీధికిన్ ॥౬౭॥
(చ)ఘనతరసైనికోద్ధతవి, కాసిపరాగము దిక్కుచావళి। ననములయం
దుఁ బర్వఁగఁ ద్రుణంబు పికాంగమలీమసంబులై । తనరినదాన మేఘర
స,ధారలుదీర్ణములై విసారిత । స్సునుకొని తాల్చెఁబూపఱకు,మో
దమువిస్మయమంకురింపఁగాన్॥ ౬౮ ॥ (సీ) మధుపకదంబకో, మల
కేశములచేతఁదగనుపలక్షితు,లగుటఁజేసి । పరఁగనీజనులుయౌ, వన
యుక్తులగుచుసంగ్రామరంగమునవ్య,థముగఁజూవ । కుందురు గాక
ని,యోజించిసేనారజంబు గ్రక్కునశిరో,జములనపుడు । ధవళిమనొం
దించెఁ,దప్పకననణువులయ్యును మహీరేణువు,లినునితనువు॥ (గీ) నాక్ర
మింపనుదానెంత,యధిక తేజుఁ । డైననన్యుండు సంగతు, లై చెలంగు।
నట్టిపెక్కండ్రిపరులచే,నవనిలోఁది । రస్కృతుఁడు గాఁడెనిజమీ,ప
రాభవంబు॥ ౬౯ ॥ (క) ధృతరథచరణప్రధీక్షిత। కుతలోద్ధతబహు
రజోప,కుంఠితజగమున్ । వితతయుగాంతంబుననిష్ప్రతిబంధపయో
ధినీటఁ,బడినట్లుండెన్॥ ౭౦ ॥ (చ) అరయుననుల్లసద్దినక,రాననదీధి
తులుగ్రజస్వల । ల్పరిమలినాంబరాంతల,నలంకృతలౌటనవీక్షణీయలు।
న్వరుసదిశానితంబినులు,వారకప్రాణులకట్లుదవ్వులన్ । బరిహరణీయ
లై రొకత్రుణంబశుచిత్వము నొందినందునన్॥ ౭౧ ॥ (క) అనిమిష
లురణముఁజూడఁగఁ । జనుదెంచి నభముననిలిచి,సాంద్రతరపరాగని
చితనయనోత్పలులై । జనితవ్యథులగుచుమరలఁ, జనిరి భయమునన్॥
౭౨॥ (గీ) పాదహతధూళిపటలము,భ్రిమునకెగసి । ముదిరగత నీర

ములనెల్ల, బురదఁ జేయు । విగతచపలాగణంబులై, వృష్టిమాని। భూరి
భరమున మెల్లనఁ, బోవుచుండె॥ ౭౩ ॥ (సీ) అమరనదీసలి, లావగా
హనధాతగాత్రంబులైనది, గ్గజములభ్రి । మునునుండి మున్నెన్నఁ, డన
నుభూతములైన సంచలద్ఘనచమూ, సంస్థితాశ్వ । పటుఖురాహతస
ము, త్పతదుర్వరారజోవషాఽభిషేకసం, భవసుఖంబు । లనుభవించె
నుమఱి, యసమాన శైలసంకాశ గాత్రములచేఁ, గ్రాలుకతనఁ॥ (గీ) కరి
ఘటలపాదవిన్యాస, గౌరవమున । నవనితలమురసాతల, మంటఁ గ్రుం
గ । నాకసంబురజోవ్యాప్త, మయ్యెనట్లు । గానభూతలమయ్యెజ,
గత్త్రియంబు॥ ౭౪ ॥ (క) మిగులసమీకృతవివరం । బగురజము
నఁ బూరితంబు, లగుగిరిగుహలాం । టిగయువతిక్రీడారతు । లగుని
ర్ఝరవరులకొసఁగె, నవకాశంబుల్॥ ౭౫ ॥ (గీ) ఉరుముఖచ్ఛదపట
సామ్య, మొందుచున్న । ఘనరజముదృక్పథంబులఁ, గప్పుచున్న । దైన
మధుమూతగంధిమ, దానిలమున । గుఱుతుగాని యేగఁ గరులన్య, కరు
లపైకి॥ ౭౬ ॥ (గీ) మఱియు సుపరిస్థితపరాగ, మండలములు। క్రింద
సప్త ప్రకారవి, కీర్ణనిబిడ । దానజలశాంతపాంసువు, లైనకరులు।
భూరిపటమంటపంబులు, పోలియొప్పె॥ ౭౭ ॥ (వ) అత్యున్నతంబు
లతిమాత్రవిపులంబులగుటం జేసి మహామహీధరశోభనధిగమించియాభ
రణగతసువర్ణరేఖలచేత విద్యుల్లతలతోడసాదృశ్యంబునొందిసముల్లస
త్సిందూరాదిమండన సురచాపంబులును గాఢీయ నాగకాయకృష్ణ దే
హంబులునగు గజమేఘంబులు యోగ్య కాలంబునందు మదజలవృష్టి
గురియుచు మహీరేణువుల శాంతి నొందించెఁ దదనంతరంబ యు
ద్ధానివతులును గంభీరఘోషంబులు నగు సేనాసముద్రంబులుశక్రుండు
దంభోళిధారచేతఱెక్కలు దెగవ్రేయకమున్నేకస్థానంబున వసించుట
కు వాంఛించుచున్న సహ్యవింధ్య మహీధరంబులుం బోలె మిళితంబు

లమ్యెనంత॥ (గీ) అరదమరదంబునుహయంబు, హయమునిభము।
కరిని గాల్వురు గాల్వురు, గాగనిట్లు । సేన యాత్మాంగమునఁ బ్రతి,
సేనతనువు । రాగమున నంటెఁ బ్రియుశరీ,రమును బోలె॥ ౭౮ ॥
(మ) హరిహేష ల్గజ బృంహితంబులు రథాం, గారావము ల్భా
రితూ । ర్యరవంబు ల్పపదాతి నాదములు నై,క్యం బొంది తన్నా
దమే । ల్పటుపం గూడక మిన్ను ముట్టి సకల, వ్యాపి శ్వరో పాధి
భృ । త్పరమాత్మాకృతి నుండె నప్పు డనఘ, వ్యక్తంబు నైసాంద్ర
మై ॥ ౭౯ ॥ (గీ) తొడరి దూరోద్ధృత స్థూల, దోర్ధ్వజంబు ।
లగుచు రోషాతి శయమున, నరుల మీఁది । కరుగు పత్తుల తిర్య
గాయత నిశాత । ఖడ్గ లతలు పతాకల, కరణి నొప్పె॥ ౮౦ ॥
(వ) మఱియు ధౌరిత కాఖ్యగతి విశేషంబున బఱచు హయస
మూహంబులగమన విశేషంబువలన మీఁదికెగయుపల్యాణ బంధనవర
త్రాబద్ధసువర్ణ బుద్బుదాకార మండలంబులు సర్వాంగీణమూర్తిభూ
షదర్పవిశేషంబుల భంగిఁ బ్రకాశించె సాంద్రచర్మంబులును బృష్ఠవం
శాశ్లిష్టమధ్యబంధన వరత్రంబులైన యిభంబులును నూట యిరువ
దేనువర్షంబు లాయుష్యంబుగల గజంబులకు ద్వాశావస్థలుగలుగుటం
జేసియందుఁ జతుర్థావస్థయైన శారీరశోభ నధిగమించి ప్రళయానిల
ప్రేరితస్థూలో పలంబులకైవడి నతితీవ్రంబుగాఁజలించె వేగవంతంబు
లైన శతాంగరథాంగ చక్రాధార కాష్ఠభారంబు పరస్పర సంఘర్ష
ణంబుననాదంబు గావించుచు రాగంబు వలనసముద్యత ప్రతోదోత్సా
హితతురంగుండును సముత్థిత పూర్వ కాయుండునగు సారథికి సము
త్సాహవర్ధనార్థంబు హాహాకారంబుగావించి నట్లుండెసమున్నత కేత
నస్తంభంబుల వైజయంతులు సాంపరాయాంత రాయంబుగావించు
మహీరేణువులఁ బ్రమార్జనంబు సేయుటకు నంతకునిచే సముద్ధూయ

మానంబులగు సమ్మార్జనులుఁబోలెఁ జూపట్టెమఱియును॥ (క) బిఱు
బిఱుఁద్రిప్పుచు ధన్వులు । గఱుతుగఁ బాటవము దెలియఁ, గొఱకుగు
ణంబు । ల్పరువడి ద్రోయించిరి కరి । శిరములు నాస్ఫాలనంబుఁ,
జేసిరియంతన్॥ ౧౧ ॥ (గీ) భూరిడిండిమ ధ్వనులు ఘం,టారవము
లు । విపులగ్రైవేయ నాదము, ల్బృంహితములు । కరుల కుత్సా
హపరివృద్ధి, కొఱకు యంత్ర్య । వాక్యమున కనుకూలతా, వసరమొ
సఁగె॥ ౧౨ ॥ (మ) సతతం బాయుధజీవులొక్క మొగి శిక్షాశ,
క్తులంజూపుచున్ । జతురాస్త్రాదివిభేద యుక్తములుభా,స్వత్సౌష్ఠ
వాతస్యదా । ప్రతిబంధంబులునైన యస్త్రములశ,స్త్రశ్రేణులంబ
ల్విడి । న్వితతారాతుల నేసిరప్పుడు బలో, ద్వేలంబు దీపింపఁగన్॥
౧౩ ॥ (సీ) ఉరువడి నిద్దఱు,యోధు లన్యోన్యంబు నెదురుగాఁ బరు
వెత్తి,కదియవచ్చి । మొనసి రోషావేశ,మున హేతులటుపాఱవైచి
హస్తంబులఁ, బట్టిమల్ల । ముఖ్యులగతి దృఢ,ముష్టి ఘాతంబుల ధట్టిం
చిబాహుయు,ద్ధంబు సలిపి । రంతనిర్విషము ల,త్యంత వేగంబులు న
ప్రతిఘాతంబు, లశనిసమము॥ (గీ) లంబకంబులు దూరము,క్తంబుల
గుచు । గరుదనిలజాత రేణువు, ల్గ్రమ్ముకొనఁగ । శత్రుసైన్యంబు
సొచ్చివి,చిత్రవాజి । తానురూప కర్మముఁజేసె, సేనయందు॥౧౪॥
(మ) రవణం బొప్పఁగ మానవంతులుసుసం,గ్రామాగ్రిమ స్కంధ
మూ । రుపులంద్రాఁకె యనంతరంబ శిరమూ, రోహించి సోత్కంఠు
లై । యవిశంకాప్తి సమానుషా ధ్వమునొగిం,బ్రాపించిద్యో వీధిసం
స్తవమొప్పందగు భంగినెక్కిరి మహా,త్సాహంబు సంధిల్లఁగన్॥
౧౫ ॥ (గీ) గఱుతుగ రణాపణముఁజేరి, కొంద రధిక । వీరులం
గాంతరమున, మాపితము లైన । యస్థిరము లగుప్రాణమూ,ల్యముల
చేత । నవనిలో సుస్థిరంబైన, యశముఁగొనిరి॥ ౧౬ ॥ (వ) మఱి

యుసంగ్రామ రంగంబున విక్రమాహంకారంబుల చేత శ్లాఘ్యంబైన మహాద్భుత రణకర్మంబు గావించి స్వనామంబుఁ జెప్పికొనుటకు లజ్జితులైయున్నవారిని శత్రువుల చేత నజ్ఞాతనామధేయులైన శూరుల శౌర్యశ్రీయుక్తనామ ధేయంబును వందిజను లుచ్చైర్నాదంబున నితండతండని తెలియంబలికిరి క్రోధాంధులైన వీరభటులు నభిముఖంబుగాఁ బఱతెంచుచు నన్యుల చేత సమ్ముఖంబుగా ధరియింపం బడిన నిశితకాండయుక ముఖంబులను వక్షః పీఠంబుల చేత ముష్టి పర్యంతంబు పరప్రయత్నంబు లేక నేతమయంతం బామెప్రవేశించి రమ్మహాయుద్ధంబునందు సైన్యద్వయంబును మిశ్రీభూతం బగుచుండ నగ్ర భాగంబు నందు నెవ్వరుపరాఙ్ముఖులైరి వారలు శత్రువులైన నవధ్యులనియు నెవ్వఁడు మోలనవ్యావృత్తుండైయభిముఖుం డయ్యెవాఁడు స్వకీయుండైనను వధ్యుండనియు నీధర్మంబు వ్యక్తంబయ్యె మఱియును॥ ౮౭ ॥

(సీ) అరయ సద్వంశత్వ,మగుటచే నంగసంబంధంబు నొందిమ,మత్వగరిమ । గడుబద్ధమైనయు,కర్ణనిచేత యసిలత చెలఁగి వేఱొకఁడు వం,చించికొనినఁ । దద్వశంగతయయి, తప్పక ద్రోహంబు గావించెసజల మే,ఘంబుభంగి । నణిమేచకంబైన, యన్యునికవచంబు ధౌతోయనిజఖడ్గ, ధారచేత॥ (గీ) దారితంబగుచుండఁ ద,ద్వమణమందు । సాంద్రశోణిత రేఖమై, జాలుగొన్న । మండలాగ్ర మార్గంబు శం, పాప్రదీప్త । మగుచు శోభిల్లెఁజూపఱ, కద్భుతముగ ॥ ౮౮ ॥

(గీ) అన్యభట బాహువాకృష్ట,మాయతశిత । శరపరి ప్రోతమగు చుండఁ, జాల బాధ । గలిగియును ధైర్య మెడలియుఁ, బలుకవిడఁడు । ఘోరితర మందు కశ్లిష్ట ముష్టివలన॥ ౮౯ ॥

(వ) మఱియు గృధ్రపత్రబాణ విశేషంబున నాసికను ఛేదించి వక్షంబున ప్రహతంబైన నవారూఢాశ్వంబు శిక్షార్థంబు దృఢపాశంబున బద్ధంబైన దాని యట్లయశిక్షిత ముఖంబయ్యెను ముఖం

బున పాకరించుటకు శక్తంబుగాదయ్యె మఱియుఁ గులీనాశ్వంబు హయా
రోహకునిచేత నున్నతంబైన కుంతంబునఁ బ్రహరించుట కభిప్రేతంబై
న గజంబువలన భయంబునొందదయ్యెఁ గులీనులు యశంబుకొఱకు మ
హాపౌరుషంబు గావింప నుద్యుక్తులైన నిజభర్తలను లజ్జితులుగాఁ జే
యుదురుగదా మఱియు నధోదేశంబున జనంబును విలోకింపుచు విక్షి
ప్తసాయక హస్తంబులును భయరహితంబులునగు జయశీల గజంబుల
నారోహించి జంగమంబులగు గిరిదుర్గంబుల నాశ్రయించిన వారియ
ట్లు శత్రుసైన్యంబులచేత జయించుట కశక్యులై యుండిరి యొక్కవీరుం
డు సర్వవ్యాపకంబులగు సైన్యతరంగంబుల నీవలావలందట్టుచు సమ
రమధ్యంబున దూరంబునం బోవునిష్టబంధువును విలోకింప నిశ్చయిం
చిన వాఁడగుచు నొకచోట దూరంబున మగ్నంబైన మహీమండలం
బు నవలోకించుటకాదివరాహంబు సముద్రంబు నందుం బోలె రణ
రంగంబునం బరిభ్రమించె గజోత్థాపనార్థం బుద్దీపన కర్మంబు
గావింపం దలంచు నంతకు మున్నె సేనాకోలాహల శ్రవణంబు వలన
స్థూలంబులైన గజంబుల మహాదానప్రవాహంబులు తమయంతఁదా
మె ప్రవహించె దూరంబున నన్యగజ మదగంధాఘ్రాణంబువలనఁ
గ్రోధావేశంబై దాని హింసించుట కొక గజంబువిధూతమస్తకం
బై యాధోరణునిం దిరస్కరించి దారుణాక్రందనధ్వని కృతాశేష
దిగంతంబైన స్వకీయ వింశతి వార్షికంబైన గజడింభంబునందుఁ ది
ర్యగ్దంత ప్రహారంబు గావించె మఱియు నొక్క ప్రతిపక్షవారణం
బు ప్రత్యాసన్నంబగుచుండ గజారోహకునిచేత సంప్రాప్త ముఖ
చ్ఛదంబయ్యునుఁ గ్రోధాతిశయంబునఁ గ్రూరనిర్ధారితాక్షంబ
య్యును మదాంధ గంధ సింధురం బాక్రమించుకైనఁ బురోగత ప్రతి
పక్షగజంబును విలోకింపదయ్యె॥ (చ) పరఁగ నిషాది యొక్కఁడు

స్వ,వారణ లోచన వారణాంశుకం । బురువడి నెంతలోఁ గడుర,
యోద్ధతి మీఁదికి లాగునంతలో । నరయఁగ శత్రుపక్షగజ, యంతస
ముద్ధతినేకపాత దు । ర్భరతర కార్ముక చ్యుత శ,రంబులఁ గ్రు
చ్చెఁ బటంబు కన్నులన్ ॥ ౯౦ ॥ (చ) మఱియొకఁ డప్రమత్తుఁడ
యి, మాటికి శత్రుగజంబు మీఁదికిం । బరువడినేగు దంతి ముఖ,వ
స్త్రము వేఁ దొలఁగింప నంతలో । నిరుపమవక్త్రలగ్నమగు, నిస్తు
రశంకు కలాప భారమున్ । గరమరుదార శీఘ్రమునఁ, గన్నులుగ
ప్పె క్షణంబు లోపలన్ ॥ ౯౧ ॥ (వ) మఱియు నొక్క గజారో
హకుం డాలోచితంబైన మననంబున నపాయ దేశంబు నందుండు
ట వలన నపాయంబు లేదని నిశ్చయించి వంచకుల వలన నతిప్రయ
త్నంబున రక్షింపుచు సాధనాంతర నాశకాలయుక్త వినియోగం బ
గుట వలన నభీష్టంబైన గజంబు నొండుచోటికిఁ దొలంగం దోలుకొ
నిపోయె మఱియు మదగంధ బంధుర సింధురంబులు పరస్పరకర్మ
వ్యతిహారంబు వలనఁ బరస్పరోచ్ఛేదంబులైన కరాదిమదస్థానంబుల
హస్తాగ్రంబులచేత స్పృశింపుచు నున్నతప్రహ్వీభూత వాలాగ్రంబు
లునున్నమిత మస్తకంబులు నగుచు సువ్యక్త దంతనాదంబులుగలుగు
నట్లు యుద్ధంబు గావింపుచుండె మఱియుఁ గొన్ని గజంబులు నతిదీ
ర్ఘంబులును బరస్పరసంఘట్టితంబులును సమాలంబిత స్థైర్యంబులు
ను నతిధవళంబులు నతి చారూదగ్రంబులు నతి నిశితంబులు నగు దం
తంబులచేత సమాహతంబులగుచు రణంబు గావింపుచుండ నప్పుడు
దంతంబులు భగ్నంబులైనను జలంబు డింపక తుండంబు లొండొం
టం బెనచికొని యద్భుతంబుగా సంగ్రామంబు గావించె ॥ (సీ) గం
డేభదంతసం,ఘట్టజాతంబును స్వర్ణభంగసవర్ణ, సంచలచ్ఛి । ఖా
గ్రంబు నగువహ్ని, యనుపమమాంజిష్ఠరక్తంబులగు చామ,రంబు లం

డు । సంక్రమించియు సైన్య, సమితిచే విభజింపఁ బడకుండె నుత్స
రో,త్పాతవాత । సంయుజ్యమానోరు, చారుదంత మహీజ సంఘ
ర్షణోద్ధూత, సాంద్ర వహ్ని॥ (గీ) శిఖలచేతఁ గల్పాంతాగ్ని, శిఖ
లచేతఁ । బోలె దంతావళోన్నత, మూర్ధగగన । మందు నుజ్జ్వ
లనక్షత్ర,హార మపుడు । వితతముగ దగ్ధమయ్యెన,ద్భుతము గాఁగ॥
౯౨ ॥ (సీ) సాంద్రపయోదమే,చకదంతి బృందంబునందు నిబిడ శో
ణి,తారుణంబు । లైనదంతంబులు, ద్వ్యచ్వారినిధివారి యందు విద్రు
మలతి,కాంకురముల । యట్లఁ బొల్చెఁ బ్రకంపి, తాగ్ర కేతువు
లచే భారంబు నొందిన, వారణములు । చెలఁగి గ్రీవా బద్ధ, శృం
ఖల ఘూషణాద్యఖిల నినాదంబు, లలరు నట్లు ॥ (గీ) ప్రతిగజం
బుల ఘోరి గా,త్రంబు లందు । నధిక గాఢ నిమగ్నంబు, లైనస్థూ
ల । దీర్ఘ దంతద్వయంబున,తి ప్రయాస । మలర నుత్ఖాత మొనరిం
చె,బలువుచేత॥ ౯౩ ॥ (వ) మఱియు లాంగలదండసంకాశ దంతంబు
లుగల యొక్కమహాగజంబు ప్రాణోత్క్రమణదుఃఖంబు వలనఁ జలిం
పుచున్న శాత్రవీయ కుంజరంబును దంతంబుల చేత మీఁదికెత్తి శిఖర
ప్రాంతప్రావృట్కాల జలధరంబైన మహీధర శృంగంబునకు సాదృ
శ్యంబునొందె మఱియు నొక్కవారణంబు క్రోధావేశంబున నిర్భీకం
బైరయంబునం బఱచి యతివిపులంబయ్యును లోకవ్యాప్తంబగుటంజేసి
మిక్కిలిదుఃఖలభ్యాపసరణంబగు సేనామధ్యంబు సృష్ట్యర్థంబు సృష్టి
విలోకనార్థంబు బ్రహ్మయు మార్కండేయుండు భగవంతుని కు
క్షిం బోలెఁ బ్రవేశించి పరిభ్రమించి మఱియు నొక్కదంతావళ రా
జు మధువ్రత రాజీశ్యామనారాచ విద్ధనీరంధ్రదేహంబయ్యును నిర్భ
యంబుగా రణరంగంబునందు నవ్యాహతోత్సాహంబగుటంజేసి మో
దమానంబై హర్షపులకితంబైనదానియట్లసంచరించె॥ (క) కరటీను

టాకటనిసుప్తిత । సురుచిరమదధారరోష, శోణితమగుచుఁ । గురుతర
బాణక్షతగళ । దురుశోణితధారపగిది, నొగిఁ బ్రవహించెఁ ॥ ౯౪ ॥
(చ) తఱుచుగరత్న చిత్రితకు,థాపరివేష్టిత దంతికాయముల్ । స్ఫురిత
పృషత్క జాలములు, సోఁకిపగిల్చిన తత్పృథుక్షతో । త్కర గళితాస
గుచ్ఛతర,ధారలు గాఱఁగ సాగెభూరిభూ । ధరములనుండి జాఱు వి
త,తస్ఫుట వాహినులట్లసాంద్రమై॥ ౯౫ ॥ (సీ) శమనశయ్యాతివే,షా
దండములఁబోలు సామజ దంతము, ల్సాహసిక్య । మున కెక్కి యు
న్న్యుండు, ఘనతర స్వర్గార్థ మార్గంబు నెక్కిన,మనుజుఁడనుచుఁ।
దత్క్షణంబునఁ జమూ,తతులచే మిగుల నుత్ప్రేక్షింపఁ బడియెన,హీన
భంగిఁ । గాముదీబిందు సం,కాశ విశుద్ధఖడ్గాఘాత దారిత హస్తి
రాజ ॥ (గీ) భూరికుంభ సముచ్ఛల,చ్చారు మౌక్తి । కౌఘమా
కాశమునుదార, కాంకితముగఁ । జేయుచున్న విధంబునఁ, జిత్రభం
గిఁ । గాననయ్యెను సువిశాల, కాంతియగుచు॥ ౯౬ ॥ (వ) మఱి
యునొక్క మత్త కరీంద్రంబు దూరోత్క్షిప్త సత్వరచక్ర నికృత్తంబై
పుడమింబడి లోలమానంబైన భయంకరస్వకీయ హస్తంబును రోషస
హితంబగుచుఁ బంకీభూత శోణితంబైన తనపాదంబుచేతనే మర్దించె
మఱియునొక్క గజంబుపిలూన జంఘంబగుటంజేసి యధోముఖంబై
యనాధారంబుగాఁ బుడమింబడుచుండ దానికతిదీర్ఘస్వకీయ దంతద్వ
యంబెయాధారత్వంబు నొందెమఱియు నొక్కభటుండు దంతంబు
లూఁతగాఁ బుడమికి మ్రొగ్గతిలంబడిన మహేభదంత మధ్యంబునం జి
క్కియొక్కింత యుపాయబలంబునఁ గరకలిత నిశాత మండలాగ్రం
బునదాని హస్తంబు దెగవ్రేసి దంతంబులు చూర్ణంబుఁ జేసితా నక్ష
తుండై నిర్గమించె ॥ (గీ) మొనసి దుష్టదంతి, మ్రోల నిర్భీకుఁడై ।
యున్నభటునినెత్తి, వ్యోమవీధి । కెగరవైచియందుఁ, దగవరణార్థం

బు । గోరుదివిజసతులఁ, గూడనని చె ॥ ౯౭ ॥ (గీ) సామజం బొం
డుదూరప్రసారితంబు । ప్రాస సంస్యూత మంతర, వ్రణమునైన ।
నిజకరాగ్రంబు వేల్మోల, నిలిచియున్న । సైనికుఁ బరి గ్రహింపంగఁ,
జాలదయ్యె॥ ౯౮ ॥ (గీ) పరఁగఁ గంసుని చే వ్రేటు, వడినసంద । క
న్యకాంగోత్థ యగుచండి, కయినుబోలెఁ । గరి విదారితవీరు నం,గ
మునసుండి । దివి కెసఁగిపోయె నపుడొక్క, దివ్యమూర్తి॥ ౯౯॥ (గీ)
దుష్టగజమంఘ్రిచేఁ బిక్కఁ,ద్రొక్కి పట్టి । కరముచే నొండు పిక్క
ను,గదియఁదిగిచి । సాస్థిరవ యుక్తముగ శౌర్య, శాలినొకనిఁ । జి
త్రగతిఁ గాష్ఠమును బోలెఁ,జీల్చివైచె॥ ౧౦౦ ॥ (వ) మఱియునొక్క
సేనావల్లభుండు తనముంగల మృతులైనవారివిలోకించి తద్వల్లభసం
బంధిప్రేమచేతదుఃఖించి యంతస్తాపంబు నొందె ॥ (సీ) అతిరోషప
రవశుం,డై దంతదష్టోష్ఠుఁడై సాహసంబున, నతిరయమున । నసిహ
స్తుఁడై యొక్కఁ,డరివీరుపైకి వీరావేశమున వచ్చు,నంత లోన । నా
రాచశాతబా,ణమునఁ గంఠము దెగిబంతి కైవడిఁదల,పైకి నెగసి । మ
రలనెప్పటిచోటు, మానకనిల్చినఁ దత్కళేబరమట్లు, తత్క్షణంబ॥ (గీ)
వ్యోమవీధికి నెగసియ, నుత్తమాంగ । మయ్యెను సహాయాత్తమాం
గమై, నట్లుమిగుల । సైన్యసందోహములకెల్ల, సాధ్వసంబు । గలు
గఁజేయుచునృత్యంబు, సలిపెనపుడు॥ ౧౦౧ ॥ (మ) ఉరుసంపాదిత
విస్ఫురత్కరపుటా, ద్యుత్తాల తాలంబులై । పరతూర్య స్వనముల్మ
హాసుషిరభృ, ద్వాద్యధ్వనుల్మ్రోయఁగా । సొరదిన్ ఘోర కబంధ
మొక్కయెడఁ జ,తుష్యాన్వహ స్తప్రయో । గరతిన్ నృత్యము సే
యమ్రోసెను రణ, త్కంబు ప్రవేశంబొగిన్॥ ౧౦౨ ॥ (శా) భా
వింపందనసేన భంగపడినం, బల్కినక్కతో వేగఁ బ్ర। త్యావృత్తుండగు
న్నూరుకంఠమున ఘో,రారాతి కోదండము । క్షావార్యామితహేమ

పుంఖపటు బాణౌఘంబు లొకక్కమ్మడిఁ । దేవస్త్రీకరముక్తమా
ల్యములతోఁ, దెల్పొంద వ్రాలెఁ రహిన్ ॥ ౧౦౩ ॥ (వ) మఱియు
సాయకోత్క్షిప్త సాదిశూన్యాసనంబులగుటం జేసి పరసైనికులచేత గ్ర
హించుటకు సమారబ్ధంబులై రణభూమియందుఁ బరిభ్రామ్యమాణం
బులైన మత్తేభబృందంబులచేత బంధసంస్థానంబుస్మరింపం బడియె,
సంగ్రామ రంగంబునందుఁ బునః పునరావృత్తివలన రక్తగంధాఘ్రా
ణనంబుచేత మత్తంబైన మహాగజంబు కోపంబువలన జనమర్దనంబు
సేయుచుఁ బాదలగ్నంబైన పాశబంధనసంకాశ దీర్ఘాంత్రమాలనా
కర్షించె మఱియునొక్క వీరుండు గాఢప్రహారంబువలన మూర్ఛా
క్రాంతుండై మదవారణ శీతలపుష్కరతుషారసిక్తుండగుటం జేసిమూ
ర్ఛఁదేరియుండ వాని వరించుటకుఁ జనుదెంచిన దేవాంగన సజీవుండై
యుండుటయెఱింగి విఫలమనోరథయగుచు మూర్ఛనొందె, మఱి
యునొక్క వీరునిశిరంబుసాయకలూనంబై మింటికెగసిన వానింజూ
చివరణార్థంబు చనుదెంచినదేవకామినులు స్వర్భానుండనిశంకించిభ
యంబున సుందరాకారులైన ముఖచంద్రులఁ బ్రత్యఙ్ముఖులఁ గావించి
రి॥ (చ) పటుగతినాత్మభర్తపర, బాణహతుండయి నేలఁ గూలినం
దటుకునఁజూచితద్యువతి, తద్విరహంబు సహింపలేక తా । నటుప్రబ
లాగ్నిలోనుఱుకు, నంతటిలోనొక దేవకాంతము । చ్చటపడి వానిఁ
గొంచు సుర, శైలమహాగుహఁ జేరెఁగ్రక్కునన్ ॥ ౧౦౪ ॥ (క) అ
నిఁగెడసిన భర్తనుద । ద్వనితకరటి నెక్కిచూచి, తద్దయు మోహం
బునఁ దనువువిడిచి గ్రక్కున । ఘనదేవత్వంబునొంది, కౌఁగిటఁ జే
ర్చెన్॥ ౧౦౫ ॥ (సీ) మఱియొక్క వీరుండు, చిరకాలమును నాక
వాసంబు గావించి, ప్రత్యహంబు । నతిశయప్రేమచే, నభినవత్వము
నొందినరులకు నభినవా, నందమొసఁగి । నట్టిమనోజ్ఞ ది, వ్యాంగన

చేఁ బరలోకంబునందిహ, లోకమందు । యశముచేవిఖ్యాతిఁ బ్రాపిం
చె మూర్ఛనొందినవారి జీవంబు, దివిజలోక ॥ (గీ) మునకుఁజని యు
చ్చట విలాస, ములను జూచి । మఱలఁ జనుదెంచి వారి వ, క్షణంబు
స్రొచ్చె । నంతలో లేచి తత్సౌఖ్య , మందఁ గోరి । భండన మొ
నర్చిరప్పుడు, చండభంగి॥ ౧౦౬ ॥ (గీ) కాండనిహతిమూర్ఛ, తుం
డైనయొకవీరుఁ । దొడరిమిత్రుఁడనికిఁ, దోలఁగఁదీయ । నంతలోనఁ
దెలిసి, యతఁడెంతవలదన్న । వినకరణముఁజేసి, విడిచెఁదనువు॥౧౦౭॥
(గీ) పగతుచేతనాకర్షింపఁ, బడినవీరు । లిరువురేకాస్త్ర నిభిన్న,
హృదయులగుచు । సరిపరస్పరావష్టంభ, శక్తిఁగూర్చి । కలననేగిరి
నాకలో, కమునకపుడు॥ ౧౦౮ ॥ (సీ) ఖండితదండమై, కడువడిధర
ణిఁ బ్రాలిన పూర్ణచం, ద్రప్రభాభి । రామాతపత్రంబు, శ్రాద్ధదేవు
ని రౌప్యభోజన పాత్రంబు,పోల్కినొప్పె । మృతులైననృపతుల, మెడ
నుండిపడినసకాశ్మీరహారము,ల్గామసహిత।మగుమిత్తిరక్తమ,ద్యముద్రా
వినవ్వినవెలికుబ్బురదముల,విధముదోఁచె॥ (గీ)శస్త్రహతిమూర్ఛనొంది
న,సప్తులజుల।సమరధర్మంబెఱింగిన, శౌర్యనిధులు। గడపఁగడఁగినఁదన
వారి , నుడిపిజీవ । యుక్తముగఁ బట్టుకొనిపోయి , రుత్సుకమున ॥
౧౦౯ ॥ (గీ) మెండుగానిమ్న భూములు , నిండినట్టి । సాయకక్షు
తరుధిరంబు , శమనయువతి । రమ్యసంవ్యానములకను, రంజనార్థ ।
ముడినకౌసుంభరసముకై, వడిఁజెలంగె ॥ ౧౧౦ ॥ (చ) క్రమమునఁ
బెక్కుమాఱులుధ, రాపతుల న్వధియించి పెద్దగా । లమునకు జామ
దగ్న్యుఁడుచ , లంబునఁదద్రుధిరంబుపంచస్రో । తములుగఁ జేసె
నాసమర, ధారుణియందుక్షణంబు లోననే । కములగురక్తవాహిను
ల, ఖండముగాఁబ్రవహించె నత్తఱిఁ ॥ ౧౧౧ ॥ (వ) అప్పుడమ్మ
హారుధిరప్రవాహంబులందుఁ దరంగ ప్లవమాన పద్మాకారయోధవద

సంబులు పద్మంబులును మహేభకర్ణపరిభ్రష్టచామర హంసంబులును వికీర్ణాంత్ర శైవలంబులును బాహుమీనంబులు నస్థి శర్కరంబులుం గలిగియొప్పె మఱియు నామిషంబు భుజించుటకు మృతకళేబరంబులయు పరిభాగంబున నాకాశంబునందుఁ బరిభ్రమించుచున్న కాకకంకఘూక గృధ్రాదిపత్త్ర వాహంబులు ఘోరశస్త్రంబులచేత శరీరంబులు విడిచి యిప్పుడుపూర్వాభిమానంబున దేహప్రవేశాపేక్షచేత మూర్తిమంతంబులైనప్రాణంబులభంగి జూపట్టెమఱియు దిశాముఖంబులందుఁ బక్షాంతఘోషంబు విస్తరింపం జేయుచు నచేతనంబులైన బాణవ్రాతంబులు నిశితముఖాగ్రంబులచేత సైనికుల రక్తంబు పానంబుఁ జేసెఁ బదంపడి సచేతనంబులైన పక్షిసంఘంబులు చంచుపుటంబులచేతఁ బానంబుగావించె॥ (సీ) ఉద్దీప్తరసనమై, నొకజంబుకము నిబిడౌజస్వలగుమృత, యోధవపుల । గాత్రంబుతోఁ గూడఁ, గాంక్షతో నేతిగ్మతేజంబుభక్షించెఁ, దెగువమీఱఁ । దత్తేజమును వెండి, దారుణోల్కాచ్ఛలంబునఁ గ్రక్కుచు భయంబు, పుట్టనఱచె । వేగనైరంతర్య, విచ్ఛిన్నబంధుర గాత్రాంతరాళంబు, గలుగునట్లు॥ (గీ) బాణసంస్యూత మగుటదు, ర్భక్ష్యమైన । యోధమాంసంబు జ్వాలిక, లోలుపురుతము । చేతఁ బరిపాకమొనరించి, చెలఁగినూత్న । రుచిగలుగఁ జేసి భక్షించెఁ గ్రోష్ట్రుచయము॥ ౧౧౨ ॥ (వ) మఱియు నిష్ప్రాణులచేతసప్రాణుల యవయవంబులచేత నంతటఁ బరికీర్ణంబైన తత్సంగ్రామభూమి యర్ధసృష్టంబులైన రూపంబులచేతఁ బరికీర్ణమైనచతుర్ముఖుని సృష్టికర్మాంత శాలయుంబోలెఁ జూపట్టెనిట్లుక్తప్రకారంబున నవిచ్ఛిన్నవేగంబుగలుగునట్లు పరువెత్తుచున్న మహాదైత్యరాజసైన్యంబులకు హరిసైన్యంబులతోడ నద్భుతప్రకారంబున ననిశ్చితజయపరాజయంబగుసంగ్రామంబుచెల్లె నప్పుడు మహానదీప్రవాహం

బులు మహార్ణవంబు సంగలయినప్పటి మహాభీషణనిర్ఘోషణంబునుం
బోలె సైన్యకోలాహల శబ్దంబు భయంకరంబుగా ఘనాభోగాంతరాళం
బునిండి చెలంగెనంత సంగ్రామకాంతారంబునందుఁ బరిపంథి వేణుదారి
యగు వేణుదారియనునామంబుగల బాణనందనుండు నరేంద్ర పాదప
సమూహ సంఘర్షణంబువలన నగ్నియుంబోలె వెలుంగుచుఁ దలమిగిలిప
ఱతెంచుచుండ నతిదూరంబుననుండియంగీకృత పరాక్రముండై బలభ
ద్రుండు సింగంబు మాతంగంబునుం బోలెనవలోకించి రయంబున వా
నికెదురుగాఁదన యరదంబుఁ బఱపించిన॥ (క) ప్రోథిరవముఘంటికా
ధ్వను । లధికంబుగ మ్రోయఁ గడుభ, యంకరభంగిన్ । పృథివియ
ద్రువఁ దాలాంకుని । రథముత్పాతంబురీతి, రయమునసరిగెన్॥ ౧౧౩॥
(గీ) ప్రధనమహావిచక్షణుండైన, బలునిమీఁద । వేణుదారి ప్రయోగించె,
బాణచయము । సీరికోపించియతనిపై , శితపృషత్క । వృష్టిగురి
యించి గ్రక్కున , వెగడుపఱచె ॥ ౧౧౪ ॥ (గీ) హలిశరంబుల
మూర్ఛితుం, డగుటఁజేసి । యల్పతేజుండై పడియున్న, యతనియం
త । దక్షిణాశాగతుండైన , తపనుఁ బోలెఁ । దొడరిసమరాంబర
మునకుఁ, దొలఁగఁదోలె॥ ౧౧౫ ॥ (చ) అతులప్రభావయుక్తశిని,
యాదవరాజు బలంబుసాల్వభూ । పతిబలమున్ప్రతాపమునఁ, బా
ఱఁగఁదోలి జయంబు గాంచిత । ద్వితతజయప్రభూతమగు, ప్రీతివికా
సితవక్త్రపద్మమై । చతురతహస్తతాడనము , సల్పుచుఁగేలియొన
చెన త్తఱిన్॥ ౧౧౬॥(గీ)దిశలయందునాత్మ, తేజంబు వెదచల్లు । నుల్క
కాఖ్యయాద, వోత్తముండు । చైద్యసఖుని ద్రుమునిఁ, జయ్యనిష్ప్రభుఁ ।
జేసి మ్రోటుపడఁగఁ, జేసెనపుడు॥ ౧౧౭॥(గీ)రుక్మిణీభ్రాతయగు రుక్మి,
ద్రుళ్లి పృథుని । ధనువు నేవాకుగనను గాఢ్ర, మనుచునిండఁ । జేసెనావాకుచే
తనే, సిగ్గుమాలి । సాహొసాహియటంచును, బలవరించె॥ ౧౧౮॥(గీ)

పరఁగనొక్కఁ పెట్ట,బలువడిఁజనుదెంచు । చైద్యపక్షరాజ, సైన్యములను । వనధినిమ్నగాప్ర,వాహంబులనుబోలె । నడ్డగించెనొకఁడె, హరిసుతుండు॥ ౧౧౯ ॥ (వ) ఇట్లతిరభసంబుగాహారిణంబులమీఁదికేంజనుసింగంబుభంగిఁ గవిసినప్రద్యుమ్నునిమీఁద విలసదయోమయ కవచులగుటంజేసి నీలమేఘసామ్యంబు నొందినతత్సైనికులు ప్రయోగించినసువర్ణపుంఖసాయకంబులు శంపాలతలకైవడిఁ బ్రకాశించెనప్పుడాప్రద్యుమ్నుండునఖకిరణమంజరీ వ్యాప్తియునధిరూఢశిలీముఖయునైనమహాకార్ముకశాఖనుధరించిమహోన్నతవృక్షంబు పోలికఁ బ్రకాశింపుచురిపుసమూహాంతకుండగుచు నతిభయంకర యుద్ధంబు గావింపుచు నమ్రులైనవారియందు సౌజన్యంబుఁ జూపుచునుద్వృత్తులైనప్రతిపక్షుల బాణంబులచేత విదారింపుచు మఱియుసర్వమహీపతులు విజయాశంసచేతనగ్రభాగంబునఁ బ్రయుక్తానేకబాణంబుల బాణంబులచేత ఖండింపుచుఁ గృతానేకమాయమై సారవంతంబై యున్నసేనాతతిని ధనుష్టంకారమాత్రంబుననయాసంబుగా మూర్ఛనొందింపుచు సమరసన్నాహవిజృంభితుండై విహరింపుచుండనప్పుడు॥ (గీ) ఉత్తమాజుండుదలపడ్డ, నుగ్రుఁడగుచుఁ । గార్ష్ణితత్తేజమునుమీర,గతముఁజేసి । వానిపేరికసార్థకత్వమునిజాభి । ధేయమునకును ముఖ్యార్థంబు, దెలియఁజేసె॥ ౧౨౦ ॥ (గీ) దూరముననుండిశౌరిపు,త్రుండుభల్ల । బాణములుపరసేనలు,బడలుపడఁగఁ । జేయనవి మూర్ఛఁదేఱిన్వ, జీవితాశ । మఱలరణభూమిద్రొక్కక, పఱచెనపుడు॥ ౧౨౧॥ (క) హరిపుత్రునిచేశరములఁ । బరిపీడితులగుచువిడువఁ,బడినయరాతుల్। గరమువిలక్షతనొందిరి । వరశరములు నొందవయ్యొ , వైలక్ష్యంబుల్॥ ౧౨౨॥ (క) అపుడాప్రద్యుమ్నునిరణ । నిపుణతవీక్షించి మింట, నిలిచినుపర్వు । ల్విపులపులకాంకతనులై।యుపరిమితోక్తులనుతించి , రట

మునియుతులై॥ ౧౨౩ ॥ (గీ) గంధముదిగంతరంబులఁ, గ్రమ్ముకొనఁ
గ । నభ్రమునసుండివిమలబృహత్సుమంబు । హరిసుతునిమీఁదఁ బడి
యెంచు,ల్యప్రకాశ । విమలతత్కీర్తిగగనభా,గమునకెగసె ॥౧౨౪॥
(గీ) అపుడు కేశప్రచురలోక, ప్రసనయట్టి । గాఢసంగ్రామశిరమువి,కా
సికుసుము । లక్ష్మణునిచేతరమ్యమా, ల్యంబుచేతఁ । బోలెనుపరిష్కృ
తంబయ్యె,నాలమందు॥ ౧౨౫ ॥ (గీ) సాదరంబుగఁ బోరుచు,నతిర
యమున । సమరరాగసమాకృష్ట, చైద్యసేన । మదనుచేతఁ దటస్థా
న్య,మనుజసాద । రతనుబొందింపఁ బడియెసం,గ్రామమందు॥౧౨౬॥
(వ) ఇట్లువిజయలక్ష్మీసమాలింగితుండైన శిశుపాలుండుప్లవమానకల
భప్రమాణముపొలాన్నతతురంగమయుసమాకృష్టకార్ముక మౌర్వీటం
కారప్రభూతనిర్ఘోషతుల్యతూర్యనాదయుసముత్పన్నానావిధ రిపుస
మూహగతిభేదవిగ్రహనాశకసాయకయురణరాగిణియుహయశ్రేష్ఠనా
దకలహాయమానవాద్యయులోలాసికృష్ణసర్పవిశేషకులయు సముల్లస
ల్లోహకంచుకశ్యామయుగుటంజేసియంతకునకు భ్రాతృస్నేహంబునసా
హయ్యంబుగావింపంగోరిసాక్షాత్కరించిన యమునానదీతుల్యయుఁ
ఘోరసింహనాదజనయు ననామయయునగుసేన మత్తధీరగజంబులు గ
లుగునట్లుయుద్ధయాత్రారంభంబునందవిచ్ఛిన్నరణరాగయునైనసైన్యం
బుతోఁగూడ శత్రువులపైకురుపణించెఁ దత్సమాగమసంభవ మహాకో
లాహలంబుకల్పాంతకాలోద్వేలపారావారరవంబు ననుకరించె॥ (సీ)
అప్పుడు భూపాల, కాగ్రేసరులు విచ్చుకత్తులతళతళ, ల్గ్రిచ్చు కొనఁగ।
మోగ్రిలవసించిరా, వేలశౌర్యానురాగప్రౌఢనికషంబు, గాదెశత్రు। జీవు
లకాజిచేఁ, జెలఁగినిర్మలహృద్యసాంద్రసంపదగల, స్వర్గమునకుఁ। బో
వఁ దలంచువాఁ, డేవాఁడు నసిలతధరియించియలసప,దంబుదాల్చె॥(గీ)
బాహుదండంబులను ముష్టి,పాతసముల । నూరుసంఘట్టనంబుల, ను

భయబలము । సాహసంబున మత్తమై, స్వపరబలవి । వేకశూన్యమై
రణము గావించె నపుడు॥ ౧౨౭ ॥ (వ) అనంతరంబ పరాహంకా
రహారియు బలవన్మత్తమహేభంబునగు నమ్మహాయుద్ధంబునందుఁ బూ
ర్ణోత్సాహజననిర్ఘోషంబు గలుగునట్లు సైనికుల యభంగుర ప్రతా
పంబు శోభిల్లె భయంకరధ్వనియుక్తజవనమనోహర మత్తగజేంద్రయువి
స్మృతమనుష్యజాతకలకలధ్వనియు మానిజనమహాహవయునగు నాసే
నరసరాగంబువలన మోహంబు నొందె మఱియు నభంగుర వర్తులా
కారయుముష్టిగ్రాహ్యమధ్యయునగు ధనుర్లతయావనోద్ధతులచేత బలా
త్కారంబు నాకర్షింపఁబడి యతిశయంబుగా ఘోషంబు గావించెఁ గం
ఠబద్ధఘంటికాసహస్రంబులు మ్రోయ ననేకదంతావళంబులు రణంబున
కుం జనుదెంచి తుండాగ్రగళచ్ఛీకరంబులచేత మహీరజంబడంచుచు ధృ
తప్రత్యగ్రశృంగార రసరాగంబులై సరోష సంభ్రమంబులై రణంబునం
దు రౌద్రరసంబు వెల్లిగొల్పె॥ (సీ) జనవరప్రాప్తపూ, జాప్రతిపత్తు
లు సంగరైకనియతో, త్సాహయుతులు । నగు పదాతుల హృద, యం
బున నించుకయైన భీతిజనింప, దయ్యె నపుడు। శరపరిపూర్ణని, షంగకో
టరములు ప్రబలగో, ధాశ్లిష్ట, బాహువిటప । ములునగు ధానుష్క, భూ
రుహంబులచే బలాటవిక డుభీమ, మైతనర్చెఁ॥ (గీ) జిత్రరణమందుఁ
దేజంబు, చేతఁబరుల । కళుకుఁ బుట్టించు జనసమూ, హాతిసాంద్ర దృష్ట
నిరపాయమైనచే, దీశు సైన్య । మరిబలంబులమీఁదికి, నురువడించె॥
౧౨౮॥(సీ) చక్రగోమూత్రికా, సర్వతోభద్రమురజముఖబహుబంధ, ర
మ్యపద్య । పఙ్క్తిచే శిశుపాల, వధమహాకావ్యంబు చాడ్పున శిశుపాల,
సైన్యసమితి। చక్రగోమూత్రికా, సర్వతోభద్రమురజముఖ్యసువ్యూహ,
రాజిచేత । దురవగాహంబయ్యెఁ, దొడరి యెయ్యది స్వభావమున రణో
త్పన్న, ప్రతిభమయ్యె॥(గీ) నట్టి తేజిష్ఠ సైన్యమై, యలరు యదుస । మూహ

ముద్వృత్తినత్యంత,సాహసమున। సింహనాదంబులు సెలంగఁ,జేది వి
భుని । మీఁదికిఁ జలించెరయమున, మేదురముగ॥ ౧౨౯ ॥(వ) మఱి
యును॥ (సీ) ద్రాఘీయసియుఁ జల,ద్దారుణజనసంకులయుఁ గరిగిరిగ
భీ,రయనుసార। నిర్భీకగణమహా,నినదయుఁ గృతవైరివధయుదుర్వా
రయుఁ, బ్రథితబలయు। నగుయదుసేనర,యంబున రాజమార్గంబు
ను సువిశాల,రథ్యకరణిఁ। బరిపంథిసేనపైఁ,బడియెనప్పుడు వికసత్పింఛ
హృద్యంబు,జవయుతంబు॥(గీ) బర్హికల్పంబువికసిత,బర్హిచారు।వ
సుహరణశక్తమైనశ,ల్యాయుధప్ర । తానమదినాగములమీఁదఁ ,దత్క్ష
ణంబ । పడియెనధిక వేగంబున, బంధురముగ ॥ ౧౩౦ ॥ (ఉ) ఆత
తజృంభమాణనిబి,డాభ్రటిజన్యము చెల్లుచుండఁగా । భీతియొకింత లే
క,యరిభీషణబృంహితముల్చెలంగవి। ఖ్యాతనగాభవారణచ,యంబుబృ
హత్కటసీమనుండి చా । నాతులవర్షముం గురిసె,నద్రులొగిన్ సెల
యేఱులంబలెన్॥ ౧౩౧ ॥ (వ) మఱియునయ్యుద్ధంబున సంప్రవర్తి
తోచ్ఛలితలబ్ధశుద్ధిపచాతులచే గాంధర్వంబక్షరవిశేషంబులచేతం బోలెఁ
బ్రకాశించెనిజఖడ్గంబుచేత శత్రుమండలాగ్రంబుల ఖండింపుచున్న యొ
క్కవీరుండు కీర్తిప్లుతమహీమండలాగ్రంబైన యనింద్యత్వంబుప్రాపిం
చె మఱియొక్కవీరునిచేత సముద్యతంబైన ఖడ్గంబుచేత నపరిమితంబై
న శత్రుసైన్యంబు శీఘ్రంబుననతిమాత్రకలుషంబుగాఁగావింపం బడియె
సహస్రరక్షకుండు సహస్రహంతయునైన యొక్కభటుండుతన ఖడ్గం
బుచేత సహస్రంబును వధించి యందులోనొక్కకబంధంబు నృత్యంబు
జేసినంజూచి తనచేత సహస్రంబుహతంబయ్యెఁగదాయని సంతోషం
బునఁదానును సేనామధ్యంబునఁనృత్యంబుగావించెమఱియొక్కభటుండు
శస్త్రవణారూపశోభావదలంకరణభూషితుండైన రావణునిభంగిఁజూ
పట్టెఁబరిపంథిశస్త్రప్రహారంబుననిరస్త్రోరుయుగ్మండగుటంజేసిరక్తసిక్త

దేహుండై యుభయ ప్రకారంబులననూరుండునుంబోలె నరుణవర్ణ
విగ్రహుండై చూడం బడియె॥ (చ) శరధిసమాహవంబునవి, శాలసమే
ధితతేజుఁడైన దు। స్తరబల వీరుఁడొక్కఁడల, దక్షమహాహవమందు దీ
ప్తుడు। భూరపృథుతేజుఁడైతనరు, రాజకిరీటునిభూరికోపమై। వఱలెడు
వీరభద్రు క్రియ, వారక పొల్చెనుదునిరీక్ష్యుఁడై॥ ౧౩౨॥ (చ) పరభట
హస్తదీప్తకర, వాలవిలూననిజోరుఖడ్గులై। వెఱపున నట్టె పోక
కడు, భీషణభంగిఁ గరాళవక్త్రులై। పరఁగఁ బదాతులుం గినుక, ప
ర్వవడింజని బ్రద్దలంబులన్। బరువడిఁ బెండలల్గొటికి వైచిరి బెబ్బులు
లట్లబల్విడిన్॥ ౧౩౩ ॥ (గీ) అధిపుచేమున్న సత్కృతులైనయోధు
లతనిఋణ మీఁగుటకుఁ జచ్చి, రాజిలోనఁ। గడఁగి పతిచేతసత్కృతు
ల్గానివారు। కనలి కెడసిరివారల కన్నమున్నె॥ ౧౩౪ ॥ (వ) భా
గ్యవంతంబును తేజస్విత్వంబువలన దునిరీక్ష్యంబును గుపితంబును ర
ణార్థియు నైన వీరలోకంబు నందుఁ బత్యానాదర నిమిత్తాపయశోని
వర్తకంబైన యుపాయంబు మరణంబున కంటె నెయ్యది లేదని ని
శ్చయించి శాక్తికులచేత నైశిత్యంబు వలన నెందును బ్రతిహతంబు
నొందనిదియు నభ్యగ్రఫలశాలినియు నయోమయయునైన శక్తి పగ
తురయందు విడువంబడియెం గాని శరీరంబు వలనంబుట్టినశక్తి విడు
వం బడదయ్యె రాజులు వ్యసనంబునందును నీతివిడువక పృతన చేతన
మానుషంబైన రణంబు గావించి రప్పుడయ్యుద్ధంబుఁ జూచి యంతరి
క్షవర్తి సిద్ధవిద్యాధరాదిజనసంఘంబు విస్మయంబు నొందె॥ (సీ) త్రి
ణతచాపంబులు, గణికల కైవడి బలుశరంబులఁగాముకులనుబోలె। ని
జగుణంబులచేత, నెఱిఫలప్రాప్తి పర్యంత మాకర్షించి, యవల విడి
చె। రణమున నేగుగు, ఱ్ఱంబులు పక్షవంతము లైన శరములే, కముగ
బెరసి। యారబ్ధనవయుద్ధ, మైన శాత్రవ సైన్య మందుఁ బ్రవేశించెం

నాత్మసేనల । గాసిల్లఁగఁ జేయు శైత్యంగని హరిసమగో । త్పాద
ము ముఖకమలమునకు । భాసురబాలాతపంబు భంగిఁ జెలంగెన్ ॥
౧౪౫ ॥ (సీ) సలలిత మణిహారవలయ శోభితవిగ్రహమునకు మహేం
ద్రాయుధంబు గాఁగ । గటితటశోభిత కాంచనాంబరము విద్యుల్లత
శతహ్రదాద్యుతులు గాఁగ । మంజీరరావము శింజినీనాదంబు చా
రుఘనస్వన గర్జితములు గాఁగ । గమనవేళ బరఁగిన ముఖశశి దంష్ట్రటంప
అతలు చైనపిడుగుల బారు గాఁగ ॥ (గీ) మణిమయ విచిత్రమండన మహి
ణిపరంప । రలు జనాళుల మిరుమిట్లు గొలుపఁ గృష్ణ । మేఘకాభ్ర
మున నుపాల మేదినిని । వెన్నవాహ్నికైనఁ గ్రమ్ము సాంద్రభంగి ॥
౧౪౬ ॥ (వ) మఱియు వక్షోగత కౌస్తుభమణిద్యుతి యుద్యోతిత పీ
తాంబరంబు గలుగుటం జేసి శక్రధనుస్సంగతమై ప్రావృషి సమేత నీల
మేఘంబు భంగిఁ జెలంగుచుండియు ముఖసరోజ లోభభ్రమ్యత్ భ్రమరసం
యుతంబును లలనా లాలనంబును గ్రీడాలోలుపమానిలాపాలయంబున
భూతపూర్వ సమాగమము యగుటం జేసి తన్మాత్ర లసమాగమంబున
సాభిలాషయైన విజయశ్రీకటాక్ష విలోకితంబునగు భక్తానుగ్రహవిగ్ర
హంబుచేత దీప్యమానుండును బ్రభావసంపన్నుండును మహైశ్వర్య
వంతుండును నక్షత్ర ప్రభోజ్జ్వలుండును విశిష్టదీప్తి సంపాదకుండును బ
ద్ధివాహనుండును భయారహితుండును సర్వజంతు రక్షకుండును సంసా
రదుఃఖ నివర్తకుండును మహాభక్తియు నిజ పాదప్రాప్తి కాములును ని
శ్చితులును నగు దేహత్యాగ కృతోద్యోగ యోగులచేత సాక్షాత్కృతుం
డును నానందసాంద్రయు సకలకాంతియు సర్వోత్కృష్ట గుణవ్యాప్త
యు రమ్యకుచయు నిర్దోషయు నగు లక్ష్మిచేత సత్వరంబుగా నాలింగి
తుండు నైన శ్రీకృష్ణునవలోకించి శత్రునృపులయ్యును శిశుపాలాదులు ని
ష్పాపులైరి రోచమానంబైనను దివ్యదర్శనంబు స్వభావశక్తిచేతనే నా

గంబునుహరించి నట్లుమాధవుండు దర్శనమాత్రంబుచేతనే వారలపాపంబులన్నియు హరించె॥ (క) జితయుద్ధబలము నందొాగిఁ । జతురతసమరంబు సేయఁ, జనుదెంచు హరిక్ । జితగదుని భువిఁబ్రసిద్ధుని। హితవిఖ్యునిఁ దాఁకి గెలువ, నెవ్వఁడోపుక్॥ ౧౪౭ ॥ (గీ) అగ్రభాగమంద్యనతి గరీయంబైన । కృత్యమందు నిర్ణ, యింపఁబడిన। యధిపుచేతమిగుల, నారోపితగుణోరు। కార్ముకంబు నమ్ర, గతివహించె॥ ౧౪౮ ॥ (గీ) అందుఁ బర్వతమ్ము, లగుట రమ్యములైన। యమ్ములపుష్పసంహ,తంబు లయ్యె । వీనులంటలాగి, విడిచినఁ గార్ముక। ధ్వనిసుపరుషమయ్యెఁ, బరులకపుడు॥ ౧౪౯ ॥ (ఉ) చండభుజావలేపమున, శౌర్యధనుండగు శౌరిఘోరకో । దండము నెక్కుఁబెట్టిగుణ, దారుణశబ్దము ఘూనభంబులుక్ । నిండ ననేక కాండములు, నేర్పునఁ గూర్చి విపక్షసేనపై । మెండుగఁ బర్వఁజేసె నటు, మింటను పర్వులు సన్నుతింపఁగక్ ॥ ౧౫౦ ॥ (గీ) పరఁగఁ బశ్చాత్కృతంబైన, పత్రులంచు । నానర సేపత్రి సుగుణసం, యుక్తమయ్యె । నట్టిపత్రిమాధవునిక, ప్రాంతమందుఁ । జేరె నాప్తుని చందానఁ, జెలువుమీఱ॥ ౧౫౧॥ (గీ) దిఙ్ముఖ వ్యాపకములతి, తీక్ష్ణములును । హారిదులును సంతతము మమఱ, ఛేదనములు । నైన శరములు శత్రులి, నచ్యుతుండు । విడిచె నేకకాలంబున, వేగ మడర॥ ౧౫౨ ॥ (సీ) అనిలోనమాధవు, ధనునొక్కటియె గాదు మండలీ కృతమాట, చండకాండ । మథితమై రిపు సేన, మండలీకృతమయ్యె మఱియు లోకాలోకి, మధురభాషి। కలుష విదూరుండు, నళికులాలకుఁడు నిరంకుశుండకలంకుఁ, డనఘ మూర్తిక్ । ప్రళయ కాలమునవ, రాహలీల నటించు నద్భుత చరితుఁడు, నైనశౌరి॥ (గీ) వమఱధరులైన పరిపంథి, వరుల దృక్కు । నీనికలయుందుఁ బ్రసరించె, నేపుమీఱఁ । గాముకము నందుసూక్ష్మల, త్వ్యాత

మొగాని । వితరణుల యందుఁ బోలె స్థూలతయు లేదు॥ ౧౪౩ ॥
(క) తతముక్త బహువిశిఖ యదు । పతిచాపం బటు హరించెఁ, బర
జీవితము । ల్బతురతఁ బరచాపసజీ । వతనుమది సహింపదయ్యెఁ,
బవరము నందున్॥ ౧౪౪ ॥ (గీ) వరరుడవివరుండు వైరివిదారియు।
వారి రౌరవుండు, వరుఁడు వీరుఁ । డుర్వరాగ తపను నొప్పున, నొప్పు
ము । శౌరి విస్తరించె, వైర మపుడు ॥ ౧౪౫ ॥ (గీ) అరినిహంత
యునైన శ్రీ, హరిశరములు । తవిలి పానార్థ రక్షార్థ, ధాతువులగు ।
చుండ వైరుల శోణితం, బానరఁ గ్రోలె । భువనములను రక్షించెన,
మృతము గాఁగ ॥ ౧౪౬ ॥ (గీ) అవనిభారావతరణార్థ, మంచి
తముగ । నవతరించిన వాఁడయ్యు, నచ్యుతుండు । ప్రబల శాత్రవ
పృథు శరీరముల చేత । భూమి వర్ధన మొనరించె నేమి చెప్ప॥
౧౪౭ ॥ (క) హరియొక శరమున వ్రేల్మిడి । నరిగణ తరువులను గూ
ల్చె, నటు తామునుసుం । దరరామరూపమునను । ర్వరలోఁ గావిం
చినట్టి, పనికి సమముగాన్ ॥ ౧౪౮ ॥ (క) శూరుఁడు లక్ష్మీప్రియుఁ
డగు । శౌరి దిశావ్యాపకాత్త, శాత శరములన్ । వారక నిలఁ బడ
వ్రేసెను । వైరి శిరంబులను దాళ, ఫలముల మాడ్కిన్॥ ౧౪౯ ॥
(గీ) అరి మనోహరంబులైన శౌరి తూపులు। హృదయమందు నిలువ,
కేగ నవలి । కందు వలన సారె, కరుల శత్రుత్వంబు । వ్యక్తమ
య్యె హరికి, నాలమందు ॥ ౧౫౦ ॥ (వ) ఇట్లు మధుసూదనుండఖం
డ కోదండ పాండిత్యంబు మెఱయఁ దండోప తండంబులుగాఁ గాం
డ ప్రకాండంబులు పరఁగించిన నందు హరి నామాంకితంబులైన
కొన్ని బాణంబులు శత్రు శరీరంబుల ప్రాణంబుల హరించెం
గాని నామాక్షరంబులకు మాలిన్యంబు గలుగు నని త చ్ఛోణితం
బు సంస్పృశింప వయ్యెఁ గొన్ని సాయకంబులు వీరవర్గప్రాణ

సర్వస్వంబును హరించి చోరులుం బోలె దూరంబున మహీతలం బునం దదృశ్యత్వంబు నొందెఁ గొన్ని బాణంబులు రిపుకంఠచ్ఛేద నంబు గావించి మాంసఖండ పరిచితంబులైన ముఖంబులు గలవినై ప క్షులుం బోలె నాకాశంబున కెగసె నప్పుడు రిపుశరీర సంజాతశోణి తంబు శత్రు నారీనేత్ర సంజాత బాష్పతోయంబులుం గలసి ప్రవాహ రూపంబై ప్రవహించె హరిమాయా విశేషంబున శత్రుసైన్యంబు నం దుఁ బరిపంథులేక ద్విత్రి చతురాకారంబులు గలవానిఁగాఁ గృష్ణుని వి లోకించి తత్క్షణంబ తాము పంచత్వంబు నొందిరి సదామద బలప్రా యుండును సముద్ధృతరసుండును బ్రతీత విక్రముండును శ్రీమంతుండు నగు హరి రెండవ హరియుంబోలెఁ బ్రకాశించె నిట్లు హరిశరంబులు శ త్రువధాత్మకంబైన యిష్టార్థంబు గావించి యధోముఖంబులై మహీ తలంబు ప్రవేశించె సర్వలక్షణ పరిపూర్ణ శరీరుండును నిరస్తశత్రుతే జుండును మహాత్ముండునునగు కృష్ణుండు దైవ సంపన్నవ పూరణంబు లైన సంగ్రామంబులందు జయంబు నొంది రణసముద్రంబంతయు నిస్త రించి తేజోవంతుండై ప్రకాశించె నిట్లు లబ్ధవిజయుండై కల్యాణమూ ర్తియు లబ్ధాఘక్షయ శుద్ధియు శ్రీవత్సలాంఛన విశేషభూషిత వక్షుం డును నిర్భీకుండును శత్రుమృగ వ్యాఘ్రుండును నిత్యాభ్యుదయవంతుం డునునగు కృష్ణుండు రణరాగంబు వలన నహంకారోద్ధురంబైన స త్త్వంబు నవలంబించి మహోత్సాహంబున సింహనాదంబు గావించె నంత॥ (మ) హరి వీర్యంబు సహింపకప్పుడు మహా,హంకార యు క్తుండు చే । దిరసాధీశ్వరుఁ డుల్లసత్త్రివళి సం,దీప్తంబు సద్గ్రంథి ల । స్ఫురితభ్రూయుగ యుక్తమైనవదనం,బుందాల్చి నిర్భీకుఁడై। వ రుసం బోరికి రమ్మటంచు హరినా,హ్వానంబుఁ జేసెన్వడిన్॥ ౧౬౧ ॥

(ఉ) శౌరికరప్రముక్త శిత,చక్రనిపాతన సంప్రతీక్షము । న్నారయ

నంస సంస్థితమ్మునైన దురాసద కాల మృత్యువున్ । వారక తాల్చి నట్టిశిశు,పాలురథం బదిసూతరూప దు। ర్వారవిధి ప్రయత్నమున, గ్రక్కున నేగె మురారిడాయఁగన్ ॥ ౧౬౨ ॥ (మ) జలజాతాతపు రథంబుసంఘటిత భా,స్వచ్చక్ర సంతప్తనాభి । కరపీతాసు శరీర జంబులగుటన్, గాశ్మీర భూజాంగలా । శ్యరసా ప్రోద్భవ కుంకుమారుణములై,కన్పట్టురక్తంబులున్ । స్థిరకుండట్టపు జాజువ్రాయుచుఁజనెన్,జేదీశుపై కుద్ధతిన్ ॥ ౧౬౩ ॥ (మ) కలనిక్వాణ కరాళకింకిణియు,దీర్ఘస్వర్ణ కేతుంశుకాం। చలమాశౌరి రథంబు ముక్తశిఖుఁడై, పైన్యున్ రణ క్షోణిలో । పలఁబంచత్వము నొందఁజేయుక శిఖా,బంధంబుగావింపనం । చలము ధ్వానము సేయు కాలునిక్రియన్, వ్యాపించె దుర్వారమై ॥ ౧౬౪ ॥ (మ) నవనీలాభ్రరవానుకారియు నితాం,తాపూరితా శాంతమున్ । శ్రవణా నందదమైన కృష్ణురథా,రావంబు నాలించికే । కివితానంబులు నూర్ధ్వ కంధరములై, కేకాధ్వనుల్మిఅజ । న్యవసిన్ సమ్మద తాండవంబుసలిపెన్, బాలాను కూలంబుగన్ ॥ ౧౬౫ ॥ (మ) ఘనగంధోజ్జ్వల రుక్మిణీకుచతటీ, కాశ్మీర జంబాలలాం । ఛనవిభ్రాజిత భార్గవీరమణ వ,క్షంబు న్విలోకించుమా। త్రనెచేదీశుని చిత్తమందుఁజిర కా,లస్థాయి రోషాగ్నిచ । య్యానదీపింపనొకింత సేపు వివశుండైయుండి వాఁడంతలోన్ ॥ ౧౬౬ ॥ (సీ) తెలివొంది చంచలా,నిలచోద్య మానకల్పక్షయకాల,సంభవ మహాభ్రాగ్ర । శిఖిశిఖా సంకాశ, శింజినీయుతమైన ధనువునుసారించి,దారుణముగ । ఘనవజ్రరవ శంక,గలుగునట్లుగ గుణనాదంబు గావించె,మేదురముగ । సంధాన మోక్ష ల,క్ష్యముగాన రాకుండ శౌరిపై విశిఖ,వర్షంబుగురిసె ॥ (గీ) గవలమేచక రుచిమధ్య,కలితదీర్ఘ । ఘోరభుజదండనాసంబు, కుపితకాల । భ్రూయుగభయఁకరంబయిపొలుచు

చైద్య । కార్ముకం బెల్లవారిచేఁ, గానఁ బడియె ॥ ౧౬౭ ॥ (గీ)
భూరితట దుజ్జ్వల స్వర్ణ,పుంఖము లన । యోషిత ముఖంబు లర్థి
కర,యంబులును మ । హాస్వనంబులునై నశా, తాంబకములు । గగ
న భాగంబు ఘనముల,కరణినొప్పె॥ ౧౬౮ ॥ (సీ) ఘనకర్తరీ సా
య,కములు శాతఫలాగ్ర నిర్భిన్నఘనగళ,న్నిరప్రస్ఫుటాతివేదన లగు,
నాశలనుండి తద్దయుఁగాఁబాష్పసం,తతియుబోలెఁజక్రవాళంబునా,
చ్ఛాదించె మఱియుఁ దత్కాండముల్గగన భా,గమునకెగసి । యిన
మండలంబుగ,ప్పినభూమిజనులకాకసముగన్పడకుండె , క్షణముసేపు॥
(గీ) పరఁగ నబ్భంగిసాయకాం,తరిత కృష్ణ। యగుటఁజేసివసుంధర,యని
మిషులకు । నొకక్షణము చూడఁబడకుండె, యుద్ధమందుఁ। జిత్రమై
తోఁచెఁజేదీశు, చేతిబలువు॥ ౧౬౯ ॥ (గీ) చైద్యుచే నప్పుడిబ్భంగి,
సకలశౌరి। భీకరానీకమున కెండ, సోఁకకుండ। సాంద్రవిశిఖ జాలైకవి,
శాల గృహము । ఘనతనత్యద్భుతంబుగాఁ, గట్టఁబడియె ॥ ౧౭౦ ॥
(వ) ఇవ్విధంబున నప్పుడమ్మధుసూదనుని సైన్యంబు శిశుపాలకృతశ
రపంజర మధ్యంబునఁ బక్షిసంఘంబుకరణిం జిక్కిచలింపకున్నం జూచి
యసహాయశూరుండగు కృష్ణుండు పరిపంథి విగళితాపరిమిత శరవ
ర్షంబును నిజబాణంబులచేత వాదిప్రయుక్తానుమాన ప్రమాణంబుల
చేతఁ బ్రతివాదియుంబోలె నివారించె॥ (శా) శ్రీకృష్ణుండు కపోణిసె
త్రికిసుత్త, చ్చైదీశునీక్షించి వి । ల్లాకర్ణాంతముగా వడిందిగిచి ప్ర,త్యా
లీఢపాదస్థుఁడై । లోకాలోక గుహాముఖంబులు బదు,ల్కొ ియంగ

దిక్కుల్నిభం । బాకంపింపఁగ మౌర్వీనాదమటు బ్రాహ్మశక్తిఁ గావిం
పుచుఁగన్॥ ౧౭౧॥(చ) అలఘుధనుష్ప్రభావము గు, ణాత్మ మహత్త్వ
మొ ముష్టిశక్తియో । యిలయు దిగంతముల్ గన, మిసుచునున్నవి యే
మి చిత్రమో । తెలియఁగ రాదు శౌరిసము, దీర్ణ శరంబులు చిత్రజ
ల్లుల । ట్లలవడ నొక్కటిఁ గురి, యం దొడఁగెన్ ధ్వనిపూర్వకంబుగన్॥
౧౭౨॥ (ఉ) ఎక్కడఁ జూడఁ గృష్ణుని యు,పేంద్రుని శ్రీత పృషత్కకో
టిన।ద్దిక్కులనుండు వారిధుల,లీల సముద్ధతి మేరమీఱియే।దిక్కునుజూ
డ శత్రుబల , దీవ్రులముం చెఁదదీయయోధులం । దొక్కరుఁడైన లేఁడు
శర , ముద్ధతి సోఁకనివాఁడు చూడఁగన్ ॥ ౧౭౩ ॥ (వ) ఇట్లు
దానవాంతకుండు సంరంభ విజృంభితుండై తనచేతి శరలాఘవకరలా
ఘవంబులబలుశ్రుఁ జూపిన శిశుపాలసైన్యంబునందు నిశితంబులైన యు
ద్ధచంద్ర బాణంబుల శిరంబులు దెగి యోధులశిరంబులు కతఁన వేగం
బున మింటికింబఱచె గగనలక్ష్మి పట్టియాడు కలువపూబంతుల చందం
బునఁ జూపట్టెనంతఁ గొన్నిశిరస్సులు మింటినుండి మహావాతపతితతా
ళఫలంబులుంబోలెఁబుడమింబడియెశరంబులపరస్పరఘట్టనంబునంబుట్టిన
పావకజ్వాలలు మింటికెగసి మేఘంబుల సంస్పృశించి సైన్యంబులమీఁ
దవ్రాలినసైనికులుకపిలముని కోపవహ్నిజ్వాలల భస్మరాసులై పుడమిం
గూలిన సగరకుమారుల పగిది భస్మీభూతులై మహీతలంబునంబడి ర
ప్పుడు హరిశర పరంపరలచేత విపక్షశిలీముఖ మేఘజాలంబువిభిన్నింబై
న వికసితవదన సరోజంబులైన యాదవసైన్యంబులు దిశలుంబోలె మి

కిక్కిలిఁ బ్రకాశించెసమాచ్ఛాదితసూర్యమండలంబులైన శరసమూహం
బులు గగనంబు నాచ్ఛాదించె నయ్యవసరంబున హరిచాప యష్టియం
దుబాణంబొక్కసారివిసృష్టమై పుంఖానుపుంఖత్వంబుచేత బాణసంధా
నమోక్షణదుర్లక్ష్యత్వంబువలననేకబాణంబులేకబాణంబుగాఁగనుపట్టె॥
(సీ) అతివేగరావంబు, లతులపత్త్రములుఁ గాంచనపింగళ, కాయకాంతు।ల
గుచానవారిసా, యకములు భయమూర్ధకాకోదరంబులు, గల్గినట్లు।ధ
రణిభేదించిపా, తాళ తలమునొచ్చెఁ జేదీశుచేమున్ను, చింతలేక । ప
రమమర్మభేదన, పరుషపృషత్కంబు లపరాధములభంగి, నచ్యుతునకు॥
(గీ) దుఃఖమొనరింపలేవయ్యెఁ, దోషతోడ। నధికమాయుఁడు లయ
కాల, మందుయోగ । నిద్రితుండగుశౌరికి, నిద్రగలుగఁ । జేయుటకు
స్వాపనాస్త్రంబు, చెలఁగి యేసె ॥ ౧౭౪ ॥ (వ) ఇట్లు శిశుపాలుం
డు స్వాపనాస్త్రంబు ప్రయోగించినభాస్కరుని నర్ధశూన్యసంజ్ఞగల
వానిఁగాఁజేయుచు నిద్రాఘూర్ణితలోచనారవిందంబులుగలుగు నట్లు
గానమ్మహాస్త్రప్రభవాంధకారంబుహరిసైన్యంబునాచ్ఛాదించె॥ (చ) అ
పుడు మహీపతుల్నిజ శ, తాసనమందు నిషణ్ణమూర్తులై । విపులత
నిద్రనొందిరవి, వింతయె మేల్కొని యుండువేళల । న్విపులవిపద్వినాశ
కర, విశ్రుతచాపము పైనిషణ్ణులై ।నిపుణత నెప్డు నేమరక, నిద్దురవోయెడు
సూరకోటికిన్॥ ౧౭౫ (గీ) శ్లథతనొందివవహన, శక్తిలేనివిపక్షు । వ
గులశ్రేణి ధనువు, వదలిపడియె। మొనసి యభ్యసించి, యును బ్రమాదం
బున । గళితమైన విద్య, కరణినపుడు ॥ ౧౭౬ ॥ (ఉ) సంధిమధ్యమం

దుమును,నిష్ఠురవాక్యెడు ద్రోడయయ్యెనిం। పారస్వసైన్య వార్ధిగా
తుc,త్రైభువనత్రయ రక్షణంబున। ద్వారకజాగరూకుcడయి, భాసిలు
నాదిమపూరుషుండుల । క్ష్మీరమణుండు జన్యజయశీలుcడు మేలొగా
నియుండెన త్తతిగ॥ ౧౭౭॥ (చ) అనువుగ నేమహాత్ముని సుమంచిత
నామము నుచ్చరించినం । తనెచిరకాల భుక్తభవ,దారుణ పాపత
మంబడంగున । వ్వనరుహపత్రలోచనుని , స్వాపనబాణ తమంబుగ)
మ్మునే । దినకరునాక్రమించుటకుc, దీవసిశోక్థతమంబుచాలునే॥౧౭౮॥
(సీ) అప్పుడుహరిచాక్షు, షాద్భుతతేజంబు తపనతేజము భంగి,విపుల
కౌస్తు । భాదర్శమందు నా,య్యస్త్రసంక్రమించిన నందు సుర్వారస,
ర్వాంధకార। నిరసనక్షమమైన,నిరుపమ ధామంబువెడమె నాలోక,వి
భుండుభాసిల్లు।రాజ్ఞ నేత్రుండుగదా,యమ్మహామణి ధామనిచయంబువి
కసిత, నేత్రసైన్య॥ (గీ)సమితివలనసనావిల,చారుదర్శ।నంబునట్ల నెజ్ఞానం
బు,నపుడొసంగె। భవ్యమతులప్రసాదంబు,భక్తులందుc।బోలెదిశలందు
వ్యాపించుc,బాలుపమీఱ॥ ౧౭౯॥(క)దిననాథుండుదయించిన।జనములు
తెలివొందినట్లు,స్వాపనశరసం । జనితతమమువిడిచినcజ । య్యనహ
రిసైన్యంబులేచి, యనికిcగడంగె॥ ౧౮౦॥ (వ) ఇట్లుస్వాపనాస్త్రం
బున్యాయవాదంబునందు మిథ్యాభిశంసనంబునుంబలెc గౌస్తుభమణి తే
జంబుననిష్ఫలంబైన నాగాస్త్రంబుప్రయోగించెనంతనయ్యస్త్ర ప్రభా
వంబునc గరాళవక్త్రంబులై దీర్ఘపృష్ఠంబులై కోఱల వలన నగ్రాం
తంబువిషంబు గ్రక్కుచుcజంచలరసనాద్వయాస్వాదితోభయపార్శ్వ

ష్టప్రాంతదేశంబులు గలుగు నట్లనేకంబులేక కాలంబున నావిర్భవించి కార్ష్ణ్యంబువలన విహితకేశాను కరణంబులై కపటంబున జయంబు గోరుచుఁ దొల్లి సముద్రసంజనితోచ్చైశ్శ్రవోశ్వవాలంబునుంబోలె నంతరిక్షంబును క్షణమాత్రంబులోన నైల్యంబు గావించె ముఖంబునందు విస్తృతంబులై యనుక్రమంబుగా శరీరంబునందు గోపుచ్ఛంబువలె నుత్తరోత్తరంబణుత్వంబు ధరించి భరతశాస్త్రవిశారద కవిప్రణీత కావ్యగుంఫితాంకంబులైన నాటకవిస్తారంబులుం బోలెఁ బ్రకాశించె నప్పుడు సూర్యుండు రాహుగ్రస్తమండలుండైన వానియట్ల విషసహిత సముత్థితోరుధూమతిరోహిత నిష్ప్రభమరీచియగుటం జేసి తామ్రపిండ సచ్ఛాయంబైన శరీరంబును ధరించె॥ (సీ) అప్పుడు కొన్నిమ,హాహులు శమనపాశములకైవడి, శరీరములఁజుట్టి। కొనియె భోగులు కొన్ని,యినుప శృంఖములకరణి సైన్యంబుల, కాళ్లఁబెనఁగె। విసవు కోలలు కొన్ని,భిదురంబులవిధాననంగముల్గ ఱచిగా,యములు చేసె । వితతముఖంబుల, వెడలు నిశ్వాసములు కాయంబు మిక్కిలిఁ,గమలఁజేసె॥ (గీ) నాలుకలు సాఁచుచుఁబ్రచండ,లీల ఫణులు । మెడలు బంధించె నూపిరి, వెడలకుండ। సర్పమయమయి పాతాళ,జగము భంగి । సమరమేదిని యొప్పె నా,సమయమందు॥ ౧౮౧ ॥ (వ) ఇట్లు నాగాస్త్రపాశబద్ధులై చిక్కుపడియున్న నిజసైన్యంబు నవలోకించి ముకుందుండు మందహాసంబుఁ జేసి నిజధ్వజాగ్రంబున నంతకమున్నె నాగాస్త్రజనితఫణిమండలవిలోకనజాతకోపుండై యున్న నాగాంతకుని విలోకించె నంతఁ దద్విలోకనమాత్రం

బున నవ్వైనతేయుండు విజృంభమాణశరీరుండై యనేకగరుత్మంతుల
సృజించిననవి యసంఖ్యాతంబులై కృష్ణనామంబుచ్చరించుచు నాకాశం
బున కెగసిసువర్ణవర్ణపర్ణరుచులు సూర్యకిరణంబులుంగలసి గగ
నంబంతయు స్వర్ణమయంబుఁ జేయుచు॥ (సీ) శతకోటిసంకాశ,శా
తనఖంబులఁ దలలుచించఁబాఱ, దన్నితన్ని। శితచంచుపుటములఁ,
జించిచెండాడిరక్తము గ్రోలిఖండలు, నమలినమలి। యాతతపక్షసం,
జాతఝంఝానిల చాలనంబునఁ దూలఁ,దోలితోలి। పక్షవిక్షేప సం,
భవ ధూళిపరాగంబుచేత సంఘులు గాఁగఁ,జేసిచేసి॥ (గీ) వైద్య ము
క్తఘోరసర్పాస్త్రసంభూత। వివిధదందశూక,విసరములను। హరి
విముక్తగారుడాస్త్రజగరుడసం। దోహముపుడుపట్టి,తునిమెనవ్వె చె॥
ఘరా॥ (వ) ఇట్లువైనతేయ గణంబులచేత సర్పసంఘంబు హరిస్మర
ణాదిపుణ్యంబులచేత బ్రహ్మహత్యాది మహాపాతకంబులుంబోలె నశిం
చె హతశేషంబులైన కొన్నిసర్పంబులుఖగేంద్ర పత్రసమీరణ బలా
త్కారోన్మూలిత శైలదత్తవివర మార్గంబున వివశంబులై స్వకీయ
స్థానంబైన పాతాళంబు ప్రవేశించెనిట్లుతననాగాస్త్రంబు మోఘంబై
న శిశుపాలుండు లజ్జితుండై పదంపడి రోషవిశేషంబున సమంత్రకం
బుగానాగ్నేయాస్త్రంబు ప్రయోగించిన నదిహోగలేని మంటలుమియు
చు విస్ఫులింగపటలీ సంచారఘోరంబుగావితతాయతజ్వాలాబాహుం
డైన బేతాళునిపగిది నాకాశంబున కెగసి చలితోన్నత ఘనాఘనంబులను
డును సరభసాంబరరోహారోహితవాహుండును శీఘ్రము నుపత సాంద్ర

గుఁడైన పావకుండు కనకరథంబుపోలిక గగనంబునఁనొప్పి సముజ్జ్వల చాకాశకోటరాంతరాళంబును సాంద్రతరార్ద్రమేఘపత్రబద్ధధూమంబును ప్రజ్వలితదీర్ఘకాష్ఠంబునైన విశ్వంబును దరువునుంబోలెదహింపనుటియుం గాంతారంబు నావరించినదవానలంబుపగిది యాదవసైన్యంబుచుట్టుముట్టి యట్టహాసంబున ఛటచ్ఛటశబ్దంబు లెగయధూమపటలంబు గగనంబున కంబుదత్వంబుసంపాదింపఁ జెలరేఁగియాదవసైన్యంబుల నీఱుసేయుందొడంగిన విశ్వంభరుండగు కృష్ణుండు విలోకించి యయ్యస్త్రంబునకంటె నినుమడిగాఁ గోపోద్దీపితముఖుండై వరుణదేవతాకంబైన యస్త్రంబు ప్రయోగించిన నమ్మహాసీయాస్త్రంబు॥(సీ) చతురబ్ధిగర్భవి,శాలకుక్షియుఁ దనూసంధిలీలాభీల,సింధుజాలుఁడం బుస్వరూపకుం,డగుటఁ ద్రిధాముఁడైకొమరొందుహరి శిరో,జములవలన। జలదపరంపర,ల్జనియించి ఘూరిగర్జారవంబులెసంగ, నఖిలది శలు। నావరించిదనేశ్వ,రాభిఖ్యలనుమాపి యాకసంబునకునై,ల్యంబొసంగెఁ॥ (గీ) కనకనికషరేఖాగౌర,ఘనసముత్థి। తోరుచపలాట్టహాసమ్,వారితాను। బద్ధఘనగర్జితాటోప,బంధురంబు। నగుచుఁ గడుచిత్రమైయొప్పె,గగన మపుడు॥ ౧౭౩ ॥ (గీ) ఖరకరమరీచి పరిభాను,కంబుల చిర। విరచితాభ్యంగగజదేహ,విపులకాంతు। లున్నతములైన మేఘంబు,లొప్పుమీఱ। ననలునకు ధూమకేతుత్వ,మొనరఁ జేసె॥ ౧౭౪ ॥ (గీ) ఆకసమునంటిమండుఘో,రాగ్నినార్పఁ। బెంగు విలయమహాపూర,విధము దోఁపఁ। జేయుచు వృషంబు భంగి

గర్జింపుచునుఘ । నంబువర్షించెనదులుపూర్ణంబుగాఁగ॥౧౮౫॥
(వ) ఇట్లత్తెఱంగున నప్పవమానసఖుండు ప్రియంబులైనసువివాదవాక్యం
బులచేతఁ బ్రణయప్రయుక్తకోపంబుభంగి నసుష్టిపక మేఘోద్భవ సలి
లంబులచేత ముదలవై పరీత్యంబునమిక్కిలిఁ బ్రజ్వలించిపదంపడిక్రమంబు
గా శాంతుండయ్యెనంత॥(గీ) నీరసేకంబుచేబలాత్కారమునసామగ్రము
గనిచయహానుఁడై, యాశ్రయాశనుఁడపుపుష్పబలమేఘుంబుల, యందుసాం
ద్రచంచలావ్యాజమునఁ బ్రవేశంబొనర్చె॥౧౮౬॥(సీ) ప్రసరమంబునొంటి
న, పావకసంబంధిసంప్యక్తమూలవి, ఘాలహేతిసూరిహాయముక్త, వ
జ్రాభిఘాతంబున విచ్ఛిన్నమగుపక్షి, విఘసియేక పక్షంబుగతిఁజూడఁ, బ
డియనొక్కట ఘనాఘన సమూహంబు ల, గ్నిని శమింపఁ । జేసి శి
ఖింబునఁ, జెలఁగి దిశాముఖంబులనుండి జాతుసం, చలత నొందె॥ (గీ)
యరయనది యుక్తమేకదా, యధికు లెంపుఁ । బరుల నుపకారమొన
రించి, ప్రాభవమున । నొనర నుపరోధమునగింప, దుర్విలోన । నిది
స్వభావమైయుండు మహాత్ములకు॥౧౮౭॥ (గీ) కృష్ణవర్త్మశిఖలఁ,
గృతతాపమైనవ । జీవనమున మిగుల, సిక్తమగుచు । నహ గతాభ్ర
దోష, మగుమిన్న తాపిత । పాయితాసి లతిక, భంగి నొప్పె ॥౧౮౮॥
(వ) ఇట్లుపావకాస్త్రంబు వితథంబై నప్పు ప్రసకారియగు శిశుపాలుం
డుకుపితుండై రోగం బుపద్రవాంతరంబునం బోలె నేయస్త్రంబు
ప్రయోగించెనవి యన్నియుఁ బరిపాటి వేదిమైనకృష్ణుండు వైద్యుండు
నుంబోలె మహానర్థ ప్రతిపాదకంబును మహోపద్రవ నివర్తకంబును

గురుదోష చ్ఛేదియు నైనప్రత్యస్త్ర ప్రయోగంబుచేత శీఘ్రింబున నద్దైత్యయస్త్రంబుల ఖండించె నంత శిశుపాలుండు సేయునదిలేక కృష్ణుండజయ్యుండని నిశ్చయించి మర్మాతిగంబులు నవక్రంబులు నపవిత్రంబులునగు వాక్యాయకంబుల నొప్పించిన నమ్మాధవుండెద్దానిచేత గాఢాలింగన వ్యాపార ముఖ్య లోలుపంబులైన రాహుపత్నీ కుచంబుల కాఠిన్యశోభను వ్యర్థంబు గావించె నట్టియనలజ్వాలా భీలంబైన చక్రాయుధంబుచేత శపమానుండైన శిశుపాలుని శరీరంబును శిరోవికలంబు గావించె నప్పుడు శ్రీదేవీ సేవితంబును దుందుభిఘోష దివ్యపుష్పవర్ష సమన్వితంబును ఋషిగణస్తూయ మానంబును దినకర సంకాశ తేజంబుననగు నొక్క వెలుంగు శిశుపాలుని దేహంబుననుండి నిర్గమించిసమస్తరాజలోకంబు విలోకింపుచుండ హరిదేహంబు నందుఁ బ్రవేశించె॥ (మ) ఖలుఁడౌ చైద్యుని తోడఘోరతర సంగ్రామంబు గావించుచోఁ । దలకింపం బడబాగ్నికీల పగిదిన్ దీపించు కృష్ణాననం । బలవిద్విణ్ణి ధనాంత మందుఁబరి పూర్ణా బ్జారి చందంబునన్ । బొలుపొందంగననవ్యో యాదవబలాంభోరాశి మధ్యంబునన్॥౧౮౯॥(మ) ఘనుఁడామాధవుఁ డిట్లు చేదివిభులోక ద్రోహినిం జంపి మిం । చిన సమ్మోదమెలర్ప సాంద్రజయలక్ష్మీ శోభితాస్యాబ్జుఁడై । యనిమేషుల్వినుతింపఘోర తరజన్యక్షోణి వృత్రాఖ్యునిం । దనుజుం జంపినపాకశాసనుని చందానన్వెలింగె న్రహిన్॥ ౧౯౦ ॥ (వ) ఇట్లుశిశుపాలవధంబాపాదించి॥ (సీ) కరిబృంహితంబులు హరిహేషలును

జయడిండిమస్వనము లొం,డొంఁడ బెరయ । నంభోధి సంకాశ,యాద
వసేనలజయజయ ధ్వనులు ది,క్చయమునిండఁ । బ్రద్యుమ్న సాత్యకి, బ
బలభద్ర ముఖ్యులు రథములనెక్కి పా,ర్శ్వముల రాఁగఁ । బరికింప
రాజగో,పాల కృష్ణాపరా కనివందిజనంబు లం,దందఁ బొగడ॥ (గీ)
సమరజయజాత మందహా,సంబు వదన । చంద్ర చంద్రికా విస్ఫూ,ర్తి
సంతరింప । క్షితిసురులు ప్రీతితోడ నా,శీర్వదింపఁ । గమల నేత్రుం
డు ధర్మజుఁ గానవచ్చె॥ ౧౯౧ ॥ (క) చనుదెంచిన హరిఁగని గ ।
ద్దనధర్మసుతుండు తాను,తమ్ము లెదురు గాఁ । జనితోడి తెచ్చికనకా ।
సనమునఁ గూర్చుండఁబెట్టె,సంభ్రమమలరన్ ॥ ౧౯౨ ॥ (వ) ఇట్లు
నంతవైభవాభి రంజితుండైన యదుకుంజరుండు సుఖాసీనుండై యుధి
ష్ఠిరాది పాండవులును దక్కిన పరివారంబును సేవింపనొక్కింత సేపు
సమరవిజయ ప్రకారంబు తెల్లంబుగా వివరింపుచు నందఱ నానందరసా
బ్ధివీచికా సందోహంబుల నోలలాడింపుచు నొక్కింత సేపు కొలువుం
డెనయ్యుధిష్ఠిరుండు కృష్ణానుమతంబున రాజసూయ యాగంబొక్కిం
తగా అంతపడకుండ సర్వంబుసాంగంబుగా నిర్వర్తించి యవభృథ సలి
లోక్షితమస్తకుండై హరికరుణా విశేషంబునఁ గృతకృత్యుండై ప్రకా
శించెనంత॥ (సీ) వసుదేవ తనయుండు,ద్వారకా గమనంబు దెలిపిన
వినియయ్యు,ధిష్ఠిరుండు । విడువఁ జాలక యేడు, గడయ మీరలుగాక
యికనెవ్వరున్నారు, హితులుచుట్ట । లసువులు చన్ననిం,ద్రియముల క్రి
యగాదెమీరు పోయిన వెనక, మేముకృష్ణ। నీసహాయతఁ గాదె, నేనీమ

ఖముఁజేసిమిగులఁ గృతార్థుండ, నగుట యెల్ల ॥ (గీ) ననుచు నిబ్భంగిఁ
గడువిన,యమున వేఁడి । యనుబురి గమనంబున, నడుపులేక । యొ
ట్టకేలకుఁజిత్తంబు, గట్టిపఱిచి। తమ్ములునుదాను యోజించి, సమ్మద
మున॥ ౧౬౩ ॥ (సీ) వెలలేని మానికంబులు మగఱాలుపచ్చలుదా
పినట్టి సొమ్ముల నొసంగి । వహ్నిశుద్ధాంశుక,వసనంబులర్పించిపె
క్కు సామజములు,పెక్కు హరులు । పెక్కురథంబులు, బ్రేమ మీ
ఱఁగ నిచ్చి యతి భక్తి జాలఁ బ్రియంబు నెఱపి । ప్రద్యుమ్న బల
భద్ర, వసుదేవ సాత్యకి ప్రముఖ యాదవ వంశ, వరుల కెల్ల ॥ (గీ)
మణిమయ విచిత్ర భూషణాంబరము లిచ్చి । మించి వేత్త్వైర నంద
ఱ, నంచితముగఁ । బ్రీత చేతస్కులను జేసి,సూతమాగ । ధాదు
లనుబ్రీతు లను జేసె, నహర్భంగి ॥ ౧౬౪ ॥ అంత ॥ (సీ) కడు
వేడ్కఁ గృష్ణుండు, కాంచన స్యందన మెక్కి సారథ్యంబు, నింద్ర సు
తుఁడు । గావింపఁ బ్రీతితోఁ, బావని పూర్ణ చంద్రనిభోన్న తాత
పత్రంబుఁ బట్టఁ । గవ లిరు వంకలఁ,గౌముదీ సంకాశరమణీయ సిత
చామ, రములు వీవఁ । బణవ మర్దళ శంఖ,పటహ కాహళభూరి
ఝేరీ ధ్వనులు మింట, భోరు కొనఁగ ॥ (గీ) రమ్య లావణ్య నిర్జి
త, రంభలైన । వార కాంతలు లాస్య వై,భవముఁ జూప । భా
స్కరుని భంగి దిక్కులఁ, బ్రభలు నిగుడఁ । బొలుపు మీఱ నింద్ర
ప్రస్థ, పురము వెడలె ॥ ౧౬౫ ॥ (వ) ఇట్లనంత వైభవంబునఁ బు
రంబు నిర్గమించి సముచితంబుగా ధర్మనందన భీమ నకుల సహ
దేవులను నిలువ నియమించి పురుహూత పుత్రుం దోడ్కొనిబలభద్ర

ప్రద్యుమ్నాదులు వెంటనంటిరా యాదవ వాహినీ సమేతుండై కదలి కతి పయ ప్రయాణంబులం జనిచనినిజ శోభాధరీకృత పురందర పురం బైనద్వారకా పురంబుఁబ్రవేశించి బ్రాహ్మణు లెదుర్కొని యాశీర్వ దింపఁబురపురంధ్రీ జనంబునులాజ పుష్పంబులు సేసలుచల్లనిజకరుణా రసాప్లుతవీక్షణంబులు పౌరజనంబుల మీఁద వెదచల్లుచు రాజమార్గం బునంజనినిజ మందిరంబు ప్రవేశించి రుక్మిణీసత్య భామాదులంగూడిది వ్యాంతఃపురంబున సుఖింపుచుండె॥ (చ) క్షితియు దివంబువారిధుల, శేషకులాద్రులు చంద్రసూర్యులం । చితగతి నుందు రెందనుకఁ, జెల్వు వహింపుచు నంతదాఁకనీ । కృతియుఁ గృతీంద్రు వంశమును, గీర్తిర మామణి ధాత్రిలోఁ జిర । స్థితిని వహించి యొప్పెసఁగు, శ్రీరమణీ హృదయేశ సత్కృపన్ ॥ ౧౯౬ ॥

※

(పుష్పమాలికాబంధము)

వరధరధీరమానవధ, వప్రవగార్యమధామకామసుం । దరపరవార ఖండనక,నత్కన కాంశుకలోకనాకపా।హారికరి సీరిహీరహార, హార హాసద్యశ శ్మశ వంశశే । ఖరవర చార దూరకవి,కల్పక భూతల పాలఖేలనా ॥ ౧౯౭ ॥ (క) విద్యాభోజ నృపేంద్రా । ప్రద్యు మ్నసమానరూప, లావణ్యప్రతా । పద్యుమణి ద్యోతరుచి । ప్రద్యో తితభృత్యలోక, వదనసరోజా॥ ౧౯౮ ॥

※

(ఉపేంద్రవజ్రము)

రమాధిపానుగ్రహ లబ్ధరాజ్య । రమాసదాలంకృత రమ్యగా

త్రా। యదుమాకుమారాభ, మహోగ్ర శక్తి। ప్రమర్దితారివ్రజ
క్రౌంచశైలా॥ ౧౯౯ ॥ ❊

(గద్య)

ఇది శ్రీరామచంద్ర కరుణాకటాక్ష లబ్ధ విద్యాసాంద్ర
గోపినాథ వేంకట కవీంద్ర ప్రణీతంబైన శిశుపాల
వధ మహాకావ్యంబు నందు శిశుపాలుండు దూతనొ
క్కని సంగ్రామంబు కొఱకుఁ బిలిచి రమ్మని శ్రీకృష్ణుని
పాలికిఁ బనుచుటయుఁ దదీయ దురాలాపంబులును బ
లభద్ర సాత్యకి ప్రద్యుమ్నాది యాదవుల కోపంబును
సర్వసైన్య సమేతంబుగాఁ గృష్ణుండు యుద్ధార్థంబు శి
శుపాలుని మీఁదికిం జనుటయు శిశుపాల సహచర
రాజుల కవశకునంబులగుటయు యుద్ధ ప్రారంభంబు
ను సంకులయుద్ధంబును ద్వంద్వయుద్ధంబు నుభయ సై
న్యంబు లందుఁ గలరథికాశ్వికగజారోహకుల పరస్ప
ర యుద్ధంబును బలరాముని పరాక్రమంబును బ్రద్యు
మ్నుని విక్రమ విశేషంబును శిశుపాల సైన్య హరణం
బును కృష్ణశిశుపాలుర ద్వంద్వ యుద్ధంబును దివ్యా
స్త్ర ప్రయోగంబును హరిచక్రధారాఖండిత కంఠుం
డై శిశుపాలుండు మృతుం డగుటయుఁ గృష్ణుండు

విజయ లక్ష్మీవిరాజమానుండై యజ్ఞాంతంబున ధర్మ
రాజుచేతఁ బూజితుండై యనుమతివడసి నిజ
సైన్య సమేతంబుగా ద్వారకాపురంబు
ప్రవేశించి సుఖంబుండుటయు నను
కథలుంగల చతుర్థాశ్వాసము.

శిశుపాలవధ మహాకావ్య మాంధ్రము
సంపూర్ణము.
శ్రీకృష్ణార్పణమస్తు.

రథబంధము.

శ్రీ

క రా సు

ర రా జ సే వి

త పా ద గో ష్ఠీ లో ల

బు ధ జ న పా ల శు భ ద

గు రు త ర స ల లి త గు ణ ఘ

నా ఘ న గా త ప్ర కృ తి రం జ న చి త్త

రా మ ణీ య హ రి కృ ష్ణ పా పా ప హా ది గిం ద్రా

వ న భో గీ శ్వ ర శ యా న పు ణ్యా శీ ల చ క్ర

ధా వి త సు హ స్త రు చేం దు బిం బా స్య వే ద జ్ఞ

చి న్మ య వి ష్ట పేం ద్ర మా ని తా చా ర గు

ణ ని ధీ మా న మ హి త హా ర శా

ర ద ఘ న హీ ర సా ర కీ

ర్తి దీ న ర క్షా వి మ

ల నా మ ది వ్య

గు ణ క

దంబరక్షింపునన్ను గో ద ం డ రా మ